UNIVERSAL
LIBRARY
OU_204663
UNIVERSAL
LIBRARY

OUP—552—7-7-66—10,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 83/G 65R Accession No. T 2822

Author గోపాలకృష్ణమూర్తి వి

Title రత్నపేటిక

This book should be returned on or before the date last marked below.

రత్నపీఠిక

(ఐతిహ్యాత్మకమైన చిన్న కథా నవల)

శ్రీయుతులు,

మువ్వా వారి గోపాలకృష్ణమూర్తి.

బి. ఏ. బి. ఎల్.

(సర్వస్వాధికారములు వీరికి చెందును)

Printed by:- SRI RAMA PRINTING WORKS
BERHAMPUR.

Published by:- **Bh. N. SERMA**

Proprietor, Vegu-Jukka Series,
&
Sri Rama Press,
Pudipeddi vari Street,
Berhampur,
(Ganjam Dt.)

1st Edition
1932.

Copy Right Registered.

వెల రూ.	ప్రతులు
1—8—0	కొనువారికి పంపబడును

For Copies apply to the publisher

తోడనో గూఢముగ సంచరింపుచు, తుదకొక యుద్యానవన సమీపమునకువచ్చెను. అచ్చటి దట్టములగు వృక్షవల్లులు, వానినల్లికొని యున్న లతాంతములును మహాంత భీకరతజేయుటచే మనుజుని యలుకు డైనను జూచుటకెవ్వరికిని మర్గటముగానుండెను. రమారమి యొక క్రోసు యావరణగల యీవనము నందొకకొలను, జుట్టునుబలుతెర గుల పూపొదలు నాచీగట్టికి మహాంత భయంకర మొసగుచుండెను. ఈవనమెవ్వరిదో మనకింతవరకు దెలియదుగాని శరశ్చంద్రుడొయ్యనకిపోలేదు. తానాపొదలమాటులనుండి సన్నని కాలిబాటగుండా పోయిపోయి యొక సౌధరాజముంజేరెను. అది కొంచెము ప్రాత నగిన లక్షణమును లోన జనసంచారము లేనియట్లును జూపరకు దాని ప్రయోజనమునుగాంచిన చోద్యమానదు. అందు దీపములులేవు కావలి వాండ్రులేరు. శరశ్చంద్రుడిపుడు దాని వెనుకభాగమున బోవుచు లోన జెరచియున్న యొకచిన్న గవాక్షముగుండా గానవచ్చు చిన్న దీపముకడ నెవ్వరోకొన్ని యస్పష్టాలాపము లాడుచుండుట విని ఆశ్చర్యమున నిలచి బరికింపసాగెను, లోననొకవ్యక్తి మినుకుమినుకులాడు దీపపుకాంతిలో నల్లని దుస్తులదాల్చి యొకకొసతో మాట్లాడుచున్న స్పష్టము గ్రహింపంజెను ఇంతరాత్రివేళ సీయారామమధ్యమున నీపాడు మేళలో మనుజుల వాక్యోపవాక్యములాలించిన నెట్టివారికిని యనుమానము గలుగకమానదు. అందు బత్తేదారులక్ష్మి సందేహము కలుగకబోయిన వారెన్నటికి నాపదవికి దగనివారనినాయభిప్రాయము.

శరశ్చంద్రుడట్లు నిలువబడి వారిమాటలు వినరాకుండుటచే వారిని డాయనెంచి కాలిజోడుదీసి చేతబట్టుకొని మెల్లగ పదములిడుచు చప్పుడుగాకుండ తుప్పలచాటునుండి కిటికీప్రక్కకు జేరెను దానితెలుపాకటి మూయబడి రెండవది మాత్రమించుక దెఱుచుకొని యుండెను. లోన స్త్రీలలో పురుషులలో బోల్చుకొన జాలమంతగాని యిరువురు జనులుమాత్రము మాట్లాడుచుండిరి. వినియు వినరాకున్న వారి మాటలకొన్ని మాత్రము శరశ్చంద్రుడీగతి వినగల్గెను.

ఒక:—"మధుసూదనా! నామాటలాలింపుము. ఇట్టికార్యమును వేలకొలది సాచేతులపై జరిపించినాడను. ఇది నాకొక లెక్కగాదు. వేరుపొందిన పక్షోదారుల కండ్లలో దుమ్ముగొట్టి కార్యమును సాగించు శక్తిగల యీయానందయోగి సామాన్యుడగాడని దలంపుము."

రెండ:—చిత్తముస్వామీ! అన్నిటికిని మీపాదములనే నమ్మియుంచి యున్నాడను. ఈకార్యభారమంతయు మీభుజములపై బెట్టియున్నాడను. అతులువసన్నుగ్గు మోసగించి చూసీచుని వేగ దాదిగ నామనము శతభిన్నమై దహించుకొని పోవుచున్నది. కా దానికి ప్రతిక్రియయొనర్చు నంతదనుక నాకునిద్రాహారములు నైతవ గుచింపవు. ఈరంటకపు నెన్నయిన నూడబెరికి నాప్రాణముల గాపాడు భారము తమదే.

ఒక:—ఇంత చెప్పవలయునా? మధుసూదనా! గోపట్టనుండి యే యీనారాయణచారునోట దుమ్ముబడినదని దలంపుము. వేయి నీకన్నములింతతో గ్రక్కెక్కును. చాలారాత్రియైనది. ఇంకను చేయ నెలసిన కార్యమంతయు ముందేయున్నది. నేబోయెదను. నీవు మాపాట్ల మును నీకార్యముల యాదృచ్ఛమత్తుడవై యుండుము. పోలీసు వాడ సామాన్యులుకారు. మనల వేయికనులు గనిపెట్టనుండుదురు. వారిని మనము లక్ష్యమార్గముల ద్రిప్పుచుండవలెను. ఇట్టిరహస్యస్థలమున నింతరాత్రివేళగూడ మనల నెవ్వరో గనిపెట్టుచునేయుందురు. నీవు నీకుస్తమార్గమునబొమ్ము. నేనన్నికార్యముల జక్కబెట్టికొని మఱల నిన్నుజేరుగలనెద బొమ్ము.

అనుచు బానా దీపమార్పివైచి మాయమయ్యెను. కరచ్ఛద్ర మునుండియు విని "వీరెవరో? వీరాలోచించు విషయమేమో? ఈ మధుసూదనుడెవడు? యీయానందయోగి యెవడాయని పరిపరి విధముల నాలోచింపుచు మెల్లగమఱలి మార్గమునకుబోవ నమకపు పెట్టుకకు మఱలుతోడనే యెవరో యాతనికరమునుపై జేయివైచి

యితదనుక స్లేషనునకు రాలేదు. కాన నీసంగతివారెకుంగరు వారి కై యిటికిగూడబోయిఫీసు వారంమనను లేరు. ఎందేగినడియు నేరికిందెలియవచ్చుటలే"దని యూతడు బసులుబలికెను.

సూపరు:—వారుగూడ త్వరలో రాగలరు. మీలోనిద్దరు త్వరితముగబోయి ధర్మాహాట్ సర్కిలుఇన్స్పెక్టరుగారిని, డాక్టరుగారిని వెంటనే నామాటగా పిలిచికొనిరండు. ఇంతలోనే శరశ్చంద్రుడుగూడ రావచ్చును.

అని యిరుప్రక్కలనుండి తొమ్మిదిమంది పోలీసుభటులను మఱికొందఱు రక్షకభటులును హత్యాపరిదేశమును బరిశీలింపనెంచి వారివెంట జీవనాథుని గూర్చగొంపోయిరి. పాపము! జీవనాథుడుబడుచు లేచుచు దుఃఖోద్రేకమడచుకొనలేక జేయునదిలేక వారివెంబడినేబోయి మాలతీశయన మందిరమును బ్రవేశించెను. అచ్చటి పరిస్థితులన్నియు సూపరెంటు గారు జూచుచు నడుమనడుమ గొన్నిప్రశ్నలడుగుచు జీవనాథుడిచ్చు జవాబుల లిఖితరూపక మొనర్చుకొనుచుండెను. మాలతీశయనమందిర మాసౌధమున రెండవ యంతస్తున నున్నది. ఆగది చక్కగసలంకరింపబడియుండెను. గదిమధ్యనెత్తైనమంచమునుదానిపై మెత్తనిపాన్పును దిగ్గనుగలవు. మాలతీశయమామంచముపై బడియుండెను. దాని యూపాదశిరఃపర్యంతమొక తెల్లనివలువచేగప్పబడియుండెను. మంచమునకొకప్రక్క గోడ కమర్పబడియున్న యినుపమందసముదెఱచియేయున్నది. దానికీవలనొక చక్కనిదంతపు బ్రాతబల్లయు రెండుకుర్చీలును, బల్లపైగొన్ని సంగీతపుస్తకములును మషీపాత్రిమున్నగు బ్రాతపరికరములును గలవు. సూపరెంటు గారన్నియు జూచుచు గదికీవల నొకకుర్చీలో గూర్చొని డాక్టరు మున్నగువారి రాకకెదురు జూచుచుండెను. ఇంతలో క్రిందినుండి మెట్లపై పదధ్వని వీనులబడ నాతడు వెనుదిరిగి జూచెను, డాక్టరును మదన్‌శింగు (ధర్మాహాలో పోలీసుకర్మచారి) గారును వచ్చియుండిరి. శింగుగారు వొరగాటికి సలాముచేసి యొకచో

నాసేనడాయెను. డాక్టరుగారు గుమ్మముకడ నిలచి హత్యాప్రదేశమును గాంచుచుండిరి.

సూప:—శింగుగారూ! మననగరమున హత్యలుమితిమీరుచున్నవి. ఇట్టిహంతకులనందరి నొక్కసారిగ హతమార్పకున్న శాంతి నెలకొనునట్లులేదు. రండు. హత్యాప్రదేశమును శవమును బరీక్షింతము. జీవనాథుగారూ! మీరీ సమయమున నాడుదానివలె దుఃఖించుచున్న ప్రయోజనములేదు. మాకుగావలసిన కొన్నిసంగతుల మీరు దెలుపవలసియున్నది. ఇప్పుడభియోగమంతయు మీయుత్తరములపై నాధారపడియున్నది. మీరెఱింగించు సంగతులబట్టియే హంతకుల విషయమై యాలోచింపవలసియున్నది. గాన శోకముడిగి మాప్రశ్నములకుత్తరములిండు. అనుచునొకభటుని బిలచి శవముపై గప్పినయావస్త్రమును దొలగింప నాజ్ఞాపించిరి. భటుడట్లేవస్త్రాచ్ఛాదనమునుదొలగించి వైచెను. జీవనాథుడు "అయ్యో! తల్లీ!" యని గట్టిగకేకవైచి సేలబడిపోయెను. సూపరెంటుగారు డాక్టరుగారు మున్నగుపేక్షకులెల్లరు మహాశ్చర్యమున నట్లే నోటమాటలేక కొంత తడవునిలువబడిపోయిరి "ఏమీ యీయాశ్చర్యము? ఎంతటిఘోరహత్య"యను పలుకు లపరియత్నముగ వారినోళ్ళ వెలువడెను. వారి యాశ్చర్యకారణమేమి? వారనుదినమిట్టి హత్యలెన్నిటినో గాంచుచు నభియోగముల వారిజేతులపై నడపించుచుండిరే. ఇందెక్కడగు విచిత్రమేమున్నది?.

లేకపోలేదు. ఈహత్యమాత్రమన్నిటివలెగాక చిత్రాతిచిత్రమహాచిత్రమైయున్నది, శవమునకుశిరములేదు. హంతకులచే శిరము గొంపోవబడెను. మొండెము మాత్రము మిగిలియుండెను. సూపరెంటుగారు గది నలువంకలగాంచి "డాక్టరుగారూ! మీరీశవమును బరీక్షకుగాను గొనిపోయి సర్వమును బూర్తిగనిర్ధారణజేయుడు. ఈగదికిబీగమువైచి యాబీగము శింగుగారి యాధీనమిమ్మనుచుండు. త్వరలోశరశ్చంద్రుడుగూడరానైయున్నాడు. తదుపరివాతన్నివిషయములను

జ్ఞాపవచ్చును. జీవనాథుగారు! మీరిపుడు శోకసుడిగి యీ డాక్టరుగారి వెంటబోయి శవపరీక్షానంతరము దాని దహనకర్మనొనరించి శేపు యుదయముననే మీరు మాకచేరీకివచ్చి మీవాజ్మూల మీయవలయును. ఈగదివద్దకుమాత్రమితరుల రానియ గూడదు. ఇచటనిమపురు రక్షకభటులుగూడ గావలియుందురు. శేపుసర్వమును విచారింతమని చెప్పి శవమును డాక్టరుగారి యధీనముగావించి తానును శింగుగారును వెడలిపోయిరి.

3

శరశ్చంద్రునకించుక తెలివివచ్చెను. కనులువిప్పిజూచుటప్పటికి తానొకగదిలో బంధింపబడియున్నట్లాతడు దెలిసికొనియెన్ను. ఆగదికి బైనున్న యొకచిన్నకిటికీగుండా సూర్యకాంతులు లోనబ్రసరించుచుండెను. బాటలబోవు మోటారుధ్వనులు ప్రజలకలకలములు, యంత్రశాలలలోని యెగతెగనిశబ్దములుమాత్రముకొంచెమాతని చెవులబడుచుండెనుకాని యపుడెంతవేళయైయుండునో దలిసికొనజాలునంతటిమెలకువమాత్రమాతనికింకనుగలుగలేదు. ఇంతటిమొకముదనకెట్లుగలిగెనో రాత్రిదానేయవస్థయందిటకు గొనితేబడియెనో, యాతడెరుంగడు. రాత్రి యాగదిలో మాటలాడుచుండిన యాయిరువురు వ్యక్తులలో నొకడు మధుసూదను డనియు రెండవవాడానందయోగి యనియు యాతని జ్ఞప్తియందుండెను. కాని వారేవిషయమై మాట్లాడికొనుచుండిరో యామూలాగ్రముగ నాతనికి దెలియలేదు. వారినీవరకెన్న డాతడెరుంగడు. కాని వారియాస్వల్పసంభాషణమును బట్టియైనను వారెవ్వరో చోరులో లేక నరహంతకులో యైయుందురనియు గాకున్న సంతరాత్రికడ నాపాడుగృహమున వారి రహస్యాలోచనము లకు గారణములేదనియు, మాత్రమాతడుగ్రహించెను. రాత్రివారి

పల్కు-ల జాడంబట్టి యాసందయోగియనువాడో తనకు మత్తుము దొసంగి దెలివిదగ్గించి యిట్లు బుధించియుండనోపునని నిశ్చయించు కొనియెను. కాని యాయానందయోగి యెవడో వానిరూపమెట్టిదో యాతడింతవఱకు నెఱుంగడు. మైకమంతయుక్రిమముగావదలిపోయెను దాహ బాధమాత్రమెక్కు-పగనుండెను. అయిననటనుండి బ లు బము మార్గమేమియుగానరాకుండెను. రాత్రియిటికడ బయలు. దేరునపుడు దెచ్చినఖర్జూరపుపండమిపుడాతనికడలేదు. తోడనే యాతడు తన వస్తులన్నిటిని జూచుకొనియెను. తనయంగీజేబున నుండవలసిన కొంచెము ధనమిపుడాతనికడలేదు. అది దొంగలింపబడెను. ఇంకొకజేబులో నేదియో దానెఱుంగని కాగిత మొకటియుండెను. దానినాతడుదీసి విస్మయమునయందలి వ్రాతను కిటికీలోనుండి వచ్చు సన్నని వెలుగుసహాయమున నిట్లుజదువనారంభించెను అందిట్లున్నది.

పహ్లేదారుగారికి,

తమ శ్రేయోభిలాషి వ్రాయు వినతి.

తమరింతరాత్రివేళ జీకటియనక వర్షమనక చలికిగూడ నోర్చి చెప్పలజేతబట్టుకొని మాగురూపచర్యల ననలోకింపదయచేసినందులకు మేమెంతయు కృతజ్ఞులము. ఈరాత్రి నాయెనర్చంబూనిన కార్యము నిరాఘాటముగ కొనసాగునుగాని నీబోటి యల్పమానవులు కల్పిం పబోవు యంతరాయములు దాని నాటంకపఱుప జాలవు. తరువాత నీవెంతబ్రయత్నించినను మాపోకలు గనిపెట్టజాలవు. గాని యస్థైర్య మొందక మరు సామాన్యులుగా నెంచి జరుగనున్న హత్యారహస్య మును భేదించుటకై నాయంతవాడు లేడనుగర్వబలముచే మమ్ము బట్టుకొన బ్రయత్నింపక మానవు. ఇది నేనెఱుంగనిదిగాదు. ఇట్టి నీబోట్లకై జడసి నాకార్యముల నేవిరమించు వాడనని మాత్రి మూహించవల్దుము. ఇంక నీసామర్థ్యమును ద్వారలో వెల్లడియగుగాక

ఏల వృథా ప్రయాసబడియెదవు. చేవటి దినమున గాని నీకు దెలిసి రాదు. ఇంతలో మాపనులన్నియు బూర్తిగావించుకొందుము. అపుడు నీకీసంగతులు దెలిసినసేమి? దెలియకున్నసేమి? చేయిగాలినపిదప నాకుల బట్టకొనుట.

చిత్తగింపుము.

ఇట్లు

జగత్సింహుడు.

శరశ్చంద్రుడాయుత్తరమును మఱలమఱలజదివికొని "జగత్సింహుడెవ్వడు? రాత్రి ప్రయాణదయోగి మధుసూదనులనేగద నేగాంచియుంటిని. అట్లయిన నీమూఢవన్యక్తి యెచ్చటనున్నాడు? వానిజాడ నేనుగాంచుటలేదా? లేక నీయిరుప్రాలో నేయొక్కనికో జగత్సింహుడను నింకొక నామముగూడాయున్నదా? అట్లయిన నది యూనందయోగి యేమో? లేక వారిరువురును రహస్యాలోచనసేయుచున్నపుడెవ్వరును బరులురాకుండ జూచుటకై వారుగాపునిచిన నింకొక మంతకుడావీడు? అట్లయినను గానచ్చు. వాడు నాకెటుకలేకయే నన్ను మోబఱించి కడకు నన్నిట్లుగావించియుండవచ్చును. సరే, యెవ్వరైనను దరువాత యోచింపవచ్చును. ముందిచటినుండి తప్పించుకొని లేఖలోని సంగతుల బరికింపనలెను. హత్యజేసెదనని రూఢిగ ప్రాసియున్నాడు. కానిచో నన్నిట్లు బంధించియుండడు. గడచినరాత్రి హత్యజరిగి యుండనోపును" యని యాందోళన బడుచు గదినలు వంకలను బరికింపసాగెను. కాని బయటబడుమార్గము గానరాలేదు. దానికొకప్రక్కమాత్రము చిన్నద్వారముగలదు. అది పైనతాళము వేయబడియుండెను. శరశ్చంద్రుడు రెండుమూడుసార్లు తనబాహుబల మంతయు దానిపై జూపెనుగాని ప్రయోజనమేమియుం లేకపోయెను. అంతతోనాతడు విసుగుజెందక మఱలమఱల నాతలుపుబగులగొట్ట సాగెను. కొంతతడవునకది బీటలువారసాగెను. అనందమునసాతడట్లు

విడువక దానిపై కరచరణప్రహారముల బ్రయోగింపసాగెను. వాని యత్నము ఫలించినది. దైవమాతనికిదోడుసూపినాడు. తుదకాతలుపు రెండుఖండములయ్యెను. చిన్నముక్క-యొకటి బగిలిక్రిందబడిపోవుటచే తలదూరునంతట మార్గమేర్పడియెను. దానివెంబడి మెల్లగదూరి శరశ్చంద్రుడు ప్రాణములతో బయటబడియెను. అదియొకగోలు. అదిమేడపైనున్నది. దానిని దాటి యాతడు మేడదిగి క్రిందతోటలో ప్రవేశించినగాని విధిబడదు. మేడపైనుండి క్రిందకుదిగు సోపానముల చివరద్వారమునకు బీగము వేయబడి యుండెను. విధిలేక నాతడు మఱల పైకిబోవవలసినచ్చెను. కాని దైవసహాయమున్న నెంతటి దుర్ఘటకార్యమైన నవలీల జయింపవచ్చుగదా! తోటలోని వృక్షములుగొన్ని బాగుగబెరిగి తనుశాఖల మేడపై వాల్చియున్నవి. శరశ్చంద్రుడు హాలుదాటి యీవలనరండాలోనికిదుమికి చెట్లకొమ్మ నొకదాని నాగోహించి పకిలముగ దోటలోనికిందిగి "బ్రతుకుజీవుడా" యనుచు రాచబాటబడియెను.

అప్పటికి సూర్యుడు నడిమింటనెలుగుచుండెను. రమారమి పండ్రెండుగంటలు కావచ్చినది. అతనికి భోజనముపై దృష్టిలేదు. చేరువనున్న నొకయంగడిలో నింతసోడామాత్రము ద్రావి వెంటనే యాతడు కాళీఘాట్ కర్మాలయమునకు బయలెత్తెను అప్పటికిచ్చట పహరానిచ్చు నిరుపురు రక్షకభటులుమాత్రముండిరి. వారాతనిరాక గాంచి నమస్కరించి "బాబూ! ఉదయాన్నతమకై సూపరెంటుదొర వారు చాలాసేపు వేచియుండిరిగాని తమరెప్పటికినిరాకపోవుటచే యేదేనొకకార్యార్థమై గ్రామాంతరమేగియుంటిరేమోయని దలచిరి" అని చెప్పచుండగనే "ఏమీ? సూపరెంటుగారా? నాకొరకైవేచి యుంటిరా? విశేషములేమియు లేవుగద" యని శరశ్చంద్రుడు తొందరగా బ్రశ్నలవేయసాగెను.

రక్షకుడు:—విశేషమునకేమి? బాబూ! మనకాళీఘటులోని యీ మూడవగల్లీలో జీవనాథుడను బోగము వాని యేకపుత్రికయగు

మాలతీభాయి గతించిన రాత్రి వధింపబడెను. అది చాలావిచిత్రముగా నున్నది. శవమునకుశిరము లేదు. మొండెముమాత్రముగుడ్డచే గప్పబడి యామె పడకటింటిలోనె పాన్పుపై బడియున్నది. ఉదయమునసే దిపోస్టవచ్చుటచే సూపరెంటుగారు డాక్టరుగారు ధర్మాహాట్ యిన్స్పెక్టరుగారగుమదన్‌శింగు బాబుగారును మేజిస్ట్రేటుగారును వెళ్ళి హత్యాస్థలమును బరీక్షించితిమి. పిదప సూపరెంటుగారు శవమును పరీక్షించుటకు డాక్టరుగారికప్పగించి హత్యగావింపబడిన యాగదికి బీగమువేయించి యచట నిరుప్పర రక్షకభటుల గాపుంచి వెడలి పోయిరి. బహుశవారు తనురాక్కొరకీక్షించుచుందురు." అని చెప్పగనే శరశ్చంద్రుని కాపాదమస్తకము స్వేదసిక్తమై కంపించుచుండెను. అతడునోటమాటరాక నొంతవడి యోయే యోజించుకొనసాగెను. ఆతనియెడలు గగుర్పొడిచెను. ఒక్కసారిగ భయాశ్చర్య క్రోధములాతనినావరించి మొగమెట్లనడజేసెను. ఇంతనాతడుతనిలువక పహరావాండ్రజాగ్రతగానుండుడనిచెప్పి యొకబండిని మాట్లాడికొని యింటికి భోజనమునకై యరిగెను. మార్గమధ్యమున నానాని కెన్నియో యోచనలభిన్నవృద్ధినొంది మనమునుగలత బెట్టసాగినవి. మధుసూదనానందయోగులెవరా? యని యాతని తొలిచలంపు. కాని యతడు వారివిషయమై త్వరగాగ్రహింపజాలిన యపరబ్రహ్మమే యైనచో మనకధికతటోతో మంగళహారతి నీయవలసినదే. చేసినదే నరహత్య. అందునను దమ్మునెంబడింపనచ్చిన యపరాధిపరిశోధకాగ్రణ్యుడని జేరొందిన దనంతవానిని—చోరనరహంతక హంతకుడని మేటిబిరుదములదాల్చిన దనంతవానిని—అసమానధైర్యశాలియనివిఖ్యాతుడగు దనంతవానిని—కండ్లలోగారముగొట్టిబాధించి, దాజేయుకార్యక్రమమంతయు లేఖామూలమున ముందుగనెఱిగించి హత్యగావించినహంత సామాన్యుడైయుండునా? అట్టివానిని బట్టుటయే ఖ్యాతి. అట్టిమర్మజ్ఞుని వీచమడంచుటయేకీర్తి. కానియతడు చులకనగ బట్టువడునా? తన కెట్టిపాట్లగల్పింపవలెను, ఇటులింక నెన్నిసార్లు తన్ను బాధింపవలెను.

ఇట్టిహత్యలనెన్నిటి నాచరింపవలయును. కుంచమునిండగాని దినుగ బడదు. పాపము పండిన గాని ఫలముజేరూపదు శిరశ్ఛ్రేదనకిట్టి యోచనలచే మది గలత పొచ్చయ్యెను. అతడిట్లుజేరి భోజనమెట్లో యైనవనిపించెను. కార్యాలోచనపరులకు నిద్రాహారములుచింపవు గదా? తోడనే యాతడు పిశ్శీమించుటగూడమాని సూపరేటుగాని దర్శనము జేయబోయెను.

కలకత్తాలో ప్రసిద్ధిగన్న వాజీఫులలో గోబజారుమొట్ట మొదటి వీధులలోనన్నటసౌధవాజములు వేలకొలదిగలవు. రాజవీధులకు పక్కవీధులకు బోర్డులుగలిలు, ఇరుగా చిన్నచిన్న వర్తకములనేకములు గలవు. ఈవీధియందెప్పుడు కెడితెగకబ్బ, మోటారులు, గుర్రములు మున్నగునవి పరుపెక్కుచునేయుండును. ఏరాత్రిపోయిజూచినను వాటికి దీపికయేయుండదు. ఆవసరమున వర్తకులలో సగపాలు వీధినే జరుగు చుండును. హత్తిచోటను స్వదేశవిదేశ వర్తకుల యుంగిళ్ళు గనబడు చునేయుండును. అంగిళ్ళరగా బన్నుచిన్న పట్టణములలోయున్నవాని బోలికంగాక అయిదారతస్తుల మేడలలో సమర్పబడిన సర్వవస్తు నిలయములు. ఇచ్చట దొరుకని సామగ్రి సాధారణముగా నేయూర దొరుకదు. బియ్యము నుప్పు నుప్పు జిల్లరకుకాణము మొదలు వజ్రవైడూర్యములమ్ము రత్నబజారులవరకుగూడ నుండుగలవు. అందుచే గలకత్తాబోయిన ప్రతి మనుజుడు సాధారణముగ గోబజారు జూడక వానుండడు. దానంజేసి యీమార్గమెప్పుడును శ్రేష్ఠజనంబులచే గిక్కిరిసియుండును.

గోపాల్ చుక్కగారి భవనమిరోడ్డునసేయున్నది. ఈతనితండ్రి బొగ్గుబాయిసగరమునబుట్టిపెరగికొంతకాలముండిజీవనముజేసి, యచట

జీవనోపాధిజుగకనో లేక నేయినరకారణముగనో గాని అప్పటికి బాలుడైన గోపాల చమునతోను భార్యతోడను గలసి యీపురము ప్రవేశించి మాపువాడిలసహాజనుగు సప్తవ్యాపారము మొదలిడెను. అందాతడు గొన్నిపూహ్యములుకొనిచి బోబజారులోని యీ మేడను గొని యిందే దన వ్యాపారమును జేసికొనుచుండెను. గోపాల చమువ్రగపుగుగా పెద్దవాడవెరుక నాతనికి దనుజేరవనక్కనోస్త వివాహముజేసి, గుర్తించిదిధరకెల్లు నాతనినిప్పగించి వ్యాపారవిషయములన్నియు నాతనికిబోధించి కొంతకాలమునకాత్రంత్రి మరణించెను. ఈతడుగూడ బెలిషిపోలులుగలవాగుటచేతనుగ్రామమునందిడ కొక్కము వ్యాపారమొకటి పెట్టుకొనుటకు కొంతధనమిచ్చి వ్యాపారమాతో బోధించి వ్యాపారమునుగూర్చి తనమరణానంతరమొక్కొ వ్యయము బోను జరిగినవ్యవహారమును గొన్ని మేలుపూహ్యములు నీకిడుమనుచు ప్రోత్సహించి వీడ్కొలిపినాడు. ఈతనికి నారాయణచంద్రుడను పుత్రుడు బుద్ధి యాశక్తి పరునాయనశ్చిరములు భార్యయుగవచ్చునాతని జనని కాలధర్మమునొందెను. నారాయణచంద్రుడుగూడ వివాహమైన భార్యగాపురమునకు వచ్చెనుగాని యీమె సహజముగ దుర్బలయగుటజేసి చూడదామెయంతగా బ్రోత్సహించెనని చెప్పజాలము. అందుచేనాతడికొంత కాలమువరకాయూరిలున్న మాలతీభాయియును జేర్చి సహవాసములవడెను. అది నానాటికి వృద్ధిపొందుచుదము నారాయణచంద్రుని సర్వకాలసర్వావస్థలయందును మాలతి దరయిటనే గట్టిపడెను. ఆతడు భోజనసమయముదక్క నింక నేయితరవేళలందును నిటికిడగాసవచ్చెడివాడుగాదు. ఈసంగతినంతయు కొడుకువ్రగనాలించి గోపాల చంద్రుడు కుమారునెన్నియోరీతుల వారించినచొప్పునలదని బోధించి విఫలమనోరథుడయ్యెను.

భార్యయుగూడ దనభర్తవినీత చర్యలన్నియు బూర్తిగ నెఱిగినదై నాతని నెంతగ బ్రోత్సహించినను దన దీనాలాపములు, వ్యర్థములుగుటజేసి యెట్టివాడైనను నాథుడే దైవమని సమిం[illegible]

కుండెను,

ఆనాడు గోపాలుచందు వీడియంగడిలో నినుపబెల్లెకడ కూర్చొనియేమో లెక్కలసరిజూచుకొనుచుండెను. నారాయణచందు తుండ్రికించుక దూరమున ద్వారముకడగూర్చొని రాజవీధిని దృష్టినిలిపి యేమో యోజించుచుండెను. అప్పుడొక బాలుడు రసూరమి బండ్రెండేండ్లవాడొకడరుదెంచి వీధినిలచి నారాయణచందును గాంచుచుండెను. కొంతసేపటికి నారాయణచందాతనిపై దసజూచుక్కలనిగుడించి తనకు బూర్వపరిచితుడగుటచే గాబోలు, వెంటనే తుండ్రికడ నిపుడేవచ్చెదనని సెలవ్రైకొని యాబాలునిదగ్గరకేగి యాతనివెంట నిశికొని రాజమార్గమున బోవుచు మార్గమున నాబాలుని "యేల వచ్చితివి? ఏమి విశేషము"లని యడిగెను. నోడనే నుతాతడు "బాబూ! జీవనాథుగారు తమకీలేఖనిచ్చి తమ్ముంవెంటనేగొనితేర నన్నుబంపి" రనుచు దనకండుకాంతరమునుండితీసి యాతనికొక లేఖనందిచ్చెను. చందుదానినివిప్పి చేసువనున్న యొకయంగడి యరుగుపైగూర్చొని యిట్లుజదువుకొనెను.

కాశీ ఘాట్.

నారాయణచందుగారికి, జీవనాథుడు వ్రాయునది.

అయ్యా! గడచినరేయి తమయ నన్నుపీడి వెడలినపిమ్మట నెవ్వరో యంతకులు వచ్చి, నాయేకపుత్రిక—నాజీవనసర్వస్వము—నాప్రాణమునకు బ్రాణమగు మాలతిని హత్యగావించి యామెశిరమును ఖండించి గొనిపోయిరి. ఆమెదాసియగు శ్యామలగూడ నింతవరకు గానవచ్చుటలేదు. నేడుదయమున బోలీసువారు మాత్యాపరిదేశమును జూచి శవమును బరీక్షించుటకై వైద్యాలయమునకు గొనిపోయిరి. నేనుగూడ నచ్చటికేబోవుచున్నాను. తమరీయుత్తరముజూచిన తోడనే యాబాలునివెంటనే రెండువందలరూకలు బట్టుకొని నన్ను వైద్యాలయముకడగలిసికొనబ్రార్థింతును. తరువాతసర్వమునువిశదముగా ముఖసముగ నెఱుకబరచెదను. జరుగుము.

చింతగీండవలెను.

జీవనాథుడు,

ఈయుత్తరముజూచినతోడనే చండునకు గనులసీరుకాలువగా జొచ్చెను. నోటమాటరాకుండెను. మాటిమాటికతడు వేడినిట్టూర్పుల విడచుచుండెను. కొంతవఱకాతడట్లే స్మృతిదప్పి గోడకుజేరబడియుండెను. అప్పటియాతని హృదయఘరివేదన నక్షరరూపమున నెఱిగించుట దుస్తరము. అదిపరమేశ్వరునకే యెఱుక. తఱువాత నాతడెట్లో దెలివొంది యాభాలునుదే నిలువ నియమించి దానింటికేగి కొలది కాలమునసే దిరిగివచ్చి భాలునిగలసి వైద్యాలయమునకు బయనమై పోయెను

౫

శరశ్చంద్రుడట్లు బయలుదేరి సూపరింటెండెంటుగారి యింటికిపోవుచు బోకమఱలి డాక్టరుగారు శవపరీక్షబూర్తిగావింపక మునుపే దానిని బరీక్షింపగోరి తోడనేయొకబండి గుమర్చుకొని వైద్యాలయ ముఖముగబోయెను. అతడందేగుసరికి డాక్టరుగారు శవమునుబరీక్షింప నుద్యుక్తులైయుండిరి. హత్యసమాచార మపుడేయూరంతను గ్రమ్మి కొనుటచే ప్రేక్షకులు వేనవేలాబాలగోపాల మునువచ్చి వైద్యశాలం గిక్కిఱిసియుండిరి. పోలీసులెంత బ్రయత్నించినను వారి కోలాహల మణపజాలకుండిరి. శరశ్చంద్రుడు వడినడి లోనబ్రవేశింపగనే డాక్టరాతని సన్మానించి జరిగిన యుదంతమామూలాగ్రముగ నెఱిగించి శవమును జూడవలయుననికోరెను. శరశ్చంద్రుడు శవమునకడకేగి బాగుగబరీక్షించి"యీశవమునకుయజమానులెవ్వరైననిందుండిరా?" యని ప్రశ్నించెను, డాక్టరుగారాంగ్లభాషలో జనిపోయినయామె జనకుడున్నచోటెఱిగించెను. "సరే! అట్లయిన నింకనేనీశవముజూడ నగత్యములేదు. ఇంక నాయజమానితోగొంత ప్రసంగింపవలసియున్న దాతనినిటకొకపరిరప్పింపు"డనిన తోడనే భటుడొకడు తదాజ్ఞను

సాహసముగ శోకాపరావశుడగు జీవనాథుని లోనబ్రవేశ బెట్టెను. శరశ్చంద్రుడాతని యాకారమును గొంతవడిగాంచియొక చోటూహించెను మనిజెప్పి నిట్టడుగసాగెను. "అయ్యా మరణించినయామెసీకేమగును?"

జీవనాథునకాప్రశ్న భీషణశస్త్రపాతమువలె హృదయ విదారణము గావింపజొచ్చెనుగాబోలు. ఆతనికన్నులు దిటిగిసోవుచుండెను. బాష్పజలంబులు కాలువలై గండస్థలములదాటి యాతని వస్త్రముల సైతమదడిపి ముద్దజేయుచుండెను. అతనినోట మాటరాకుండెను. తుదకెట్టో నోరుదెరచి యాతడు "ఆమె నా—నాయేకపుత్రిక. నా ప్రాణపదమగు నేకపుత్రిక" యనుచు నాతడు జూచువారగుండెలవియు నట్లు కూర్చిరుల హృదయపాషాణములుసైతము గరుగునట్లు గోలున నేడ్వసాగెను. దగ్గరనున్న వాలెల్ల నాతని నూఱడించినను యాతడా దుఃఖమును దిగమ్మింగజాలకుండెను. పాపమాతడేమిచేయగలడు? లోకమున జనుల పుత్రపుత్రికాశోకమునకన్న నెక్కుడగు కష్టమించెడి గలదు?

శరశ్చంద్రుడాతనిగాంచి "అయ్యా! మీరిట్లు దుఃఖించుచుండ వలన లాభమేమియును లేదు. జటిగినసంగతులకై విచారింప నిది యదనుగాదు. ఇక ముందు జటుగవలయు కార్యక్రమమాలోచింప వలయును. గాన మీరిట్లు దుఃఖపడుటవలన లాభమేమి? మేమముగు బ్రహ్మలకెల్ల మీరలు సావధానముగ బనులీయవలసియున్నది. శాంతింపు"డన నెట్టకేలకు జీవనాథుడించుక ధైర్యమూని యచటనే గోడకుజేరబడి "అయ్యా! తమరడుగదలంచినదెల్లను మాయింటికి వ్రయజేసి మాత్కారంగమును స్వయముగ బరీక్షించినపిదప తమకు వలయుసంగతులెల్లను విశదముగదెలియబరతును. ఇప్పుడు నా మనమించుకయు స్థిమితముగ లేదు. గాన గరుణించి యీశవమును దహనమొనర్చినబిడప.....అయ్యా! పాపపుజన్మమా! నాచేతులతోనే స్వయముగ గన్నకూతుందహించుటయా! "అని పెద్దపెట్టున రోదనమొర్చుచు నాతడు సేలబడి పోయెను.

డాక్టరుగారు శవమును బరీక్షించుచుండిరి. వారు కానల సిన భాగములన్నియు గోసి జూచి యేమోయాపికొని శవమును దహనమొనర్పవచ్చునని యుక్తియొసంగిరి. అంత నాశవమును బయటికీడ్చి జీవనాథుని పరముగావించి "యిఁకనీవు టీనికగ్నిసంస్కారముగావింపవచ్చునని జెప్పి రక్షకభటులు వెడలిరి. శరశ్చంద్రుండుగూడ డాక్టరిగారినన్న శలనగొని లోలోన నేమియో యాలోచించుకొన్నచు బయటనిలుచుండెను. జీవనాథుడేర్పర్చిన శవమును బట్టుకొని బోసాగెను. నారాయణచంద్రుగూడ గంటదడివెట్టుచు లోకులకు దన దుఃఖమెఱుకపడకుండ నెట్లో బ్రయత్నము మీద డాచికొనుచు శవము ననుసరించి పోవుచుండెను. శరశ్చంద్రుడాతనిపై గూడ దృష్టి సారించి యీతని మనోవైకల్యమును గనిపెట్టి "ఈతడెవ్వడు? యీతనికి నీ చనిపోయిన వారాంగనకును సంబంధమెట్టిది? ఇతని కింత దుఃఖోద్రేకమేల?" మున్నగుప్రశ్నలనైచికొనుచు దనకుదానే సమాధానము జెప్పుకొనుచుండెను. శవముగొంపోబడెను. శరశ్చంద్రుడు జీవనాథునియింటకడ హత్యాప్రదేశమున రక్షకభటులుగాపుండుట దలంపునకు రాగా నారంగమును జూడగోరి యటకువెడలిపోయెను.

౬

ఆరక్షకులు జీవనాథుని గృహమునకేగి యటగావలియున్న భటులకు నొకనిచే గదితాళముచెప్పించి తలుపుదెరచి లోనబరీక్షింప మొదలిడెను గదిలో నమర్పబడియున్న మంచముకడకేగి యందలిపాన్పును సావధానముగ బరీక్షింపసాగెను. దానిపై రుధిరమందందుగాలుపులు గట్టినట్లును జిమ్మినట్లును గానవచ్చుచుండెను. పాన్పుపైబరచియున్న తెల్లని దుప్పటమందందు రక్తవర్ణమయమైయుండెను. అందున్న దిండ్లు రెంటిపై దెగి రక్తావితములైన కేశఖండములందందు గానబడుచుం

డెను. శరశ్చంద్రుండాఖండముల గొన్నిటిదీసి జాగ్రత్తగా బరీక్షించి వాని దనజేబున బొట్లముగట్టియుంచుకొనియెను. తరువాత నాపాన్పు నించుక దొలగించి దానిక్రింద నెట్లున్నదోజూడసాగెను. తల కడ మంచముపై నొకలేఖగానవచ్చెను. అది తలలయొత్తి డిచే నలలి నలిగి చాలకాలమునాటిదిలాగు గానవచ్చుచుండెను. శరశ్చంద్రుడు దానిం గూడ గైకొని యందేమివ్రాసియున్నదో యని కుతూహలమున బరీక్షింపనదిగతించిన యీ వారకాంత కెవ్వడో విటుడు వ్రాసినదిగా జూపట్టుటచే దనపనికది సాయపడిన బడవచ్చు నని దలంచి జేబున నిడికొని యెప్పటియట్లు బాన్పును వాల్చి గది నంతయు బరీక్షింపసాగెను.

ఆగదికొకవైపున మాత్రమే ద్వారమును దానికెదురుగ రెండవగోడకొక కిటికీయును గలవు. దానిలో నొకమంచమును, రెండుకుర్చీలును, దంతపుమేజా యొకటియు దానిపై గొన్నిసంగీత బుస్తకములును గలవనియీవరకే జెప్పియుటిమి. శరశ్చంద్రుడువాని నన్నిటిని గూడ పవిమర్శకరముగబరీక్షింపుచు, నడుమనడుమ నేమో యాలోచింపుచు, మఱలమఱల బరీక్షకు గడంగుచుండెను. అచ్చట మేజాపైగల సంగీతపొత్తముల బుటల దిరుగవైచిజూడ నొక పత్రికమున మోహన్‌మాలతీభాయి—రంగూన్—యనియు నింకొక పొత్తమునదొలిపుటను మధుసూధనభగవాన్—రంగూన్ యనియును లిఖింపబడియున్నవి. వానిని గడుజాగ్రతగా జూచి శరశ్చంద్రుడేమో యాలోచింపుచు బరధ్యానమనస్కుడయ్యెను. ఆట్లే కొంతదనుక నిలచి మఱల నాగదిగోడలను యింకను మంచముక్రిందను మఱల మఱల బరపునుజూచిన దానినే జూచుచు, దిరుగవైచిన దానినే దిరుగవైచుచుబిచ్చివానివలె నాగదిలోదిరుగాడుచుండెను. ద్వారము కడ నిరుపురు రక్షకభటులుమాత్రమట్లే నిలచియుండిరి.

ఈలోన దవానకాండముగించి యాస్థలమున నెవ్వరినో గాపు నిచి జీవనాథుడును, యాతనివెనుకనే తీవ్రదుఃఖమును దిగమ్రింగుచు

సాన్నుకంపవచనముల జీవనాథుని ధైర్యముగొల్పుచు నారాయణచం
దును, యిరుగుపొరుగువారలిరవ్వురునుగలసి యటకేతెంచిరి. శరశ్చం
ద్రుడేమో యాలోచించుకొనుచు కరపద్మమున శిరంబు వాల్చి
మౌనముద్రాంకితుడై ధ్యానతత్పరుడగు యోగి చందాన నీవలనొక
కుర్చీలో జేరగిలబడెను. జీవనాథుడేమ్చుచు, నబలవోలె శిరము
మోచుకొనుచు నట్లే వీధియరుగుపై బడిపోయెను. తోడనచ్చువారాతని
లేవదీసి ధైర్యముగొల్పుచు వేదాంతవాక్యముల జీవితసారమంతయు
బోధింపుచు లోనబ్రవేశ బెట్టిరి. ఆగృహము, నాయుద్యానవనము,
మాలతీకరపరిపోషితపుష్పలతానికరములు, వేయేల దేనింగాంచినను
జీవనాథుని నయనములకివియెల్లను బెనుభూతముల్గతి గానవచ్చు
చుండెను. అతడు పాషాణములు బగులునట్లేడ్చుచుండెను. ఏమో
పిచ్చివానివలె తారలలెక్కించుచున్న శరశ్చంద్రునకీకలకలము భం
గకారణమగుటచే నాతడు భటునొకనిబిలచి "అదిగో! జీవనాథుడు
వచ్చినట్లన్నది. నీవుబోయి వాని నిచ్చటకు గొనితా"మ్మని బంపెను.
ఆతడుబోయి తోడనే జీవనాథునితో నిందుబ్రవేశించెను. పాపము!
జీవనాథునకిపుడు దనయేకపుత్రిక మరణించిన శయ్యకెదురుగ నిలచి
యుండుటచే లోని శోకరసమంతయు దరంగమునై పైకి వెల్లివిరియ
జొచ్చెను. పక్కవారలేమో శాంతవచనముల యథావిధిగ నాతని
నూరడించుచుండిరి. శరశ్చంద్రుడుగూడ నాతనినోదార్చి "అయ్యా!
కడచినదానికై వగలబొగులుచు నబలగతి నురపిల్లుట పురుషలక్షణ
ముగాదు. ఇట్టిపట్టులనే ధైర్యమనలంబింపవలయునుక్షమించి నేనడుగు
వానికెల్లను సరియైన జవాబులీయవలసియుండును. మీరు జెప్ప
యుత్తరములపైననే నీయభియోగమంతయు నాధారపడియుండును.
ఇట్టితరుణమున మీవిచారముల బారద్రోలి స్వస్థతవహింపుము"
యని బుజక నెట్లకేలకు జీవనాథుడించుక శాంతినొంది" బాబూ!
తమరధికారులు. తమరుశలవిచ్చినట్లు జబుగవలసినదేదో జబిగి
పోయినది. మీ రేమియడుగదలచితిరో యడుగవచ్చును. నే నతింగి

నంతవఱకు సర్వము నివేదించు కొందును" యని హీనస్వరంబున బలికెను.

శర:—సరే! మీదేయూరు?

జీవ:—అయ్యా! నాదిదేయూరు. యీగృహమునాస్వంతము. ఈపట్టణమున నిప్పటికి సుమారెనిమిది, పది, మాసములనుండియు జీవించుచుంటిమి, కాన నిప్పటికిదేయూరని జెప్పుకొనునలసివచ్చినది. ఇంకొందును నాకెట్టి సంపదయును లేదు.

శర:—అయిన నంతకుబూర్వమే యూరనుండెడి వాడవు.

జీవ:—రంగూన్ నంది.

శర:—మీదే కులము.

జీవ:—మేము కళావంతులము.

శర:—ఇపుడు చనిపోయిన యామె నీకేమికావలయును?

జీవ:—అయ్యో! అంతమాత్రమెరుంగరా? బాబూ ఆమెయే నాయేకపుత్రిక. నాభాగ్యదేవత యంతరించిపోయినదికదా? నాకల్ప వృక్షముగాలిపోయెగదా?

శర:—అదిగో—సుఖముల నీవజ్ఞానమున బడిపోవుచున్నావు. ఇట్లేడ్చుచున్న నెట్లు? కథ యంతయు ముందున్నది. ఆమె వయస్సెంత?

జీవ:—క్షమింపుము బాబయ్యా! దుఃఖోద్రేకము బట్టజాలక బోతిని. ఆమెకిపుడు యిరువదిరెండు వత్సరములు.

శర:—మీకు బుత్రసంతానము లేదా?

జీవ:—లేదు—లేదు నాకింకెవ్వరును లేరు. ఇంకనా పరమేశ్వరుడుదక్క నీజగమున నాకు నా యను వారెవ్వరును లేరుతండ్రి!

శర:—మీభార్యయో?

జీవ:— అయ్యో! నాభార్య నేటికెనిమిదేండ్లక్రిందటనే గతించినది.

శర:—మీవృత్తియేమి? అనగా మీజీవనమేగతి జేయు

చుంటిరని నాభావము.

జీవ:—అయ్యా! మాకుబూర్వముపెద్దలార్జించిన యాస్తికొంత యున్నది. దానిచేతను కొంచెము సంగీతవిద్యచేతను జీవించుచుంటిమి.

శర:—మీఅమ్మాయికి వివాహమైనదా?

జీవ:—(ఆలోచించి తల పంకించుచు) లేదు.

శర:—మనవియేమి జేసితిరి?

జీవ:—మేము కళావంతులమగుటచేతను దగినవరుడు లభింపకపోవుటచేతను మాకులాచారమునే నడుపుకొనుచుంటిమి.

శర:—అనగా?

జీవ:— పెండ్లిమాత్రము లేక గంధర్వులగు నెవ్వరినో యొకరిని నమ్మి యుండుటయే

శర:—సరే తెలిసినది. నీయీమ వచ్చినపిదప నిట నెవ్వరి పాలైన జిక్కినదా?

జీవ:—ఊఁ—చిత్తము...ఏదోనంజి.

శర:—వా రెవ్వరో నేనెఱుంగ వచ్చునా?

శరశ్చంద్రుడీ ప్రశ్నపైచుసరికేలనో నారాయణచందు తన ముఖ మవ్వలివంకకు త్రిప్పుకొనియెను. అధికారులముందు దన చరిత్రమింక బయలుపడునని యాతడు లజ్జితుడయ్యెగాబోలు. కాని జీవనాథుడాప్రశ్న కెట్టి యుత్తరమీయక దలవాల్చి యూరకుండెను. శరశ్చంద్రుడాతని యోచన నెఱింగి "సరిలెండు. మీకభ్యంతరమున్న చో జెప్పనక్కరలేదు. అది మనకంతయావశ్యక విషయమునుగూడ గాదు లెండు. నిన్నరాత్రి యీయింట నెవ్వరెవ్వరు త్రించియుండిరో జెప్పగలరా? "యని యడిగెను.

జీవ:—నేనును నాసేనకుడు రామోజీయునుక్రిందియంతస్తున నిద్రించియున్నాము పైన నీవసారాలో మామాలతి సేవకురాలగు శ్యామలయు నీగదిలో మాలతియు నిద్రించియుండిరి.

శర:—ఇతరు లెవ్వరును లేరా?

ఏలకో జీవనాధుడీ ప్రశ్నమునకుగూడ బదులొసంగక యిల వాల్చి మిన్నకుండెను. అదిగాంచి శరశ్చంద్రుడాతడేలనో సందేహించు చున్నాడని గనిపెట్టి యొక్కచిఱునవ్వుమాత్రమునవ్వి మాలతి గదిలో నామె ప్రియుడు గూడనున్నాడని యెటింగిగాబోలు దల పంకించి కొంతవడి యూరకుండెను. పిదపనాతడు "అమ్మా! ఒక్క సంగతి—మీఅమ్మాయి జుట్టుగాని నెఱసియున్నదా" యని బ్రశ్నించి యాతడేమి జెప్పునో యని యతని మొగమునకే దృష్టినిలపి యుండెను.

జీవ:— అయ్యో! రామ! రామ! కసికూనబాబూ! ఒక చెంపనుగొట్టిన బాలునొకచెంపగొట్టిన నీరుగారు బాల. దానిజుట్టి త ద్వారగ నెఱయుటెట్లు? యనుచు గంటదడివెట్టుకొనియెను.

శరశ్చంద్రుని మొగమేలనో వికసించెను. సన్నని యాతని మీసముల క్రింద నధరముపై చిన్న నగవుగూడ గాననచ్చినది: తోడనేయధి విద్యుల్లతవోలె మేఘగంభీర సదృశమైన యాతని భీకరాకారమున విలీనమైపోయినది. ఆతడింక నేమియు బలుక లేదు. కొంతతడవేమో యాలోచించుకొని "సరయే! ఇపుడడుగనలసిన యావశ్యక విషయము లింకేమియును లేవు" యని వెడలిపోవుచు మఱల నేలకోదిగివచ్చి "అమ్మా! యొక్కవిషయమడుగమరచితిని. మీశ్యామలకు వయస్సెంత?"యని ప్రశ్నింప జీవనాధుడు "రమారమి ముప్పదియైదుండునను కొందు" ననియెను. శరశ్చంద్రుడు వెడలిపోయెను.

2

పార్థివేశ్వరా! తమరట్లు దినదినమును నిద్రాహారములుమాని, వ్యాయామమును విడచి కృశించిపోవుటకు గల కారణము నాతో

గొంచెమైనను జెప్పవాదా? తమ శరీరస్థితి గనుగొనుటకు గూడ నాకు సూక్ష్మలేదా? మీరెంత నిరాకరించినను, నాపై మీకెంత యసూయతగలిగినను యెన్నటికైనను నేను మీపదదాసినేగద? అట్లయెడ మీరన్యథాభావింపబలదు. అయ్యో! మీరట్లుమంచము బట్టి యనుదినమును గృశింపుచుండ మిమ్ముజూచుచు నాప్రాణము లెట్లోర్వగలంపు? మిమ్ములనిడచి నాకెట్టాహారము నోట బోవును? నాచేతులకు మీకాశ్రయము గల్గినను, వనున్న మీరెంత హేయముగ జూచినను సరే, నేను మాత్రము మీపాదపద్మములవిడచియుండనిమిష మైనను మేన ప్రాణముల నిలుపజాలను. మీశరీరమున గల వ్యాధి యెట్లున్నదో, మీకుబుద్ధి హఠాత్తుగ యెట్లుదో యిదీనురాలి కెఱిగింప రాదా? ఎంతటి యప్రియురాలనైనను నేను మీసహధర్మచారిణిని గానా? మిమ్ము నాబహిఃప్రాణముగ జూచికొనుచు నాదినములవెళ్ళ బుచ్చుచూట మీకెరుంగరా? అట్లయెడనావద్ద నిదాక్షిణ్యమేల? నాపై నిర్దయ యుగ్రహమేల? మీవ్యాధితో బాటే నామనోవ్యాధిగూడ నేల వృద్ధిజేసెదవు? మీపాదములకిదే నమస్కారము. కరుణనలచిన నాపదరింపుము. నామొరలాలింపుము. నన్నుమన్నింపుము" అనుచు దుర్గాభాయి ప్రాణేశ్వరుని పాదకమలములపైబడి బొలబోరోయని యాక్రందించుచుండెను. ఆమె యాక్రందనధ్వని సహజసౌందర్య నిలయంబులగు నామె నయనపంకజములనుండి కన్నీటివెల్లువలు గాలువలుగా నుబికి వక్షముల జాలువార, నాథునిపాదకమల యుగళమును దడిపివైచుచుండెను. ఆమె ముఖమెట్లనడియెను. కనులగాటుకయంతయు గరిగి స్నిగ్ధపరిభాభాసురంబులగు నామె కపోలయుగళంబున కొకవింత చెలువమునల్పించెను. పాపమామె బైటచరంగున నొకచేతగన్నీటి ధారలనుడిచికొనుచు, రెండవచేత ప్రియుని పాదముల గట్టిగనదిమి వక్షమునజేర్చుకొనుచు, మృగీలోచనంబుల నాతని ముఖాంబుజ మును లీక్షింపుచు, రవికిరణాశ్చే బెల్లుడికిన సరసీరుహమువలె బొంగిపోరలి వచ్చు ముఖముతోన నాపుకొనుచు "ప్రాణేశ్వరా! ఇంకనైన నెల

వీయరా?"యని దీనంబుగ బలుకునపుడు భీతహరిణేక్షణ యనుండము సార్ధకబరచుచుండెను.

దుర్గాభాయి నారాయణచందు భార్య. పాపము! నారాయణ చందిపుడు వ్యాధిగ్రస్తుడై మేశపై రెండవయంతస్తున నొక గదిలో మంచముపై బడియుండెను. ఆతనిపాదపులకడదుర్గ పిచారగ స్థానమందు కూర్చొనియుండెను. పాపమామెయనిన చందునకేలనో యసూయత. ఆమె యెల్లపుడును వ్యాధిగ్రస్త. బలహీనురాలు. ఆకారణముల చేతను, సహజముగ దాను దుస్సహవాసముచే జారుడిగుటచేతను, చందునకామె పొందనిన రోత. ఇంతనరకాతడు దనసౌభ్యపోతమును మాలతీభాయి మోహవాగ్ధిపైనిడి విచ్చలవిడిగ విహరించెనుగాని కొల్లది దినముల క్రిందటనే యామహాసముద్రము ప్రళయకాలాబ్ధిల మహాగ్నిజ్వాలలనింకిపోయెను. ఆతనికి మనోవ్యాధి యంకురించినది. ప్రియురాలి యకాలమరణమునకు దుఃఖింపని వారెవ్వరు? కాని యాతని యాదుఃఖమాతయు దుదకు వ్యాధిబరిణమించినది. ఇపుడా వ్యాధియాతని మంచమెక్కనంతటి యవస్థకుగూడదెచ్చినది. భర్తకు దనపై నెంతయసూయత యున్నను, దుర్గాభాయిమాత్రము పతినే దైవసమానునిగాజూచికొనుచునారాధింపుచుండెను. ఇపుడామెయెన్ని గతుల ప్రశ్నింపుచున్నను భర్త పలుకుటలేదు. సరి గదాతనముఖావలోకనమైనను జేయుటలేదు. పెడమొగముబెట్టుకొని పండుకొనెను. అతడు దన్నెంత నీచముగజూచుచున్నను, దన్నెంత శత్రుభావగ దలంచుచుండినను దుర్గమాత్రమాతని సేవలయందెట్టిలోపమును జేయుచుండుటలేదు. ఆమె కమోష్ణభాష్పబిందుప్రళయాకటిరేఖాతని పాదములపై నులివెచ్చగ బడియెను. ఆతనిశరీరము బులకరించెను. తోడనే యాతడామెవంకదిరిగి "ఏడ్చుచుంటివా?" యని యడిగెను.

దుర్గశోకాశ్రుప్రవాహము క్షణములో నానందాశ్రుప్రవాహముగ మాతి పోయెను ఆమెయిపుడు శోకమో యానందమో దేని ననుభవించు చుండెనో దెలిసిజాలకపోయెను. పతినేడు దన్ను సాదరముగ బరా

ముగ్ధుడైనాడు. ఎతసినోట వెలువడిన యాకుశల ప్రశ్నయొక్కటియే యా మెకిపుషు వెలలేసిరతనాల మూటచుమెయ్యెరు. ఆ మెసుహాదానంద సాగరమున నీమలాడిజొచ్చెను.

దుర్గ:— ఏమ్చుచుటివా? యని యడుగుచుటిరా? ఏమ్చు గాకున్న నిపుడు నన్నిసనచ్చునా? మీరెట్టిచూతనసనుభవించుచున్నా రో చెలుపకున్నాకేమ్చనచ్చుచున్నది. దయయుంచియ తమాశ్రిము జెప్పరాదా?

నారా:—ఇపుడు నాకెట్టి భాధయునులేదు. నీస్నహామ్ము.

దుర్గ:—ఎక్కడికిబోమ్చుట? మిమ్మున్నిడచిబోమ్చుటకు నాకి కెంపు దామ్చిలదు. నేను మీపదములనడనే యుంచుకు.

నారా:—సరే అయిన నట్లేయుండనివచ్చును.

దుర్గ:—అంతకన్న నాకు గావలసినదేమున్నది? మీరశరీరమ్చి యెట్లున్నదో జెప్పరా?

నారా:—(విసుమ్రతో) చెప్పలేదా? ఇపుడేమీయనులేదని.

దుర్గ:—ఏమియనులేకున్ననునిదమిత్థ్మిణించిపోమ్చుటయేమి? ఇట్లు మాచముబట్టి పోమ్చుటయేమి? ఇదంతయు నాకర్మమా?

నారా:—నీకర్మముగాదు. నాగోహాచార ఫలమిది.

దుర్గ:—అయ్యో! అట్లలబలికెదరు. మీరు నిజముగ దేని చేతనో భాధబడుచుటిరని నిశ్చయము. నాకడనేల దాచెదరు? మీరు జెప్పకున్నను మీశరీరమే జెప్పచుటలేదా? ఎంత భయంక రాకారమునచ్చినది? ఎంతలో నెంత మాంస్పసంఘటిల్లినది? ఆ భాధ యేమో జెప్పరాదా? ఎంతకాలమీదాపరికము. ప్రతివ్యాధికిని మం దులుగలవుగదా? ఏదేనియొషధసేవజేయకున్న వ్యాధికుదుటయెట్లు!

నారా:—మందులు లేకపోలేదు. ఉన్నపిగాని యీమనో వ్యాధికి మాత్రము మందులేదు.

దుర్గ:—అట్లయిన మీరు మనోవ్యాధిచే బాధపడుచుటిరా? మీకి తటి మనోవ్యాధి గల్గునంతటి కారణమేమి వచ్చినది?

నారా:—నేనట్లంటినా? అయినపొరపాటు. అన్ని వ్యాధులకును మందులుగలవుగానిమనోవ్యాధికిమాత్రము మందులేదని నాయూహ. అంతేగాని నేనుమనోవ్యాధిచే బాధనొందుచుంటినని కాదు. నాకిపుడే రోగమునులేదు.

దుర్గ:—మీరట్లన్నను నేనుగూడ యోజించుచుంది మీకు మనోవ్యాధియేమో యని.

నారా:—నీయోచనలతో ప్రయోజనమేమి? నాకీర స్థితి నీకన్న నేనుబాగుగ నెఱుంగుదును.

దుర్గ:—అట్లయిన నాయోచనలతో మీకు బనిలేదు? కష్ట సుఖముల మీకునేను సహభాగినినిగానా? నాకంతమాత్రము స్వేచ్ఛ నొసంగబాలరారా?

నారా:—అబ్బా! నాకాయాసముగనున్నది. ఇక్కనన్ను మాట్లాడించకుము.

దుర్గ:—మీకు గావలసినయుపచారములెల్ల జేయుటకు నేను సిద్ధముగానున్నాను. ఏవ్యాధియులేకున్న నాయాసమేల కలుగును.

నారా:—ఏమియు లేదని యెన్నిసార్లు జెప్పనలయును?

దుర్గ:—మీచిత్తము. మీరుసౌఖ్యముగానుండుటెనాకోర్కె.

నారా:—సరే.

దుర్గ:—పోనిండు—మీమనసమునసేకోర్కెయున్నదో జెప్పరా?

నారా:—నాకెట్టి కోర్కెలును లేవు. నేను గర్భవతినిగాను.

దుర్గ:—నవ్వుచు"అబ్బా! మీరెట్టి చమత్కార పురుషులండీ? మగవారు గర్భిణులెట్లగుదురో దెలియకున్నది. అది మీకడ నేర్చుకొనవలయును. పోనిండు దానికేమిగాని సాధారణముగ మనోవ్యాధియేకోర్కెయు, నెట్టిచింతలులేక బుట్టుగదా?"

నారా:—అవునుగాని నాకు మనోవ్యాధియని యెవ్వరను చున్నారు?

దుర్గ:—నేననుకొనుచున్నాను.

నారా:—ఎట్లు?

దుర్గ:—మీ నడవడినిబట్టి. మీ మాటలనుబట్టి. మీరొందు శ్రమనుబట్టి. నిదాహారములులేక దినదినమును కృశించుటబట్టి.

నారాయణచందేమియు బలుకక యొక్క- నిట్టూర్పుమాత్రము పెదవులు కంపించునట్లు విడచెను. దుర్గ "అదేమో నాతోజెప్పరాదా?" యని మఱల బ్రశ్నించెను.

నారా:—ఇంకేమిచెప్పెను కొలదిదినములలో నేనుకులాసాగా నుండగలను. నాకేవ్యాధియునులేదు.

దుర్గ:—పరమేశ్వరు కృపవలన నట్లే లేకుండుగాక.

ఇంతలో గోడపైనున్న గడియారము "టంగు, టంగు"న బది గంటలగొట్టెను. క్రిందపండుకొనియున్న గోపాల్ చందు మేలుకొని మెల్లపైనుండి పైకరుదెంచి "అమ్మా! దుర్గా! పదికొట్టినట్లున్నది. అబ్బాయికి మందుసీయవలయును. ఇప్పుడొక మోతాదుసీయవలసి నదని వైద్యుడుజెప్పియున్నాడు. అబ్బాయి మేలుకొనియున్నాడా?" యని బ్రశ్నించి తిరిగి తన శయ్యకేగెను. దుర్గ "మేల్కొనియే యున్నా"రని చూతనికి బదులుజెప్పుచు బల్లపైనున్న సీసాలోనిమందు కాచపాత్రలోబోసి భర్తకందిచ్చెను. నారాయణచందు "శిరోవాతము ఉదరశ్లేష్మము. బాగు, బాగు. అయ్యో! నాకేమందులెందుకు, రామ; రామ!" యనుచు నేమో గొణుగుకొనుచు నెట్లోదానిని నోటబోసి కొనెను. క్రిందనుండియే వృద్ధగోపాల్ చందు "అమ్మా! దుర్గా! జాగ్రతగాబండుకొనుము. దీపముజాగ్రత"యని కేకవైచెను.

౮

మఱునాఁడుదయమునసే శరశ్చంద్రు డగాధమగు నీకేసును గూర్చి యాలోచించుటకై సూపరెంటుగారి బసకేగెను. అంతకు

బూర్వమే పదన్శింగుగూడవచ్చి దొంగగారికెగురుగ నొక యాసన మలంకరించి యీమరంతమునుగూర్చి వారిఱువురు నాలోచించుకొను చుండిరి. కానివారికేమియు బోధపడుటలేదు.శరశ్చంద్రునిగాంచిదొర గారు సన్మానపూర్వకముగ నాతనికొక యాసనముంజూపి యంకు గూర్చునగోరెను. శరశ్చంద్రుటట్లే యట నాసీనుడైకొం డవడికి వారి కిట్లు సంభాషణ ప్రారంభమయ్యెను.

సూపః—శరశ్చంద్! పోలీసుకర్మచారులలో నెల్ల నాకు మ్ము బ్రిఖ్యాతివహించిన నీయట్టిదిట్ట యిట్టిసమయమునసీయూరనుండుటచే మేమెంతయు సదృష్టవంతులము మేమిఱువుర మెంత యాలోచించి నను నీకేసు విషయమై మాకేమియు బొలుపొప్పుటలేదు. ఇందు నీయుద్దేశ్యమేమో దెలిసికొనవలసియున్నది. నిన్నటి శవపరీక్షా సమయమునకు సరిగ నీవు రాకుండుటచే నీవూహ లేవేమోయని చింతించితిని. కాని పిదప నీకెల్లసంగతులును దెలిసియేయుండును. ఇన్నితప్పరకు నేగాంచిన యభియోగములలో నిట్టి విచిత్ర ప్రదర్శన మెన్నడును గాంచియుండలేదు. నీవు హత్యారంగములలో నిట్టివిచిత్ర ప్రదర్శనమెన్నడును గాంచియుండలేదు. నీవు హత్యారంగమును బరీక్షించి యుందువని దలంచెదరు.

శర:—అయ్యా! తమరు నాయందెల్లపుడును సదభిప్రాయము గలిగియున్నవారలగుటచే నన్నింతగ బ్రశంసించుచుండిరి. అంతియె గాక తక్కుంగల రక్షకభటాద్యక్షులకన్న నాపరిజ్ఞావిశేషము లెక్కు డుగావని నాయభిప్రాయము. ఎట్టయినను తమవంటి యధికారులకడ బనిజేయుచున్నంతకాలము మేము మాశరీరముల దాచికొనక, యావచ్ఛక్తిని వినియోగించి, ప్రాణములర్పించనలసివచ్చినను సంశయింపక, యెంతటి విపత్కార్యములనైనను బనిజేయుచుందుము. నిన్నటిశవపరీక్షా సమయమునకు నేను లేకుండుటకు చాలగాధకలదు గాని తఱువాత దైవకృపచే సరిగా నావేళకువైద్యశాలకేగిశవమును జూడగలిగితిని. పిదప, హత్యనడచిన యాగృహముకూడ బరీక్షించి

యాయిటియజమానికడ్డవలయుసంగతులెల్లను దెలిసికొంటిని.

సూప:—నీవట్లు చేయుదువనినే నెఱుగుదును. కానిశవపరీక్షా సమయమునకు నీవురాకుండుట కేదో విత గలదంటివి. అదియే విషయము?

శర:—ఈహత్యా రహస్యమే.

సూప:—ఎవిూ? ఈహత్యవిషయమై నీవంతకు బూర్వమే యెఱుగుదువా?

శర:—చిత్తము—కొంతవఱకు.

సూప:— ఆశ్చర్యము. నీప్రజ్ఞా మహావిూహనిలె గాన నచ్చు చుంటివే అని నిశ్చేష్టుడయ్యెను. ఇంతలోనుకును మౌనముద్ధ వహించియున్న మదన్‌శింగునకే కడపటి వాక్యములు మేలుకొలుప నాతడుకూడ నాశ్చర్యాబ్ధి మునిగిపోయెను.

శరశ్చంద్రుడు దొరగారు దన్నింతగా మెచ్చుకొనుచున్నను గర్వాంధుడుగాక సవినయముగ హత్యజరిగిన నాటిరేయి, తనకును హంతకులకును జరిగిన సమావేశమును, తనబంధమును, పిదప విముక్తియు మున్నగు నంశములెల్లను సవిస్తరముగ నెఱింగించెను. అతడాకథ జెప్పునంతసేపును, దొరవారును, మదన్‌శింగును, భయ సంభ్రమాబ్ధులతోతదేకదృష్టినాతనిముఖమండలమువీక్షింపుచుండిరి.

శరశ్చంద్రుడు తన కథ నంతయును జెప్పెను. దొరగారొక్క నిట్టూర్పును విడిచి "అట్లయిన మాలతిని జంపినవాడు వారేయైయుండరా? లేకున్న వారికిని నీహత్యా రహస్యమునకునుసంబంధమేమైన నున్నదా? హత్యవిషయమై నీవేమాలోచించితివి"వని యడిగెను.

శర:—ముఖ్యముగా వారే జంపియుండవలెను. వారేదో హత్యను చేయదలంచుకొనినట్లు వారి సంభాషణమూలమున నే నెఱింగితిని. కాని అది మొట్టమొదట దెలిసికొనలేక పోయితిని.

సూప:— వారి కార్యక్రమమును కొనసాగించుకొనుటకే నిన్ను బంధించియుండరు

శర:—నిశ్చయముగా నందులకే. వారీవరకు నన్నెటింగిన వారే యైయుండవలయును గాని వారిని మాత్రమునే నెన్నడెరుంగను.

సూప:—హత్యాపరిదేశమును మీరు బరీక్షించి తెలిసికొనిన విషయమేమి లేదు?

శర:—మిక్కిలి ఆశ్చర్యకరమగు విషయము నే దెలిసికొంటిని. నేదలచినట్లే నిజమగునెడల యూహించబడిన యామె మాలతీ భాయి గాదని దలంతును.

దొరగారును మదనశింగును గూడ నాశ్చర్యమున బ్రతిమల శిలె స్తంభించిపోయిరి. వారినోట మాటరాకుండెను. ఒకలెల్లను చెమ్మటగ్రమ్మిరి. దొరగారు వెనుకకు జేరబడి శిరమున రెండుజేతుల నునిచి కనులమూసికొని యాలోచింపసాగిరి. మదనశింగుమాత్రము శరశ్చంద్రుని ముఖమునే దృష్టినిల్పి "ఈతడుపిచ్చివాడు. ఇపుడీతని మతిచలించిపోయినది "యనుచు నేమోయాలోచించుకొనుచుండెను.



కొంతవడికి దెప్పిరిలి కనులవిచ్చి దొరగారు శరశ్చంద్రునిజూచి "శరశ్చంద్రబాబూ! నీవ్యూహము లన్నియు బద్మవ్యూహములు. నీయాలోచనలకంతములేదు. నీపలుకుల యందిలి గూఢార్థమును గ్రహించునంతటి సామర్థ్యముపరమేశ్వరుడు మాకనుగ్రహించియుండ లేదు. నీమేధాశక్తిని బరిసంశింపమేము సమర్థులముగాము. కాని మాలతిశవమును మేముకనులారగాంచియుంటిమే. ఒకవేళ మేమామె నెరుంగక పోయినను యామెజనకుడుగూడ కన్నగూతురు జనిపోయె ననిగదా యట్టిదుఃఖసముద్రమున మునిగియున్నాడు. ఆశవమామెదో కాదో యాతడుగూడ గుర్తింపజాలనంతటి మూఢచక్రవర్తి లోకము నగలడా యను ననుమానము. ఏమో నీమాటలు మాకేమియు నర్థ

ములు గాలేదు. అట్లు దలంచుటకు నీకు గలకారణమేమో దెలుప వలయును".

శర:—అయ్యా! ఒకవేళ నేనుగూడ బారపడియున్న బారపడ వచ్చును. అందు దప్పేమియును లేదు. అన్నివిధముల నాలోచించినచే గాని యభియోగముయొక్క నిజస్థితిదెలిసికొనుటకష్టము. లేకమీరు సెలవిచ్చినట్లులామె తండ్రిమాత్రము బారబడియుండగూడదా? ఏలనన, శవము దనకుమారిత నిత్యముశయనించుపాన్పుపైన నేయున్నది. దానికి శిరము లేదు. శవమునకు గట్టియున్న వస్త్రములు గూడా నాగని తనయవేయని దెప్పచున్నాడు. అదియునుంగాక నాతడు దుఃఖోద్రేకమున గన్నులనైనను జూర్తిగావిచ్చియెరుంగడు. అతనికి జగమంతయు నంధకారబంధురమైయున్నది. పైకారణములబట్టి నిశ్చయముగనా జనిపోయినది తన కూతురనియే యాతడు భావించియేయున్నాడుగాని యాశవము తన తనయదియే యగునో గాదో యని యోజించియుండడు. అట్టి విపత్సమయమున నాతనికట్టి యనుమానకరంబగు నాలోచనయుగూడ దట్టియుండదు. ఆతనికేగాదట్టి స్థితిలోనున్న యెట్టిమానిసికైన నట్టి యనుమానము దయింపగారణముండదు.

సూప:—అయిన నీవెట్లిపుడు నిశ్చయింపజాలితివి?

శర:—పరీక్షను బట్టి.

సూప:—అది యేవిషయమున?

శరశ్చంద్రుడు దనజేబులోని యొక పొట్లముందీసి దొరగారి జేతబెట్టి "ఇవిగో. ఇవియామరణించినస్త్రీకేశఖండములు. కత్తిరించుటనెగి పరపుపైబడియుండగా వీనిందిసికొని వచ్చితిని. చూచితిరా? ఇవి సహజముగ శ్వేతములయ్యును రుధిరమునంబడి రక్తవర్ణముందాల్చియున్నవి. ఇవికొంచెము వయసుమీరిన కాంతవియైయుండవచ్చును. మాలతియే మరణించియున్నచో యీకేశములామెవిమాత్రముగావు. ఆమె వయస్సిఱువది రెండేండ్లనియు, యామె కుంతలము లించుక

తయు నెఱసియుండలేదనియు యీమె తండ్రియే జెప్పియున్నాడు. దీనింబట్టియుఁగ వధింపబడిన యీమెమాలతిమాత్రముకాదని దెలియుచుండలేదా?

సూత:—నిమెధాశక్తి వర్ణింపజాలమని యీవరకే జెప్పియుంటిమి శరశ్చంద్! ఇంతయోచనాపరుడవని యీవరకెన్నఁడు నే కేసునను గూడ నెఱింగియుండలేదు. నీవచనములన్నియు సప్రమాణములుగా గానవచ్చుచున్నని. అయిన మరణించినయీమె యెవరో గ్రహింపగల్గితివా?

శర:—ఆసంగతినే నింకను నిశ్చారణజేయజాలనుగాని మాలతి మాత్రము మరణించి యుండలేదని నాయూహ.

సూత:—ఈసంగతి జీవనాథున కెరిగించియుంటివా?

శర:—సుస్థిరమగు సంగతి నే నెఱుఁగునంతదనుక నెవ్వరికిని జెప్పదలకొనలేదు. నాకీసంగతి దెలిసినట్లెవ్వరెఱుంగఁగూడదు. ధాన నానేకానర్థములు ప్రాప్తించును. దీనింగూర్చి యికను నిదర్శనముల సంపాదింప వలసియున్నది.

అంత మదన్‌శింగు శరశ్చంద్రునుద్దేసించి "అయ్యా మీరు చెప్పినట్లు మాలతియేజంపబడియుండనియెడల, హంతకులింకెవ్వరినో జంపి, మాలతిపాన్పుపై బడవైచుకొందురుకదా? అయినచో మాలతియే మైయుండును? నాబుద్ధికాలోచింపఁగ మీమాటలయందు నాకు సత్యముగోచరించటలే"దనెను.

శర:— మదన్‌శింగ్! నామాటలు నీకుసత్యము దోపకపోయిన పోనచ్చును. అవిసత్యములని దగినప్రమాణములు దొరకనిదే నేనుగూడనమ్మజాలను. అయినను కార్యక్రమమునకేదేనియొక నిశ్చారణగావించుకొని దానింబట్టిమిగతా కేసునంతటినిబయటికిదీయవలయునునీవింకను గొత్తవాడవు.అట్లని నేనుగొప్పవాడననిగాదు. నాయూహా ఈయభియోగమున ముఖ్యముగ నాకు నీసహాయమత్యవసరము. మనమందరమేకీభవించిపూర్తిగబరిచేసినగానియిట్టిసుర్ఘటకార్యములు.

సాధించుట కష్టతరము.

మదన్:—నేనట్లంటినని మీకు నాపై యాగ్రహము మాత్రో ముపలకు. మీరు జెప్పినవిషయములబూర్తిగ దర్శించినవేగానిభయములు బడనేరకు. అందుకొఱకై నేనట్లు ప్రబ్రించవలసియున్నది.

శర:—నాకు కోపమెన్నటికినిలేదు. ఈజన్మములో నెన్నడైన నది యుండబోదు. నీవన్నట్లొన్వైనసెనుపుప్రశ్నల వేయుచుండుటయే మంచిది. అప్పుడుగాని మనకు యథార్థస్థితిగోచరింపదు. అంతవరకెట్టి కార్యమైనను సాధింపనేరము. నీవు జెప్పినట్లు మాలతియే మైనదో మాత్రము నేనింకను జెప్పజాలనుగాని యొకవేళ మాలతినెవ్వనో యేకార్యార్థమో హరించి, యింకనెవ్వరామెకై ప్రయత్నించి గనుగొనకుండుటకై వేఱొక్కరిజంపి యామె శయ్యపైబడుండబెట్టి యుండగూడదా? అందుచే మృతిజెందిన దామెయేయని దలంచి యామెకై వెదుకబోవు వారుండరని వారియూహ. ఇంకొక్కసంగతి. మాలతిని హత్యజేసిన నాటినుండియు నామె నేనకురాలకు శ్యామల గూడ గనబడకున్నదట. ఒకవేళ నామకర్మిష్ఠులు శ్యామలనే జంపి ఇట్లుగావించియుందురేమో? శ్యామల మాలతికన్న వయసున బెద్ద యైనను యిరువురు నొకేమాదిరి స్థూలకాయలు నున్నతులై యుందురు. ముఖములభేధముండుటచేతనే యామకర్మిష్ఠులు శవమునకు దల లేకుండ గోసియుందురు. ఏమైనచు మన మింకను నిశ్చితాభిప్రాయమును వెల్లడిజేయుటకు జాల నిదర్శనముల సంపాదింపవలసియున్నది ఆభియోగమునాటయెట్లున్నను హంతకుల సమాచారముల బూర్ణముగ నెఱుంగవలసియున్నది. అగ్నియన్ను బంధించిన వారికిని యీహత్యకును సంబంధముండి తీరవలయును. వారుజూడగ సామాన్యులవలె గానవచ్చుటలేదు. వారి యీగడ గని పెట్టుటకు ముందు మనము ప్రయత్నింపవలసియున్నది.

మదన్—అయ్యా; మీయాలోచనలేమో నాకించుకంతయు నర్థమగుటలేదు. నేను స్వతంత్రించి యీకేసున నెట్టి యాలోచన

మును జేయజాలము. కాన మీరే నాకు గురువులై నాచేబడిచేయుం చుకొన వలయును. మీరెట్లాజ్ఞాపించిన నట్లేజేయగలను.

శర:—నీవంటి వాని సహాయమబ్బుటచే నిపుడు నాకెంతో ధైర్యముగలిగినది. ధన్యుడనైతిని. ఇంకనాకు సెలవీయనలయును. మఱలరేపు మిమ్ములగలసికొందును. అనిచెప్పి శరశ్చంద్రుడు సూప రెంటుగారి కభివాదనమొనర్చి శలవుగైకొని వెడలిపోయెను. దొరగారి రాతనియో చనములకై తయుమదినలరుచు రాజమార్గమువఱకాతని ననిచి, యెప్పటిసంగతులపుడే దన కెటిగించుచుండవలయునని జెప్పి మఱలలోనికరిగిరి. పిదప మదనశిందుగూడ నాతనికడ సెలవొంది వెడలి పోయెను.

౧౦

వేడివేలుప పరాభ్ని గ్రుంకుచు దనసువర్ణ కిరణజాలముల గలకత్తా నగర సౌధరాజములపై బ్రసరింపజేయ నవియెల్లను బంగరుపూత బూసినకైవడి నయనానందకరములై యొప్పుచుండెను. విహగ మిథునంబులు గలకలారావములొనర్చుచు గూండ్లనుచేరుచుండెను. పవలెల్ల బశులబాంతారణ్యసీమలమేపి, యలసిన గోపకులు బశుల మందల నదలింపుచు, నిండ్లజేరుచుండిరి. పత్తనమేవంకజూచినను మందమలయానిలసేవనార్థమై వెలికి జనుధనవంతుల గుఱ్ఱపుబండ్లు పరువులతోను, చిత్రవిచిత్రములగు నంగళ్ళను, సౌధపంక్తులను గాంచుచు, దృశ్యానందమునొందుచున్నవి దేశీయుల యాశ్చర్యభాషణం బులతోను, నిలువ దీరికలేక నొకవీధినుండి యింకొకవీధికి బ్రయాణీ కుల మోసికొనిపోవుచు, నిశ్చేష్టులై వింతలజూచుచు ద్రోవసేగు పథికుల గుండెలదరునట్లు "భా. భా." యని యరచు మోటారుబండ్ల తోను, గడుసంకులముగ నుండెను. విపణివీథి నెల్లరును దమకువలయు

సామగ్రుల దీసికొని, కొక్క-మొసంగి, చీకటిబడకమున్నె యిండ్లజేర వలయునను దలంపున వడివడి నడచిపోవుచు, నడుమనడుమదమకడ్డు దగిలి "బాబూ! బాబూ! ఒక్క-రొగిడబ్బిధర్మం—బాబూ" యనుచు వారి వేగమునడంచు బిక్షకుల గసరికొనుచుపోవుచుండిరి. సూర్యుడు క్రమక్రమంబుగ బశ్చిమసముద్రమున మునింగిపోవుచుండెను.

మదన్‌లాల్ చౌకుగడ, నాల్గుగోడ్లుగలియు నొక స్థలమున దీపపుస్థంబముకడ నొకఫకీరు గూర్చుని చేతనున్న కొబ్బరిబుట్టపై జిలిమిలోని హుక్కా-మాటిమాటికి బీల్చుచు, బ్రహ్మానందమునమునిగి దేలుచు, తనకువచ్చిన తత్వజ్ఞానమెల్లను బ్రేక్షకుల వీనుల దిన్నగిం చుచుండెను. అతనికిరమారమిముప్పది యేండ్లుండవచ్చును. పొడగుపాటి గడ్డము—నల్లనిముఖచ్ఛాయ, యెఱ్ఱనిదలగుడ్డయు—బాదములవఱకును వేలాడు పెద్దయంగీయును నాతనిమస్తులు—తొడక్రింద చింకిగోని గుడ్డలో బిగువుగ గట్టిన బట్టలమూటయొకటిగలగు. అతనితత్వములు గొందరి పామరహృదయముల నాకర్షింప వారుగొంతవడి యాతని కడ నిలచి, యతనిగాననామృతసాగరమున గొంతవఱకీది యీది, మై మఱచి, వెడలునపుడొక కాసు నాతనికడవైచుచు"మహానుభావుడు. యేదాంతి— గట్టిముండాకొడుకు. గేనం ఎఱిగినపెభువు" యనుచు బలుగతుల నాతని స్తుతించుచుండిరి. కాని యాతడు వాటి స్తోత్రపాఠ ముల లెక్కింపక, వారికాసులనైకొనక, యర్ధనిమీలితనేత్రుడై గాన వర్ణమును గురిపించుచునేయుండును. కొందఱాతడెవడో మహాయోగి యనియు, మరికొందరు కానుజాలదుగాబోలు, ఎంతగర్వమనియును, నానావిధ భూషణ దూషణములొనర్చుచుండిరి. వచ్చువారు వచ్చుచు నేయుండిరి. పోయెడివారుపోవుచునేయుండిరి. యోగివారికాకపోకలపై దృష్టి నిలుపక పాడినపాటనే మఱల మఱలపాడుచు, నానందమున మైమరచుచున్నాడు. కానునకై నిర్బంధములేక పోవుటచే నామార్గ మున పోవు ప్రతిమనుజుడును నందు గొంతతడవాగి యాతనిదర్శన భాగ్యమబ్బినదని సంతసింపుచు పోవుచుండిరి. మేకలమందగతి నొకరి

నొకరనుసరించుటయే వారిపని. జనులు గుంపులుగుంపులుగా దన్ను జుట్టుకొనుచున్నకొలది నాఫకీరు తనగాన వర్షమును ఝంఝామారుతముగా మార్చివైచుచుండెను అతడప్పుడిట్లు పాడుచుండెను.

పాట.

వినరా సదానందయోగీ ముక్తి గనుటకీ తత్వంబెన్నో భైరంగీ ॥ వినం.
మాయజీవిని నమ్మబోకు యీ-కాయమస్థిరమన్న గాదనబోకు ॥ వినం
పాషులింగముపూజలేల పరబ్రహ్మమునీలోనా బరికింప వేలా ॥ వినం
తల్లిదండ్రియు నీకులేరు నీ-యిల్లాలు బిల్లలు నీవెంటరారూ ॥ వినం
ధనము ధాన్యము మనకువద్దు గురు-ధ్యానమే నమ్మినా వినరా నాసుద్దు॥ వినం
వైకుంఠ మెందున్నదోరీ? యిచ్చ వచ్చినట్లెల్లను బల్కరాకోరీ.॥ వినం

పాటజాలించి ఫకీరు పెద్దనవ్వొకటి నవ్వెను. ప్రేక్షకులుగూడ పెద్దపెట్టున నవ్వదొడంగిరి. అంత బోటవినుటచే మూగిన జనసంఘమును ద్రోసిక్కొనుచు వచ్చి యొకయువతి యాఫకీరుముందునిలచెను. ఆమె దాల్చిన వసనములు చింకిపేలికలు. చంకనొక చింకిపీలికల మూటయు నొకచిన్నరాగిలోటాయును గలదు. తలకొంచెము నెత్తిసి యొకచిన్నతప్పవలె గనబడుచుండెను. వయస్సు రమారమీ నలువదేండ్లుండవచ్చును. మోమున వికటహాసము. ఫకీరుముందుకామెవచ్చి యట్లే యాతనిముఖమున దృష్టినిలిపి ఫకఫక నవ్వసాగెను. ఆమె పెడగునవ్వు.—కారణములేని వెడగునవ్వు—గాంచి జనసంఘమంతయు గూడ నవ్వుచుండెను. వారి హాసచంద్రికల నామె యానంద జలధియుప్పొంగి పోయెను. అంతనామె నాట్యముజేయ మొదలిడెను. చేతిమూటను, చెంబును పడిలముగ నాఫకీరుకడ నునిచి ప్రళయ కాలకాళికామూర్తివలె నామె తాండవమాడు చుండెను. ఆమె యున్మత్తయా? ఏమో కావచ్చును? ఈవిచిత్రతాండవము గాంచి దారిపోబోవువారెల్లరు నందునిలచి వారుగూడ నున్మత్త ప్రాయులగు చుండిరి. ఎట్టకేలకామె నవ్వునాపుకొని ఫకీరుదగ్గరగాబోయి యాతని

ప్రథమఖండము.

ముఖమున దనముఖము నిలిపి "నీవుపిచ్చివాడవా"ఁ
హాసమొఁటి గావించిచెను.

ఫకీరు మాట్లాడలేదు. అతడామె వైపుసఁ
ఆమె ఫ్రెంక్కులవంక దిరిగి"మీరెవఁ"
కెన్వరును బలుకాడలేదు. ఫకీరామెంగా

స్త్రీ:—కనబడటలేదా? నేఁ
కాదు—జగన్మోహినిసి హృ హృ హ
అందరును ఫక్కున నవ్వ
యుండెను.

ఫకీ:—నీదేయూ ?
స్త్రీ:—నాదా—
ఫకీ:—నేను ఫ
నదియే యూరు.

స్త్రీ:—నె
బయలుదేరనలసి
న బెప్పదరమూ
కిమ్మిఁచ్ఛబాలి
నామతిము ప

ఫకీ:
గనులెఱుఁగో
కిఁనదో
మాయ?
నాకు బా

నేర్చెద

కావలసి

కొనుటకు నాకు కొంచెము స్థలముజూపితివట్లయిన
ండి నీకుశిష్యురాలనై నీవద్దబాలులు నేర్చికొందును
ర్థే—నాకిల్లు లేదు. వాకిలి లేదు. ఏతోటలోనో బండు
ాడబిచ్చిదానివలెనున్నావు. నీకిష్టమున్నచోట నీవు
ుననే మఱల నిచ్చటికేరమ్ము. నీకు కావలసిన

ు నీవెందుపండుకొనియెదవు?
ట్టనో యొక చోట.
నీతోడనేవచ్చెదను. నాకీయూర
గను. కాన నిన్ను నేడు విడచు
ాడ నందేపండుకొందును.
లము చాలదినములనుండి

ు నాతోరావలదు.

రెండుహస్తముల
మెను బిచ్చిదని
లకు మఱలి
. ఈరాత్రి
సత్రమో,
ాచారము
లనెవ్వ

పక్క—ర
దము"
ది లేక
మెను.

జనులెల్లరును వెడలిపోయిరి. ఎవ్వరోయొకవ్యక్తిమాత్రమాయిసువురి సంభాషణమాద్యంతమును విని తనలో దానేమో యాలోచించుకొనుచు దలపైముసుగునైచుకొని వారి వెబడినే బోయెను.

౧౧

రాత్రియైనది. కలకత్తాపట్టణమంతయు దీపకాంతులలో ప్రతిఫలించుచున్నది. మదనలాల్ చౌకుకడనున్న తోటలోని పాడుమందిరమునమాత్రమెవ్వరును దీపములబెట్టియుండలేదు. దానికిపుడ్డెవ్వరును యజమానులులేక నివాసాయోగ్యమై పాడునడియుటయే యందులకు కారణము. చవితినాటి చందురుడు మాత్రము దనలేవెన్నెల నిగ్గులనాచోటలోనివృక్షములగుండానామందిగోపరిభాగమునప్రకాశింప జేయుచుండెను అరుగులపైనీవరకుమనమెఱింగిన యాఫకీరుతప్ప యాయన్నత్త యుమాత్రముబాడుకొనియుండిరికానివారునిద్రించుటమాత్రము లేదు. ఆస్త్రీబైట మినుకుమినుకుమనిమెఱయుగుడ్డివెన్నెలందిలకింపుచు దెప్పవాల్పక యట్లే జూచుచుండెను. అపుడపుడామెతనదృష్టి నాకసమువంక సారించి తారలు లెక్కింపుచుండెను. ఇంతలో నెవ్వరోయొక పురుషుడు వారిచాయనరుదెంచుచుంటచే నాతని పదముల సన్నడి వారి వీనులంబడి వారినిశ్చలతకు భంగముగలిగించెను. తోడనే ఫకీరులేచి గూర్చొని గొంతుకసవరించుకొనుచు "ఎవరావచ్చిడివా"రని బిగ్గరగ ప్రశ్నించెచెను. ఆవచ్చువాడాప్రశ్నాలించి "బాబూ! నేను పాంథుడను. తోవతప్పివచ్చినాడను. నాబసయెక్కడనో నేనెరుంగను. అయ్యా! తమరు దయయుంచి యీరాత్రి నాకు నిదురింపకొంచెము తావొసంగితిరేని మీకు చాలపుణ్యముండును. ఉదయమునన్నే లేచి నాదారిని బోయెదను" అని దీనముగబల్కెను.

ఫకీ:—మీదేయూరు?

ఆగ:— బాబూ! మాది గోకులపురము. కాశీయాత్రకై నేనును నాబంధుగులు కొందఱమునుబయలుదేరి యీశలక్ష్మాపురమున విచిత్రములజూచి పోవలెనని నేడిందాగితిమి. కాళికాలయముకడ సత్రమున మేముబసజేసి పట్టణముజూడవళ్ళయునని మధ్యాహ్నము బయలుదేరి చీకటిపడుటచే త్రోవదప్పి యిందు జిక్కుకొంటిని. ఎంత బ్రియత్నించినను నావారుగాని, మాబసగాని వాకు గనబడుటలేదు. నాది క్రొత్తయూరగుటచే నీయూరిబాటల నేనెరుంగను. మహాపట్టణము బాబూ! ఈచీకటిలో నెక్కడికి బోగలను? కాస దయయుంచి యీరాత్రికినాకు కొంచెము స్థలముజూపినచో వేకువకడ లేచి వెడలి పోవుదును.

ఫకీ:—అయ్యా! దయ చేయుడు. నేటికి మీరుగూడ నిందే పండుకొనవచ్చును.

ఆగ:—రక్షించితిరి బాబూ! అబ్బ! అదేమిచోద్యమోగాని యీపట్టనమున నెవ్వరును క్రొత్తవారిని గుమ్మమెక్క నీయరు, ఎక్కడనో మీవంటి ధర్మాత్ములు నూటికొకరుండుదురు. బాబూ! ఈభవనముమీదా?

ఫకీ:—అయ్యా! నన్ను మీరు బ్రిశంసింపనక్కరలేదు. ఈ యింటి యధికారులెవ్వరో నేనుంగను. ఇందురెవ్వరున్నటగపడరు.

ఆగ:—పోనిండు బాబూ! ఎవ్వరిదైననేమి? ఈరేయి నన్ను రక్షించిన వారలు మీరే అనుచు నొక్కనిట్టూర్పువిడచి యాయాస మపనయించుకొను వానిబోలె నాయరుగుపై నొకమూల జేరగిల బడెను. కొంతనరకెవ్వరును మాట్లాడలేదు. కొంతశ్రమదీర్చుకొని యాగంతకుడు దనభుజమునైనున్న యుత్తరీయమును గ్రిందబఱచి పండుకొనెను. తరువాత మెల్లగ జేబునుండి నిప్పుపెట్టెను, చుట్టను దీసి. యొకపుల్లగీచి చుట్టనంటించి యావెలుంగున నాయిసుమది ముఖములను క్షణమాత్రమాతఱజూచెను. ఫకీరుగూడ నావెలుగునసే యాగంతకుని వీక్షించెను. పిమ్మట నాపురుషుడుజుట్టగాల్చుచు ఫకీరు

వంకదిరిగి "అయ్యా! తమవంటిమహాత్ములను భగవంతుడీరాత్రినాకు దోడుచూపినాడు. లేకున్న నాగతియేమయ్యెడిదో నేనెరుంగను." అని కొంతవడి యూరకొని మఱల "అయ్యా! తమదేయూరు?"యని మెల్లగ ప్రశ్నించెను.

ఫకీ:—అయ్యా! నేనొకఫకీరును. నాకొకయూరని లేదు. ఇచ్చనచ్చినచ్చోటదిరుగుచు తీర్థసేవజేసికొనుచుందును.

అగ:—చిత్తము. తమరు మహాత్ములు. చాలపుణ్యాత్ములు. తమవంటివారికేమిగోపము? దైవమెల్లపుడునుదమకుదోడైయుండును. అచట పండుకొన్న వారెవరు స్వామీ?

ఫకీ:—ఆమెయెవ్వతియో నేనెరుంగను. చూడగ బిచ్చిదాని వలె గనబడుచున్నది సాయంత్రమాపీఠిలో నాకుగనబడి యంతటి నుండియు బాటల బాడుటనేర్పుమనుచు ననున్ను వెంబడింపమొదలిడినది. ఎంతవలదనినను వినక నావెంటబడినది. ఏమిచేయను? ఉన్మత్తులకు యుక్తాయుక్తజ్ఞానముండదుగదా?

అగ:—చిత్తము. తమరు సెలవిచ్చినది వాస్తవము.....

అనుచుండగనే యాస్త్రీ మేల్కాంచి వారిపల్కులాలించి సత్వరమున లేచి ఫకీరువద్దకరుదెంచి "అయ్యా! నన్నుమాటిమాటికి గనబడిన వారితోనెల్ల బిచ్చిదనిచెప్పచున్నావు. జాగ్రత. నీవేమో గురువువని యాలోచించుచున్నాను. అట్లయిన నాకీపుడే పాటల నేర్పుము. లేనిచో నీపు పాడుచుండుము. నేను నాట్యముజేయుదును. ఈతడు మృదంగముగ్రాయించును. అన్నా మృదంగములేదే. ఎట్లు. సరే. ఏదోవాయించవచ్చును. అక్కడకు మేళము బలేగానుండును. ఏమయ్యా! నీకు మృదంగవాయిద్యమువచ్చునా? హాయి. హాయి. ఏమిమేళము. ఏమిమేళము. ఏదీ? ఫకీర్బిబోలో. ఒక్కగానమ్‌బోలో. నేను నాట్యంచేస్తాను. వాయించవయ్యా నువ్వు. అలా అలా మొన్నలాగచూస్తావేం?" అనుచు నిలువబడి కిరముల గానునజేర్చి నామపాదము మోదిడి ఫకీరుముఖమువంక జూచుచుండెను. ఆగంతకుడు

పట్టజాలక పక్కునవ్వెను. ఫకీరుగూడనవ్వి "చూశారండి! బాబూ! యీమెచర్యలు. పాపము! పాపము! ఎవ్వరోయీమె యీలాగై పోయింది." అనుచు దనసంచిని విప్పి హుక్కా-బుట్టనుదీసి దానిని యథాశాస్త్రముగా దయారుజేసి నిప్పంటించి పీల్చ మొదలిడెను. ఆగంతకుడేమియు బలుకకనిద్రబోసాగెను. కొంతసేపటికాతడు ప్రళయకాలపయోదగంభీరగర్జన సదృశరవంబున నింటిపైకప్పారగిబోవు నట్లు గుఱ్ఱుగూడబెట్టసాగెను. ఫకీరు హుక్కా-సేవజాలించి, కొబ్బరికాయ పాత్రను పడిలముగ సంచిలోబెట్టి మూతిబిగించి, సన్నని కంఠముతో కూనిరాగముల దీయుచు "బాబూజీ" పంపుకొన్నాడా! యని పరిశీలించి యుత్తరవుగానక బాటసారిగాఢముగనలసి యుంటచే నిద్రించుచున్నాడనియెంచిమఱలదనరాగలతనుసాగించుకొనుచుండెను ఆస్త్రీ యాతని సన్ననికూనిరాగములవిని "ఫకీర్జీ! మీరు పాడుచున్నారా? బాగానేపాడగలరు. అయితే నానాట్యంకూడా కనబరుస్తాను జూడు. ఈమొద్దు నిద్దరబోవుచున్నాడేమి? లేపు—లేపు. మద్దిలవాయించుమను. .నేను లేపనా? "యనుచు గంతులవేయసాగెను. ఫకీరు పాటచాలించి "అమ్మా! చాలరాత్రి అయినది. ఇంక నిద్రపో. పాపమీతడు జాలనలసి నిద్రించుచున్నాడు. ఆతని నిద్రకు భంగముజేయగూడదు. తెలిసినదా? మఱలఉదయమునసే బజారులో నేను పాడగలను. అపుడు నీవు నాట్యంచేయవచ్చును. ఇకపండుకో అదిగో!విన్నావాపదకొండుగొట్టుచున్నారుమాట్లాడకు"యనిజెప్పెను.

స్త్రీ:—అయితే సరే. ఉదయాన్నే పాటలు నేర్పుతావా? ఆలాగైతే పడుకుంటాను. కామాక్షి—ఇకమాట్లాడకు.

౧౨

రాత్రి రెండు యామములైనది. చంద్రుడు పదిగంటలకు బూర్వమే యస్తమించియున్నాడు. జగమంతయు నంధకారావృతమై

భయంకరరూపము దాల్చియుండెను. పోలీసువారు మాత్రము గస్తి దిరుగుచుండిరి. కాని ఆ కొక్కడను మనుజుల జాడగానవచ్చుటలేదు. ఆకసమునతారలు మాత్రము మినుకుమినుకుమనుచుండెను. అంత మాత్రమునసేమాయె? కటికచీకటిగోదసి కుహరమంతయు నావరించియుంటచే నీస్వల్ప నక్షత్రకాంతి దానిని భేదింపజాలకుండెను. అట్టియెడదట్టముగ భూరుహలతాదులచే గిక్కిరిసి గాఢతమంబైన నీవనమధ్య శిథిలసౌధముమాటజెప్పనక్కరలేదు. అరుగుపైనందరును నిద్రించుచుండిరి. అంతయు నిశ్శబ్దమయమైయున్నను బాటసారిగుఱ్ఱాలు మాత్రమామందిరమున బ్రతిధ్వనించుచునే యున్నవి. ఫకీరునకు నా స్త్రీకిని యీధ్వనిని నిద్రాభంగకరమైయుండెను. అయినను దానిని లక్ష్యింపక వారు నిద్రించుచున్నట్లున్నది. లేదు, లేదు. ఆడిగో! ఫకీరు మెల్లగలేచి దనప్రక్కపైగూర్చొని నలుదెసలగలయజూచుచున్నాడు. కొంతవడి ప్రాతఃకాలము తన చుట్టునుజూచి మెల్లగ ప్రక్కపైలేచి, బాట సారి కడకేగి వాని ముఖమును తదేకధ్యానమున కొంతవడిజూచి మఱలకొంచెముదూరమేగి, తన యంగీజేబునుండి నిప్పుబెట్టెనుదీసి వెలిగించి యావెలుగున బాటసారి ముఖమును మఱలపరీక్షించి వెనుకకు బోయెను స్త్రీకూడ గదలుచుండెను. ఫకీరుమెల్లగ నామె కడకేగి వీపుపైదట్టసాగెను. తోడనేయామె మేలుగాంచిలేచినిలచెను ఫకీరామెదర్జాచేసి చెవిలోనేమోజెప్పెను. అంతనామె ముందునడువ, ఫకీరు ముందువెనుకలరయుచు సవ్వడి రవంతజేయక బదములిడుచు నామెననుసరించి మందిరమువెనుకకరిగిరి. ఫకీరు మెల్లగ నాయింటి తలుపునొకదానిదెరచి, యామెతోగూడలోనికరిగి మరల దలుపు నెప్పటియట్లబంధించెను. వారంత వరుసగ రెండుగదులదాటి యొక చిన్నగదిలో ప్రవేశించిరి. ద్వారములన్నియు జక్కగబంధించివైచిరి. అంత ఫకీరచటనున్న దీపపుగంబమందలి యాముదపు దీపమును వెలిగించెను. స్త్రీదన మేలిముసుంగును దీసివైచి కురులసవరించు కొనుచు" ఇది రహస్యస్థలమేగద? ఇందెవ్వరును బ్రవేశింపరను

కొందును" యనుచు మెల్లగ ననియెను.

ఫకీ:—ఆ. ఇందెవ్వడు బొరసాహసించి ప్రాణములతో వెలికి జనగలడు! పాపమీ పాంథుడుమాత్రముడస్సి గుఱ్ఱులవెట్టి నిద్రించు చున్నాడు. నీవుసందేహింపనక్కరలేదు. మనకేమియునుభయములేదు.

స్త్రీ:—(నవ్వుచు) వాడుతొలుతవచ్చినపుడు మనకార్యక్రమ మున కంతరాయముగల్గింపవచ్చిన యమునిగ భావించి నానినెట్లయిన వెడగొట్టజూచితిని. కాని యట్లుజేయుట యెట్టివారికైననుమానాస్పదముగ నుండునని దలంచి మఱల విరమించితిని.

ఫకీ:—మంచిపనిజేసితివి. ఒకవేళనిజముగ నాయముడే వచ్చినను ఈయానందయోగి వానిని సాధారణముగ విడుచువాడుగాడు. వానిని ముప్పదిహ్నలు బెట్టి మూడుచెరువులనీళ్ళను ప్రోవించి వాని కండ్లలోదుమ్ముగొట్టకమానడు.

స్త్రీ:—ఇదియేమిది? కొత్త కొత్త పేరులు సంపాదించు చున్నావే? ఇది యాయయూరిపేరా?

ఫకీ:—నవ్వుచు "అవును మఱచియుంటినా? నీకన్నిసంగతు లను జాబునవ్రాసియుంటినే.

స్త్రీ:—అవునవును. జ్ఞాపకమునచ్చినది. నీవేషము చాల బాగుగ నున్నది. సార్థకనాముడవైతివి.

ఫకీ:—అమ్మా! నీదయయుండవలెను గాని వేషములకేమి కొదువ. నేను నిన్ను మొదటజూచినపుడించుకంతయు నాసవాలుబడ్డ జాలకపోయినాను. నీవు నిజముగు పిచ్చిదానవనియే జనులెల్లరును భ్రమించియున్నారు సుమా! వారిమాటకేమి సీతనయుడనగు నేనే దొలుతొలుత చిత్రవిచిత్రములగు బోల్తాలగొట్టినాను.

స్త్రీ:—ఆమాటలకేమిలే. నేను నిశ్చయముగజగన్మోహనావతారమునే. ఏవేషమునకు దగినట్లుభాషా చమత్కృతి జూపగలను. బ్రహ్మకండ్లలోనైననుంకారముగొట్టు సామర్థ్యమునాకడనున్నది. సరే గాని మనకార్యము లేమైనవి. పూర్తిగాజెప్పుము. నాకు తొందరగా

వినవలయునను కోర్కె-యున్నది.

వీరెవ్వరు? ఇట్టినిశాసమయమున నీ శిథిలభవనమున వీరికి బనియేమి? అయ్యయ్యో! వీరు కాముకులా? వీరజాడలన్నియు గాన వచ్చుట లేదు. జ్ఞప్తి యున్నదా? ఒకనాటి రేయి నీవిధిని, యీశిథిల సౌధాంతరంబున నే హంతకులచర్య లవలోకించుటకై జనుదెంచిన శరశ్చంద్రునితో బాటిందు మనము బ్రవేశించియుండ లేదా? అపుడిట్టిపురి సంభాషణమునూహ మనవలోచియుండ లేదా? నేటివలెనే యపుడునూహ నానందయోగి యను పదమొకని నోట వినుట లేదా? ఆయానందయోగియే యీశంకరు. ఆమె పిచ్చిదట. లోకమును మోసగించుటకై దాల్చినదా పిచ్చివేసమునగాని నిజముగ నామె పిచ్చిదిగాదనుట కిప్పటియామె ప్రసన్నవదనమే సాక్షి. ఆహా! లోకమున ఎన్ని వేసములుగలవు? ఎందరు బూటకులుగలరు? ఎందరు హంతకులుగలరు? జగమున నెట్టివానినైనను బైవేసమునుగాంచిలోని హృదయమును దెలిసికొనుట కష్టతరముకదా. వైకిగపడు మాయా వేసములకును లోని మానసంబులకును నెంతో వ్యత్యాసమున్నది. పలుకులు పరమేశ్వరునిగూర్చి. తలపులు తరుణీమణులగూర్చి. ఎంత మాయానాటకము?

మణిల మనపూర్వపుణ్యవశంబున నాభవనమునే జొచ్చితిమి. అదిగో! నానందయోగిగారేమో బయల్కు-చున్నారు.

ఆన:—అమ్మా! మాధవి నీకృపవలసరు, భైరవసహాయము జేతను మనకార్యము సానుకూలముగనే జరిగిపోయినది. ఇపుడంత యును మనచేతులలోనే యున్నది.

మాధవియాశ్చర్యానందము లొక్కమ్మడి గమ్మి బరవశయై కొంతవడి మాట్లాడకుండెను. తరువాత మెల్లగ కంఠము సవరించు కొనుచు "భేష్—షరీఫ్! కాదు. జగత్—కాదు. అబ్బా! యీక్రొత్త నామకరణమున కెంత దడవికొనుచున్నాను. ఆనందా! చాలమటుకుగ బ్రవర్తించితివి. ఇంక నాదిక్కు-మాలిన మధూ మనమెట కుక్క-యై

దిరుగక మానడు. అందులకెట్టి యభ్యంతరమును లేదు. కాని కార్య మెట్లనుకూలించినదో జరిగినదెల్లను వివరముగ దెలుపనలయును.

ఆనం:—జరుగుటకేమున్నది. కాని కార్యము వింతగా కొన సాగినది. ఆమె యీపట్టణముజేరి యొక మారువాడీ సాంగ్యాశ్య మవలంబించియున్నది. అదియు మన హితునివలననే గలిగినది. నచ్చినవాలుగైదు దినములు మారువేసముల దిరుగుచు నామెచరిత నంతను బూర్తిగసంపాదించితిని...అగు, మాగుము. ఇపుడే వచ్చు చున్నాను.....

అసుచు నాతడు వడివడి ద్వారమునెరచి సలువంకల బరిశీలిం చి యేమియునుగానక నెప్పటియట్ల మఱలలోన బ్రవేశించెను. మాధవి యాతనింగాంచి "ఏమంతలొందరగ వెడలి పోతివి? విశేష మేమయినగలదా? యని యడిగెను.

ఆన:—నేవినుటపొరపాటైనయైయుండవచ్చును. కానిఎవ్వరో యూహిద్ధ్వని మాత్రమిందు నాచెవులబడినది. శత్రులెవరైన మనల వెన్నాడుచుంటిరేమో యనియనుమానము. ఇదినటుకిక్కడనే నేనును మధూయును నాలోచనమున ముసముసింగి యుండగా పశ్చాదా గారొకరు దమ పరిశీలనానైపుణ్యము జూపవచ్చినాను అంత వానికి దగినట్లుగ బుద్ధిజెప్పి నిండే మేడనైగట్టి బడనైచితిని. అందుచే నాటి మొదలెట్టి యనుమానమున్నను నామనమున బలువిధముల నాలో చించి దగిన ప్రతిక్రియ వెంటనే గావించుచుందును.

మాధ:—నిజము—నిజము—అట్లే జాగ్రత్తగానుండవలయును. ఇపుడు నీపు విన్నదాత్రుంటరి భాటసారి యుచ్ఛ్వసనిశ్వాసములుగావు కద కొంపదీసి. లోకములో మనల దలదన్నెడివారుగూడగలరు. వా రెట్టి వేసములనైన నవలీల దాల్పగలరు.

ఆనం:—నిశ్చయమేగాని యీమొద్దు గాడిదవలెకాళ్ళుచాచి కొనియున్నాడు. నీడజూచి భయపడుట మనకలవాటు, అందరిని మనము సంధేహించుచుందుము. అపును. అట్లే యుండవలయును.

నీపుమాత్రమెవఁడోశూర. వాసివలన మనకపాయమురాకేరకు. నేనే పోరబడియుండనచ్చురు. ఎటులకైనను మంచిది. ఇంకను దగ్గరగా రమ్ము. నీచెవిలోసర్వమును జెప్పెదను. గోడలకుగూడ చెవులుండునట"

"నిజమే"ఁనుచు వసుంధరి యూతని సమీపించెను. కొంత సటకును వాచాగతియగుదే యేమో మూగఁబోకొనిరిగాని వాదిపలు కొక్కటియైనను మనకువిసరాలేదు. చెవిలో మూతిబెట్టుకొని రహస్య ముగా జెప్పుకొనునాటల మనమెట్లు వినగలము? అయినను వాసు మూగఁపుసంగతులేమో? ఎతయోచించిచినను తెలియరాకున్నది. ఎట్టయినను యీగృహమాహనములకును, జారచోరులకును నిలయ మగుమాట నిశ్చయము. అంతకు మీరెవ్వరో మాతండ్రిమువెలిసికొనుజాల కున్నాము. ఇంకను వారట్లు మూగఁపుకొనుచుండిరి. అంత మాధవి ఆశ్చర్యముగ "అమ్మలనా" ఇదంతయు నీవలననే జరిగినదా?"ఁయని బిగ్గరగ బ్రశ్నించెను. అందుచేకథలోని రహస్యభాగము బూర్తి గానెనదను కొంటిని.

ఆన:—కారకుడను నేనేగానచ్చురు గాని నీపు వాసిన జాబుమజాలవరకు సహాయమొనర్చినది. ఆతడు నన్ను జూడగనే యత్యాదరమున గౌరవించి నాకు బలయు సహాయముచేయ బూనుకొనినాడు. ఈకార్యమున కాతడే జేయూతనిచ్చినవాడు. నిన్నెపుడు జూతునా యనుచు నున్నాడు.

మాధ:— అమాయకుడు. పాపమాతనికి నాయంచెంతో ప్రేమ. ఏమైననేమి? కాలగతి యీరీతిగ మారిపోయినది.

అనుచు నామెకంటదడినెట్టైటు చెరంగునకినులగుడిచికొనుచు "చెప్పమరచినాను. ఈయూర మనకింకను ముఖ్యుడొకడున్నాడు? ఆతని నేడే నేవచ్చినపుపు మార్గమున జూచియున్నాను. నేఁ డెంత మాటిపోయినను నెనంతబోల్చికొనలేకపోలేను. అతడే—ఆతడే—ఆ—నిశ్చయముగనాతడే. ఈయూర నేదేని యుద్యోగమునన్నట్లన్నది. అతడుగూడ మనకు జాలవఱకు సహాయమొనరింపగలడు. నేనే

యెట్లయిన నాతనిగలిసికొని మనకడకు రప్పింపగలను. అన్నట్లు మన వారి పుడుము బనజేసియున్నారు?"

ఆన:—అది చాల రహస్యప్రదేశము. తరువాత జెప్పెదను లే. ఎట్లయినను యుదయమున మనమచ్చటికి బోవలయునుగదా?

మాధ:—గృహావసతి భాగుగనున్నదా? అన్ని పనులకు నుపయోగకారిగా నుండవలెను.

ఆన:—చాలవఱకు ననుకూలముగ్నయున్నది. అయినను నీవుజూచినగాని జెప్పజాలను.

మాధ:—బసకుదిరియుండగా నేడు నన్నుండేల పెచ్చిరివి? మనమచ్చట్నసేవ్చ్ఛగ నెల్లసంగతులనుమాట్లాడుకొనవచ్చునుగదా?

ఆన:—కారణము లేకపోలేదు. ఇది మనపూర్వాశ్రమము. తొలుతక్రొత్తగ మేమిట్లయూను జేరుసరికి పట్టణమెల్లనుగలయ వెదకి తుదకీ నిర్మానుష్యప్రదేశమును మాబసగావించుకొంటిమి. అపుడిందు గొన్ని ముఖ్యవస్తుల భద్రముగ నుంచియుంటిమి. ఈవేసమున నీరాత్రివేళగాని వానింగొనిపోవవీలులేదు. అందులకే నాబస—నావేసము.—నీకాగీతిగ్రవాసియుంటిని. ఇపుడవియెల్లనుగొనిపోవలయును

మాద:—సరే, మంచిపనిజేసితివిగాని మనకార్యమనుకొన్నంత సఫలముగాలేదు. ఏమందువు—నాటక మెల్లనుముందేయున్నది.

ఆన:—అనును. కొంతవరకు జరిగినది. ఇంకతక్కి-నదిమాత్రమిండిపోవునా? అన్నియు నీకండ్లయెదుటనే జరుగగలవు. కొంచెమోపిక బట్టము.

మాద:—ముఖ్యమగునదే మిగిలియున్నది. ఆపేటికజేరుట కాకు నిర్దరబట్టము. అంతతొందరగాని వాని పొగరణగదు.

ఆన:—నిశ్చయమే. అవృద్ధమర్కటమింతవరకును దానిని విశ్వాయిపకయే యున్నచో మూడునిమిసములో దానిని సంపాదించితెచ్చినియెదుటబెట్టగలను. లేక్కున్నన్నించుశ్రమనొందవలసివచ్చును

మాధ:—అవునడియును నిజమే. కాని యాతనికంతధైర్య

ముండను. ఒకవేళనతడు దానినిబహిష్కరించిన మరుక్షణమునసే మళ్ళీ మెను బహిష్కరింతును. సరే తక్కినసంగతులు రేపు, మాట్లాడుకొనవచ్చును. ఈదిక్కుమాలిన పాడుఁడొకవేళ మేలుకొనిన మన మనుమానాస్పదులనుగుర్తుము. ఎవిను-వినుఁ-అదియేమో. ఎవదముల సవ్వడి వలె లేదా?

ఆనందయోగి నిశ్చేష్టుఁడై చెప్పులు రెక్కించి వినుచుండెను. మాధవియట్లే ద్వారమువంక దనతగ్గని జూపుచు శిలాప్రతిమవలె నిలచి యుండెను!



౧3

ఆనందయోగి దీపమార్పివైచి యొకక్షణమట్లే నిలచి యేమి యును వినరాకుండుటచే నిశ్శబ్దముగ పదములిడుచు నానిశ్శబ్ద మాయాంధకారమునుచించుకొనుచు తెరువరినిదురించినకడకేగునప్పటి కి అతనిపాదములు వడకుచుండెను మేనిస్వేదసిక్తమై నోటమాట రాకుండెను. ఆతడట్లనులదెసలగలయజూచుచుండెను. కానితా నెవ్వరి నిగూఢ్చి యంతగ శోధించుచుండెనో యాపథికుడాతనికంట నిపుడు బడుటలేదు. ఆతడట్లే రెండునిముసములుజూచి మందిరముచుట్టు నొకపరిదిరిగి మఱల యథాస్థానమునుజేరెను. ఎంతవెదకినను యాతడు గావవచ్చుటలేదు. ఆతని మనమున నసేకాలోచనలొక్కతృటిలో మెఱసిపోయెను. మాధవికి బదముల సవ్వడినినవచ్చుట, బాటనాడి గానరాకుండుట నాతనికి యాశ్చర్యమయ్యెను. ఆందోళనవృద్ధిఁజెందెను. తమపోకడగాంచ నీవేసమూనిన మాయావి యెవ్వరో రక్షకోద్యోగియేమో యను యోచనమాతనికి గల్గెను. తోడనే యీతనియొడలు ఝుల్లుమనియెను. ఒకనాఁడే యిట్టి నిశీథమునసే పరిశోధకాధికారి యొకఁడు దమ్ము వెంబడించెను. కాని యాతనికి

దగు ప్రాయశ్చిత్తమైనది. ఇపుడానందయోగికాసంగతి జ్ఞప్తి వచ్చినది అంత కింతకాతనికించుక ధైర్యముగూడగలిగినది. ఆతనికిదోచిన యుపాయమొక్కటే. తన్నెవ్వడైన నిష్కారణముగ ననుమానించి వెంటబడిన నాతని కాలుసేతులగలయగట్టి యొకచోబంధించివైచుట. ఇంకను మించివచ్చినచో జమునిగీముననకనుపుట. ఈయాలోచనలు దట్టినతోడనే యాతనికి సహాసర్గిజముల బలమొక్కుమ్మడి నావరించినది. "సరే. ఎవ్వడైననేమి. రానిమ్ము నానుహత్యకు జడిసిచూచువాడుగాక." యనుచు నాతడొక్కసారి కిరముల రుూపించియూడలు దులిపికొని వేటకుక్కవలె సంసిద్ధుడయ్యెను. కాని మఱల నాతనిస్ఫురదలసోనెరు "క్రిందటిసారి యాతడు నాచే బాధింపబడినవాడై బగిగొని యుండవచ్చును. అంచుచే నన్ను బట్టుకొనవెంచి నానిలయమిందేయని యాతడెట్లో గ్రహించి మారువేసములనుదిసమాతడిందే దిగుచుండవచ్చును. ఇదిబాటసారియే యాతడేమో—బకవేళ నదియే నిజమైన నాతడిపరియొక్కడును వచ్చియుండడు. తనసహాయుడా మెవ్వరినైనగొనివచ్చునేమో? ఇపుడుమాధవివిన్నదివానిపదధ్వనియే యైయుండునా? ఏమో? ఏమైననుసరే. ఈదినమున ముఖాముఖి, బాహాబాహి, యుద్ధముదప్పదు. అపుడుగూడ మించివచ్చినా మా మార్గముమాకుండనే యున్నది. అపుడు పీఠికాను బ్రహ్మాబ్రహాను లైనను మాతలవెండ్రుకనైనను బట్టుకొనజాలరు. ఎట్లయినను సిద్ధమే. రానిమ్ము." అనుచు నాతడిట్లుమదిదలపోయుచు వడివడి మాధవిం జేరెను. ఆతడెప్పటికి రాకుంటచే నేమి మునిగినదో యని యామె బెంగగొనుచుండెను. ఇంతలో నాతడువచ్చి "ఎవ్వరును లేరు. అంత యును వెదకినచ్చితిని. నీపూరకేథయపెట్టితివి. ఎవ్వరైననున్నచో కాక గానరాకుందురా?" యని బల్కెను.

మాధ:—నేనట్లేవింటిని. ఏమోయొకులకైనమాచిది. మనము త్వరగ నీస్థలమును విడచి జనుట యుత్తమము. ఏమందువు?

ఆస:—ఎందులకంతభయము? అంతగా మించివచ్చిన మనము

దప్పించుకొనుట కనేకమార్గములున్నవి లెమ్ము. అనుమానముతో బోకూడదు. దాని నిజస్థితి బూర్తిగజూచి, వారెవ్వరో గనుగొన వలెను. ఇదిగో ఇటురమ్ము. వచ్చుచుంటివా? పదిలముగరమ్ము. చూచితివా? యీ చాతిపలకను దీసివైచితిని. లోననిదేకాదు. యీ కను బదిమంది యందున్నను నెవ్వరును గనుగొనజాలరు. నీవిందే యుండుము.....ఆ-ఆ. వింటివా? అదేమియీలలువినవచ్చుటలేదా? నీవు బొమ్ము. అదేమో నేను జూచివచ్చెదను.

ఇంతలో మందిరప్రాంగణమున దోటలో నెవ్వరో యీలవైచిన ధ్వని స్పష్టముగ వినవచ్చినది. ఇంకొక్కక్షణములో మఱల నదియే వినవచ్చినది. కొంతసేపటికి యొకటి—రెండు—పది—యిట్లే క్షణక్షణమునకును తఱుచైనవి. మనుజుల యఱుకుడి విస్పష్టముగా వినవచ్చుచున్నది. పదముల సవ్వడి. తరువాత మాటలధ్వనిగూడ వినిపించినది. ఎవ్వరో యొకమానిసి చేతలాంతరొకటిబట్టుకొని నలువంకల వీక్షింపుచు. "వేగముగరండు. కొందరీప్రక్క—నేయుండుము. జాగ్రత"యనుచు తోడివారలహెచ్చరింపుచుముందరుదెంచుచుండిరి.

క్రమముగ వారునలుదెసల గలయబరికించి భవనాంతర్భాగమున జొచ్చిరి. ఒక ద్వారముచాటుననుండి ఆనందయోగి యీచర్యనం తను గాంచెను. మనుజులయాకారముల దీపపుకాంతిని స్పష్టముగ జూచెను. నారెండగో గూడ లెక్కించియుండబోలును. వచ్చెడి వారొక గదితరువాత నొకగది పరీక్షింపుచు నంతికంతకు దగ్గరబడు చుండిరి. వారుతమకొరకే యట్లువెదకుచుండిరని యోగిగ్రహించెను. శత్రుబలమెంతయున్నదో యాతడుగనులారజూచెను. మించినచ్చినది. ఇకలాభములేదనిగాబోలు నాతడు పలాయనసూత్రమునుబఠింపుచు నర నిమిషములో నదృశ్యుడయ్యెను.

లోనజొచ్చినవారిలో నొకడు లాంతరుజూప "నటుగాదిటు—ఓరీ? ఎవ్వరును గనబడరే? దుర్మార్గులెందో దాగియున్నారు. ఏదీ? ఇటు లాంతరు తెమ్ము బాబా"యనుచు సంభ్రమంబున మందిరమంత

యు బరీక్షింపుచుండిరి. గాని వారికెవ్వరునునయనపదమునబడలేదు. బయట సాయుధులై వేచియున్న కొందరు "వారెప్పుడు వత్తురో? ఏదారినివత్తురో? జాగ్రత" యనుచు వారిలోవారు మెలకువదెలియ జెప్పుకొనుచు వేచియుండిరి. కాని వచ్చువారెవ్వరు? ఆమందిరమున నెవ్వరున్నారు? ఏరీ? యున్నచో నెందుబోయెదరు?.

వారాభవనమంతయు వెదకి వెదకి వేసారిరి. పిమ్మట ప్రయం తస్తు మరలక్రిందియంతస్తు మఱలపైకి, క్రిందికి నాతీరున నసేకతపపులు దిరిగిరి. మూలమూలబరీక్షించిరి. గానియేరీ?అందెవ్వరునుగానరారే? మనుజులే యందింతనఱకును మాట్లాడుచున్నచో నేరీ? వారెట్లు మాయమైపోయిరి? వారికి తిరోహితశక్తియున్నదా? లేక దిరస్కరణి విద్యాప్రభావమున్నదా? ఏమో యిది చూడ చిత్రవిచిత్రాతి విచిత్రమహావిచిత్రముగా నున్నదే.

భవనమంతయు బరీక్షించుట పూర్తియైనది. ఎంతవెదకినను వారికండ్లకు పెంటపోగులు—గబ్బిలపు పెంట—గబ్బిలములు—యెలుకలు—ఒకటిరెండు పందికొక్కులుదప్ప నింకేమియుగాననవచ్చుట లేదు. అవిగూడ స్వేచ్ఛగనింతకాలమును జీవించిన మానోటనుమ్మగొట్ట నిందీభూతము లేలబవేశించుచున్నవిరాభగవంతుడాయనుచు, కిచకిచ మనుచు-బుసగొట్టుచుపైకెగయుచు,నిచ్చవచ్చినరీతిపరుపులిడుచున్నవి.

వారలసిపోయిరి. బైటనిలచిన వారికేసంగతియు. దెలియక నారుగూడ లోన బవేశించిరి. ఇందరును ప్రోగై నెవ్వరిని బట్టుకొన వలయును? "బాబూ! తమరు పొరబడియుండలేదు కద?" యని యెట్టకేలకొకరక్షకభటుడు ధైర్యమున శరభశ్చాద్యుని బ్రశ్నించెను.

శర:—మీకు మతిపోవుచున్నట్లున్నది. ఒక్కక్షణము వారిని వీక్షించుటజూచి యంతటపనినికినేబూనుకొనలేదు. సాయంకాలమారు గంటలనుండియు వీరిని నేననుసరించుచున్నాను. వారితోమాట్లాడితిని వారికడనేనిదురించితిని . వారి రహస్యసంభాషణనంతనువాలించితిని. అట్టియెడ నేనుపొరబడుటయా? కల్ల—కల్ల. ఆలోచింపగానీభవనమున

కింకొకమార్గమేమైన నున్నదని నాయనూహా. లేకున్న వారదృశ్యులగుట యెట్లు? ఒక్కవిషయము మెచ్చదగియున్నది.. వారు హంతకులేకానిండు. చోరులేగానిండు. మూర్ఖులేగానిండు. ఎవ్వరైనను మనమింతనుది యుండగనే మనకండదమ్ములొట్టి వారెంత చక్కగ దప్పించుకొంటికో జూచితిరా? అందుచేతనే వారిగృహము నాశ్రయించియున్నారు. కాలుడు దైవము వారికనుకూలించుచున్నాడు. ఇట్లెంతకాలము వారిమాటలు సాగునోచూచెదము. నేడు గాకున్న రేపైనను నాచేత బడకమానరు. అదినిశ్చయము. ఆశ్చర్యము ఎంత చక్కగ దప్పించుకొంటిరి?

ఒకడు:—బాబూ! అయినవారేమూభోగముదానిజ పినయపరాధులా?

శర:—ఇని చెప్పజాలను. ఎట్లైనను వారపరాధులనుమాట నిక్కువము. అది వారి యుత్తరపరిత్యక్ష్యముల మూలమునసే విశదపడుచున్నది. ఆనాడీనీచుడే నన్ను బంధించినవాడని మాత్రము నిశ్చయముగా చెప్పగలను అందుచే నాడాతడు వ్రాసినలేఖనుబట్టి తానొక హాస్యనొనరింపబోవ్రు చున్నట్లువిస్పష్టముగావించియున్నాడు. ఆతడు వ్రాసినట్లుమాలతివధనాటికి యీయేజరిగియున్నది-ఇంకను నాతడీహంతయనుటకనేకనిదర్శనములున్నవిసరే ఇకమనముబోదమురండు

ఇంకొకడు:—బాబూ! పాడుపడినదేవాలయములలోను. ఇండ్లలోను తోటలలోను దయ్యములుంటవనిమాతాత చెప్పచుండెడివాడు. అవి చక్కగ మనుజులవలెనే మాట్లాడగలవట. ఆడగలవట. పాడగలవట. వాటికన్నివిద్యలును వచ్చునట. ఒకవేళమీతోమాట్లాడి యీరీతి నాటకమాడించినవాదయ్యములే యేమోయని వాకను మానముగానున్నది. ఈమేడజూచినప్పటినుండియు నా.....

అనుచుండగనే యాతని మాటలకడ్డువచ్చి శరశ్చంద్రుడు"! ఛీ ఛీ! నోరుమూయుము. ఇట్లాపిరికిపందలు పోలీసు యుద్యోగమునకు గూడ నస్మదాలా? అప్రయోజ్యుడు—ఛీ ఛీ"యని గట్టిగ జీవాట్లు బెట్టెను. అందరును కిలకిల నవ్వదొడగిరి.

పరిభవ ఖండము సంపూర్ణము.

రత్నపేటిక

ద్వితీయ ఖండము.

పూర్వ చరిత్ర.

వర్తకసంఘములలో బూగ్వమునుండియు నెన్నికగన్న మహా పట్టణములలోరంగూన్ యొకటి. దీనిదేరంగమందురు. నాటికినేటికిని గూడ నీపట్టణము దరిద్రులపాలిటి ధనరంగము. ఏయెడజూచిన వేల కొలది యంత్రశాలలు నిత్యమును లక్షలకొలది పేదల బోషించు చుండును. వర్తకసంఘములనేకములిందుగలవు. ఒక్కపక్క సముద్రము నిఱ్ఱక్కల రెండు నదులునుగలసి యీపట్టణముచిన్న ద్వీపము వలెనే జూపరకానందదాయకముగనుండును. ఇంక సముద్రవ్యాపారమునకు మితిలేదు. హిందూదేశమునండేమూలకైనను సర్వసాధారణముగ నన్నిసరకులును మూడుపాళ్ళరంగమునుండియే వచ్చుచుండును. వింత వింత వస్తువులకెల్లను రంగము బుట్టినిల్లు.

నేటికిని మనదేశమున నిలువనీడలేక. దినగూడును, గట్టవస్త్రములును లేక మలమలమాడిపోవుచున్న పేదకుటుంబములనేకములు రంగముజేరి, కూలినాలి జేసియో, విద్యయున్న నేయుద్యోగమైనను జేసియో, కొలదిగ్రవ్వాయనుజమవను, పాత్రమేర్చియున్న తుదకు తపాలాకచేగీకడనిలచిపరులయుత్తరముల వ్రాయనుజమవనుజేసియో యెట్టియోవిధముల తమజీవితము లసిసౌఖ్యపదములుగా గడపు

[redacted]టమెల్లరును నెఱింగినవిషయమే. రంగముబోయియదృష్టవశమున
[redacted]గొలది ధనమార్జించి మున్ను బేరుప్రతిష్టలులేక చెడిన ఫకీరు
[redacted]దనామములుజగద్విఖ్యాతిగావించిన వారలనేకులుగలరు.
అయిన నావిత్తమారంగముననున్నంతవఱకే నిలచును. అది శాపము
గాబోలు. ఎట్లయినను నీనాఁటిదినమువఱకును జనులలో "చెఱినరంగము చేరి
కొనుము. రంగంపడవనెక్కాలి—బంగరుపల్లకీ నెక్కాలి" యను
సామెతలు సామాన్యములై యొప్పుచున్నవి.

ఆకాలమున బొంబాయి నగరమున, బ్లేగుచే మాతాపితలను
సుగుణవతియగు భార్యను, గోలుపోయి, దీనుడై, పంచవర్షప్రాయ
మగు సుకుమారమాత్రము దోడనడికొని, సామాన్యస్థితిపరుడగుటయున్న
రొక్కమెల్లజేతబెట్టి, రఘునాథపండితుడు బ్రాణభయమువాపుకొన
రంగము జేరెను. కులమున గుజరాతీ బ్రాహ్మణుడు. అంతగాఁబదువు
లేకపోయినను రఘునాథునకు పండితశబ్దాంతనామముకుఁజారమై,
వంశపారంపరముగా వచ్చుచున్నది. అందుచేనీతఁడుగూడ బాండిత్యము
లేని పండితుడాయెను.

రఘునాథపండితుని యేకపుత్రుఁడు మధుసూదన పండితుడు.
ఈతఁడు బాలుఁడగుటచేతను, రఘునాథుఁడంత ధనవంతుఁడుగాకపోవుట
చేతను, నాతఁడింక ద్వితీయకళత్రివాంఛవదలుకొని, తనకుమారుని
భావిసౌఖ్యమునకై బాటుపడసాగెను. ఈతెగవారిలో నన్నకులు
ప్రఖ్యాతివహించిన రత్నవర్తకులు. రఘునాథుఁడుగూడ నట్లేనియొక
వ్యాపారముజేయుచుండినగాని, తనవద్దనున్నస్వల్పవిత్తమెంతకాలము
సరిపోవును? గూర్చునిదినచోగొండలుదఱిగిపోవునని యాతఁడెఱింగిన
విషయమే. అయినను కొంతకాలమాతఁడు నిర్వ్యాపారమునబ్రవర్తిం
చుటంజేసి వ్యయమైన రొక్కముబోను మిగిలిన స్వల్పమునేయాతఁడు
మూలధనమొనరించి దొలుతొల్తముత్యాలవర్తకముబ్రారంభించెను.
వర్తకపుజిక్కులన్నియు నాతఁడీవిధమునకే కొలదిగ నెఱింగియేయుండును
దాన నాతఁడీవ్యాపారము ప్రారంభించిన యీవ్యాపారమాతనికంతకష్టముగ

దోచుట లేమ. కొలదిమాసముల కాతనికాయూరనన్నకి పెద్దవర్తకుల స్నేహమబ్బెను. నలుపురి పెద్దలతో బాటు ప్రజలెల్లరును రఘునాథుని బేరుగూడ జెప్పకొనమొదలిడిరి. శ్రీ టాక్షవీక్షణ లేశంబు లేనరుని. యందు బ్రసరించునో యాతనికడ యశశ్శ్రీవసించుటకేమికొదువ.

ఇట్లు నాల్గువత్సరములు గడచి పోయెను. రఘునాథుని యశోలతలాతని వాణిజ్యముతో బాటుమిన్నంట బ్రాకినది. ఏప్రక్క జూచినను రఘునాథపండితుని నామసంకీర్తనములే. ఏవంకనాలించిన నాతని సుగుణసంపత్తిని గీర్తించుపదములే వీనులబడుచున్నవి. ఐశ్వర్యమునకు దోడు సుగుణగణములు, వినయము, వితరణము, దైవభక్తి, ఇంకను నాతని యశోలతకు దోహదమేమిగావలయును? అంతదనయిచ్చవచ్చిన తెఱంగున మంజులలతాంతసుమఫలభరితం బై త్రిభువనములను బ్రాకిపోవుచున్నది,

ఇప్పుడాతడు ముత్యాలసర్దారుడుగాడు. రాజాధిరాజనుకూటా గదవిరాజమానదివ్య రత్నవాణిజ్యమిపుడాతనికి దీటుకి లేకుండ జేయుచున్నది. ఉదయమాదిగ క్రయవిక్రయములకై జనుపుచెచ్చు రాజనులశకటములనేకములిప్పుడాతనిసౌధముకడనిలచుచున్నవి. గుమస్తాలనేకులు బ్రతినిమేషముదన్ను లెక్కలుగుచునేయుందురు. వేలకొలదిగ రొక్కముముంచుబోయుచు లెక్కలజూపుచుందురు. చిటికి పేలికల ధరించి, దక్షణహస్తముజూపి "తథాస్తు! మాపూర్వపుణ్యవిశేషమున నీదగ్గరభాగ్యము మూకబ్బినది. ఇంక మమ్మాదరింపవేమి వడలిపోయినది." యని పలుకుతుల కీర్తించుచు ప్రభుముఖంబుల కెదుట నిలచు భిక్షకుల లెక్క నవరుచెప్పుచిలుకు. అహా! కాలచక్ర పరివర్తన మెవ్వరెరుంగుదురు?

తల్లీ! పద్మాలయా! నీలీలలత్యద్భుతములు నీచేలలిచ్ఛాచేష్టలు అనీయనికియత్యద్భుతము. నీకటాక్ష వీక్షణమాత్రికలత్యద్భుతములు- వేలోల నీ బింబాధరంబున చిరుమ్రోవ్వలయుచు, నీదివ్యనయనంబు జగబులక్షణమాత్రమే దీనునిజూచుచో, యామనుజుని జీవనవరివర్త

నమే మహాద్భుతము-నీచర్యల బ్రహ్మాదిదేవత లేసిగనగొన జాలకు న్నారు. నీవున్నదేస్వర్గము—మాతా! నీకొక నమస్కారము.

మధుసూదనునకిప్పుడు దశవర్షారంభమైనది. 'ఆ బాలుడు దివ్యతేజోవిరాజ మానుండై మన్మథునిపాలిటి మగ్మథుడగుచుండెను. నునుపెక్కుటద్దముల గులాబీ పుష్పించుచుండెను. మేనెల్లను జిక్కిన బాలుగారుచుండెను. పెక్కుమాటలేల? నాతడు సౌందర్యసిధి. సౌందర్యమే యాతని సాకారయుండెను.

ఆతనికి విద్యాప్రదానము గావించుటకు రఘునాథుడొక యాచార్యుని నియమించెను. కుబేరుని యాశ్రమమునందుండ నిచ్చగింపని వాడెవడు? ఆచార్యుడు నిత్యమును దనయాసచ్ఛక్తిని వినియోగించి బాలునకు విద్యగఱపుచుండెను. అదేమిచోద్యమో? అత్యల్పకాలమున నీలుప నిచ్చగింపసాగెదా. వానికి స్వభావవిరోధము. జీవములతోగూడ వాని విరోధమును విధాతయే తలపోయుచుండును. ఆయ్యది దేవతలకుగాదు వారి పితామహులకైనను తప్పనివిధి.

అగ్గి మధుసూదనుని గమల యెంతబ్రీతితో జూచికొనుచుండెనో భారతియంతయసూయత జూపుచుండెను. అర్ధనాథ్యులకువిద్య రాకున్న నష్టమేమి? కాని రఘునాథుడేసంగతిని దలచుకొన్నపుడు మాత్రమొకటి రెండు భాష్పబిందువుల రాల్పకిబోయెడివాడుగాడు. ఇంతకునువిధి విధానమెట్లున్నను నిశ్చగాక తప్పదని యాతడెఱిగినవాడు.

బీజమొక్కటియు వృక్షమొక్కటియగునా? విద్యయంతయు రాకున్నను రఘునాథుడు మాత్రము తన యేకపుత్రుని బ్రాణములకన్న నెక్కుడుగా బ్రేమించుకొనుచుండెను. అతనికి సంపదలకుగొదవ లేదు. కాని యిరియంతయుజూచి సంతసించుట కాతని జనకజనకులు బరలోకగతులైరి. పరలోకగతులైరి సరికదా, సుగుణగణనిధానయు, సుందరియునగు భార్యగూడ లేకార్యమునసే గలించెను. ఈదుఃఖాగ్నిమాత్రమాతని నసేకగతుల దహించుచుండెడిది. కాని చేయునదేమున్నది? ఆతనికిపుడు నలుబదివత్సరముల వయస్సు మఱలవివాహా

మాడుట కాతని మనమంగీకరించుట లేదు. ఏలననబుత్రునకీడు వచ్చు చున్నది. అల్పకాలమున నాతడు యౌవనుడగును. ఇంక దనగృహా మభివృద్ధి నొందగలదు. ఇప్పుడాతడు బెండ్లాడిన దనకుమారుని భావి సౌఖ్యములకెన్నియో యంతరాయములు గలుగవచ్చును. ఆకారణ మున నాతడు దనవివాహవిషయిక ఆ శాలతలనన్నిటి నొకేసారిగ దెంపిపైచెను. నలువదివత్సరములున్నను యాతడు యౌవనునిగన్న సుదృఢముగానుండెను. మునుపటివలె బేదవాడుగాడు. మహైశ్వ ర్యసంపన్నుడు. నిత్యభోగియగుట నాతనికింకను భార్యయందలి వైరా గ్యముగలుగ లేదు. తనసతీకాపురమున కరుదెంచిన యా చిరకాలము లోనే యీ సూనునిగాంచి త్వరలోనె దన్నువీడిచనెను. అప్పటికా తడు సంసారాబ్ధిని సంపూర్ణముగమథించియందలిదివ్యామృతమునించు కైనన్ గోరియుండడు. ఇంతలో నె జేతికవ్వమూడియడుగుబట్టిపోయి నది. మఱల దానిని బైకెత్తుతెరగెట్టిది? ఇంక సంసారసుధాపానమెట్ల బ్బును.

అంచుననసే కానర్థములు వాటిల్లునని యాతనికి బూర్ణముగా దోచెను. ఈ యాలోచనము లాతని సంతతమును గలంచివైచుచు డెను. ఏమిజేయుట కాతనికిదోచకుండెను. ఎంతయైశ్వర్యమున్న నేమి? "లేబరముగాదె గృహలక్ష్మిలేనిబ్రతుకు" అను పెద్దలవాక్యము సత్యమా?

ఇట్లియాలోచనలతో నాతడిపుడు బిచ్చివాడైపోవునాయేమి? ఏమో? భావిగతియెట్లున్నదో యెవ్వరెఱుంగుదురు?

౨

సూర్యుడు పరాబ్ధిగుంకుచుండెను. సంజకెంజాయలు దిశలెల్ల నలుముకొనికాలాంగనరక్తాంబరధారిణియై. రక్తారక్తమాలాలంకృతయై

తులభుని నెల్లదిలకించుచున్నట్లుండెను. వివిధ కుసుమపరాగసారభంబుల మెల్లనమోచుకొనుచు,మందమలయసమీర కుమారకుసుమందమంద గ మనంబుల జనుదెంచుచు, నసమదాయంబుల కమందానందమొన గూర్చుచుండెను. శకుంతసంతానంబులుదరుకోటరంబులజేరి,ప్రియాగ మనంబులకై నిరీక్షింపుచు, శ్యావ్యకంఠముల మధురగీతముల బాడు చుండెను. జగమెల్లను మధురరసాగ్నవంబున మునిగిదేలుచుండెను. బాహ్యోద్యానముల వివిధతరులతాగుల్మములు మధురతరసుగంధము లీనుచుండెను.

ఖవల్లెల్లను జీవనోపాధికై శరీరవ్యాయామమొనర్చి, పలువిధ ముల కష్టమునొంది వేదసాదలెల్లరును, బురబాహ్య ప్రదేశములజేరి, విలాసపురుషులు, ధనయౌవనమదోన్మత్తులు, నిత్యానంద మయజీ వులు, నడచియు, శకటాశ్వారోహణములొనర్చియు, బలుతెఱంగుల మిత్రవర్గములగూడి వనవిహారముల దమ విలాసములినుమడింప జేయుచుండిరి. సంతతానంద వికసితనయనారవిందులగుచు శ్రీకృష్ణా వతారులగు గోపబాలురు మెల్లనమురళిమోయించుచు, తాళా నుయాపముగ నృత్యమొనర్చుచు గోవులనదలించుచు బహుగణంబుల నిండ్లకుమరల్చుచుండిరి. జగముసర్వము నానందమయమై గానించు చుండెను.

ఆట్టి యొకపవనజవనతురంగద్వయము బూన్చిన శకటారో హణమొనర్చి మెల పార్శ్వంపురమణీలలామయోస్తు చేయువనున్న వేరెండు జెలితోముచ్చటింపుచు, వరస్మితవదనాంబుజము బ్రేక్షకుల కుగానరాకుండ మేలిముసుంగువైచికొనియు, మాటిమాటికి జలదవి ముక్తశీతకరుని బోల్కి మోమెడలించియే మోగకటమునుండి బరికిం పుచు, రంగముపట్టణపు దక్షణదిశయందున్న మధువనముంబ్రవేశిం చుచుండెను.

ఈ మధువనము గీర్వాణశేషుడగు గోహరలాల్ సర్వజను లకు నానందదాయకముగా నిర్మించి, పురజనుల విహారార్థమై

కానుకగా దనపేరున నొసంగియుండెను. ఇందు విహరించుట కెల్లరకును సమానాధికారములుగలవు. వనమధ్యమున రస్యహర్మ్యమును, హర్మ్యమునకొకప్రక్క శంకరదేవాలయమును, దేవాలయమున కెదుట జిన్న తటాకమునుగలవు. తటాకముజుట్టును వివిధజాతుల ఫలవృక్షములుగలవు. వనమంతయు బలురకముల పూపొదరిండ్లతో నిండియుండెను. మల్లె, సంపంగి, సన్నజాజి, గులాబీ, మాలతీ మున్నగు నసేక జాతుల పూమొక్కలు నయనానందకరముగా బుష్పించి మనములకెతయు హాయిగొల్పుచుండెను. అందువనమాలి యొకడు సంతతముగాచుచు, దరునంరక్షణమొనర్చు చుండుటచే నందలి ఫలవృక్షముల ఫలముల గోయనెవ్వరికిని వీలుగాదు. ప్రజల కట్టి స్వాతంత్ర్యమే యిచ్చియున్న యెడల నీసరి కామధువనము మరు భూమిగ మాతియుండవలసినదే. ఇచటి సౌఖ్యమెల్ల రెరింగిన వారే గావున విహారేచ్ఛగల స్త్రీపురుషులెల్లరును నిత్యము నీవనమునకే వచ్చుచుందురు. వనమందెల్లడలను తాతిబలకలతో నాసనము లమర్పబడియుంటచేహాయిగగూర్చొనిమేలయానిలసౌరభములెల్లరును జూరగొనుచుందురు.

ఆవచ్చిన శకటము వనప్రవేశమొనరించి యొకవృక్షముగడ నాగినతోడనే యందుండిన యువతులిఱువురును దిగిరి. వారిలో నొకతె ప్రాయంపుమిఱ్ఱి. ఇంకొకతె వయోధికయగు ప్రౌఢవలె జూపట్టుచుండెను ఆజన్యని సన్నని బట్టలంగానొకదానింగట్టి దానిపై నీలివర్ణపుజరీయుత్తరీయమును వల్లెవాటుగ వేసికొనియెను. ముకమలు కంచుకము మోచేతులవఱకును వ్రేలాడుచుండెను. తలపై సన్నని మేలిముసుంగు గీలించియుండెను. శరీరము గాంతివంతమై సౌవర్ణచ్ఛాయల ధిక్కరించుచుండెనుముఖముపొడశశికళాపరిపూర్ణసుధాకరు నోడింపుచు, జూచుటకు పొడశవర్షప్రాయమై గన్పట్టచుండెను. అలావణ్యవతి వేషభాషాభూషణంబులజూడ యవనస్త్రీ రత్నమని దోచుచుండెను. ఎవ్వతెయైనను జగదేక సుందరియని మాత్రము

జెప్పకడప్పము.

రెండవయాఁ: సామాన్యవేషభూషలుదాల్చి యుంటచే యాఁమెయొక సామాన్యయువనకాంతవలెఁజూపఱకుఁగాన్పించుచుండెను ఆమె వయస్సు ముప్పదివత్సరములకించుక మించియుండును. వారు శకటావరోహముగావించి, బండివాని నచ్చటనే యుండనియమించి, వనవిహారమునకై వెడలిరి. వార్లగొంతవరకా వనమధ్యమున దిరిగి తిరిగి తుదకు దటాకతీరమున నొకతరుచ్ఛాయనాసీనులై యటునిటు జూచుచు నిట్లు బ్రసంగించుకొనుచుండిరి—

సుందరి:—అమ్మా! పొద్దుబోవుచున్నది గదా! ఆతఁడీసరికి వచ్చియుండు నేమో?

రెండవ:—వచ్చిన మనకంటబడకుండునా? ఇంకను వచ్చుటకు జాలతడవున్నది. ఎల్లపుడు నాతఁడీదేవాలయమునకు రానిదే యెందును బోడు. అది నేనెఱింగిన విషయమే.

సుందరి:—ఏమో? నీవాతని గాంచిన నానవాలు బట్టగలవో లేనో యని సందేహించుచున్నాను.

రెండవ:— మిహిరా! ఎంతవెఱ్ఱి మాటాడితివి? ఆతనినేను బోల్చికొనలేకపోవుటయా? చాలు జాలు. ఎటమాట? ఈవరకేనే నాతనితో నెంతోబరిచయముగావించియుంటిని. లేకున్న నీతో నంత నిశ్చయముగ నెట్లుజెప్పగలను. అనుచుండగనే వెనుకనొక శకట మఱుదెంచు ధ్వనియగుట నామె వెనుదిరిగి చూచి యానందమున "మిహిరా! అదిగో! అదిగో! వచ్చుచున్నారు. అప్పను ఆబండియే. నేను బాగుగనెఱుంగుదును. వాఁడే" యనుచు లేచి నిలువబడెను.

ఆజవ్వనిపేరు మిహిరాబీబీ. ఆమెగూడలొందరగలేచి నిలువఁబడి దుస్తులనొకపరిసవరించుకొనెను. అంతలోనాబండినుండి యొక పురుషుడు, రమారమి నలువది వత్సరముల ప్రాయంపువాడు దిగి, తటాకము దరికేగి, యందు పాదప్రక్షాళనము గావించుకొని యాలయముజొనబోసాగెను. పోవుచు పోవుచు నేలకోనాతఁడొకపరి

నీయువతీద్వయముఖావలోకనమొన్నర్చి కొంతదూరమటగి మఱలి జూచి యాలయమునకేగెను. అట నాతడు బ్రదక్షిణమొనర్చి దేవునకు భక్తిశ్రద్ధలుదొలుకాడ సాష్టాంగనమస్కారముగావించి, కొంతవడి యాతని ప్రార్థించి వాయుసేవనమునకైయావలకరుదెంచెను. తటాక తీరమున నాతడు బ్రవేశించుసరికాతని నయనపథ మున దొలకరి మెఱుపువలె నొక్కతృటికాలమాసుందరి ముఖాంబుజము మెరసి పోయెను. తోడనే యాతనిగనుల జీకట్లుగ్రమ్మ, దిగ్భ్రమనొందిన వానిభంగి నాతడెందేగుటకును దోచక నాతీరమునసే యొకవృక్షము నాశ్రయించెను. అంత నాముదుసలికాంత వానికడకరుదెంచి సవినయముగ నమస్కరించెను. పురుషుడామెంగాంచియీవఱకెఱింగియుంటచే గాబోలు యథావిధి గుశలప్రశ్న మొనర్చెను.

౫

స్త్రీ:—అయ్యా! తమరీదినమున నింతయాలస్యముగ దయ చేసితి రేల?

పురు:—కొన్ని తొందర వ్యవహారములుంటచే వేగముగ రానీలు లేక బోయినది.

స్త్రీ:—"చిత్ర"మనుచు దానుగూడనాతనికిగొంతదూరమున నాసీనయయ్యెను. కొంతవడి వారిరువురును. మూనముదాల్చితు లైయుండిరి. అంతనామెనిలచి"ఆర్యా! నాకింకసెలవొసంగుడు. నేనిఁక నింటికి నాతనయతో బోవలయును. చీకటిబడుచున్నది. ఆమె సీతనయ మిహిరయా? ఆమె నేడిక్కడల వచ్చినది?" యని ప్రశ్నించెను.

మాధవి:—నేడామె శరీరమందస్వస్థతగానుంటచే వాయు సేవనమునకై యిట్లరుదెంచియున్నది.

పురుషుడు:—మాధవీ! నిన్న నేదోమాటల సందర్భమున

మిహిర నాతనయుయని జెప్పితివిగాని యపుడే నిన్నడుగమఱచితిని. మిహిరపత్నిపేరు జెప్పవలెను? వాడుజాతివాడు? ఆమెజననీజనకులెవ్వరు?

మాధవి యాతనికేమియు బ్రత్యుత్తరమీయక దలవాల్చి బాటనట్లవేల నేలవ్రాయుచుండెను.

పురు:—నాప్రశ్నలకుత్తర మిచ్చుటకు నీకేమైన సంశయమున్నచో జెప్పనక్కరలేదు. నీవేమోయాలోచించుచున్నట్లున్నది.

మాధవి:—(నగుచు) అయ్యా! తమరు దారశీలురు. మహానుభావులు, తమకడ నామె విషాదపూరితదినచరిత్ర చెప్పుటకై సంశయించుచున్నమాట వాస్తవమే. అదియే నాయాలోచన.

పురు:—ఏమీ? ఆమెచరిత్ర కడు దీనమా? నేనినుటకెట్టి సందేహమును నీకు లేనియెడల జెప్పినచో, నందునాసహాయమేమైన నుపకారియగునెడల నేనవశ్యము దోడ్పడియెదను,

మాధవి:—తమవంటి వారామెచరితము వినుటయేయామెకు శ్రేయస్కరముగాన మనవిజేయుచున్నాను. వినుము. మిహిర జననీజనకుల కేకపుత్రిక, వారేదేశమువారో, యేజాతివారో నేనెఱుంగను పదినంవత్సరములకు బూర్వమొకనాడు పంచవర్ష పర్యాయయగు నీకన్యను, బండ్రెండువత్సరముల బాలుడగు నీమెపినతల్లి కుమారుని దీసికొని యీమె జననీజనకులీయూరేదో కార్యార్థమైవచ్చి, యింటికై దిరుగుచుండుటచే, నాటిబసకై నాయింటనొకి భాగము వారికిచ్చి యుంటిని. వారును సంతుష్టాంతరంగులై యూనాడచ్చటనే వంటజేసి భుజించిరి, మఱునాడుదయమున నేబిడ్డలనిఱువురనింటికిడనిలిపి భార్యా భర్తలిఱువురును సముద్రస్నానమునకై బోయియుండిరి. కాని నాటి మొదలు నేటివఱకును వారేమైరో వారిజాడ యించుకంతయును దెలియదయ్యెను. వారికొరకై యెంతయూ వెదికించి యుంటినిగాని నాప్రయత్నములన్నియు వ్యర్థములయ్యెను. అంతదలిదండ్రులుగానక మిగుల దుఃఖించుచు నీపసిగూనల నేనుజేరదీసి నేటివరకును బెంచుచుచుంటిని. వారిజననీజనకులు బోవునపుడు వారిసామానులతో

నహా పదిహేనువేలరూప్యముల రొక్కమును గొంత బంగారమును గూడనుండెను. ఇట్లుండ నాకెవ్వరును గావలసిన యాస్తీయులుగాని, బిల్లులుగాని లేకపోవుటచే, వీరినే నావారిగనెంచి బెంచుచుంటిని. నాకేమియు నాస్తి లేదు. ఇపుడుగల సర్వస్వమును వారిదేగాని నాకేమియుహక్కు లేదు. తఱువాత గొంచెము లోకజ్ఞానమెఱిగిన యీ బాలుని విచారింపగ వారుయవనులనియును, ఫిఱంగిపుర వాస్తవ్యులనియును దెలియ వచ్చినది.

పురు:—వారు యవనులా? అట్లయిన నీవు వారినేరీతి జేరదీసి బెంచుచుంటివి. నీవు హిందూయువతివి గదా?

మాధవియాతనిబ్బొమ్మ కొల్కియుత్తరము కొసంగక చిఱునగవున దలవాల్చి నిలచియుండెను. పూరుషుడామె బలుకకుండుటగాంచి కొంతబడి కిట్లనియెను "మాధవీ నీదయాగుణంబులు గడుంగడు శ్లాఘాపాత్రములు. నీచరిత్ర మమానుషముగ గానవచ్చుచున్నది. హిందూవంశ సంభూతవయ్యును, మతభేధమనియైన విచారింపక, యనదలగు పసికూనల జేరదీసి సంరక్షించియుంటివి. ఇట్టి నీసచ్ఛీలంబును గొనియాడెదరు. దేవతలభినందించెదరు. నీకు సర్వదామంగళకరంబగుగాక—"

మాధవి తలవాల్చియే హీనస్వరంబున "అయ్యా! నేను హిందూయువతినిగా"నని మెల్లగబల్కెను. పురుషుడదరిపడియెను. "ఏమీ నీవు హిందూవంశమున జన్మింపలేదా" యనుచు నాతడు బలికి తలనిగుడ్చి మౌనము మాశ్రయించెను.

మాధవి:—జన్మము హిందూవంశమున్నది.

పురు:—అట్లయిన నీవును తాంతరుని స్వీకరించియుండువా?

మాధవి:—తండ్రీ! వన్నుకమింపుము. నాదిన్మహాశోకము. నాచరిత్రయంతయు శోకము. నేనుశోకాపరాధారిని. శోకమే నేను నేనే శోకముగ మెలంగుచుంటిని కాని యీయనదల సహవాసమబ్బిన నాటనుండియు నించుక సంతోషమనుభవించుచుంటిని.

తత్పూర్వమీ ప్రపంచసౌఖ్యములనెల్లవిడచి మృత్యువునకై యెదురు చూచుచుంటిని. కానిమఱల నన్ను సుఖమార్గమునబెట్టి మైహిక చింతల బాలుసేయుటకీ పసికూనలే కారకులైరి.

అనుచు నామె గనులనీరు బెట్టుగొనినాగెను. పురుషుని మనమేలనో నీరైపోయెను. దయాళుడగు నాతని కనులగూడ భాష్పబిందువులలముకొనియెను. ఆతడు మెల్లగ "అమ్మా! గతించినదానికై విచారింపవలదు. కష్టసుఖములెల్లరకునుసమానములే. నీదీనాలాపము లాలించుచున్న నెంతటి ఘాతకుండైయైనను గరుగకతీరదు. విచారింపకుము. కాని యొక్కసంగతి. అమ్మానీవు మమ్మాధీయమత మేల స్వీకరించితివి? అదినేనడుగవచ్చునా?" యని దీనముగ బ్రశ్నించెను.

మాధవి యింక దుఃఖము నాపుకొనజాలకపోయెను. ఆమె కనుకొలకులనుండి యవిరళాశ్రుధారలు ప్రవహించుచుండెను. జగమంతయు నంధకారబంధురమైపోయెను. ఆమె కనుల దుడిచికొనుచు మెల్లగ నిట్లని జెప్పదొడంగెను.

"బాబా! నన్ను క్షమింపుము. నే మహాపాపురాలను. నాపాపములు క్షమింపరానివి. నేనెట్టిపాపపుముహూర్తమున నీభూమిపై బడితినోగాని బాల్యమునాదేజననినగతించెను. పదేండ్లువచ్చుసరికి జనకుడు గాలధర్మమొందెను. అప్పటికే నాకు హిందూమతాను సారముగ వినాహామయ్యెను. నాభర్తగూడ దిక్కులేనియెక్కడక్కో. ఆతనికి వారస్వగ్రామమగు రాధాపురమున బితార్జితమగు ధనమంతగ లేకుంటచే జీవనమునకై నన్ను వెంటనిడుకొని యీయీమాజీరెను. ఇచట జేరిన యొకవత్సరమునకే నేను యువతినై కాపురముజేయ గడంగితిని. అప్పటికి నాపాపములెల్లను పూర్ణభవించినవి. నాభర్త యొకయాత్మీయకృత్యమునబడి దుర్మరణమొందెను" అనుచు నామె గనులసీరు కాల్వలుగట్ట నేడ్వసాగెను. పురుషుడు "హరి-హరి" యనుచు జెవులమూసికొనియెను. కొంతనడి కామె కన్నీరుతుడిచి మఱల నిట్లని జెప్పసాగెను. "అయ్యా! అంత నేను దిక్కుమాలిన

పక్కనై జేయునది లేకగోలున నేడ్వసాగితిని. జ్ఞానబలను. అప్పటికింకను నాకు సంపూర్ణజ్ఞానమలవడి యుండలేదు. నాదీనచరిత్రనంతయును గనులారగాంచుచుండిన మాపొరుగుమహమ్మదీయ యువకుడొకడు నన్ను దయతోజూడసాగెను. కొన్నిదినములాతని ప్రేమసంరక్షణచే సుఖమయజీవనమొనర్చియుంటిని. ఇట్లుండ" యనుచునామె మోమున చిఱునగవంకురింప సిగ్గున దలవాల్చి కొనియెను. పురుషుడదిగాంచి "ఏమైనది? చెప్పుము. భయమేల?"ననిబల్క- నామె "యిట్లుండ మా ప్రేమకొన్నిదినములకు బ్రిణయముగా మాఱిపోయినది. హితాహిత జ్ఞానశూన్యనగునే నదియంతగాబాటించియుండలేదు, ఇట్లరమారమి బదిసంవత్సరములాతని ప్రేమరాజ్యమున ప్రేమసూత్రముచే బంధింప బడియుంటిని తఱువాత నొకయద్దమచేయి నాతడు నన్నువిడచి గ్రీమాంతరమున కేగి మఱల నింతవఱకును నానయనపథంబునబడి యుండలేదు నాకష్టచరిత్ర మిారీతిగడచిపోయినది" అనుచు నామె మఱలనేడ్వదొడంగినది. పురుషుడామెదానోర్చి "నీవింక విచారింప వలదు. నీవు బశ్చాత్తాపమున పావనమైతివి. పరమేశ్వరుడు నిన్ను క్షమించియున్నాడు. ఇంకజీకటులలముకొనుచున్నవి. బాహ్యోద్యానముల నింతవరకుంఘట తగనిపని. "ఇంటికిరమఱలుద"మని యూత డందుండిలేచెను. మాధవియునిలచి "మహాత్మా! రఘునాథపండితా! ఈమాదీనచరిత్రనంతను తమచెవిని వేసియుంటిమి. నీపుదయార్ద్ర హృదయుడవై మమ్మాశ్వలించితివి. ఇంకమేము ధన్యులమైతిమి. మీ కృపమాపైయున్ననదియే బదివేలు" అనుచు నామె దూరముననున్న మిహిరను బిలచి మాపూరుషుని వెటనేనడువసాగెను. రఘునాథుడు ముందుబోవుచు నేలొకో మఱల మఱల వెనుదిరిగి జూచుచు బోసాగెను. మిహిరయాతనిసమీపమునకే వెనుకంబోవుచు మాధవితో

మెల్లగ నేమో మాట్లాడుచుండెను.

౮

కామపిశాచమావరించిన మానవుడు లోకోత్తరమగు మానవ్యమును శూన్యమగు మనుమాట నిక్కువము. మోహపోషపడుగు మనుష యుక్తాయుక్త విచక్షణాలరయడు. జనసీజనకులగానడు. స్వపరవ్యత్యాసముల గనుగొన నేరడు. ధనమును బ్రిగవ్వకన్న నధమముగ నెంచి. వెచ్చింప వెనుదీయడు. మానమును గాసుసకమ్ముకొనుచుండును ప్రాణముల దృణప్రాయముగ నెంచుచుండును. మోహపాశబద్ధుడగు మనుని నయన యుగళికి జగమంతయు నంధకారబంధురమై దోచుచుండును. కాయి బవళ్ళాతనికి సమానములు. మానావమానములు సమవ్యశ్యములు. మనుభూములాతనికి విలాసస్థానములు. ప్రళయాగ్ని కీలలాతనికి జందనశీతలములు. కఠోరభయదనిర్ఘాత పాతంబులాతనికి బుష్పవృష్ణములు. పర్వతదూర్ధరి ఝంజామారుతములాతనికి మలయమారుతములు. అహహో! మోహపిశాచమా! నీవెంద రెందరిమహానుభావులనావరించి యసినీతిపరులగావించి యధఃపతనమొనరించుచున్నావు. ఎందఱిజ్ఞాన శూన్యులుగాను, చైతన్యవిహీనులుగను జేయుచున్నావు. ఎందఱి మహోజ్వలాత్మధ్యమున వైశాను నుఱికి సంహరించుచున్నావు. ఎందఱిరాజాధిరాజులనుహ్రైవ్వెళ్యములు తృణమాత్రమున క్రమ్మగి ఆజన్మాంత భిక్షకులుగాజేయుచున్నావు. సర్వలక్షణాలక్షితులు ద్వితీయమన్మథులనందగు నెందఱి సుందరుల నిముసమాత్రమున ప్రేతరూపులుగా నొనర్చుచున్నావు. ఎందఱిదీర్ఘాయుష్మంతుల సకాల మృత్యువాతగూల్చుచున్నావు. ఒకానుమా. నీలీలలత్యద్భుత ములు. నీచర్యలమానుషములు. నీశక్తిని వర్ణింప నాశేషుడైనదరము గాడు. అట్టియెడ బ్రజ్ఞాశూన్యుడగు నాయీలోమని నిన్నుంబోలు

మహా దేవతా మహోత్సవమును వర్ణింపసిస్తపడి యేమాత్రము జయమందగలము? అదిగల్ల. దేవేంద్రాదులనే నీవలలోన నైకొంటివి. సర్వలోకములకును సృష్టిస్థితిలయకారుడును, సర్వేశ్వరుడనవంతుడని విర్రవీగు గృష్ణునంత వానినే జేజిక్కించుకొని, వాడవాడలదిప్పి, వనములకుందోలి, ముప్పుతిప్పలబెట్టి, మూడుచెరువుల నీరుందావించి, నీపదదాసుగా నేలినావు. అట్టిచో మమబోలు వచోహీనులో గవులు నిన్నుందలబెట్టుటకైన నసమగ్గులు. తల్లీ! నీకొక జోహారు.

రఘునాథపండితునకిప్పుడు బూర్తిగ కామపిశాచమావరించి తలపై దాండవమాడుచు దనసంపూర్ణాధికారమును జెలాయించుచున్నది. అతడిప్పుడు వెట్టివానిగంటికిగూడ వెట్టివానింబోలె గాన వచ్చుచున్నాడు. రేయింబవళ్ళాతని కేనిమిసమందు జూచినను యేతద్విషయక చింతలే పట్టిపీడించుచున్నవి. ఆతని వ్యవహారమిపుడు బూర్వమునలె సాగుచుండుటలేదు. పరులకాతని దర్శనమే యరుదై పోయెను. అతడిపుడు మంచముదిగి ఈవలనొక యడుగైనను బెట్టుటలేదు. ఆతనిరత్నపేటిక బీగముతొప్పబట్టుచుండెను. ఆతని మహాదానమున నిత్యమును బరితృప్తుడైన బేదలిపుడు ఠక్కుమాలి వీధుల వెంబడిని దిరుగుచున్నారు. దాస దాసీజనుల సపర్యలిపుడాతని కినగత్యములాయెను. ఏమూడు జాములకో బహుకష్టముపై గది విడచి స్నానముజేసియో, జేయకయో, యింతకూడునోటవైచికొని యాతడు మఱల గది ప్రవేశించి, దీర్ఘాలోచనలతో ప్రొద్దులుబుచ్చుచుండును. తొక్కలుజూడవచ్చిన గుమస్తాలకైనను యాతనిదర్శనము దుర్లభమగుచుండెను. "ఏమోనమా! బాబుగారి మనస్సుతయుమాత్రి పోయినది. ఆతడు గంటికేకనబడడు. పిల్లవాని నేగన్నులారజూచుట లేదు. మవకంటబడుటగూడనా? ఐశ్వర్యాలకేలోటమా? ఇంతకూ వయసులోనున్నవారు. పాపము! భార్యలేదు. పెళ్ళాడమంటే యిష్టంలేదంటారు. యెన్నాళ్ళనీ? యీఉన్న భోగాలకే గోకిలివంటిది చిగిరిస్తుంది. అదే బాబుగారవికారమేమో? ఈలాగు యికనొన్నాళ్ళుంటే

దివాణంచెడి పోతుందమ్మా." అనుచు నీమొదలగు ననేక బ్రసంగములు దొలుత నింటదాసీజనంబులలోను, బిమ్మట నంత కంతకు గ్రామమంతటను బ్రాకిజొచ్చెను. నిజమే. కామాగ్నికీలల శలభము వలె దగులొకొని బ్రాణములతో బైటబడిన నరుడెవ్వడు? మోహ కూపమున మునింగి తీరము జేరిన మానవుడెవ్వడు? అట్టి యదృష్టవంతులు లోకమున బహుస్వల్పము.

ఇప్పుడు రఘునాథుని మనోధన మపహరించిన మానవతి యెవ్వరు? అతనినిరంతరాలోచనాసాగరమునకు బారమెవ్వరు? ఎవరెయో యొక మోహనాంగిపై మటుమాయమొనరిచి మోహ మంకురించుట దుర్లభము. అట్టి యంకురము సాధారణముగ యౌవనారంభవేళగాని మానవునకులభింపదు, ఒకవేళనంకురించిన నది యౌవనవికారముగ బొడసూపి, మానవుడు గుర్తించుటకు దుర్లభముగనుండును. కాని యది యట్లిదిగాదు.

రఘునాథునకు మోహానురాగంబుల సంపూర్ణానుభవంబు గలదు. ఆతడీవఱకే సుతునిగాంచి జనకుడాయెను. ఆతని నెఱజవ్వన కాలముగూడ చాలనఱకు గడచిపోయెను. అయిన నిపుడాతని మోహనభాణమున కెఱయైన బాలికామణియెవ్వరు? కుసుమము వికసించిన బరిమళముమాత్రము చాలునా?

అమ్మా! ఏమైనది? కార్యమెంతవఱకు వచ్చినది?

మిహిరాభోయియు, మాధవియు, గృహాంతర్భాగమున నియమ మందిరమున శయ్యపై మిహిరయు, బ్రక్కనే మాధవియు గూర్చొని సవిలాసముగా మాట్లాడుకొనుచుండిరి. ఎదటపంజరము నజిలుక ముద్దుమాటలాడుచు, నస్పష్టాలాపము లాడుచుండెను. కాని వానిని

వినువారెవ్వరు? శయనమందిరము రమ్యముగా నలంకరింపబడియుండెను. పందిరిమంచమున దోమతెర సగమువఱకును వ్రేలాడుచుండెను కుడ్యపంక్తులు నూతనముగా వెల్లవేయబడి నిర్మలకాంతి పుంజములీనుచుండెను. అందందు గోడలపై రమ్యములగు చిత్రపటములు వ్రేలాడగబ్బుబడియుండెను. గదికి మధ్యస్థముగా దూలమునుండి గిన్నెదకు నాకుబచ్చనికాచపాత్రి వ్రేలాడుచుండెను. మంచమునకీవలనొక్కపక్క చక్కనిమేజాయొకటి యమర్పబడి దానిపై తెల్లని వస్త్రమొకటి పరచియుండెను. అందపైగొన్నిపుస్తకములును, వ్రాతపరికరములును యుండెను. మేజాపై భాగమున కుడ్యమున వీనుసగల యద్దమొకటి వ్రేలాడుచుండెను. మంచముపై మెత్తనిబొన్నును, రెండుమూడు దిండ్లనుగలవు. ఒకదిండుపై మిహిరదలవాల్చి యోరగాశయనించి మాధవితో ముచ్చటలాడుచు, మధ్యమధ్యతత్కాలము సేసించుచుండెను. మాధవి దంతపు బిడిగల చక్కని సేవజేతబూని తనకుదానే యొయ్యారముగ వీచుకొనుచుండెను. మిహిర సవిలాసముగ మాధవిని చున్నప్పటికి, ఆమె మనమునన్నెద్దియో యొండు దీర్ఘాలోచన మొనరించుచునేయుండెను. నడుమనడుమను నేవియో గొన్నిబ్రశ్నల నడుగుచు మాధవియొసంగు బ్రత్యుత్తరముల కామె సంతసింపుచుండెను. వారిపర్యంగమే మెో ఘనకార్య నిర్వహణార్థమని స్ఫురించుచున్నది. ఆయనబర్యవసానమే మెో గనుగొందుముగాక. మిహిర మఱల "నమ్మా! కార్యమెంతవఱకు వచ్చిన"దని యత్యాదరణతో బల్కించెను.

మాధవి:—మిహిరా! ఎంతవఱకు నచ్చినదని యడుగనేల? నీవుగనులారజూచుచునేయుంటివిగదా. పిచ్చవలలోజిక్కినట్లయున్నది. మఱల నేడు నేబోయి చక్కగ జక్కెరలొలుకునట్లు ముచ్చటించి వచ్చితిని. ఆశ్చర్యము. నేబోవుసరికాతడుశయనాగారమునమంచముపై బండుకొని యేమో దీర్ఘాలోచనాపరుడైయుండెను. వానినిగాంచియు నేనుసరిగబల్కుకొనజాలకబోతిని. ఆతడు కడుశుష్కించియున్నాడు.

కారణమేమో దెలియదు, కాని నాతోమాత్రము సంపూర్ణవాత్సల్యమునే మాట్లాడినాడు ఆతడిప్పుడు సరిగ వ్యాపారవిషయములనైన జూడకున్నాడనునదంతి. ఆతనికి గల విచారమేమైయుండునా యని నేను కొంతవరకాలోచించితిని. కాని నాకొక్కటి దోచుచున్నది. భాగ్యభోగ్యములకు లోపమేమియును లేదుకద. సుకులాచారుడగు కుమారుడు గలడు. ఇంకనాతనికి కొఱతయేమున్నది? మనమను కొన్నట్లే గావలయును. అదియే నిక్కువమైన పరమేశ్వరుడు మనల నొకకంటజూచిన నిరమనకష్టములు గట్టెక్కినవన్న మాటయే.

మిహిరు:—అమ్మా! నీవు జాలసంగతులను గ్రహించితివే. నీబుణము నేనెట్లుదీర్పగలను నాకై నీవుబహుశ్రమలకన్నారగాంచుచునేయున్నాను. చెప్పులార వినుచునేయున్నాను. పూర్వజన్మమున నీవు నాకెంతబుణపడియుంటివో యెరుంగనుగాని కన్నతల్లికన్న నెక్కుడు సాదరమునబెంచి నన్ను బెద్దదానింజేసితివి. ఇప్పటికిని జేయుచున్నావు ఇక ముందింతకంటెను నత్యుత్తమమగు మార్గమును జూపనుంటవి. అమ్మా! నీబుణమేడుజన్మములకైన దీర్పగలనా?

మాధవి:—బిడ్డా! నీమనమున నట్టివిచారములెన్నడును బెట్టుకొనకుము. నీవుమహాదైశ్వర్యవంతురాలవై పరిపూర్ణసుఖనిధానమనైయుండులే నాయిచ్చ, నేనుగాకున్న గన్నబిడ్డకింకెవ్వరు జేతురు? తల్లీ! నీజననీ జనకులేమైరో, వారెట్టివారో నేను బాగుగనే యెరుంగను. ఒక్కనాడుమాత్రమే వారి స్వల్పపరిచయమును గావించియుంటిని. వారెడబాసినది మొదలు నేనే మీకు గన్నతల్లిని. దిక్కుమాలినపక్కినై మృత్యుముఖమునబడనుంకించు నన్నుమీరుబునరుద్ధరించి నామేన బ్రాణములనిల్పితిరి. కనిబెంచని గొడ్రాలినైనను నాకు మఱుల బుత్రోపుత్రికా వాత్సల్యమొనగూర్చి మాతాసౌఖ్యమును జవిజూపి యుంటిరి. వెట్టితల్లీ! నాకింతకన్నసేమి గావలయును? మీయానందమే నాయానందము. మీసౌఖ్యమే నాసౌఖ్యము. ఈనాశరీరము మీయది. ధనవిహీననైనతఱి మీసాంగత్యమున్నంజేసి, మీ

యర్థమున నామెను పెంచియుంటిని. దీనిని మీ యిచ్చనచ్చినట్లను వినియోగించుకొనవచ్చును. ఈసకలసౌభ్యాగములును మీయవి. అందుచే దల్లీ! యొజ్జ-మీజననీ జనకులను మాతృముదెచ్చి యొసంగజాలనుగాని, తక్కు-ంగల సర్వసౌఖ్యములను మీకొనగూర్చి, యమితానందవార్ధినోలలాడెదను. ఇంతకన్నను నాకేమిగావలయును బిడ్డ! అంతకును మీరు నాజెప్పచేతలలో బెరిగి నామాటలవిను చుంటచే సర్వమును మనకనుకూలింపక దప్పదు.

అనుచు నామె గంటదడివెట్టకొని, చేలాంచలమున కనుగొలుకుల జాలువారు యశ్రుకణంబుల దుడిచి కొనియెను. మిహిర గూడ దుఃఖము నాపుకొనజాలక నోటమాటలేక యెట్లో "అమ్మా!" యని యామె యొడిలో దలనిడుకొని రెండుచేతులనామెంబిగ్గకవుంగ లించుకొని వెక్కి-వెక్కి యేడువసాగెను. పాపము. మాధవి యామెం జేరదీసికొని మఱింత విలపింపసాగెను.

ఇంతలో వీధితలుపునెవ్వరో ద్రోసికొనికాలిజెప్పుల"టక్కు-టక్కు-"మని చప్పుడుజేయుచు, "అమ్మా! జీ అమ్మా! పలుకవేమే అమా?" యని బిగ్గరగ గొంతెత్తి యరచుచు, లోనబవేసించి, పాపము మాతాసుతల పవిత్రశోక సమాధికిభంగము గలిగించెను. ఆగంతకునిజూచినతోడనె మాధవి యొడినుండి మిహిర లేచి, కనుల చీరచెరంగున దుడిచికొనుచుండెను. కాని అంతమాత్రమున నామె దుఃఖముపశమింపలేదు. మాధవియు తోడనే మంచముడిగ్గి వచ్చిన యాతనింగాంచి "నాయనా! ఎందుబోయితివి తండ్రీ? నీకొఱకై కంచమున నన్నము బెట్టి ఎంతసేపైనదిరా? వ్యర్థముగా నింతవిఱకూరనేల దిరిగెదవు? అన్నముపై నీగలు ముసురుచున్నవి. రా. వేగము. రా" యనుచు నామె పాకశాలకు ముందునడువ సాగెను.

ఈతడు మిహిరకు బినతల్లికుమారుడు. ఈతని జననీజకులు బసితనమునసే గతించుటంజేసి తన జ్యేష్ఠమాతకడ చినతనమాటిగ బెరిగియుండెను. కానిపాపమాదంపతులు నాడుసముద్రస్నానార్థమేగి

గాఢరక్తుడంచేసి విహారతో బాటీతనిని గూడ మాధవి యల్లారు ముద్దుగ బెంచుచుండెను. ఈతని జననీ జనకులీతనికి పరీక్షితుడను నామముంచిరి. అయిననది మహమ్మదీయనామ మగుటంజేసి మాధవికి రుచింపకగాబోలు దా బెంచిననాటనుండియు జగత్సింహుడని యీతని ముద్దుగబిలచుచున్నది. ఈతడు నిశ్చయముగ జగత్సింహుడే—మహా బలశాలి. కడుముష్కరుడు. విద్యాహీనుడుగాని లోకజ్ఞానమందు నను—అల్లరిచేష్టలయందును రంగమున నీతనికీడు వచ్చువారులేరు ఆపురమీతనికి బరిచయమైననాటగోలెనీతడు ప్రతిదినమునను ద్వంద యుద్ధములు జేయని దినములేదు. ఎక్కడనో యొకచోట, నెవరితో నైనను సరియే యీతడు జగడమాడనిది యాదినమునసీతనికి నిద్రాహారములు రుచింపవు. ఇంటిపైబడిన బలవంతుల నేరీతినో మాధవి సరిజెప్పి బంపుమంట యీమెకు నిత్యమలవాటైపోయినది. పోలీసు కర్మాగారములుగూడ నొకటిరెండుసార్లు జగత్సింహుని పాదధూళిచే పావనములైనవి. క్రొత్తక్రొత్తగ త్రాగుట—జూదమాడుటయు నీతడు నేర్చినవిద్యలు. ఈతనిమృదులహస్తమున చపేటాలంకారములొందిన పోలీసుకర్మచారులొకరిద్దరు రంగమున గలరను వదంతి.

తల్లి యన్నమునకు బిలచుచుండినను యీతడద్దానిని సరకు జేయక వెట్టివానివలె వెడగునవ్వునవ్వుచు "అమ్మా! ఏమే? నువ్వు చెల్లాయి ఏడుస్తూన్నారు. నేను ఇంకా అన్నంతిన్నానుకాననా? చెప్పే-చెప్పే—ఇదిగో-మీరు చెప్పకపోతే యిపుడేవెళ్ళిపోతాను. కాశీకి—కాదు—కాను—ఢిల్లీకి. నేను చెడిపోతున్నాననా ఏడుస్తున్నారు. కాదు. మీరునన్ను తమాపాచెయ్యాలనియిలా చేస్తున్నారు! నాకు తెలుసునులే. ఈసంగతితెలిసింది-తెలిసింది. ఇదిగో చెల్లాయి. జీ చెల్లమ్మ—జీ చెల్లమ్మగారూ! మంచిమంచి బలేబలే పాటఒకటి పాడ తాను నేర్చుకుంటావ్? నువ్వునేర్చుకొంటే అదికో అదేంటదీ? ఆదీ-అదీ ఆనూర్జహానులావుంటావు. సూడుపాడ్తాను. ఆ"యనుచు దీర్ఘము దీయమొదలిడెను. ఈపల్కులాలించు సరికి మిహిర కెక్కడలేని

నవ్వొక్కఫఱిరా నామె పక్కున నవ్వుచు కోపమభినయించి "ఒరే జగత్! ఇదే చెప్పడం. నీవు నేటినుండి నాముందరకునాకు. నాకళ్ళకు గనపడకు. ఛీ!నీముఖంచూస్తే ఁకుకోపం"యనిబలికెను, జగత్సింహుడాపల్కులకు బిగ్గరగ నవ్వుచుండెను. ఇతలో వీధితలుపు నెవ్వరో గొప్పధ్వనిచేయుచు గుద్దుచుండిరి. మాధవిబోయి తలుపు దెఱచి చూచునంతలో నెవ్వరో ముష్కరతురుష్కులిఱువురు వీధి గుమ్ముకడ నిలచి "ఏడనమ్మా! మీవాడు? నాకుకొంతడబ్బు నీయవలను" యని మేఘగంభీరవాక్కుల నామె నడిగెను. మాధవి వాని నెఱ్ఱడెరుంగదు. "అయ్యా! మీకాతడు ధనమేలనీయవలయును? ఎంత నీయవలయును? కొంచెము నిమ్మళముగా జెప్పుడి"యనిసవినయముగా నడిగెను. ఆయిరువురిలో నొకడు ముఖమిట్లాజేసికొని "ఎంతయోనా? నాకు నాలుగురూకలు నీతనికి రెండునుయీయవలయును. నేడాడిన బేఁటలో మాకుబాకీపడియున్నాడు. ఇదిగో. ఇవాళ నా సొమ్మీయకపోతే నేమవుతుదో చూడండి" యని సకోపముగ బలికెను. మాధవి వారింగాంచి "బాబూ! కోపపడకండి. ఏమో? కుర్రకుంక. వాడిని ఈపిమ్మటమీయాటలోనికి జేరనీయకండి. మీడబ్బుహామీతో నేడు జెప్పి యిప్పిస్తాను" అనుచు నెమ్మదిగ బల్కుచుండగ నేజగత్సింహుడు కీచకునిగతి గంభీరముగ భూమిబగుల్చురీతి నడుగులిడుచు దగ్గిరి యొకచేతదోసివైచి వీధిలోనికరిగి "ఎవడురా మీకు డబ్బివ్వాలి? ఎందుకంతగడబిడ చేస్తున్నారు? చూడండి, యీసారి యీగుమ్మంత్రొక్కితే నేనెవడనో యెరుగుదురా? దేఖో తమాషా" యనుచు నూగుమీసముల నులివెట్టుచు వారింజేరబోవుచుండ మాధవి వాని చేయిబట్టి లోనికీడ్చికొనిబోయెను. వారును జేయునది లేక "సరే ఇంక మాకంటబడకుందువా?" యని వెడలిపోయిరి. అనుదినమిట్టి కుక్కలతో లెన్నియో యింటిపై బడుచుంటచే పాపము వారికి

సమాధానములిచ్చుచుంటకు మాధవికి దీరుబడియే లేకుండెను.

౬

నాథా! నిశ్చయముగానన్ను విడువరా? నేనునమ్మను. ఏమో? మగవారికెప్పటికేబుద్ధి పుట్టునో? అట్లయిననాపైనొట్టుపెట్టుకొనుడు.

రాత్రితొలిజాముదాటి రెండవయామము బ్రవేశించుచున్నది. బహుళపంచమియగుటంజేసి జుక్కలరేడప్పుడే జగమెల్లనాక్రమించుకొనియున్న తమోరాశినడంచి వెండితీగెల బారులంబోలు దన చల్లని కిరణజాలంబులబరపి లోకమంతటిని గాంతివంతముగా జేయుచుండెను. సరోవరాంతరముకుద సంచయంబు మందహాసంబునబ్రియునెదుర్కొనుచుండెను. చకోర దంపతులు దక్క తదితర పక్షిగమి యెల్లను దరుశాఖాంతరాళంబుల హాయిగనిద్రించుచుండెను. ప్రియవిరహార్తులయి నటునిటుపొరలుచు నిడుర జనింపమి విసువునొందుచు, ములుకులబోలె సుధామతీచికలు మెయిసోక విరహులు గళానాథునిపై దమపరుషవాక్ప్రయోగము లొనరించుచుండిరి. భోగవతులు మనోహరులగూడి యలసిన నెమ్మేనుల బులకరింప జిగిహెచ్చు బాడువెన్నెలల బయటమందస్మితవదనారవిందవై కాగిటి బిగువ్రుల సడలింపక విహరించుచుండిరి. ఉదధి పెండికొండలబొరుల దలపించు కెరటంబు లెగయుచు సంతోషరసమ్ము వెలిజిమ్ముచుండెను. సుప్రభోదయమెవ్వని కానందమొసగదు? మెలకువ వచ్చుచుంటచే గాబోలుకాక్క తతి విరహుల గుండెలకు గురివెట్టి గాల్చిసశతథిమ్మిరవంబును ధిక్కరించుచు గండుకోయిల రసాలసాలాగ్ర భాగమున గోయని గూయుచుండెను. నుస్తకంబుల సన్నని మేలిముసుగుల నీలించి పటులకండ్లబడకుండ జారశిఖామణులు నియమిత స్థానంబుల జేరుకొనుచుండిరి. పూజనపోషిశాలయలంబగు దమోరాజ్యము నడంచి సజ్జనావనుడగు

కువలయాధిపుండు ధరణినలంకరింపజేయుటజేసి చోరుల మనస్థాపం బునకు మేఱలేకపోయె. జనమెల్లను బండియారపోసిన క్రీయబండు వెన్నెల జూపరహృదయంబులకుందోచు చుండెను.

రంగాను పట్టణమంతయును జాల వఱకు నిదార్శముద్రిత మయ్యెను. ఎల్లడను శాంతిదేవత తన నిరంకుశ ప్రభుత్వమును గొనసాగించుచుండె. యంత్రశాలల గమనములాగియుండెను. తీరిక లేక నటునిటు బ్రయాణమొనరించు బాటసారణంగెను. సర్వమును శాంతియుత్తమై జూపట్టుచుండెను.

ఈపండువెన్నెల కాంతి పూజనుంగోరి మిహిర యావాసంబు శోభనీయంబై పూర్వముగన్న నెక్కుడు విలాసమున వెలింగిపోవ చుండెను. సౌధోపరిభాగంబున వీధివైపున గవాక్షమొకటి దెరుచు బడియేయుండెను. అయ్యది నయనాగారము. లోన కాచపాత్ర యందునిచిన రెండుదీపములుత్యున్నతోజ్వలములై దేదీప్యమానములై వెలింగిపోవుచుండెను. ఆవెలుంగున గుడ్యోపరిభాగము లందమర్ప బడిన చిత్రపటములు నయనానంద దాయకములై సజీవములట్లు భ్రమగొల్పుచుండెను. మేజాపై రజతపాత్రములందమర్పబడిన కాలా గరుధూపములు సుసారభోన్నతములై చిన్న మేఘమాలికల వలె నిరుగుబారుగిండ్లనుగూడ నాకర్షించి సర్వజననాసికాహ్లాదదాయక ములగుచుండెను. మంచమునందలిపాన్పు పూర్వముకన్న మృదులతరమై తెల్లగ క్షీరాబ్ధిని దలంపుగాకు దెచ్చుచుండెను. అందు క్షీరసాగర శయనుని మాటపించు విలాసపురుషుడొకండు వామహస్తముశిరమునకు పదానంబుగా దక్షిణకరంబున మిహిర చుబుకంబును బుజుకుచు, సవిలాసమందస్మితవదనారవిందంబున నాయువతి ముఖాంబుజంబు జేర్చి ముద్దాడుచుండెను. మిహిర చేరువనున్న పెండపట్టీరమునుండి తములపు లాకుల మడపులందికొనుచు, నొకటిదసనోటను, నింకొకటి చ్యియునోటనుబెట్టుచు, ముచ్చటలారనేమియోముచ్చటింపుచుండెను.

మిహిరకు బ్రియుడెవ్వడు? ఆమెకింకమ వివాహము గాలేదే.

ఇంతలో నామె మానధనమపహరించి, యీ వనక్షీరవారాశినడుమ నీరులాడుచున్న యీనవసుకుమారమారాకారు డెవ్వడై యుండును? చూడజూడ నాకాముడు నవయౌవనాంగుడుగాక నించుక వార్ధిక దశనందిన వానివలె గన్పట్టుచున్నాడే. అతని బడుగుదేహమిరిచుక సడలి యుండుట లేదా?

హా! తెలిసినది. వీసుందరాంగిని నిరంతరంబును మనంబున నిల్పి రాజకీయవ్యాపారంబుల కెవ్వడుస్వస్థి జెప్పెనో, యీలతాతన్వి గాఢపరిష్వంగ సౌఖ్యమునకై సతత మనోవ్యాకీపీడితుడై ఎవ్వడు మంచమునబ్బెనో, ఏమనోహరించలనయన విముక్తశీతలకటాక్ష మాలికా పరీసారంబునకై యెవ్వడుమనోజాగ్నికీలాళికి శలభప్రాయుడయ్యెనో, యీకురుమగాతి ప్రేమభిక్షకై యెవ్వాడు నిజమాన మర్యాదల సహితము ద్యజించి, కేవల కామాంధుడై తుదకు వెఱ్ఱివాడాయెనో, యాహితాహితజ్ఞశూన్యుడు, ఆడాంబిక ప్రేమ పాశాబద్ధుడు— యీనవయౌవననుడగు రఘునాథపండితుడే యీతడు.

"నాథా నిశ్చయముగా నన్ను మీరు విడువరా? నేను నమ్మ జాలను. ఏమో? మగవారికెపుడేబుద్ధి బుట్టునో? అట్లయిన నాపై నొట్టుపెట్టుకొను"డనుచు మిహిర నాతని గాఢాలింగ సౌఖ్యంబున భారవశ్యునిగావించి యడుగగనే నాతడున్మాదునిబోలె "హ్వా-హ్వా హ్వా" యని పెద్దపెట్టునవ్వుచు, బిక్కమొగంతోడియొక్క యుమటనలేచి "చెలీ! ఎంతపేలవ్రు? నన్ను నమ్మజాలకున్నావా? అయిన నిన్ని దినముల నుండియు నెంతయో దహమొనరించి యతిప్రయత్నలబ్ధమగు మనయమూల్య ప్రేమకిదియా ఫలము? అట్టియనాపటుకులకుండు నీకిసుమంతయు నమ్మకము జనింపనేలేదా? ఇదియా....."యని యేమో బుక్కచూడ నాతని మాటలకడ్డువచ్చి మిహిర "అయ్యో! ఎంతమాట? ప్రాణేశ్వరా! మీయందు నాకు నమ్మకము లేకగాదు. ఏమో? విలాసముగా నాపై మీకెంత మక్కువగలదో పరీక్షింతమని నేనట్లంటినిగానిమీమనసునేనెఱుంగనా అంతమాత్రముగ్రహింపజాలని

మూఢురాలినిగా నన్ను డలంచితిరా? ఇదిగో నిశ్చయముగా బల్కు-చున్నాను. వినుడు. ఈశరీరముమీయది. దీనినిమీ రెట్లువినియోగించు-కొనిన సరే గాని యీమేన భాగ్యములుండునంతవఱకుమాత్రము మిమ్ము మీపాదములను విడచువదిగాదు. నాకనునిత్యమును మీ పదములే గతి. నాకు వేఱొక్క శరణు లేదు. ధనమునకుగాని, సౌంద ర్యమునకుగాని నాయీసౌందర్యము యాచించునదిగాదు. మీపవిత్ర ప్రేమ, మీవినిర్మల హృదయము, గాంది యీదీనురాలు మీపద సేవలొనరింప నిశ్చయించుకొన్నది. ఇంతకును దైవము నాయందను కూలుడుగా నున్నాడు. లేకున్న నాయట్టి నిర్భాగ్యురాలికి మిము లాంటి రత్నములభించునా? "అనుచు నామె యాతనిపదయుగళము పై రెండుచెతుల బిగ్గగవ్రుంగలించుకొని, శిరమున దాల్చుచు, గనుల నద్దుకొనునప్పటికి వేడికన్నీటి బిందువులు రెండాతని పాదములపై బడియెను. తోడనే యాతడామెను లేవదీసి, యక్కునజేర్చి, చెదరిన ముంగురుల సవరింపుచు, లలాటము ముద్దుపెట్టుకొనియెను. దాన వాత్సల్యప్రేమపాశము మఱింతదృఢతరమైపోయెను. వారి భావ్యాపదం చమునే మఱచిపోయిరనవింతగాదు. అట్లు వారెంతసేపు వివశులై యుండిరో, ఎట్టిభోగార్ణవంబున దేలియాడిరో యెఱుంగజాలముగాని "బాబా! బాబా! అమా! మిహిరా! లెండు—లెండు. కోడికూసినది" యనుచు దలుపుపై దట్టుచున్న మాధవిపల్కులు మాత్రము మనకు వినవచ్చినని.

పరమేశ్వరుని లీలలెఱుంగ తరముగాదు. కర్మసూత్రమెవ్వ రెవ్వరి నేరీతి బంధించి పైచునో చెప్పలేము.

2

సంవత్సరములు బది గడచిపోయెను. మధుసూదను డిప్పుడు వింశతివర్షప్రాయు డయ్యెను. అతనికి విద్యాగంధమంతగా నలవడి

యుండలేదు. కాని లోకజ్ఞానమందాతను మేటియయ్యెను. కష్టసుఖముల బాగుగగుర్తెరుంగు నిడువచ్చినది. హితాహితజ్ఞానముగలిగినది. రఘునాథుని జీవన మంతయును మిహిరా ప్రణయసూత్రమునకే బంధింపబడిపోయెను. ఆతడేవేళజూచినను ఆపెమోహమున ముగ్ధుడయొక్క నిమిసమామెనెడబాటున కోర్వజాలకుండెను. పరులెవ్వరాతనిజూడవలసి వచ్చినను వాని దర్శనము సాధారణముగా వారికి మిహిరగృహంబుననే లభించుచుండెడిది. ఆతని వ్యాపారములిప్పుడంతగా సాగుచుండుటలేదు. ఆతనియాదాయముగూడనిపుడు బూర్వపుకన్న చాలవరకు క్షీణించిపోయెను. కాని వ్యయమునకువెనుదీయకుండెను. అను నిత్యమును విలాసము లభివృద్ధిగాజొచ్చెను. మాటకుటుంబపోషణమంతయు నాతనిమూలమునకే జరుగుచుండెను. కుటుంబమన్న సాంసారికధర్మముల ననుసరించి కొనసాగుకుటుంబముగాదు. సౌఖ్యముల కాలవాలము. విలాసమునకు నిధి. భోగములకు బుట్టినిల్లుగా వెలుంగుచున్న కుటుంబము. రఘునాథుడించుక వృద్ధుడైనప్పటికిని నూతనవరుడు. మిహిర చక్కని యౌవనాంగి. ఆమె సంపూర్ణముగ నాతనికన్న మిక్కుటముగ నాతనిధనమునే ప్రేమించియుండెను. అదియే యామె యాశయము. అదియే మాధవి సదుపదేశము. ఇంకభోగముల కేమికొదువ.

రఘునాథుడిప్పుడు సంపూర్ణముగ మిహిరచేతి కీలు బొమ్మయయ్యెను. ఆతడు గలనైనను యామె మాటలకెదురాడియెరుంగడు. ఒక్క మిహిరయాజ్ఞలకేగాక నాతడాయింటి సేవకులకుగూడ సేవకుడై వారి చిత్తమురంజిల్లురీతిని మెలంగుచుండెను. పట్టణమందాతని పేరు ప్రముకత్వముబుగా మాసిపోవుచుండెను. మిహాధనికులచే సహితము మన్ననలందు నాతడిప్పుడు గౌరవర్హుడై నీతిబాహ్యుడైపోయెను. ఆతని బుద్ధిబలముగూడ గ్రామకత్వంబుగా క్షీణించిపోవుచుండెను. సంపూర్ణయౌవనోదయుడైయున్న కుమారుని భావిగతుల గూర్చి యాతడించుకంతయు విచారించినట్లు కనబడదు.

ఆహా! మోహాబ్ధిలో సంపూర్ణముగా మునిగిన మానవుని చేష్టలిట్లు మాత్రమే కేమి హేతువో గదా? కామపంజరమున దగుల్పడిన నరుని జీవనమొక్క తృటిలో నింద్యమైపోవుట కేమి కారణమో గదా? ఎవ్వని భావిసౌఖ్యభంగమునకై వెరచి తాను ద్వితీయకళత్రమును స్వీకరింపనిచ్చగింపకుండెనో, యెవ్వని యానందమే తనయానందమని యెంచి కంటికి రెప్పనలె నహోరాత్రములు దానుగాచి కొనుచుండెనో, యెవ్వని మోమొక్క నిమిసము గనులబడకున్న మితిలేని శోకమున నశ్రుకణంబులగూడ రాల్చుచుండెడివాడో, అట్టి ప్రియతనూజాతుడు, అట్టివంశైకవృక్షము, సుకుమారతమసోహరమూర్తియగు మధుసూదను డిప్పుడు తనతలంపైన భారకుండెగదా? ఆహా! కాలమహిమ. మిహిరా! నీప్రభునాధున కేమైనమందు బెట్టియుంటివా? కాదుకాదు. కామార్తి చేసుండుచు, మదనపిశాచమావరించియున్నయొక్కయల్పమానవునిలో గొనుగుటకు మందులుగూడ గానలెనా? నీయతిలోకసౌందర్యమే వానిపాలిటి మహాదోషధము. నీజగద్విఖ్యాతంబగు రామణీయకమే వానికి వలపుమందు. చిటుకనవ్వుమోమునదొలుకాడ నొక్కసారి నీకేగంటి ప్రసాదమ్ముల నెవ్వనిపై బరపెదవో, యాతడు జన్మజన్మములకైన నీపాదదాసుడుగాకుండుట కలలోని వార్త.

మధుసూదనుడీయవస్థను గురించెఱుగకుండలేదు. దానదాసీజనంబులాతనినుండుననుమెనుకను, జూసియు, జూడకయు, గూఢముగను బహిరముగను నెన్నియోరీతులాతని జనకుని వృత్తాంతమాతని కెరిగించుచుండిరి. ఆతడుగూడ దన పరిపూర్ణానుభవంబున దృశ్యాదృశ్యముగ నాతనితండ్రి వర్తనముల బరికించుచునేయుండెను. వినియాతడు చేయునదేమి? జనకుడు దైవసమానుడని యాతని నమ్మిక. అట్టితండ్రి కెమరాడ నాతడుగలనైన నిచ్చగింపడు. అట్లయిన నింక జేయునదేమి? తండ్రియాతని సంపూర్ణముగనుఅచియుండెనే. పూర్వమువలె నొక్కసారి నాతడు నిపుడాతడు దన్నుజేరదీసి, ముద్దులొలుకు బలుకులనమృత

వచ్చుచుండియు ప్రేమమై దన్ను గాటజేర్చలేదే. పోనిమ్మనాడు బెద్దయగుటచే నెల్లజరిగించిననుబ్రోత్సాహించుటకాతనికధికారములేదు. కాని తనకును వయసు మీఱుచున్నదే. సంపదల కాలోపములేదు. ఇట్టియెడ నాతడు విచారించి తనకు బెండ్లిజేయభారమాతనిపై నున్నది. ఈసంగతి కెన్నడైనను నాతడాలోచించినట్లు గనబడదు. ఎన్నరిత్రోనైనను నీపర్యంగమే యొనరించినట్లు గనబడదు.

ఇట్టియోచనలే మధుసూదనుని హృదయకుహరమున దినదినాభివృద్ధి గాంచుచుండెను. తక్కినసంగతులెట్లున్నను ఆయన వివాహవిషయమై ఇప్పుడాతనికి మిక్కిలి జింతయొడమసాగెను. ఆయన జనకుడుండ నిట్టికార్యమాతడు స్వతంత్రించిచేయునదిగాదే. అట్లయిన నిపుడు జేయనలయునదేమి? ఈవిషయములాతడు బెక్కుమార్లు దనకు మిక్కిలి నమ్మికయై, జనకునిదరువాతజనకుడంతవాడై, యెల్లగతుల దన్నుగడు గారాబమున జూచుచున్న తనతండ్రిగారి ఖజానాదారునితో నాలోచించి యుండెను. కాని యాతని ప్రత్యుత్తరములు దనకంత సంతుష్టికరములుగాకపోయెను. పాపనూతడు దినమిట్టియోచనలచే బిచ్చివాడైపోవుచుండెను. జనకుని పరివర్తనములు, నాతని విలాసములు నానాటికిని మితిమీఱి పోవుచుండెనే గాని యణుమాత్రమైనను దగ్గుటలేదు. భోజనసమయములందుదక్క నాతని దర్శనమే తనకు గాకుండెను. ఒకటి రెండుసారులీవిషయముల నాతడు దండ్రియెదుటనే బ్రోత్సహించజూచెనుగాని యాతనికంతధైర్యము గలుగకపోయెను. "అయ్యా! నాజనకుడేనన్నఫలపతనముగాపించునాయేమి? అట్లయిన నేజేయవలసిన దేమున్నది?" అనుచు నాతడు బలుగతుల దలపోయ జొచ్చెను.

శ్యామలా! శ్యామలా! నెజ్జనలంకరించుటయైనదా? ఆహా! ఏమో నీచాతుర్యము! శయనాగార మీదినమున నెంతయందముగా నున్నదే? నిత్యమును చూచుచున్న నాకనులకే నిదిక్రొత్తగ గాన్పించు చున్నదే. ఆహా! ఆపటము లెంత చక్కగనమర్చితివే? యీదీపపు గాంతిలోన సజీవమైనట్లదోచుచున్నవిగదా. ఎంత నిపుణరాలవే? నిన్నుమెచ్చి నీకేమీయవలయునో గోరుకొనుము.

శ్యామల:—చెలీ: మాలతీ యిందు నానేర్పేమిగలదే? ఇన్ని దినములును లేనిక్రొత్త యీదినమునమాత్రి మేమిదెచ్చిపెట్టితిని? నీక్కడనున్న వస్తుసమదాయ మక్కడనే యున్నచో గది శోభాయమానముగ గానవచ్చును. అంతకన్న మనముచేయు నలంకారములే మున్నవి? అంతియేగాని తలమానికము జెప్పున నమర్చిన సొగసుగ మండునా? ఇపుడెట్లయిననునీవు క్రొత్తవియురాలివిగాన నీకీలోకమే క్రొత్తగ గానవచ్చును. అందులకు సందేహమేమి? నిత్యమును నీవు శయనించుచున్న గదియిపుడు నీకే క్రొత్తయయినదా? ఇందలి వస్తువులెల్లనునీకుక్రొత్తగ గానవచ్చుచున్నవా? ఎంతచమత్కారిణివే నిజమే. ఇంకొక్కనిమిషమున కింతకన్నను క్రొత్తవస్తువీగది సలంకరించును. అపుడు నీకండ్లకిది మఱింత క్రొత్తగను, మఱింతశోభాయమానముగను గానవచ్చునుగాబోలు? ఈమాత్రిపుటందమునకే నీవు నాకు బహుమానమీయదలంచుకొన్నచో, యపుడేమి బహుమాన మొసంగెదవో జూచెదను గదా.

మాలతి శ్యామల చెక్కిలిగొట్టుచు "చాలును లే. నీయసమానపాండిత్య ప్రభావమంతయు నిపుడే వెళ్ళబోయుచున్నావు. నాకడనే నీయాశుధారావిశేషము. పిచ్చుకపై చందార్యధము. పల్లేరుపై బండి. ఓహో! ఎంతమాటకారివే? ఎవ్వరైననువిన్న నవ్వి

పోదురు. ఇంకను నేమికొత్తవస్తువులు దెచ్చిపెట్టెదవే యీగదియందు" అని యొయ్యారముదొలుకాడ బల్కించెను.

శ్యామల:—అది నేదెచ్చిపెట్టినది కాదు. నీవే స్వయముగా బ్రియముగా దెచ్చుకొనుచున్నావు. కాని నేదెచ్చునదేమున్నది. భగవంతుడంతటి సామర్థ్యము నాకొసంగియుండలేదు.

మాలతి:—ఆబ్బా! యింకను మానవుగదా. నీపరిహాసములు. నీవు కోరినదేదో యిచ్చుకొందును. తల్లీ! యింకనైనను నన్నువిడచి పెట్టుదు. నిన్ను బ్రతిమాలుకొనెదను.

శ్యామల:—అబ్బో! ఇంకను వేళకానిదే విడచిపెట్టుటెట్లో అటుపిమ్మట నాతలపై నొంటరిగా శయనించు వాతవ్యాయనేవాయున్నది. ఈయొక్క నిముషమైనా సైకడనుండగలుడదా? అదిగో ఎవ్వరోతలుపుదోసిన చప్పుడైనట్లున్నది. దేవుడాయింకనాకు విడాకులే గాబోలు.

మాలతి:—చాలును లేవే. ఎంతజెప్పినా నీపెంకితనమే నీది.

శ్యామల:— మఱినాపెంకితనము, నాగడుసుదనము, సాచమత్కారితనము నేనెవ్వరివద్దజూపను. నీగడుసుపోకడలు జూచి యానందించువారు నీకున్నారుగాని, ఆనందించినను కోపగించినను నాకుమాత్రము నీవేగతి. ఏమన్ననుసరే నిన్నుమాత్రము నే విడుచుదానను గాను.

"విడువకున్న బహుమానమందజాలవు సుమా" యని వెనుకనుండి యెవ్వరో మెల్లగ ననిరి. ఆపలుకులయందెట్టి మంత్రిబలమున్నదో గాని యంతవఱకును సరసాలాపముల మునింగి తేలుచున్న మాలతీ శ్యామలిద్దరును చిత్రప్రతిమలవలె నిలచిపోయిరి. వారికంఠము లొక్కసారిగ రుద్ధమ్ములైపోయెను. వారిచూపుల్లేనిలచిపోయెను. అట్లేకొంతవడి వారుమూవమ్రుదాంకితులైపోయిరి. వెనుకనుండియట్లు వచించిన పురుషుడు వారినిశ్చేష్టతకు నబ్బురమందుచు మాట్లాడక వారియధ్యనుండియే బోయి గదింబ్రవేసించి యొక యాసనమలంక

రించెను. మాలతీశ్యామలలు వారి సంభాషణ నాతడాలించియుండె నని గాబోలు పాపము సిగ్గుచేనాదలలవాల్చి కొంతవడినిలచియుండిరి.

కొంతవడికి శ్యామల యించుక ధైర్యమూని, మాలతిని యాతనికిం గానరాకుండ జాటుగ బిలిచి "మాలతీ! మనమనుకొనినట్లే యాతడు వేళకేవచ్చియున్నాడు. పాపము! పెద్దమనుష్యు నొక్కనిని విడిచి మనమిందుండరాదు. నీవుపోయి యాతని కుశలప్రశ్న జేయుచుండుము. లేకున్న బాగుగనుండదు. తగుమనుష్యులకు, ఇంటికరుదెంచిన యతిథులకు విట్లే మర్యాదలొనరింతురా? సాటివనిగ లెవ్వరైన విన్నచో నగుబాట్లుగాదా? లెమ్ము. వేగమాతనికడకు బోయి పలుకరింపుము.

మాలతివాల్చినదల నెత్తకుండెను. కొంతవడికామె శ్యామలఁ గాంచి "నామాటవిను శ్యామలా! ఆపనికైమాత్రము నన్ను నియోగింపవలదు సుమా. వారి ముఖముజూచుటయే నాకు భయముగానున్నది. ఏలనో మాటలు దొట్రుబడుచున్నవి. కాళ్ళుతడబడుచున్నవి. ముందుగానేమని మాట్లాడవలెనో యెఱుంగజాలకున్నాను. అమ్మనవు కావు. నిన్ను బ్రిలిమాలుకొనెదను తొలుతనీవేపోయి యాతనితో సంభాషింపవే. ఈమాత్రపు టుపకారము జేయవే. తల్లి—తల్లీ! నీ ఋణమెట్లయినను దీర్చుకొనెదలే. అంతమాత్రము మరచిపోనులే. వేగము వెళ్ళుమటి బాగుండదు.

శ్యామల:—ఎంతగడుసు దానవే. వాని మొగముజూచినంతనే దీనికి భయమట- పాపము. ఎంత సంగనాచివే? ఇంకనొక్కగంట పోయిన నెట్లు మెలంగుదువో గద. హార. హార. నేను ముందుగా రాయబారముజేయువలెనట. రేపటినుండియు నీముఖదర్శనమే మాకు కరవగును. చూతునుగదా. ఈకండ్లకీరెప్పలు దూరము గాన్పులే. ప్రియుని విడచి యొక్కనిముషము మాతో మాట్లాడుటకైనను నీకు తీరికయుండునా యను సందేహము. అబ్బా! ఎంతటి వేసకత్తెవే?

మాలతి:— చాలింపవే యిక. ఎంత బ్రిలిమాలినను నీ

ధోరణియే స్థిరమైనది, యెవనివారి ప్రేమస్థానము కంతయు గనిపెట్టవు. పొమ్మనలేవే. ఎంతబాగైపోవుచున్నదే? శ్యామలా! శ్యామలా! నామాట వినవుకదూ. నాతల్లివికావూ? నిన్ను బ్రతిమాలుకొనుచున్నానుసుమా.

శ్యామల ముసిముసినగవుల ప్రగుమ్మరింపుచు హస్తముల చిత్ర గతి నభినయింపుచు "అబ్బా! అప్పుడే శ్రమబడుచున్నావా? అంత యు ముచ్చయున్నదిలే. పోవుచున్నాను. నీవునావెకనే రా" యనుచు నామె గదింబ్రవేసించి, యాసీనుడైయున్న పురుషు నవలోకించి, మోమున చిఱునగవంకురింప, ముఖమటునిటు ద్రిప్పికొనుచు "ఓహూ! బాబుగారు! చాలాదినములకు మాగృహ పావనముజేసినారు. ఈ రోజున దారిదప్పిబోతిరిగాబోలు, పాపము" యని యొయ్యారముగ బలికెను. పురుషుడేలనో మోమువాల్చికొనియేయుండెను. ఎదుట నున్న దీపపుకాంతులాతని ముఖమున బడుచునేయుండెను. ఆకాంతు లలో నాతని సువిశాలనేత్రములు చలించిపోవుచుండెను. కొంతనఱ కాతడేమియు బలుకక గదినలుమూలల బరికింపుచుండెను. పిదప నెట్టటలో ముఖమెత్తి తనతో మాట్లాడవచ్చిన యాయువతి మూర్ఖ వీలాసమునించుక బరికించెను, ఆమెజగన్మోహినిగాకున్ననుసామాన్య సుందరియని మాత్రమాతడు గ్రహించెను. పాత్రయమున యౌవన మధ్యస్థయెజూపట్టెను. ఆతని మనోభావనముల కామె పరిచారికవలె గానవచ్చుటచే గాబోలు మొగమోటమువిడచి యాతడు నిర్భయముగ నామెతో మాట్లాడసాగెను.

పురు:—ఏమీ? చాలాదినములకు నచ్చినాటివి. ఈవఱకు నన్నెపుడిటు జూచి యుంటివా?

శ్యామల దలద్రిప్పుకొనుచు. "ఇచట జూడకున్నదేమి? నిత్య మును తమదర్శనమును జేయుచునే యుంటిని. తమకీర్తిని వినుచునే యుంటిమి. ఒకటి రెండు తడవులు మధువనమునగూడ తమదర్శన భాగ్యము మాకులభించియున్నది.

పురు:—అట్లయిన నయియుండనచ్చును సుమా. నీవేకైవ్వను

మాలతి నీకేమగును?

శ్యామల:—మాలతి నాకు చెలి. కాదుకాదు. నేనేయామెకు జెలికత్తెను. నన్ను శ్యామలయని లోకము బిలుచుచుండును.

పురు:—పాపము! మాటలు తడబడుచున్నవి. అయినను మాలతికన్న నీవెక్కుడు మాటకారివివలె గన్పట్టుచున్నావే?

శ్యామల:—అట్లయిన తమరు మామాలతిమాట లీవఱకే విని యుంటిరా?

పురు:—నేను స్వయముగా వినకున్నను, లోకమాడు మాట లెవ్వరికి దెలియకుండును?

ఇంతలో ద్వారముకడ నడుగుల సవ్వడివినవచ్చెను. ఇఱుపు రేమ వెనుదిరిగిజూచిరి. ద్వారముకడనే నిలచిపోయిల మాలతి ముఖమున దీపపుగాంతులు బ్రసరించెను. అంతనామె వెనుకకు రెండడుగులు గదలిపోయెను. కాని యామె యాలశ్యమునకై తత్తరమందుచున్న శ్యామల మాత్రమామెను విడువలేదు, "మాలతీ! మాలతీ! ఇదిగిపోయెదవేల? ఇక్కడకొత్త వారెవ్వరును లేరులే. మన కాబుగారే. లోపలకురా" యనుచు నాపురుషుని జూచి "పాపము! మామాలతికెంతయో సిగ్గు. అది పరులుగొందరు గర్వమని భావింతురుగాని, తమవంటి పెద్దలామె గుణాగుణములగనిపెట్టియే యుందురు. అది నిశ్చయముగ మాకులమందు బుట్టవలసినదిగాదు. ఇంతకును ముందేతికంకణమున కర్దమేల? తమరే బరీక్షించి చూతురుగదా. మాపూర్వపుణ్యావశమున తమవంటియుదారస్వభావుల సాంగత్యము మాకులభించినది" అనుచు నామె గదిదాటి వెలుపలికి వెడలెను, యా శాపాశములు ముందునకును, లజ్జాభయములు వెనుకకును నీడ్చుచుండ యోచనాధీనయై నిలువంబడియున్న మాలతి కరముబట్టి, మఱల గది జొచ్చెను. లోడనే మాలతి లజ్జావినయములొక్కుమ్మడి బెనగొన సవినయముగా నాపూరుషునకు నమస్కరించెను. పురుషు డప్పటి చైతన్యపహీనుడైపోయెను. ఆతని తల తిరిగిపోవుచుండెను.

ఇపుడాతడు మన్మథుని సౌఖ్యాంగజాలకుడు. శ్యామల మనోహర వాక్యామృతప్రవాహమాతనికి సంపూర్ణముగ మైకముగలుగజేసెను. ఆతడు గనులనిచ్చి జూచుచుండినేగాని యెదుట నేమున్నదియు గ్రహింపజాలకుండెను. కొంతవడికాతనికి చాహ్యజ్ఞానముగలిగెను. "అయ్యో! నమస్కరించిన యీకాంతకేమియు బహుమానమునకివ్వకున్న, నను నీచమని భావింతురో గదా?" యను జ్ఞానమాతనికిపుడు గలిగెను. అయిన నేమని ప్రత్యుత్తరమీయవలయునో యాతనికి గోచుటలేదు. తోడనే యాతడు బ్రకటపితా ధరముతో "చెలీ! మాలతీ! సౌఖ్యమా?" యని మాత్రము బుకగలిగెను.

అహా! ప్రథమసంభోగము కామకీ కామికుల కెట్టి లబ్ధభయంబుల నాపాదించును.

ఇపుడు బహుమానమని మాలతి తలపై బడియెను. ఆమె పూర్వమేకాంగడు లజ్జాన్వితయైయుండెను. కాని శ్యామల ప్రోత్సాహ దానమున నెట్లో సేవదేరి యింతవఱకును సాహసించెను. మహిత నిపుణాపూరుషుని ముఖావలోకన సౌఖ్యమనుభవించినదాదిగ, భీత హరిణాంబోలె నామె నయనయుగళంబు మఱింతజలించిపోవుచుండెను. శ్యామల యామె భుజపంజరమున జేయివైచి ధైర్యమూను మహా హెచ్చరికజేయుటకై నఖాంకురముల మ్లానగోకుచుండెను. కాని యెవ్వరును మాట్లాడుటలేదు. శ్యామల దా నింకనంగుండుట రస భంగమని తలంచి గాబోలు "బాబూ! మఱలనిపుడే దర్శనమొసగు' మని మెల్లగా నావలకుంజారెను. పూరుషునకంతి పలపై భారమెల్లన నొక్కసారిగ దగ్గినట్లయ్యెను. మాలతిగూడ జేయునది లేక నించుక ధైర్యము వహించెను.

బాపురా! నూతనప్రణయమెంత యానందకరము. ఎంత సౌఖ్యదాయకము. ఇట్టి సమాగమముల వర్ణింపనేగదా కాళిదాసా మహాకవులుగూడ సృష్టింగల శబ్దజాలమెల్లను వినియోగించియు సఫలులుగాలేకపోయిరి. అట్టిదెట్టి శబ్దాన్వేషిస్తము, జ్ఞానశూన్య

బగు నాయీ లేఖసని యిన్మహోద్యోగంబునకు బురిగొల్పుట నా వెఱ్ఱితనముగాక వేఱున్నదే?

పురుషుడు మాలతిని కనులగవ ప్రదీపాగాంచెను. మాలతిగూడ నించుక దలనెత్తెను. ఇటునటుజూచెను. ఎవ్వరును లేరు. ఎట్టయెదుట దనమనోమోహన విగ్రహము. తన ప్రణయారాధిత దివ్యదేవత సాక్షాత్కరించియున్నది. చంచలనయనంబుల నిశితశరజాలంబులాతని మోమున నొక్కమ్మడి నామెగ్రచ్చెను. ఆతడు వివశుడై పోయెచుం డెను. ఇంకనొక్క తృటిలో బానీయమేదైన లభింపకున్న నిలచునట్లు లేదు. ఆతడు లేచి నిలువంబడియెను మాలతియుం చుకవెరుక కరిగెను. పురుషుడామె కరంబుబట్టి దగ్గరజేర్చికొని, బిగ్గకవుంగిలించి, పిపాసాధికుడగుటవలనయధరపానమొసర్చెను. మాలతి లజ్జయంతర్హిత యైపోయెను. అంతనామె యాతనినొడిసిన్రివాలి, కంఠమిటు కేలంగప్రుంగలించి"నామనోహనమా! నాజీవనసర్వస్వమా! నవమోహనా! మధుసూదనా! ఇన్నిదినములకా! యీదీనురాలిపై తమకు జేర్మికలిగినది" యనుచు నామె వచోసుధారసంబున నాతని నానందసాగరమున ముంచివైచెను.

ఏమీ? మధుసూదనా!"యని మాలతి యాపురుషుని సంబోధించుచున్నది. రఘునాథుని పుత్రుడగు మధుసూదనుడా యీతడు. జారశిఖామణియని లోకమున నపకీర్తిగాంచిన యీరఘునాథుని కుమారుడైననుగావచ్చును. నిందాశ్చర్యమేమున్నది? విత్తనమొక్కటి యు వృక్షమొక్కటియునా? తండ్రిచిత్తను నిరసించుటంజేసి యీతడిపుడు వేశ్యాకుల భూషణంబగు మాలతి చరణసమాశ్రయంబు గల్పించుకొని యుండనచ్చును. ఇందు దప్పేమున్నది? అయిన నాతడెవ్వరైనదియువారి బల్కులసాంతముగవిన్న నెరుంగజాలకుందుమా? అయ్యో! ద్వారముబంధించి యున్నదే. ఇంకవారి ప్రసంగములు మనకు వినవచ్చునట్లులేదు. అయిననేమి కొఱంత? ఉదయమగునంతకి గోప్యమున నెల్లెడలను మనమీవార్త ప్రచారింపకుందుమా?

కాలమొక్కరీతి గడుపవలెను" యనుపెద్దలు వచించునాలోకి మెన్నటికిని వృథాగాదు. కష్టసుఖములు కానడిగికుండలు. కాలచక్రి ముక్కరీతిగ దిరుగనేరదు. మనుజుని జీవితము క్రిందుమీదగుచుండుట సహజము. రాజాధిరాజైనను సరే కష్టసుఖముల నెంటిని సమముగ ననుభవింపకతీరదు. తొలిజన్మమున దా జేసినపాపపుణ్యముల ఫలముల్ జన్మమున బ్రతిసరుడును యనుభవించి దీరవలయును. మనమెట్లుగ కున్నను జగత్కర్త వాటిని మనకై నిర్ధారణజేసియే యుంచును.

రఘునాథుని కాయము జాలగుష్కించి పోయెను. ఆతనికి న్యసనములు మెండయ్యెను. విలాసములు తలుచయ్యెను. భోగములు మితిమీరిపోయెను. అసలేనృప్తుడు. అందున నాతడిప్పుడు సంతతి మైహికస్థాపకుడై కాయము గానునకు నెచ్చించెను. తుచ్ఛములగు భోగముల నాసించి యాతడు జ్ఞానాజ్ఞానశూన్యుడైపోయెను. ఆవిభు ఫలమిపుడాతడనుభవించుచుండెను. ఆతడు క్రమముగ మాంచముబట్టి పోయెను. తనకుమారుని పరివర్తనముగూడ నాతనికి సంపూర్ణముగ తెలియవచ్చినది. దాన నాతని వక్షము శతధాభిన్నమైపోవుచుండెను. ఆతనికే ప్రపంచమంతయు దిరిగిపోవుచున్నట్లుండెను. ఆతడు నిలువున గూలిపోవుచుండెను. ఇపుడాతనికి దీర్ఘజ్వరమంకురించినది. నిరంతర మును వైద్యశిఖామణులచే మిహిర గృహము నిండిపోవుచున్నది. ఇపుడాతడు సంపూర్ణముగ దన నివాసమేర్పరచు కొనియెను. మాధవీమిహిరలాతనికొడకెగక యుపచారముల గావించుచునే యుండిరి. ధనము తృణముగన్న నధమముగా వ్యయముగుచున్నది. వైద్యులు పోయుమందులతో నాతని గర్భగోళము పూర్ణీభవించి పోవుచుండెను.

రఘుసూనునకీవిభు జనకుని దర్శనముసంపూర్ణముగ గిరై

పోయెను. ఆతడుగూడ తండ్రిని జూచుట కభిలషించుట లేదు. మాలతీ ప్రేమ పాశాబద్ధుడై యాతడామె పరముగ దలదాచి కొనియెను. ఆమె ప్రేమ భిక్షకై నిరంతరమాతడు దనకరయుగ్మమును జాచి వేచుచుండెను. దినములు—వారములు—నెలలు—తుదకు వత్సరములుగూడ నాతనికిపుడుతృటియైగడిచిపోవుచున్నట్లుండెను. ఇప్పుడాతడామె మందిరమున పాన్పుపై శయనించి, యామె యాయారుపునుపధానముగావించికొని యామెమోముఖము దనముఖమున జేర్చికొనుచు సరసవాక్యాలములు గుసగుసలాడించుచుండెను. పాపమాతని గృహమున నాభీలాగ్ని దహించుకొనుచున్నదని యాతడించుకంతయు యోజించి నట్లు గనబడదు. ఆతని భావిసౌఖ్యపర్వతము ప్రజ్వరిల్లిపోవుచున్నదని యాతడెఱుంగడు. ఎఱ్ఱెరుంగును? ఆతని యోచనాశక్తి యానాడే భస్మీభూతమైపోయినది. ఆతని మేధాబలమంతయు నాడే హరించి పోయినది. ఇంకనాతనికిట్టి యాలోచన లేల బొడమును!

మాలతీ మధుసూదనుల సౌఖ్యవాహిని కష్టము గంభీర ధరముచాటువున వెలుపలనుండి "తలుపు—తలుపు-వేగముగ దలుపుము"డను వాక్కులు గృహమంతటను ప్రతిధ్వనించి పోయెను. మాలతి సత్వరగమనయై వెడలి ద్వారముదెరచెను. ఆవచ్చిన భీకరాకారుడు మాలతి ముఖమునైనజూడక "మధుసూదనపండితుడెక్కడ? మధుసూదనపండితుడెక్కడ?"యని గొంతెత్తి బిగ్గరగా నరచుచు సాధారోహణమొనర్చెను. మాలతి కాతనిప్రవర్తనమందాగ్రహము జనించెనుగాని నడగొండవలె గదలి బోవుచున్న మంకరపద్ధతిని వారించుటకా కుసుమగాత్రిదరమానా? ఆతడు మేడపై గనులనన్నిటిని బరికింపుచు తుదకు మధుసూదనుని కడ జేరెను.

ఆతడెవ్వడు? జగద్విఖ్యాతవర్తనుడగు జగత్సింహుడే. ఆతడు మధుసూదననిడాయంజని, యాయాసమున మేనెల్ల జెమ్మటలుగ్రమ్ము "బాబూ! మీరేనా రఘునాథపండితుకుమార్తు మధుసూదన పండితులు. అటయిన వేగముగ నాతోరండు. అలస్యమొనరిం సంక

కార్యము లేదు. అమ్మయ్యా! మాలతి నిన్ను బాబూ!" యనుచు నచట నేలపై జదికిలబడెను. మధుసూదనుడు కేకియు నగ్గముగాక "ఓయీ! నీవెవ్వరు? నేనిపుడెక్కడి కెగుసమిత్తము నీతో రావల యును? రాకున్న మించిపోవునదేమి? పని యేమో చెప్పకనటనిటు మూఢునివలె జూచెదవేల?" యనుచు గనులెఱ్ఱజేసి వానింగాంచుచుండెను. జగన్నాథుడు మాటల నిల్చి "అన్నయ్యా! నాతోడ రాకున్న నిపుడేమిమించిపోయునదనియూహయనుచున్నారు. ఎంతమాట్లు? నేనెవ్వడనైనను నేమి? నాతో మీరిపుడు రాకతీరదు. అట్లు చెదరేల? లెండు. లెండ"ని ఖండితముగా జెప్పెను. ఇంతలో మాలతి యాగని బ్రీవేశించి వీని విచిత్రాలాపములకు నవ్వుకొనుచుండెను. మధుసూదనుడు గోపమున "ఓరీ! నీవు పిచ్చివానివలె గనబడుచున్నావు? నే నెక్కడకు రావలెను?"యని యడిగెను.

జగ:—మాయింటికి.

మధు:—మీ యిల్లెక్కడ? నీవెవ్వడ? ఇదేమి నాకు బాగుగ దాపురించితివే. అని విసివికొనుచుండెను.

జగ:—అయ్యా! మీకంత కోపమెందుకు. ఏమో పాపమని దయదలచి వారు చెప్పమన్న సంగతులు జెప్పుచున్నాను వినుడు. మాయింటికడ మీతండ్రిగారు నేటికి నెల్లదినములనుండియు కఠిన రోగపీడితులైయున్నారు. ఆపడిపుడు దనయం[illegible]నని[illegible]గునా[illegible]. మిమ్ము మీటనే చోడి పిమ్మని నన్ను పుచ్చిరి నీతోనుమిగి [illegible] ప్రేమ చోలుతో మీగృహాంబున కేగి మిమ్మాలనొడకి బొనయిబానిం నున్నారని పరిచారికలు జెప్ప..."యని చెప్పుచుండగనే మధుసూదనుడాతని కొప్పవచ్చి "నోరు మూసినపని. అయ్యో మోసమో! యీపిడుగు మొదటనే చెప్పక నన్ను జంపితివే. అయ్యో! [illegible]" యనుచు నాసనబల్లపై నేడువదొప్పగించెను. మాలతి యాతని సుఖమిమ్మని చాలనుగూడ చూచిండ[illegible] నేకభోగమైనను. కొంతసేకామ కనుగొని [illegible] అయ్యా! మీరేల [illegible] నాటి చిన్న బాధము

లేదు. మీరు వేగమే భయపడకండు—డండు. ఒక్కమాట పాపమా వృద్ధునకటనున్న సపర్యలు సరిగాజరుగనేఅవు. ఆదినేనెఱుంగుదును. కాన, తక్షణమే వారిని మీస్వగృహంబునకు దీసికొనిపొండు. ఇదే నేనుగూడ శ్యామలాసహితముగ మీజనకునిచెంటనిడికొనిమీయింటి కరుదెంచి జన్మసుపావనము గావించుకొందును. ఇంకమీరు వేగముగ బొండు”ని యాతని సాగనంపెను.

మధుసూదనుడామె పల్కులయందలితీయందనమునకుప్పొంగి “చెలీ నీవు మాకుతము సేరవ్మని వార్తనంపుదనుక రానవలసినపనిమా. నేబోయి యచటిస్థితిగతుల బరిశీలించివెంటనే సంగతులెల్లను నీకు విశదముగదెలియజేసెద నంతవరకు నీవిటనేయుండుము. పోయివత్తు” నని, భుజమున యుత్తరీయమైనను దాల్చుక వడినడిపీథింబ్రవేశించెను. జగత్సింహుడామెపలుకుల కాగ్రహోన్మాదియై, చురచుర నామెం జూచెను “ఏమీనాయింటికడనా మాభావగారికుపచారములు జరుగకుండుట. ధనమునకాశించి, శరీరమమ్ముకొను భోగము తొలగ్రవ్వ, నీవా యాతని సేవజేయుట. సరే—సరే. ఇపుడునేను తొందరగబోవ్వన్నాను. తఱువాత నీసంగతి నాలోచింతును లె”మ్మని వడివడి నితడు మధుసూదను ననుసరించెను. మాలతి మృగేంద్రముంగాంచిన కురంగశాబకమువలె, యాభయంకరాకారుని మేఘగంభీరభయంకరాలాపములాలించి, గడగడవడంకుచు, త్వరితముగ ద్వారముబంధించుకొని లోనికేగెను.

౧౦

హాతండ్రీ! నీకెంతగతినచ్చినది? ఇంతలో నిట్టిఘోరసంకటము నాకొనగూర్చునని కలసైనను నేనుదలంచి యెఱుంగనుగదా. అయ్యో! ఇంకమమ్మెల్లరపిడచిపోయెవా? తండ్రీ! నీతోనన్నుగూడ దీసికొని పోరాదా” ఎంతలో బాత్రుని నభినయించి యును దెగనోసితివి తండ్రీ! నాకింక నేదిక్కు నాయనా? ఒంటిన్ని,

నీప్రులేని యీయరణ్యమున నింక నేనెన్నడు మనగలను. దాదా! నాతల్లి గతించిన నాటనుండియు, గంటికి రెప్పలోలె నన్నుగాపాడి, మహా ఐశ్వర్యవంతునిగానొనర్చి, యల్లారుముద్దుగ బెంచితివే. నీప్రులేని యీ భాగ్యభోగ్యములు నాకేలగాల్పునా? తడీ! పలుకకున్నా వేమి! అయ్యో! అయ్యో!" యనుచుగోలుగోలునవేడ్చుచు, మధుసూదనుడ్డు తాడికెడగూర్చుని యాతని ముఖమున నశ్రుసర్వమును గుడిపించుచుండెను. పాదములకడ మిహిర యాసీనయై నన్నని కన్నీటి కాలువలు పలుచని చెక్కిళ్లివిూదుగబ్బివహించుచుండ, పదసంహనమొనర్చుచుండెను. మాధవి యొకిమూలగూర్చుని కుంపటి నిప్పజేసి యేగో గషాయముల గాచుచుండెను. జగత్సంహారము డొనరునను గానరాలేదు. బరుశ యాతడుగోన గదుల జక్కబెట్టుచుండెనుగాబోలు. వైద్యుడు మాటిమాటికిని గోగి నాడిని బరీక్షించుచు, సంచిలోనియుగుళికలన్నిటిని యనుక్షణమును మార్చుచు, బోయు చుండెను. దాసదాసీజనంబు లిరుగుపొరుగువారును గదినిండియుండిరి. గోగికి సంక్లిష్టవిశ్రాంతి కావలయునని యు, ద్వారములకడ్డముగ నెవ్వరుండగూడదనియు జెప్పుచు వైద్యుడు వారి నానలకు పంప బ్రయత్నించుచుండెను. కాని నిఫలుడగుచుండెను. చుట్టును జేరిన పేరీక్షకులెల్లరును గన్నీటి బీమువుల నాగదినంతను దడిపినెచుచుండిరి. పాపమెంత యవినీతిపరుడైనను, మహాఐశ్వర్యవంతుడును, కీర్తిశాలియునగు రఘునాథుని యీదీనావస్థగాంచి దుఃఖమొందనివారెవ్వరు? దుఃఖాలును, దుర్వాసలును సామాన్యమానవుల సహితమపస్థానదశయందుగాంచిన నోళ్లకి చాలిగుండెయైనను జాలినొంది స్పందించకుండునా? అట్టియెడ జగద్విఖ్యాత దాత, అభినవకుబేరుడని పేరొందిన రఘునాథుడు! అయ్యో! యిదియవాంఛాపరుడై, స్త్రీలోలుడైనంత మాత్రమున సాతని మరణకాలమెంతటి కఠినమనమునైన నిముసములో గరగింపకుండుట దుర్లభము.

రఘునాథుని మిత్రులుండలేమెల్ల గలసిచెంతనేయుండెను. కాని

పాపమట్టి కష్టసమయమునందైన నాతనిగననచ్చుబంపుగుడొక్కడైనను లేడు కదా. ఉన్నచోరాకయుండునా? వచ్చిన వారెల్లరును మధుసూదనునిపై జాలిగొని యాతని జనకుని కెవ్విధమగు నపాయమును వాటిల్లనేఅదనియు, నందుల్లకై యాతనిముఖించవలదనియు, కొలది దినముల నాతడు బఁపూర్ణారోగ్యవంతుడుగాగలడనియు బలువిధముల ధైర్యముగొలుపుచుండిరి. కాని కనులార జనకునిమస్తిగాంచుచున్న మధుసూదనునకు మాత్రము ధైర్యమూగకుండెను. ఆతడు కంటికి మంటికి నేకధారగ నేడ్చుచునే యుండెను.


నాడు బహుళదశమి. కటికచీకటిరోద సీకుహారమంతయు బూర్ణీభవించియుండెను. ఆకసంబున దారలందందు పథికులకు మార్గదర్శనులగు చుండెను. దశదిశలును దమోమయములై యెదటి మానిసినిసైతముగాంచవీలు లేకుండెను. భువనభయంకరముగ తమోనాయికి గంభీరకాలచక్రమూని యేకచ్ఛత్రాధిపత్యమున బుడమిని బాలించుచుండెను. దుష్టపరిపాలనమెవ్వరి కానందప్రదము? వారి రాజ్యమెన్నిదినంబులు గొనసాగును? కుంచమునిండిన దిరుగబడకుండునా? రాత్రిమూడవ యామము గడువనున్నది. శిష్టజనులమొర లాలించి తమోసురవినాశనమునకై భావకునాజ్ఞ నొందలదాల్చి శీతమయూఖుడు బూర్వదిగ్గిరిగజాధిరూఢుండై, కిరణసహస్రశూలంబుల తమోవక్షవిదారముగావించుచుండెను. తారకావళి, పతిజయశ్రీకత ప్రహాణంపాడ్డ్రై పటుతరతేజోవిరాజితములై, ఫలుతెఱుంగులనాసుని కిర్జంబునయించోద్ఘసించుండెను. గూఢచారులు, నరమార్గచరులు, కపటశీలురునగు మాయిూన్రులు, శౌర్యధైర్య నిలయులు, జగద్విఖ్యాతి యశోధనులునగు రాజుల నెదిర్చి పోరికోగ్గుపారలా? శశియించుక గిరణశరంబుల ధరణింబరపెనో లేదో, తోడనే కుచ్చితయు, గుమార్గగామియునగు తమోవధూటి సైన్యబుగ, బుట్టల, భూతహంబుల, గుహల దలదాచికొన, గాలికొలది బరుపులిడసాగెను. డాంబికుల చర్యనిట్లే యుండునుగాబోలు.

రఘునాథుని యింటి నిపుణు జనసంఘము ప్రశంసముగ బలుచ బడియెను. వచ్చినవారిలో నత్యంతప్రియులగు నలువురేపురుదక్క-తమతమరుల్లెల్లరును, యెవరియిండ్లకు వారేగిరి. రఘునాథునికింకను స్వస్థత గలుగలేదు. ఇంకేటిస్వస్థత? ఆతడు బరలోకయాత్రకై సర్వమును సంసిద్ధముగావించుకొనియే యుండెను. వైద్యుడు నిరాశసూచించు ముఖమున గనులుదేలవైచి, యేమియుందోచకగాబోలు వెళ్ళి వానిగతి నటునిటు జూచుచుండెను. ఈవరకాతడెన్నియోసార్లు రోగినోటమాదు బోయువాడిపుడు రెండుఘడియల నుండియు నాసంగతినే దలపెట్టకుండెను. అదిగాంచిన మధుసూదననకు మఱింత నిరాశగా, దుఃఖము బొగలిపొరలి వచ్చుచుండెను. ఆతడుశోకమాపుకొనజాలక వైద్యునిపాదములపైబడి "వైద్యశిఖామణీ! తండ్రి! దయదలచి నాజనకుని బ్రతికింపజాలరా? నీవేనా దైవమవు. బాబూ! నిపాదములకి వేవమస్కారములు. నాకు గల సర్వసంపద నిపుడే మీయధీనముగావింతును. ధనమున్నచో వెనుదీయక యెట్టియౌషధరాజమైనను వినియోగించి నాతండ్రికి జీవముబోయుము. నన్నురక్షింపుము. అయ్యో! అట్లుగాకజూచెదరేమి? నాతండ్రిని బ్రతికింపజాలు మందులు మీకడలేవా? అట్టయినచోనాతనినిలుపుకొనుభాగ్యమునాకులేదా? మాటలపలుకకున్నా రేమి? అయ్యో! ఇంకేసూర్గమునులేదా? హా"యనుచు నాతడు చైతన్యవిహీనుడై మూర్ఛాసాగరమున మునింగిపోయెను. మాధవి యాతని సేదదేర్చుచుండెను. ఇంతలో రఘునాథుడు మెల్లగ కన్నులవిచ్చి "తండ్రి! మధూ! ఏడీ? నామధుసూదనుడు. ఓక్కసారి యిటకుందీసికొనిరండు బాబూ!" యని సన్నపుకేలుంగున బలికెను. జనకుని పలుకులు చెవిసోకినంతనే మధుసూదనుడు దెలివొంది తండ్రికడ కేగెను. పాపమాదృశ్యమును గాంచు ప్రేక్షకులెల్లను గిన్నుల నవిరళాశ్రుధారలు ప్రవహింపజెచ్చెను. వారి నయనములు కరగి నీరై పోయెను. శరీరములు ఘుర్మజలప్రపూరితము లయ్యెను.

"తండ్రి! మధూ! పాపుడనగు నాయంత్యవాక్యములు శ్రద్ధత్తో

నాలింపును. దైవవశమున....."యని రఘునాథుడేమో బుజ్జు-
చుండగనే మధుసూదనుడుముద ఃఖమాపుకొనజాలక "అయ్యో! తండ్రీ"
యని యాతనిమోమున దనమోమునుజేర్చి విలపింపసాగెను. రఘునాథు
డాతని జాలిమై గనుగొనుచు "తండ్రీ! మధూ! యేడ్వకుము. ఏడ్చిన
నింకలాభములేదు. నేనెక్కువమాట్లాడజాలను. వినుము. కడచిన
దానికై విచారింపకుము. నేనెట్లు చెడినను నీజనకుడనగుటజేసి నా
పలుకులాలించి, యభిమానముంచి నీవింక పరస్త్రీ విముఖుడవుగమ్ము
ఇందుగల యీవదాస్తియు నింక నీయది. నీవీ సౌధముగూడ విక్ర
యించి రొక్కమంతబట్టుకొని, యింక మనదేశమేగి యటమనకులము
వారితో గలసి గృహస్థుడవగుము. ఇపుడిందు రమారమి యెనిమిది
లక్షలవిలువగల యీస్తియున్నది. అందు నాల్గులక్షలు కలకత్తా
"బేంకు"లో నున్నవి. విలువగల రత్నములెన్నో వికీయింపబడక
నట్లేయున్నవి. అన్నియు నీయధీనములు కాని నా కడపటికోర్కె-
మన్నించి యొక్కటి జేయనలయును. పాపము! మిహిరకు నేనుచాలగ
ఋణపడియుంటిని. ఆమె ఋణమీజన్మమున దీర్పజాలకబోతిని. జ్ఞాన
మునకో, యజ్ఞానమునకో, దైవికముగ నాకామెతోడి సాంగత్యము
లభించినది. కాన పితృభక్తిగలవాడవై నామాటద్రోసివేయక, యేబది
వేల రొక్కమామె పరమొసర్పుము. ఇదియే నాకోర్కె. ఇంకను
దయదలచితివేని, యీయయూర నాచిహ్నముగ స్వల్పధనమును మాత్రి
ము వెచ్చించి నాపేరును ధర్మశాల నొకటినెలకొల్పుము. అంతియే
యీదీనుడు నిన్ను వేడునది. ఇంక.....నాయాసము...మిక్కుటి
మగు...చున్నది. పలుక...జాలను. రత్న...ములు...జాగ్రత...
తాళ...ము...లు."అనుచునింకమాట్లాడజాలకనాతడు గనులమూసి
కొనియెను. మధుసూదనుడును దక్కుంగలవారు నపరిమితశోకమున
మునింగిపోయిరి, మాధవీ మిహిరలొక గడిలోనికేగి యేమోమాటాడి
చించుకొనుచుండిరి. రఘునాథుడింకొకసారిమాత్రము నయనగోళము
లదెరచి యస్పష్టస్వరమున "మి..హి..రా..రా"యని బలికెను. ఆ

పలుకులాలించి మిహిర మాధవిని విడచి, త్వరితగమనుడై యాతని ముఖమున కెదురుగ నిలచెను. ఆతడొక్కసారిమాత్రమామె ముఖమును గాంచి, యేమో బలుకనెంచి పాపము! మాటరాకుండుటచే నశ్లోకనులమూసికొనియెను. అదియే యాతనికడపటి చూపు. మఱల నాతడీపాపపులోకమును దనకన్నుగవనివ్వి జూచియుండలేదు. ఆతడీ స్థూలదేహమును విడచి యూర్ధ్వలోకగమనుడై సూక్ష్మేతరదేహము నారోహించి వెడలిపోయెను. మధుసూదనుడా కల్పాంగళం లించుకొని భోరున విలపింపజొచ్చెను. గృహమంతయు నొక్కసారిగ శోకవార్ధిలో గ్రుంగిపోయెను.



౧౧

జనకునిగూర్చి కొంతవడి మధుసూదనుడేడ్చి యేడ్చి కనులవిచ్చిజూచెను. తండ్రిహితులిఱువురుమాత్రమచట గూర్చునియుండిరి. జగత్సింహుడుగాని మాధవీ మిహిరలుగాని యాతని కంటబడియుండలేదు. వారులోన దుఃఖించుచుందురని దలచి వారికడ కాతడులోనికేగిచూచెను, గృహాంతర్భాగమున నొకగదియందు మిహిర యేమో మెల్లగ మాధవితో ముచ్చటింపుచుండెను. ఆతడాగది ప్రవేసింపుచు నొకసారి మాధవినోటహాసశబ్దముగూడవినియెను. ఆతనియొడలెల్లను గంపించిపోవుచుండెను. ఏమో? తాను వినిన హాసము తనభ్రాంతియుండవచ్చునని మఱలనాతడుధైర్యముగొని గదిబ్రవేశించిచూచెను. వారిఱువురి ముఖములను శోకచిహ్నము లాతడువంటియైనను గాంచియుండలేదు. తనరాకగాంచి మాధవినవ్వుసమాళించుకొనుచున్నట్లాతడు గనుగొనెను. తోడనే వానిమనోభావములెల్లనుమాటిపోయెను. ఇట్లు వారిఱువురును వేఱుగజేరి చేయుమంతనమెట్టిది? జగత్సింహుడొందున్న వాడు? వారిట్టి కష్టసమయమున నప్పుచుండగతమ యైయుం

డును? ఇట్లని వానిమనంబున నన్నేకాలోచన లొక్కసారిగ మెఱసి పోయెను. ఆతనికేమియుందోచుట లేదు.

ఆతని రాకంగాంచినతోడనే మిహిరామాధవు లొక్కసారిగ మోమున వస్త్రములచ్చుజేసుకొని ఘసిపాపలవలె వెక్కివెక్కియేడువ దొడంగిరి. మధుసూదనునకు మఱల దుఃఖమువచ్చెను. కొంతవడికి మాధవిశోకముపశమింప "తండ్రీ! మధుసూదనా! పాపము నీవింకను బాలుడవు. ఇంతచిన్నతనమునన్న యీపాపిష్టిదైవము జూడజాలక నీ జనకునెడబాపెను. అయినదోమోఅయినది. గతించినదానికై శోకించిన కార్యములేదు. ప్రీతిమనుజునకును జావునిత్యము. ఇట్టియాపత్సమయమున నీవు దుఃఖించుచుగూరుచుండిన నింక ధైర్యముజెప్పువారెవరు? నాయనా! ఇంకనన్నిటికిని నీవే పెద్దవుగాన వేగమపోయి యచ్చటనున్న నీజనకుని హితులతోముందుకార్యము లాలోచింపుము మేమాడువారము. ఇంటినుండి మాటలజెప్పువారమేగాని వీధినిలచి కార్యముల గానసాగింపనేరము గదా. పొమ్ము నాయనా. ముందు సంగతులాలోచింపుము."యని పలుకుల మధురరసముట్టిపడ వాని నోదార్చెను. మధుసూదనుడామె మాటలకును నామె ప్రేమాభినయమునకును మనమునగొంతసంతసించెనేగాని వారి మంతనములు మాతృమాతని మనమున మిక్కిలి బాధింపుచునేయుండెను."అయ్యో! జనకుడు గతించెనని విచారంబున నొకమూల గ్రుంగిపోవుచుండ నీ పాపపు యువతుల చర్యలత్యద్భుతములు గొల్పుచున్నవే. వీరావం తయు నాతండ్రిమృతికై విచారించుచున్నట్లగపడదు. అవును. యేల విచారింతురు? వారికి నావలెనే శోకింపకారణమేమి? ఋణానుబంధమున మండినడిన ప్రేమపాశమంతటనేదెగిపోయినదిగదా. ఇంకవారికి విచారమేల? ఇంతకును నాతండ్రి వారి గళమున సూత్రమును బంధించిన ప్రియుడుగాడే. ఒక్కొకవేళ నట్టిమనోనాయకుడు మృతి నొందినను విలపింపని కులటలెందరీ ధరలేరు. అట్టియెడ తుచ్ఛశరీర సౌఖ్యములకై, ధనమునకై, యొండొరుల బ్రేమించిన ప్రియుని

నిర్వాణమునకై వీరుశోకింతురా? అయ్యయ్యో! శోకింపకున్న బోయె గాని యిట్టియెడ వీరి రహస్యాలోచనముల కర్థమేమి? వీరిమంతనము లేమి? వీరేమైనా గుట్టులు బన్నుచుండిరా? అట్లయిన దేనింగూర్చి వారికుట్రలు. ఎంతవని—చాటున నిలచి వినకుంటినే. యెంతమంద బుద్ధిని. ఓహో! తెలియవచ్చినది. ఒక వేళవీరు నాజనకుని సంబంధ మగు చరాస్తులెల్ల నీసమయమున హరింపజూచుచుండిరా? ఏమో? మాధవిపలుకులత్యాదరణీయములుగా గానవచ్చుచున్నవే. అట్లని మాత్రమెట్లనమ్మగలము? ఏపుట్టనే బామున్నదో యెవ్వరెరుంగుదురు? ఎట్లయినను నేను మాత్రమీతరుణమున గడుజాగరూకుడనై యుండ వలయును." ఇట్లనుచు మధుసూదనుడు దనమనంబున నెన్నియో యోచనలజేయుచుండెను. మాధవి యాతనింగాంచిమఱల "నాయనా యేల విచారించెదవు? ఎంతవిచారించినను లాభమేమైన నున్నదా? జరుగవలసినదేమో జరిగిపోయినది. తెల్లవారవచ్చుచున్నది. నీవింక పోయి సేయవలసిన ప్రయత్నముల జేయుము. అయ్యో పాపము! నిద్దలేక నీకనులెట్లున్నవిరా బాబూ! ఆమాలదైవమెంతటి కష్టము దెచ్చిపెట్టెను. తండ్రీ! ఏల విచారించెదవు? పొమ్ము." అని దీనముగ బలికెను. కాని యీసారి యామె వాక్కులు మధుసూదనుని కంత మధురతరములుగ గానవచ్చుటలేదు. ఆతని మనస్సంతయు ననుమాన పిశాచగ్రస్తమైపోయెను. అతడేమియు జనులాడకదలవాల్చికొనియే గదివీడి యావలకరుదెంచెను. కాని యీతనికొకచో నిలుకడగుదుర లేదు. ఇటువచ్చిన నెట్టయెదుట నాతనితండ్రి ప్రేతమాతని గుండెల బగులజేయుచుండెను. అడవారి రహస్యప్రవర్తనములాతని హృదయ విదారము గావించుండెను. ఆతనికేమియు దోచకుండెను.

కొంతవడి కాతనికేమిజ్ఞప్తివచ్చెనోగాని పరుగునబోయి తండ్రి దాళపుచెవులకై దడవిజూచెను. రఘునాథుడు జీవించియున్నంతకాల మును ముఖ్యమగు ఖజానాపెట్టెల తాళములు, నిత్యమును విక్రియ మునకై సిద్ధముగనున్న రత్నమందసపు బీగములును మాత్రమొక

వెండిగొలుసున నమర్పబడి యాతని మొలను వ్రేలాడుచుండెడివి. ఇపుడు మధుసూదనుడు వాటినిమిత్త మే తనతండ్రి శవమును బరీక్షించెను కాని యాతని యాశ నిష్ఫలమైనది. తండ్రిమొలనిష్పుడాతాళములలో నొక్కటియు గానవచ్చుట లేదు. ఆతడిం కెందుంచియుండును. ఆతని యంత్యవాక్యములలోగూడ చిట్టచివర "తాళములు" యని మాత్రము బలికి పాపమింకమాటరామి నావాక్యము బూర్తి జేయ జాలడయ్యె. "ఆతని యుద్దేశ్య మేమై యుండవచ్చునో? తాళము లెందుంచెనో యాస్థలమును జెప్పుటకా? అతడొకవేళ నుంచిన నీసౌధమున నెందును నాకెఱుక లేక నుంచజాలడే, ఇచట కాతని నిన్ననే గదా దీసికొనివచ్చినది. ఒకవేళ నాతాళముల మిహిరయంతఃపురమునే యుంచియుండునా? అట్లయున నది వారికెఱుక లేక యేమి జరిగియుండను. లేకున్న నాతడు మిహిరచేతికే యొసంగియుండునేమో? ఆరీతి నిచ్చియున్న వారది నాకెరిగింపకుందురా? ఒకవేళ నాపత్ప్రయత్నమగుటచే నిపుడు జెప్పకుంటిరేమో? వారి సౌధమున నాతాళములతో నేమియు దీయజాలరు గదా?"

ఇట్లనుచు నాతడనేకవిధముల నాబీగములగూర్చియాలోచింప సాగెనుకాని వానికేమియుదోచుట లేదు. "ఈసంగతి మాధవీమిహిరలెరిగియుందురనుమాటసత్యము. పోయివారినిప్పుడే యడిగి వత్తునా" యనుచు దటాలున నాతడు మాధవికడకేగజూచి మరల నేలనో వెనుదిరిగివచ్చి యటపైతముకడ గాచికొని కుసికిపాట్లబడుచున్న తన జనకుని మిత్రులగాంచి "బాబూ? క్షమించిమీరలీటకొంతవడి జాగరూకులరై జూచుచుండుడు. నేనిపుడే లోనికేగి మఱల క్షణములో రాగలను. బాబా! మీరేనాకింకజనకులు. బాలుడనగు నన్ను మీరేయింక రక్షింపవలయును, దయయుంచియీద్వారమునమాత్రమెన్నరిని నేను వచ్చుదనుక బయటకేగనీయకుడు. తదుపరినెల్లసంగతులను విశదీకరించువాడ"నని తాను లోనికేగెను. అట్లేగునపుడు మిహిరా మాధవులున్న గదిగుండాబోక ప్రక్కదిరిగి యొకతోవను

బైయంతస్తునకేగెను. మెట్లమీదుగసౌధోపరిభాగమునకేగిన తోడనే రెండుచిన్నగదుల దాటినవెనుక నొకపెద్దకచేరి సావడిగలదు. గది గడచి రెండుగదులదాటిన మూడవగది చాలపెద్దది. అదియే రఘునాథుని స్వార్జితధనాగారము. అందు మూడినుపమందసములు గోడల కమర్పబడియున్నవి. ఇంకనుజిన్నచిన్నపెట్టెలునాలుగైదుక్రిందనున్నవి. అన్నిటియందును మిక్కిలి రొక్కమును, విలువగలవెండి బంగారునగ లుపరే, నిల్లప్పుడు నిండియుండును. రఘునాథుడు మిహిరకరగతమైన దాదిగ వ్యాపారమంతగ శ్రద్ధతోజరుపకుండుటజేసి గోడకమర్పబడి యున్న మూడు మందసములలో నొకటిమాత్రమిపుడు వాడుకలేక చాలవరకు తుప్పబట్టియున్నది. అదియే రఘునాథునిపెన్నిధి. అందే నిత్యమును క్రియవిక్రయములకుసిద్ధములైనయమూల్యమణులుండును ఇపుడు మధుసూదనునకు దండ్రి బీగములు గానరాకుండుట, మాధవీ నిహిరలు రహస్యాలోచనలగావించుండుట, బైపై హంతకాగ్రేసరు డగు జగత్సింహుడు జనకుని మరణమాదిగ కండ్లబడకుండుట యను మానకారణములయ్యెను. ఆతడొకసారి యీధనాగారమును జూచి పోవుటకైవచ్చియుండెను. తండ్రికడనున్నబీగములకుసరిదైనబీగముల జతనే దనవద్దగూడ నుంచుకొనుటకై రఘునాథుడీవరకే యాతని కొసంగియుండెను. కాన ఇపుడాబీగములుగతించుటను మధుసూదనున కంతవిచారములేదు. అందులకు వలయుబీగములాతనికడ నున్నవని యాతడు జగత్సింహునిచెప్పుకొనియెను. కాని యిపుడాతని ముఖ్యముగు సంజేహమాతయు జగత్సింహునియండేయున్నది. ఒకవేళ నాతుఁటరి తన యక్కకడ బీగములగొని, యిదియే యదనని ధనాగారము ప్రవేశించెనేమో?

ఆతడిట్లుమేడపైకరిగి యటనున్న లాంతరొకదాని చేతగొని ధనాగారముచెంతకరిగెను. దాని తలుపొకటి తెరచియే యుండెను. ఆతనిగుండె ఝుల్లుమనియెను. ఒకవేళదానిని మాయుట దానే మఱచినోమో యని ధైర్యమున నాతడుపవ ప్రవేశించెను. లాంతరు

వెలుంగుగాంచినతోడనే యందునసేయున్నజగత్సింహుడచటిపెట్టెలపై గాళ్ళుజాచుకొని గుఱ్ఱువెట్టినిద్రించుచుండెను. మధుసూదనునకు మేన బ్రాణములునిలుచుటలేదు. ఆతనికాళ్ళువడకిపోవుచుండెను. శరీరము కంపించిపోవుచుండెను. "ఏమీ? నామూలోచనమే నిజమైనదా?" యనుశబుకు లప్రయత్నముగ నాతనినోట వెలువడియెను.

జగత్సింహుడు గదలలేదు. ఆతడు సౌధమంతయు గంపించుగతి గుఱ్ఱువెట్టుచునేయుండెను. ఇంతరాత్రికడనాతడందేమిజేయుచుండెను? ఏమో? ఎవ్వరెరుంగుదురు.

మధుసూదనుడు ధైర్యముగొని మెల్లగనాతనికడకేగి "జగత్సింహా! జగత్సింహా"యని వీపుదట్టుచులేపెను, కొంతవడికాతడు "ఆ" యని పెద్దకేకవైచి మేలుకొనికూర్చొనెను. మధుసూదనుడాతనిగాంచి "జగత్! ఇందు నిద్రించుచుంటివేమి? నీకొఱకై మేమిల్లంతయు వెదకుచుంటిమి. నడువు. నాయనా! మీయమ్మ నీకొఱకై జూచుచున్నది. యని మెల్లగ ననెను.

"ఆ—ఆ—అమ్మా—అక్కా? ఏరీ? ఏరీ నేనెక్కడనున్నాను? ఆ—ఆ—"యనుచు, పెద్దయావులింతలదీయుచు వెట్టివానిగతి నాతడు ఘడివడి సోపానావరోహణమొనర్చి క్రిందికి దిగిపోయెను.

మధుసూదనుడు గదినంతను బాగుగబరీక్షించి యందేయున్న తనబీగములదీసికొనియెను. ఎక్కడివస్తువులక్కడనేయున్నవి. కాని "జగత్సింహుడీ గది నేలబవేశించెను? ఆతడిందు నిజముగ నిద్రించుచుండెనా? అతడు నిద్రింపదలచిన నాతనికి స్థలమే లేకపోయెనా? ఇందురాబనియేమి? ఈద్వారము నాతడేతెరచెనేమో? నేవచ్చు సరికాతడు నిద్రించుచున్నట్లు నటింపరాదా? నిశ్చయముగ నిందేదో మోసమున్నది"యని దలపోయుచు దెరచియున్న కవాటమెప్పటిగతి బంధించి, కొంతదూరమరుదెంచి, మఱలనేమియాలోచించుకొనియెనో గాని తిరిగియాతడు ధనాగారముబ్రవేశించి, రత్ననిలయమగు మందసముందెరచి, యందు మణులతోనిండియున్న యొక యమూల్య

పేటికను జేకొని యీవలకువచ్చి ద్వారమును జాగ్రతగా బంది చెను. రఘునాథుడు విక్రయార్థముదెచ్చిన మణులన్నియు నందే యున్నవి. చూపునకు చిన్నపెట్టెయేగాని యందు మూడునాల్గు లక్షలరూప్యములకు దక్కువ మణులుండవు.

ఆతడాపెట్టెనుజంకనిడికొని, యుత్తరీయాంచలమునపదిలముగ దానింగప్పి, దీపమార్పువైచి యీచీకటిలో నెందోయదృశ్యుడాయెను.

జగత్సింహుడు మాధవీమిహిరలకడకరుదెంచివారిమంతనముల దాలాల్గొనియెను. మధుసూదనుడెందేగెనోగాని మఱల నొక్కయర గంట కాలమునకే గృహమునకుందిరిగి వచ్చి "బాబూ! క్షమింపుడు. కొంచెమాలసించితిని. నాకేమియుదోచకున్నది. నామతిపరిభ్రమించు చున్నది. ననున్ను మీరే రక్షింపవలయు"నని యచటి పెద్దమనుష్యుల వేడుకొనజొచ్చెను.

మాధవీ మిహిరల రహస్యాలోచనములట్లే సాగుచున్నవి. జగత్సింహుడు వారిరువురకునుబదులుజెప్పజాలక వినవికొనుచుండెను.



౧౨

శ్యామలా! శ్యామలా! ఇదిగో. ఇటు. నీవు వేగముగపోయి మాలతినొక్కసారియిటకుదీసికొనిరమ్ము. వేగమురావలయునుసుమా.

శ్యామల వడివడి సౌధోపరిభాగమునకేగెను. మాలతిశయ్యా గృహమున మంచముపై మేనువాల్చి, యేమియుందోచక నబునిటు గదలుచుండెను. ఆమె యేలనో దీర్ఘాలోచనమునపరాధీనమనస్క యై యుండెను. శ్యామలయడుగుల సవ్వడిగూడ నామెచెవిని బడుటలేదు. "మాలతీ! మాలతీ! బాబా నీకొఱకై క్రింద నెదురుజూచుచున్నారు. వేగముగరమ్ము"యని బిగ్గరగా శ్యామలబలికినంతనే యులికిపడి యామె మంచముపైనుండిలేచి నిలువబడియెను. శ్యామల మఱల

"రావమ్మా వేగంతీసికొని రమ్మనమన్నారు"యనియెను.

మాలతి:—శ్యామలా! ఏలనే యంతతొందర? ఎవ్వరైనను బాబావద్దనున్నారా? లేకనాతడొక్కడే యున్నారా?

శ్యామల:—ఎవ్వరునులేరమ్మ వారొక్కడే కిందవసారాలో పచారుచేయుచు నాదారినే వచ్చుచున్న నన్నుబిలచి నిన్నువేగముగ తోడ్కొనిరమ్మన్నారు.

మాలతి:—ఏమే? అంతతొందరేల వచ్చినదే? వారివద్దనుండి విశేషము లేమియును దెలియుటలేదుకద? ఏమోనే? వారు వెళ్ళినది మొదలు యింతవరకును వారి సంగతులే మనకు దెలియుటలేదు. ఏమో ఎట్లున్నదోగదా? ఏమియు దోచకున్నదే.

శ్యామల:—అబ్బా! నీప్రశ్నలన్నియు నిచితముగానున్నవే. గుక్కతిప్పకుండా నెన్నిప్రశ్నల గుమ్మరించినావే. వీటికెల్లను బదులుజెప్పగల శక్తి నావద్దనేయున్నచో నీవుబాబావద్దకేల పోవలయును? వారు నిన్నేల బిలవలయును? నీముఖమును జూచి, నీయొయ్యారముజూచిసంతోషించుటకా? చాలుజాలు. నడువుత్వరగా.

మాలతి:—ఎప్పుడూ నీజవాబులిట్లేయున్నవే. నీమాటలకై సంతోషింపనా, యేడ్వనా? ఏడ్చెడివారినైననునిముసములో నవ్వించగలశక్తి నీకడనున్నదే. నడువుమఱి. బాబాకేమైన వారిసంగతి తెలిసియుండవచ్చును. లేకున్న నింతత్వరగ బిలువనంపరు.

వడివడిగా మాలతీశ్యామలులుసౌధావరోహణమొనర్చి, కిందవసారాలో నటునిటు దలవాల్చి పచారుజేయుచున్న యొకవృద్ధుని జేరిరి. ఆముసలి బచారుచేయుటమాన యటనున్నయొకయాసనముపై నధిష్ఠించెను. మాలతి వానికడ్డనిలువబడియుండెను. శ్యామలవారికి కొంచెమెడముగ నిలచి వీధినివచ్చుచుబోవుచున్నవారినెల్ల జూచుచు నాసించుచుండెను.

మాలతి:— ఏల బిలపించితిరి? వారిసమాచార మేమైనా దెలిసినదా?

వృద్ధుడు:—అమ్మా! నిన్నిపుడు బిలువనంపుటకొక ముఖ్యకారణమున్నది. ఇపుడు నీతో కొన్నివిషయముల రహస్యముగ మాట్లాడనలయును— రమ్ము. ఆవలిగదిలోనికేగి మనమాసంగతి విచారింతము.

ఇట్లనుచు నావృద్ధుడు ముందు మార్గముజూప, వెనుకమాలతి హృదయమావేగమునడంచుకొనుచు, మెల్లగ నడనజొచ్చెను. అట్లువారు రెండుగదులదాటి రమ్యముగు నింకొకగదిలోనికేగి, ద్వారములబంధించికొని, యొకకిటికీ మాత్రముదెరచిపెట్టి, చెరియొకయాసనమలంకరించి యిట్లు మాట్లాడజొచ్చిరి.

వృద్ధుడు:—అమ్మా! నీకిపుడొక యగత్యకార్యమును దెలుపుచు, నందు నీయుద్దేశమేమైయుండునో గనుగొనుటకైయింతత్వరగా బిలచితిని. నీవు స్వస్థచిత్తవై యాలోచింపుము.

మాలతి:—బాబా! మీరేమనుచున్నారో నాకించుకంతయు దెలియరాకున్నది. చిన్నదాననగునాయాలోచనయేమీకంత యగత్యమగుట వింతగనున్నది. అయినను నేనెరుంగునంతవఱకు నాతోచిన రీతిని జెప్పగలను సెలవిండు.

ఈవృద్ధుడు మాలతిజనకుడగు జీవనాథుడు. ఇపుడు వీరి యాలోచనలేమో విందము.

జీవ:—అమ్మా! మధుసూదనుని తండ్రి నిన్నచేయి రెండు మూడుగంటలకాలమున గతించినాడు అతడు.....

అనునంతలో మాలతి"హరహరా! ఎంతమాట వింటిని. నాకీ సంగతి దెలియనేలేదు. బాబయా! మీకిదియెట్లు దెలియవచ్చినది? పాపమాతడింక దిక్కులేనివాడైపోయెనే. అయ్యయో!" యనుచు వాపె యొక్కమ్మడి గనులనీరు కాలువలుగట్టవాపోవసాగెను.

జీవ:—అమ్మా! నీవేలనిట్లు విలపించెదవు. జరుగవలసినదేది యో జరిగిపోయినది. కాని నాయాలోచనవినుము. ఇంక రెండు దినములలో మనమీయూరువిడచికలకత్తాకుబోవలయుననినిశ్చయించు

కొంటిని గాన నీవు పర్యాణసన్నాహమంతయు ద్వరలో జేయవల యును. ఇందు నీయాలోచనయేమి?

మాలతిగుండెలు గొట్టుకొనుచుండెను. ఆమెనోట మాటరా కుండెను. జనకుడు వచించిన పలుకొక్కటియు నామెచెవికెక్కినట్లు లేదు. ఎట్టకేలకామె కనులనీరొత్తుకొనుచు "బాబా! గోరుచుట్టపై రోకటిపోటనునట్లు ఇంతత్వరగా మనమీయూరు నేలవిడువవలసి వచ్చెను? మధుసూదనుడుగూడ కలకత్తాబోవ సమకట్టియుండునా? వారిని మీరెప్పుడుజూచియుంటిరి" యని బ్రశ్నించెను.

జీవ:—లేదు—లేదు. వారుకూడనీయూరువిడచిరాడు. మనమే పోవలయును. అట్లుబోవుటలో మనమాలసింపక ద్వరలో బోవల యును. వ్యవహారపు చిక్కులుగొన్ని యట్లుతటస్థించినవి.

మాలతి:—బాబా! మీరుచెప్పునది నాకేమియు బోధపడుట లేదు. ఇన్నిదినములులేని యాచిక్కులు యిపుడేమి మనకు తటస్థించినవి? వారు మీకు గనబడియుండిరా? వారికీసమాచార మెఱుంగ జేసితిరా?

జీవ:—వారినిజూచియుంటినిగాని మనయీ పర్యాణముం గూర్చి వారికెఱుకజేయు సమయముదటస్థించియుండలేదు. కాకున్న ను వారికివియెల్లనుజెప్ప నగత్యమగుపడుటలేదు.

మాలతి:—అట్లయిన వారు మీకు గనబడియే యుండిరా? నాతో మీరుజెప్పనేలేదు. ఎప్పుడు వారింజూచియుండిరి?

జీవ:—నిన్నరేయి నాలుగు గంటలపుడు.

మాలతి:—తండ్రీ! మీపలుకులు వింతగనున్నవే. నిన్నరాత్రి యేగద వారి జనకుడు గతించెనని చెప్పియుండిరి. అట్లయిన నట్టి కష్ట సమయమున వారిందేల వచ్చిరి?

జీవ:—మనకాసంగతి నెరిగించి చనుటకే యాతడు వచ్చి యుండును. మీరెల్లను నిద్రించుచుంటచే క్రిందనున్న నన్ను మేలు కొలిపి, క్లుప్తముగ నెల్లసంగతులునుజెప్పి తడయుటకింక వీలులేదని

వెడలిపోయెను.

మాలతి:—మతిల నెపుము వచ్చెదనంటిరి.

జీవ:—ఆసంగతి వారు జెప్పుటలేదు, నేనడుగుటయులేదు. ఎట్లయిన నీతొందరలెల్ల గడచినగాని రాజాలనన్నకొందును.

మాలతి:—సరియేగాని మనమిపుడీయూరువిడచి పోవుటకు గారణము జెప్పరైరి.

జీన:—అదియే యిపుడు నేజెప్పబోవునది. నిన్నటి రోయి యూరడిటకరుదెంచినపుడొక పేటికనుగొనితెచ్చి మనకిచ్చి పోయి యున్నాడు. దానిని నివిపుడొకసారి జూడవలసియున్నది.

మాలతి:—ఏమో, రాత్రివేళ నొక పేటికనుగూడ దెచ్చెనా? అందేమి యున్నవి?

జీన:—చెప్పకెందులకు? నీవొకపరిజూచినచో సర్వమును గ్రహింప గలుగుదువు. వెంటపల నెవ్వరును లేకుండ జూచిరమ్ము. ఎవ్వరరుదెంచినను వెలుపలనే యుంచుమని శ్యామలకుంగూడ జెప్పి రమ్ము. త్వరగారమ్ము.

మాలతి వెడలిపోయెను. ఆమెకీగాధయూవంతయు బోధపడుట లేదు. తనజనకుడే తనకిట్టి వింతకథను జెప్పుచుండుటకామెయాశ్చర్య భయసంభ్రమంబులబడి కొట్టుకొనుచుండెను. "ఇంతత్వరలో నీగ్రామ మేలవిడువవలయును? అంతయగత్యమేనివచ్చినది. నేనెరింగినవఱకెట్టి వ్యవహారపు జిక్కుటును మాకులేవే! మాసంసారము జలగిగొన సాగుచున్నదే. అట్టియెడ నింతటితొందర గలుగుజేయు న్యాపార మెట్టిదోగద. ఒకవేళ మాకెట్టి యపాయమును దటస్థించియుండదు గద. రాత్రివారువచ్చి పేటికనేలయిచ్చిరో? ఆశ్చర్యము. ఆవలతండ్రి మృతశరీరమటబడియుండగ నీవల నాతడు మాగొఱకైపేటిక నేల దెచ్చియుండునో? ఇంతకు నందేమియున్నది? ఎంత యోచించినను నేమియుదోచుటలేదు" ఇట్లనుచు నామెహలుగతుల మదిందలపోయుచు పరధ్యానముగ శ్యామలకడకుంబోక, చొక్కిగుమ్మమునకడకేగి మతిల

వెనుదిరిగినచ్చి. శ్యామలంజేరి యామెకు జాగ్రత్తబోధించి, తిరిగి జనకునిదరికేగెను. ఆమెలోనబ్రవేసింపగనేయధారూపమునకవాటము బంధించి, జీవనాథుడామెనొక బీరువాకడకుంగొంపోయి, తనరొండి నున్నబీగములతో దానిందెరచి యందుండియొకచిన్న పేటికనుదీసెను. అయ్యది జూపునకు జిన్నదియే యైనను, కడుంగడురమ్యముగను, పని తనముగను జేయబడి యమూల్యమణినిలయమువలె గన్పట్టుచుండెను. నిశ్చయముగ నది మణినిలయమే. జీవనాథుడు వేరొండుబీగమున దానిందెరచుచు "అమ్మా! ఇందేమియున్నదియో జూచితివా? వ్వహ్వా"యని నగుచు యామెకు దానికప్పుదెరచి జూపెను.

మాలతి కనులొక్కసారిగ జీకట్లుగ్రమ్మి మూర్ఛనుబడియెను. ఆమె కదియెల్లనుగలవలెగానవచ్చుచుండెను. నిజముగనామె స్వప్నావస్థయన్నటువలెనే నించుకైనను చలింపక మేన జెలివిదప్పి కొయ్యవారిపోయెను. కొంతవడికామె మఱలకనులదెరచి చూచెను. ఎదుట నెప్పటివలెనే పేటికదెరువబడియేయుండెను జీవనాథుడద్దానిపైకప్పున జేయిడి "ఏలనమ్మా యట్లు వెఱ్ఱిదానివలె జూచుచున్నావు?" యని హెచ్చరికగలుగజేసెను. మాలతి యించుక దెలివిదెచ్చికొని నిదానించి పెట్టెలోనజూచెను. అందేమున్నవి? ఆమె భ్రమపడియుండలేదు. వజ్రవైడూర్యాది నవరత్నములాపేటికయందు నింపబడియున్నవి. పలుతెఱుంగుల గంగులన్నియుంగలసి యఖండజ్యోతిగానాగదినంతను వెలిగించుచున్నవి. అత్యధికతేజస్కాన్వితమే నాగదియంతయు జీకటులలముకొన్నగతి దోచుచుండెను. నిశ్చయమే. మనుజుని నయన గోళములింత వెలుంగును మాత్రమే జూడగలనను కొలతయున్నది ఆకొలతకుమించి ప్రకాశించు వస్తువునెద్దియైనను సరుని యత్నువులను గొనజాలదు. ఆతనికండ్లకాపరిభాపూజము తమఃపటమువలె దోచును అందుచేత నెమనమెఱ్ఱరము నత్యధికతోజోశాలియగు మార్తాండుని వైన కనులవిచ్చి గనుగొనజాలదు.

మాలతికింకను గలయనుభ్రాంతి విడువలేదు ఎట్లో యామె

యించుక దెలివిదాల్చి "బాబా! యీరత్నము లెవ్వరివి? అతడీ! యమూల్యమణుల మనకేలనిచ్చెను." అని మాత్రేయు ప్రశ్నించెను. పాపమామె ఇంతవఱకెన్నడును జనసమాదిగ నిట్టిరత్న నికరమొక్కసారిగ గాంచియుండలేదు. ఆమె శరీరమంతయు స్వేదసిక్తమై కంపించి పోవుచుండెను. జీవనాథుడు పెట్టెనెప్పటియట్లు మూసి బీగముపైచి, యథాస్థానమునందుంచి, యామె మేనజేయిడి సిముడుచు నొక యాసనమున నామెనధిష్ఠింపజేసి, పక్కనే దానును గూర్చుని యిట్లని జెప్పసాగెను.

"అమ్మా! నీవక్కల భయమునవశంకిపోవుచుంటివి? ఇవి మనమొకరివద్ద సహాయించి చెచ్చియుంచలేదు. నిన్నటిరేయి నాతడువచ్చి రఘునాథుని ప్రేయసి మిహిరయు, మాధవీ జగత్సింహులను నిప్పుడాశని యిటనేయుండి యేమోరహస్యాలోచనలజేయుచుంటిరనియు వారిమాలోచనలఫలమేవిధముగ బరిణమించునోయను భయమున నాతడే ముఖ్యధనమగు రత్నపేటికినుదెచ్చి, నాచేతనిడి, దానిని రక్షింపగోరి వెడలిపోయెను. అంచుచే నిది మనకక్షనున్నది. ఇందు నీమాలోచనమేమన, బాగుగవినుము. మధుసూదనుడింతవరకును మనకొకకాసునైన నిచ్చియుండలేదు. ఇకనాతని దగ్గిన్యమున జాల భాగము రఘునాథునియుంపుడుకత్తెపాలగును. ఈవరకేజగత్సింహుని సహాయమున మాధవి చాలనఅకాధనమపహరించియుండును. ఆమె సామాన్యురాలుగాదు. అదిగాక రఘునాథుడు జీవించియుండగనే వాడికింతయాస్తి జొందునట్లుర్వాగావించియుండెనట. ఇక మనమెంత దన్నుకొన్నను, యెన్నివేలయేండ్లు దపస్సుజేసినను, యింత ధనమొక్కసారిగ మనచేతబడుటలేదు. ఇప్పట్టున మనము దీనిని విడచితిమా మరల నాపెద్దమ్మ యాజన్మాంతమును మనలవిడుచునది కాదు. అదిగాక మనవృత్తియేయోకీర్తిని నాలుగుడబ్బుల సంపాదించుకొనుటయేగాన మనమిప్పైకమును హస్తగతముగావించుకొనుటయే మంచిది. ఇది పోయినంత మాత్రేయున మధుసూదనుడన్న వస్తు

హీనుము గానేరదు. అతనికింకను రొక్కముజాలగ గలదు అతని సమ్మతినిపడిసి యింతధనమునుమనము బుచ్చుకొందుమన్న నాతడొక్కకాసైనను మనల జెందనీయడు. పరస్త్రీలోలురగు వారికి న్యాయమా న్యాయములెక్కడ? కాన నామాటగాదనక నీరహస్యమెచ్చటను బయలువడనీయక, తండ్రిని, వృద్ధుడనునగు నాయందు కరుణబూని సత్వరముగ మన ప్రయాణ సన్నాహము గావింపుము. ఇదియే నాకోరిక—"

ఇట్లనుచునాతడు బుసకొసరికి మూలతిప్పినము లొక్కటొక్కటిగ నెగసిపోవుచున్నట్లుండెను. ఆమె చెమ్మటచే దడసి ముద్దయై పోయెను. ఆమె కూర్చునియున్న యాసనముతోగూడ గపించిపోవుచుండెను. ఆమె కనులకీ భూమ్యాకాశములు రెండును మహాయంత్ర చక్రద్వయమునలెనే దిరిగిపోవుచున్నట్లుండెను. నోట మాట రాకుండెను. కనులవిచ్చి తండ్రిముఖము తదేకదృష్టియై జూచుచునేయుండెను గాని యామెకేమియు గానవచ్చుటలేదు.

కొంతనడికామె మూర్ఛదేరినది. జనకుడు వచించిన ప్రతి యక్షరమును నిప్పుడామె కర్ణకుహరమున ప్రతిధ్వనించు చున్నది. ఆమె యాతని హితోపదేశమును పలుతడువులు స్మరించుకొనినది. "ఏమిచేయవలయును? జనకుని కెదురాడవలయునా? ఆతడు జెప్పిన దంతయున్యాయముగనే గనబడుచున్నది. నికృష్టమును, హేన్యాతి హేన్యంబును నగు నీచకులవృత్తియంతయు నెందులకు? ఈశరీర మమ్మికొని జీవించుమని గదా దేవుడు మాతలవ్రాశియుండెను, అట్టి ధనము స్వీకరించుటకింక సంశయమేల? అదృష్టరేఖలు దిన్నగలేని కాలమున స్వల్పధనమునకే మామానము గోలుపోవుదుము గదా? పరమేశ్వరు గృహచే నొక్కొక్కవేళనిట్టి సంఘటనములు దటస్థించు చుండును. అట్టియెడవేలు, లక్షలు. గోట్లసహితము జేజక్కించుకొన్న వారెందరులేరు? వ్రతముచెడినను ఫలమైనను దక్కవలయును గాన నాతండ్రి పలుకులే సత్యములని దోచుచున్నవి. అయినచో నమ్మిన

వానిని మోసగించుట న్యాయమా? దాచబెట్టిన దోచుకొందురను సామెత నిక్కువమా? అందులపాపము సంభవింపదా? పాపమాతడు గలకాలము దీనికై దుఃఖింపడా? ఆదుఃఖఫలము మమ్మొన్నటికైనను గట్టికుడుపకుండునా? అయ్యో! ఏమినావెట్టి? మాజన్మమే పాపము. మావృత్తిపాపము. మాజీవనముపాపము. నిత్యమునుమేము భుజించునదియే పాపపుముద్ద. ఆసాదశిరఃపర్యంతమును మేము పాపమును పడిగట్టిదేర్చినవిగ్గలము. అట్టియెడ నీధనమపహరించినను, లేకున్నను, నేడో, రేపో యెప్పుడో యొకప్పుడు దప్పక నాపాపఫలమనుభవించి తీరవలసినదే. కాన దీనికై విచారమెందులకు. తండ్రితో నేకీభవించుటయే సర్వోత్తమము. జననమాదిగ బెంచినవాడాతడుగాని యీతడు నామనోనాథకుడుగాడే. కాన జనకుని వాక్యమటులామోదములే." యనుచు నామె చాలవఱకు బాపపుణ్యవిచక్షణసలిపిసలిపి, ధర్మోన్నతులగల్పించుకొని తుదకాన్యాయైకవిచారమీకిండితీర్మానమునకువచ్చెను. "బాబా! నీవుజెప్పినదంతయు బూర్తిగావిచారించుకొంటిని. చిననాటనుమాదిగ నాకష్టసుఖములనరసి యెన్నోశ్రీమలనొంది నాకొఱకై పలుభాములకులోనై నన్నిట్లువృద్ధిలోనికి నీవేదెచ్చియుంటివి. ఇట్టియెడ నీపల్కులకు వ్యతిరేకిభావములజూపి నీమనమును నొప్పింపజాలను. పాపమైనను పుణ్యమైనను, మంచియైనను జెడ్డయైనను, సర్వమునకును సిద్ధపడుదును. కాన దప్పకనీయాజ్ఞలననుసరించి త్వరలో ప్రయాణసన్నాహమొనర్చుచున్నాను గాన నీవింక విచారింపవలదనియెను.

జీవనాథుడు దనయనుదగ్గరజేర్చికొని మేనునిమురుచు, శిరము మూర్కొనుచు "అమ్మా యిఁకనాకష్టములు ఫలించిన"వనియెను.

౧౩

అయ్యో! మిహిరా! మిహిరా! అయ్యయ్యో! ఎంతలోనా గాఢనంతయు నొక్కసారిగ నష్టమునుంచిపోతివే తల్లీ! ఇంతటి

యన్యాయమొనరించి పోయెదవని కలనైనను దలంపలేదేతల్లీ! లోక
మున దమ్ముగట్టుకొనియున్న భర్తలసహితమెడబాసియుండినకాంతలు
లేరా? ప్రాణపదముగ నొకరినొకరుజూనుకొనుచు మేనులరెండైనను
ప్రాణమొక్కటిగనే దలంచుచు, కలకాలము బూసలలోని దారము
వలె మెలంగుదంపతులు సహితము ఋణానుబంధమ్ము దెగిన నొకరి
నొకరు బాసిచనుటలేదా? అట్టియెడ నామమాత్ర మనోహరుడైన
యావృద్ధఘటము గతించినంతమాత్రమున నీవింతటినాహస మొనర్చి
యింతయన్యాయమొనర్తువా? తల్లీ! ఇంక నాకీజగమునదికెక్కన్యాయ?
కనియుండకపోయినను, ఏనాడునినుదరిజేర్చి బెంపమొదలిడినో నాటి
నుండియు నీవేనాబిడ్డప్రాణమవనియు, నాపాలి కల్పవృక్షమునియు,
గామధేనువనియు, నెన్నెన్నోశీతుల నల్లారుముద్దుగ బెంచి దలంచి
యుంటినే. అట్టియెడ నాకేమి గతిగల్పించితివి తల్లీ? నాతోనించు క
తయు జెప్పియుండక నింతటిక్రూరమునకొడిగట్టితివా? ఇంక నాకీలోక
మున నెవ్వరుగలరు! ఎవ్వరింగాంచి నేనింక నామేనబ్రాణములనిల్పి
కొందును? ఈసర్వసంపదలెవ్వరివి? నీవులేని యీసౌధములు నీధన
ధాన్యము లింకెవ్వరికి? మున్ముందురానున్న యీధనమంతయు నెవ్వరి
కొఱకుదల్లీ! ఎంతటిదారుణమున కొడిగట్టితివే ఆవృద్ధునిసాంగత్యము
తుదకీరీతిని బరిణమించెనా? అయ్యో! ఇంచుకంతయు నీసంగతి గన
జాలకుంటినే అమ్మా! ఆతనితోసరిగ ప్రాణములసహితము బాపుకొను
నంతటి ప్రేమవతివని యొక్కనాడైనను నెఱుంగకుంటినే. ఏమోవిధి,
కృతమున నాతని బ్రాపుగలిగినశ్లేయది దెగిపోయినదనుకొంటినిగాని
దానిపరితిఫలమీరీతిగ బరిణమించునని గలనైనను గాంచకపోతినే.
అయ్యో! ఎంతమందమతినైపోతిని. ఎల్లవేళలను నొక్కక్షణికమైనను
నినుబాసిచనక, గంటికిరెప్పవోలెగాచుకొనుచు-నిన్ననేల?అంతమాత్ర
క్కయొకపరినైననునినుగాంచకుంటినేతల్లీ! శయనాగారమునమంచము
పైనిదురించుచున్న, నేమోబహుదినసాంగత్యమునంజేసి నాధునిగూర్చి
వలవంతగుచుచుంటివనిపలంచితినిగాని, యింతటిదోహచింత దలబెట్టి

యుంటివని యెరుంగకబోతినిగదా. నాచూపులో చనలెల్ల నీకెఱిగించి నీ మనోభావమెట్టిదని యడుగునపుడెల్లను చిరునగవున నాకుబత్యుత్తరము లొసంగుచుంటచే, విచారముదక్కి యుంటివనుకొంటినిగాని నీ మనమింతటిసుఖపూర్ణమైయున్నదని యీవంతయు గ్రహింపజాలకబోతినే. ఈవఱకే మృత్యుహతంబడనున్న నన్ను దైవమనుకూలించి మీయిఱువురను బ్రసాదించుటంజేసి యింతవరకును హాయిగ మేన సీనసములనిల్పియుంటినిగాని లేకున్న నాకీజీవనమేల? సరే, నీవొక ప్రేమమూర్తిని మదినిల్పి యనాయాసముగ జీవములవిడచిన, నిన్నే నాప్రేమైకనిధానముగ దలచి యుప్పొంగుచుండిన నేనింక నిదే నీకొఱకే మేనుపరిత్యజించుచున్నాను. తల్లీ! భయపడకుము. సహాయముగ నిదే నేనుగూడ నివెనువెంటనే వచ్చుచున్నాను. నిన్నుగూడియెక్కడనున్న నాకక్కడనే స్వర్గము. నాగృహలక్ష్మివగు నీవు బోయిన నాకిక నిందెవ్వరున్నారు? జగత్సింహుడా? అతడు పురుషుడు. ఆతని గూడ నీతో సమముగనే బెంచియున్నను, యేలనో నీయందుగల వాత్సల్యమాతనిపై నాకుగలుగుటలేదు, కాకున్నను స్త్రీసగుటనిన్నే కడుంగడు బ్రేమించి యెన్నో యాశలకు జిక్కియుంటిని. అయినను నీవు నిమిషములో నాయాశాపాశము లన్నియును ద్రెంచి వైచితివి. ఇంకజగత్సింహునకై నాకు విచారములేదు. ఆతడిప్పుడు సంపూర్ణయౌవనుడు సర్వసంపదలకధికారి. వానివివాహవిషయమా? ఆతడే యెందో దగినకాంతను జేపట్టును. ధనవంతునెవ్వరువరింపరు? ఎంతదుర్భాగ్యుడైనను, లక్ష్మీకటాక్షమున్న నాతడుమాననీయుడే. ఇంక నాకే విచారమును లేదు. అదిగాక నేనిపుడు మృత్యుపునకు దగువయసునందేయుంటిని. ఇంకజీవించియుండుట నిరర్థకము. గాన తల్లీ! ఇదే నీవెనువెంట నిమిషములో వచ్చుచున్నాను. పరమేశ్వరా! రక్షింపుము. మాతల్లికటాక్షముల మాలల నాపై బ్రసరింపజేయుము. నీకిదే నమస్కారము"

ఇట్లనుచు బిగ్గరగ నిరుగుపొరుగువారి హృదయములు గరగి

నీరగునట్లు గడుంగడు దుఃఖింపుచు మాధవితనగృహమున వీధి వాకిలి బంధించి యొకగదిలో నొక్కతెయు చాలతడవు నిలచియుండెను. దుఃఖోద్రేకమున నింకమాటరామి కాబోలామెకొంతవడి యూయాస మపనయింప నొకయాసనమధిష్ఠించియించుక కనులమూసికొనియెను. ఎంత తడవట్లేగెనో యామెయెరుంగదు. కానిదెలివొంది కనుల దెరచి చూచుసరికి సూర్యుడపరాంబుధి మునుంగనుండెను. ఎదుట జగమంతయు శోకార్ణవంబుగ మునింగిపోవుచున్నట్లామెకు బొడకట్టుచుండెను. గడచినదేయి మిహిర ప్రియుడు గతించుటచేకాబోలు, యామె విష పానమొనర్చి విగతప్రాణయయ్యెనని కొందరును, యేదో మాట పట్టింపున దెల్లవారువఱకును, మాధవి ఆమెతో గలహించి తుదకీ రీతి విషప్రయోగమున జంపెనని గొందరును పలువిధముల పురజనులు జెప్పుకొనుచుండిరి. ఎట్లయినను మాధవి మాత్రము రక్షకభటుల దాడిచే వెరచి మిహిరకు గతరెండుదినములనుండియు జ్వరము వచ్చుచున్నదనియు, నాటిదేయి నావిషజ్వరము సంధిగామారి తన కూతుం బొట్టబెట్టుకొనెననియు వచించి, తగు ధనవ్యయమొనరించి, యెట్లో వారి దాడినుండి బ్రటికి యీవలబడియెను. నిజమామె యెరుంగక పోలేదుగాని యట్లనిసత్యముజెప్పినదాసేగాక పాపము జగత్సింహుడు గూడ నీవలలో దగులొక్కనవలసివచ్చునని యామె వారి మాతుల గట్టివైచెను. దహనమెప్పుడో రేగీతిగావించిరోమాత్రమేరికిందెలియదు.

పాపము! మాధవిశోకముంగాంచిన గరుగని రాతిగుండెయుండదని మానమ్మకము. అందలిసత్యాసత్యములు పరమేశ్వరుడే యెరుంగవలయును. పాపమామె నోదార్చువారెవ్వరు? ఇంటినేవస్తువుంగాంచినను మిహిర ప్రతిబింబమామెకు బొడకట్టుచునే యుండెను. పుత్ర పుత్రికాశోకమెట్టివారికైనను దగనిశిక్ష. అందునను మాధవిజన్మమున కలభ్యమగు పుత్రపుత్రికాపరిరక్షణ లభించియుంటచే, చిరకాలప్రేమ పాశమొక్కసారిగ శతభిన్నమై పోవుట నామెకేజీవితముపై రోత జనింపజేసెను. ఆమె ఎంత ఏడ్చినను భారము గనజాలక బోయెను.

త్రికరణశుద్ధిగ నామె మృత్యుదేవిని పాశించునట్లుండెను.

ఇంట నెవ్వరును లేరు. జగత్సింహుడొండేగియుండెనో నాత డింతవఱకును గృహాభిముఖుడుగా లేదు. ఆతడుగూడ సోదరీవియోగా నలదగ్ధమానసుండై, పిచ్చివాడై యెందుదిరుగాడు చుండెనో?

మాధవి మరలనొకసారి వీధిగుమ్ముకడకేగి ద్వారముందెరచి చూచెను. జగమంతయు నంధకారబంధురము. చటాలున నామె యెప్పటివలెనె ద్వారముబంధించి, తనగదిప్రవేశించి, పొడుగైనతాటి నొకదూలమునకు ప్రేలగట్టి, యురి యమర్చుకొనియెను. క్రిందనొక యెత్తుగుబ్బనిడి దానిపై నామెనిలచి చేతులరెంట నాయురిపాశమును బట్టుకొనియెను. తోడనే యామె కనుకొలకుల నవిరళాశ్రుధారలు బ్రవహింపసాగెను. ఇంకనామె వానిందుడుచుకొనలేదు. అట్లుజేయు దలంపైనను ఆమెకుగలిగినట్లులేదు. ఒక్కసారియామె రెండుచేతుల జోడించి దేవునకు నమస్కరించి కాలపాశమున దలదూర్చెను. ఒక్క-కాలితోపున క్రిందనిలువబడినబల్ల దూరమునబడిపోయెను. పాశము కంఠమున బిగిసికొని పోవుచుండెను.

హా! హా! ఎంతసాహస మెంతసాహసము? స్త్రీలెంతకైనను సమర్థులు. నిన్నసీయింటనేగదయొక కాంతామణి, ప్రియుమరణమునకై విలపించి, విలపించి, ప్రాణముల దృణప్రాయముగ నర్పించియుండెను. నేడిచ్చటనే సుతవియోగంబునగుందు యోపారత్న మొండు, నిండు ప్రాణముల ప్రగుడ్డిగవ్వకన్న నధమముగనెంచి విసర్జించుచున్నది. ఆహా స్త్రీల ప్రాణములెంతటి సాహసకృత్యములకైనను వెనుదీయవుగదా—

మాధవి విలవిలదన్నుకొనుచుండెను. ఆమె యాబాధకోర్వ జాలక రెండుచేతుల నాతాళ్ళిని ప్రేంపబయల్పించుచుండెను. కాని యురినిదలదూర్చిమఱల దప్పించుకొనుట యెంతవారికిని దుస్సాధ్యము గదా. ఆమె యల్లే వ్రేలబడిపోయెను. తొలుతముఖమును గ్రమక్రమంబుగ శరీరమంతయు నల్లవారుచుండెను.

ఇంతలో వీధితలుపెవ్వరో బగులగొట్టుశబ్దము వినవచ్చెను.

మాట్లాడుకొనుచుండిరి.

ఒకడు:—ఏమో? నీవెంతజెప్పినను నేను మాత్రము నమ్మ జాలను. నీపలుకులత్యాశ్చర్యకరములుగనున్నవి. ఎంతయత్నించినను నీతోనేనేకీభవింపజాలకున్నాను.

రెండవ:—నీవమాయకుడవు. నీమనో ఫలకము స్నిగ్ధమగు నద్దమువలెనే యెదుటివస్తువుల నిర్మలాకారములనే ప్రతిఫలించు చుండును. నిగూఢములు, నింద్యములునగు వ్యాపారములనీవూహింప జాలవు. అది నేనెఱుంగుదును. కాని నావాక్యములు మాత్రము సత్యములు. లోకమునన్నిట్టివెన్ని యో నేనుజూచియున్నాను. అబ్బా! ఎంత పతివ్రత? ఎంత ప్రేమవతి? చాలు—చాలు. కట్టిపెట్టుము. ఎన్నడైనను విన్నచో నవ్విపోదురు. అయ్యో! వెఱ్ఱివాడా! ఈసంగతి యెంతవ్యక్తి రేకముగను, యెంతయసందర్భముగను గనబడుచున్నదో నీవెఱుంగక పోతివే? ఎంతమూర్ఖుడవు? బాలుడైనను నీకథవిశ్వసించునా? మూఁడు జన్మలెత్తినను నీవు విశ్వసింపజేయగలవా? కల్ల-కల్ల. ధనమునకాసించి పలపుగొన్న కాంతయట, పతిపోయినంతనే, "ఛీ! యింకేటికీబ్రదుకు? అంతటి నాథుడేపోవ నాతుచ్ఛజీవములేల? యీభోగములేల"నని విరాగియై, నిండుప్రాణముల గడ్డిపోచకన్న నధముగ ద్యజించినదట—ఋణానుబంధమున, కాసుదగ్గరలేనితడి, ధనముతోగూడ దొరకిన బిల్లల పెంచినంతమాత్రమున—పాపము! కూతురు బోయిన తోడనే తల్లిగూడ యురిబోసికొని జీవముల బాయ సిద్ధపడినదట—ఓరీ! పిచ్చి వాడా? యీకథ వెంతయసాధర్భములుగ నున్నవో యించుకైనను గ్రహించితివా? ఈరెండు కథలును యొకదానికొకటి ప్రత్యక్ష సంబంధములు గలిగియున్నవని యూహించితివా? అవును, నీవేకాదు నిర్మల దృష్టిని వీక్షించు నేమానవునికైనను యది గన్పట్టును. నిశ్చయమే.

మొదటివాడు—ఏలనీయుపన్యాసము. కట్టిపెట్టుము. లేని సంబంధమునుగల్పించివ్యవహారమంతయు దలక్రిందుజేసివైచుచున్నావు గాని యొక్కసంగతి గనిపెట్టితివా? నేచెప్పనది సత్పూర్ణముగ

నాలింపుము. పిదప నీవిమర్శక ప్రభావమంతయు వెల్లడింపవచ్చును. మిహిర యవివాహిత. పంచవర్షపూర్వమే యగుతరినే మాధవిం జేరినది. తలిదండ్రుల గోల్పోయినది. మాధవిచెప్పు చేతలలో బెరిగినది. ఆమె ప్రేమామృతమును బూర్తిగ గ్రోలినది. ఆమెయాజ్ఞనే రఘునాథుని వరించినది. అట్లు వరించుటలో ధనాశయని జెప్పితివే యది మాధవికి గాని యమాయకయగు మిహిరకుగాదు. ధనాశమూలమున మాధవి రఘునాథునకు మిహిరనంటగట్టినది గాని ప్రేమైకస్వరూపిణియగు మిహిరమాత్రము రఘునాథుని ప్రేమైకదృక్కులనే గాంచినది...

రెండవ:—అదియే నీవు జెప్పజాలవు. అక్కడనే నీవును, నీవలెనే యీవెఱ్ఱిలోకమునుగూడ పొరబడుచున్నది.

మొదటి:—ఆగుము. నాపల్కుల సాంతముగ వినుటకును నీవేమియు జెప్పవలదు. మిహిర రఘునాథుని మోహావార్ధిని రాజహంసగతి నిచ్చవచ్చినతీరున విహరించినది. ఆమె పూర్ణముగ నాతని మోహపాశబద్ధయైనది. కాలవశమున నాతడు గతించినాడు. అతని తోడిదేలోకమని నమ్మిచరించిన బేలయగు మిహిర—యనవద్యయగు మిహిర, ఆగతానాగతము లెరుంగని మిహిర—ప్రియుడు మృత్యువాతంబడినతోడనే శోకమున శుష్కించి, జీర్ణించి, ప్రాణముల తృణప్రాయముగ నెంచి విషపానమొనరించెనన నాశ్చర్యమా? అట్టి మానవతు లెందరీలోకమున లేరు? ప్రేమ లేకుండుటకామె వెలయాలిగాదే? ధనముపై నామెకాసలేదే. మనోవాక్కాయ కర్మముల రఘునాథుని వరించినది. ప్రేమించినది. తుదకాతనికే దనమేనర్పించివైచినది. అం దాశ్చర్యమేమి? ఇంక మాధవిసంగతి విచారింతుము. ఆమె సంతాన విహీనయగు గొడ్రాలు. కాసునకు గతిలేని కాంత. దైవవశమున నీపిల్లలతోడి సంబంధమామెకు గలిగినది. వారింజేరదీసి త్రికరణశుద్ధిగ బెంచినది. పెద్దలజేసినది. తుచ్ఛమగు ధనాశచేతనే కోటీశ్వరుడగు రఘునాథుని వృద్ధుడనియైన నెంచక నాతనికే నవసుకుమారకుమారిని యర్పించివైచినది. తుదకు దైవహితమెట్లో యట్లే జరిగి

పోయినది. పురుషముఖమెరుంగని మిహిరకు రఘునాథుఁ జెట్టి ప్రేమాస్పదుఁడో, సంతానసౌఖ్య మెరుంగుని మాధవికి మిహిరయట్టి ప్రేమాస్పదయే. ఈవిషయమున స్త్రీలహృదయములు నవనీత మృదులములని మాత్రము జ్ఞప్తియందుంచుకొనుము. అయినజగత్సింహుఁడు లేడాయని బ్రశ్నింతు లేమో? స్త్రీలకుపుత్రికలయందు వాత్సల్యము మెండు. పెంచి పద్దజేసిన కుమారి యీరీతిని యుసురుల బాసినది. మాధవికి హృదయవిదారకమైనది. ఆమె యీదుఃఖమున కోర్వజాలకనే యుసులంబడి చావసంసిద్ధయైనది. ఇది సహజముగాదా? ఇందు విపరీతమేమున్నది.

రెండవ:—ఉన్నది. నీకాద్యంతములు దెలియవు. లోకమైనను దానినెరుంగజాలరు. అది నిగూఢతర రహస్యము. దానిని లోకమెన్నటికిని నెరుంగజాలదు. నీవు పైకగపడుదానినే యథారూపమున వర్ణించితివిగాని యించుకైనను విమర్శించియుండలేదు. కాని జరిగిన యుదంతమాత్రయు వేఱు. నిన్నరేయి మూడుగంటలకాలమువఱకును మాధవీ మిహిరా, జగత్సింహులకు వాదోపవాదములు జరుగుచునే యున్నవి. అవి ధనవిషయకములు. మాధవీ జగత్సింహుల దొకయోచన. మిహిర వారివచనములామోదించి యుండలేదు. తుదకు జగసింహుఁడామెను భయపెట్టెను. అంతకును నామెసమ్మతించియుండలేదు. ఈవిచిత్రనాటకాంత మెట్లుండునో యని నేనాదగ్గరనే వేచియుంటిని. కొంతవడికా సద్దణంగెను. మఱల నొకగంటవరకును నెట్టిమాటలును వినరాలేదు. రమారమి నాలుగుగంటలు కావచ్చినదను కొందును. అప్పటికి వారి వాదములు పూర్తిగజల్లారినవి. నేనే నాదారిని బోయియుంటిని. రేయెల్లను నిదుర లేమినేనుదయము తొమ్మిదిగంటలవఱకును మేల్కాంచియుండలేదు. ఆశ్చర్యము. నేను లేచు. సరికి పట్టణమంతయును మిహిర మృత్యు కథనముతో నిండియుండెను నామనము పరిపరి విధాలోచనలకు లోనయ్యెను. వెంటనే వారిటి. కేగి యుటినిగాని శవమంతకుబూర్వమే దహనమొనర్పబడియెనని

విని యాడేదో నిగూఢతర రహస్యముండకబోదని గ్రహించి వెనుకకు మఱలితిని. కాని నాకాద్యంతములు బోధపడలేదు. గాన నాయను సంధానమునకిచుక యూటంకముగలిగినది. మఱల సాయాత్రము మాధవి యొనర్చిన సాహసిక కార్యముంగాంచిన లోకనుతో బాటు నేనుగూడ ద్వివిధాలోచనకులోనైతిని. మాధవి మాసాహసము మాత్రమామె సంపూర్ణపుత్రికా వాత్సల్యమును బహిరంగపరచు చున్నదనుట వాస్తవము. అదియే యామెకోరినది. అట్లే లోకము గూడ నమ్మినది. ఒక్క విషయము. ఇందాశ్చర్యమేమన నిత్యమును రాత్రి పదిగంటలకైననునింటికిరాని జగత్సింహుడు సరిగ నావేళకే మధుసూదనునితోగూడ కవాటము బద్దలుగొట్టి యామెంగాపాడుట మధుసూదనునితో బాటు జనులెందరో మాధవినిష్కళంక పుత్రికా ప్రేమ గాంచి సాక్షులైరి. ఇంకనునూనమునకెడ మెక్కడనున్నది? ఏమనుకున్నవు. ఇపుడీ కథనంతను వింటివిగదా. ఇంక నీబుద్ధిసూక్ష్మత నుపయోగించి యిందలిసత్యాసత్యముల నెరిగింపుము. ఇట్లురువుర మును రెండుపక్షముల వాదించుటయే సత్యాన్వేషణమునకు మార్గ దర్శి కాగలదు.....ఆ! విను—వినుం. ఎవ్వరోయొంటిమనిషి ఇందు సన్నపుకొలుంగున మూల్గుచున్నట్లు వినరాలేదా? ఉండు ముండుము... ...అదిగో—జాగ్రతగావినుము...ఆ!...అదియే-అదియే—ఆదెస-

ఇఱువురును నిశ్చబ్దముగ వినుచుండిరి. వారిమనోబలమంతయు వీనుల నేకీభవింపచేసి వినవచ్చిరి. చీమప్రాకు శబ్దమైనను వారాలించు చుండిరి. నడుమ నడుమ గీచురాల నిస్వనంబులు మాత్రము వారి నిశ్శబ్దతకు భంగము గలిగించుచుండెను. వారట్లేవినుచుండిరి. నిశ్చ యముగ నొకవ్యక్తి హీనస్వరంబున "ఊం" యని మూల్గుచున్నట్లు వారు వినగల్గిరి. ఇఱువురు నాసవ్వడివచ్చు దెసనరిగిరి. కటికిచీకటి వారి పథమున కాటంకము గల్గించుచున్నను వారు లెక్కింపలేదు. వారట్లేబోవుచుండిరి. కొంతదూరమేగు సరికి వారి వామభాగంబున స్వల్పదూరమునసే మఱల వారాధ్వని వినగల్గిరి. రెండవవాడు జేబు

నుండి నిప్పు బెట్టెందీసి యొక పుల్లంగీచి చూచెను. అంతమాత్రమున వారికేమిగానవచ్చును? ధ్వని ననుకరించుచు వారట్లేకొంతదవ్వరిగిరి.

ఇపుడాధ్వని జేసువనేవిననయ్యెను. అదియొక మానవకంఠమని వారుగ్రహింపగల్గిరి. నలుదెసల భయముమీడి వెదుకజొచ్చిరి. తుదకు గుబ్బగబెరిగిన యొక పొదనుండి యాశబ్దమువచ్చుచుండుట వారు గ్రహించి, దానిందరియాంజని, నిప్పుపుల్ల వెలుంగున నందుజూచిరి.

భయమున వారించుక గంపించిరి. అందేమున్నది. ఒకవ్యక్తి మృతపాయయై యందుబడియున్నది. కొంచెము తలదప్ప శేషావయవశ్రేణియంతయు నాకులతోడను, గొమ్మలతోడనుగప్పబడియున్నది. ఆశరీరమునుండియే వారువిన్నధ్వని బయలువెడలుచున్నది. మొదటి పూరుషుడచటి యొండుటాకులగొన్నిటి బ్రోవుచేసి వానికి నిప్పంటించెను. ఆవెలుంగున వారు ధైర్యముగొని యాశరీరమును వాసి బైటకుందీసిరి.

అదియొక స్త్రీమూర్తి. విగతజీవికాదు. ఉచ్ఛ్వాసనిశ్వాసములుధారాళముగ వెడలుచునే యున్నవి. మఱికొన్ని యాకులను జిమకులను బ్రోవుజేసి వారామె శరీరమును బాగుగ గాచిరి. ఆమెకు పూర్ణముగ దెలివి వచ్చినది. కాని మాట్లాడనేరకుండెను. దాహమని సన్నజేసెను. అందొకడు పరుగిడి యాచీకటిలో నెందేగెనోగాని, యొక్క యరగంటకాలమునకు దనయుత్తరీయముందడిపిదెచ్చి యామె నోటకొంచెము జలముబోసి, మోమెల్ల నీటందుడిచివైచెను. ఆసన్నని వెలుంగున జూచుసరికామె కంఠనాళమునెల్లరు బొంగి యుబ్బెత్తుగ వాచియుండెను. మెడలొక్క ప్రక్కకు వ్రేలాడి యుండెను. దురాత్ములెవ్వరో యామె కంఠము నులిమి జంప బ్రయత్నించిరేమో? ఏమియుందెలియదు. ఆపురుషులామెంగుర్తించిరా? ఆమె యెవ్వరు?

కొంతవఱకామెకు వారట్లుపచారములొనరించి "మాచితివా? ఇపుడైనను నీకీ కథ బోధపడుచున్నాదా? ఉదయమగు సరికెల్ల

సంగతులను మనము యథారూపమున దెలిసికొనగలము. ఇపుడీమెను భద్రముగ గొంపోయి ప్రాణాపాయము వాటిల్లకుండగాపాడవలయును. బహుశ రెండుమూడుదినములనరకీమె నేదతేరునట్లగపడదు. ఏమైనను సరే. మనమిపుడీమెను మోసికొనిబోయి సంరక్షణ జేయకడప్పదు. గమ్మ్. ఆలసించిన కార్యము లే"దనుచు ఇఱుప్రరాయబలను భుజముల బెట్టుకొని యాగాఢాంధకారమున నదృశ్యులైరి.

౧౫

మధుసూదనుడు సౌధోపరిభాగమున నొక శయ్యపై బడి యుండెను. ఆతనిమోము గళావిహీనమై వివర్ణము జెందియుండెను. ఆతడు మిక్కిలి దుఃఖితునిబోలె జూపట్టుచుండెను. ప్రక్క-నే జగత్సింహుడు దీర్ఘాలోచనపరుడైయొక యాసనమున కూర్చునియుండెను. ఆతడధోముఖుడై వామహస్తమున శిరముజేర్చి, తీవ్రముగా దేనిం గూర్చియో యోచించుచుండెను. మధుసూదనునికనులశ్రుపూరితము లయ్యెను. ఆతడు గతించినజనకునిగూర్చి దుఃఖించుచుండెనా? కాదు, కాదు. ఆతడానాడే దండిని మఱచియుండెను. అయిన నిప్పుడాతని విచారమెవ్వరినిగూర్చి. ఎమో? వారి ప్రసంగమువినినగాని దెలియదు. ఇఱువురును చాలవఱకట్లే మౌనవ్రతులైయుండిరి. కాని మధుసూదనుడు మాత్రమూరకొనక సాగించుచునేయుండెను. కొంతవడికాతడు చేలాంచలమున గనుల నుడిచికొనుచు "జగత్సింహా"! అట్లయిన నింకేదియు మార్గములేనే లెదా?"యని గద్గదస్వరమున బల్కెను.

జగ:—మధూ! పాపము! నికష్టములకంతము లేకున్నవి. నిన్ను జూడ నాకు జాలజాలిగొల్పుచున్నయది. నీబాంధవులెల్లరును నశించిపోయిరి, నమ్మినవా రెల్లరును నిన్ను నాశనమొనర్చిరి. అయినదేదో యైపోయినది. కాని యిప్పటికింకను సమయము మించియుండలేదు.

ఇప్పటికైనను నీవు మాచెప్పుచేతలకులొంగి, మాసహాయమున సం
పూర్ణవిశ్వాసముంతువేని, సర్వమనుకూలింపవచ్చును. కాన గతము
నకుజింతిలిక, ప్రస్తుతకార్యసాధనమాలోచింపుము. ఇందులకు నీవను
మతించినచో, నాయావచ్ఛక్తినిధారపోసి, నీభాగ్యదేవతనీపై ప్రసన్న
దృష్టిసారించునట్లు జేయగలను. ఏమనెదవు?

మధుసూదను డేమియు బదులాడ లేదు. కొంతసటకాతడు
నిశ్శబ్దముతై, నిరాఘాటము లైన యవిరళాశ్రుధారా పాతమునసే
జగత్సంహానకు ప్రత్యుత్తర మొసంగుచుండెను. కాని జగత్సంహారము
మాత్రమద్దానినవలోకింపక, మహానిలసంక్షుభిత సాగర తరంగము
వలెనే దనయూహాపరంపరల మనోనిధి నొలికింపుచు, బాహ్యజ్ఞాన
శూన్యుడై, శిలాప్రతిమంబోలి యూర్ధ్వ ముఖుడై, యాసీనుడై
యుండెను.

గభీరకాళరాత్రి భూతలమంతయు నేకచ్ఛత్రాధి పత్యమున
బడిపాలింపుచుండెను. దుష్టపాలనంబునుగనులజూడవెరచి, జనమెల్లను
నిద్రాముద్రాభిరామమై,ముకుళిత నేత్రపద్మగుచ్ఛములతో వక్షస్థితకరకమ
లములతో, బగద్బంధు నియోగమనమున్నై నిశ్చల నియతిందఫంబొన
రించుచుండెను. దురాత్మవ్యాపారులు, దురూహాపరులు, దుశ్చేలురునగు
దుర్జనసంఘంబులు స్వేచ్ఛమెయి విహరింపుచుండెను. నీలాంజనసన్నిభ
యు, నీలాంబరధారిణియునగు తమోదేవి, భీమాకృతిందాల్చి,
వివృతాననయై, కరాళదంష్ట్రాంతంబుల దిగంతంబుల సహితమొక్క
పెట్టున గబళించి భీమాట్టహాసమెసరించుచుండెను. ఆగంభీర నిశా
మధ్యంబున, మధుసూదనుని పార్శ్వాగంతర్భాగమున, న్నారున్నగది
దూరమున, దమోదేవిప్రళయాట్టహాసంబునకుంబ్రతిధ్వనిగా ప్రళయ
కాలావిర్భవ కాళికాసదృశమూర్తి యొక్క గభీరహాసధ్వని వారి చెవు
లంబడి, పులకితగాత్రులుగా జేసివైచెను. తోడనే యొకస్త్రీమూర్తి,
యించుక నోరగావైచిన యాద్వారముంజెరచుకొని లోనబ్రవేశించి
మఱల నొక భీకరాట్టహాసంబొనరించెను. మధుసూదనుడు చకితుడై

శోకముండిగమిగిలేచి నిలువబడియెను. కాని యాదేవీమూర్తి ప్రసన్నాననయై పలుకకయే జేసన్నచే వాని నాసీనుంగమ్మని యాజ్ఞాపించెను, ఆతడు నిశ్చేష్టుడై యాసనంబున గూలబడెను.

అంతనామె యించుక గొంతుకసవరించుకొని" మధుభాబూ! ఇంతరాత్రివేళ నీమహామందిరాంతర్భాగమున మీరిఱుపురుమాత్రమే మేలుకొని చేసెడిదీక్షాలోచనమేమి? నీవేల శోకాకులచిత్తుడవైయున్నావు! సంగతినాకుగూడ నెరింగింతువా?"యని సమక్షరంబుగ బ్రశ్నించెను. మధుసూదనుడు దయ్యముబట్టినవానివలెనే యామెం జూచుచుండెనుగాని యామె పలుకుల కేమియు బదులాడనాహసింప లేదు. జగత్సృష్టిదియంతయుంగాంచి తోలుదొల్ల నాశ్చర్యవానసుండైనను, ప్రయత్నముగా దెలివిగొని యామెతో నిట్లు భాషింప మొదలిడెను.

"అమ్మా! మమ్మెంతభయానకులుగా నొనర్చితివి? నీవీచిక్కటివేళ నిలువెవలె యిట్లేలవచ్చియుంటివి? వచ్చియు, భోనికిరాక నన్నేల వెలుపలనుండియే బిగ్గరగ నప్పుచుంటివి? చూడగా నీవు మాసంభాషణమంతయు వినియేయుందువని దోచుచున్నది! ఎట్లయినను నీతో జెప్పనలసిన యంశములేయవి. సరియే, కూర్చునుము. ఇపుడు మాట్లాడనలసినవి చాలసంగతులు గలవు. మధుసూదనుని తెలివి తక్కువచే సర్వనాశనమైనది. మనకు బకిట్రోసమయమును దెంచినది. ఇదియెట్లుపరిణమించునో దెలియదు. నీవు స్థిరముగ నాసీనవైనచో సర్వమును నివేదింతును."

అనుచు నటనున్న యొక కుర్చీని ముందుకీడ్చి, యందామె నాసీనంజేసెను. ఆమె యందుపవసించి మధుసూదనునిముఖమునదీక్ష్ణదృక్పాత మొనరించుచుండెను. జగత్సింహుడంత "అమ్మా! మీరిండే యుండుడు. నేను గ్రిందకేగిద్వారములన్నియు జక్కగబంధించి వచ్చెదను. లేకున్న నీవలెనే యింకెవ్వరైనను నింట బ్రవేసింపనచ్చును.

పిమ్మట నెల్లసంగతులను ముచ్చటించుకొనవచ్చు"నని యాతడు వడి వడి సోపానావరోహణమొనర్చి క్రిందికేగెను.....

౧౬

స్త్రీ:—మధుసూదనా! నాయాగమనమిట్టిళేళ నీకాశ్చర్యము గొలుపవచ్చునుగాని, యందువిశేషమేమియును లేదు. మాజగత్ యీదినమంతయు నింటికిరాకుంటచే, మీయింటనుండునుగదాయని, నాకింటికడ నేమియుందోచక యిటువచ్చియుంటిని. అతియేగాని విశేషమేమియును లేదు. ,ఇచ్చట జరిగిన విశేషములేమి? ఇపుడు వచ్చిన యనర్థకమేమి? మాజగత్ యెప్పుడూ గోరంతతానికొండంచేసి చెప్పుతూఉంటాడు. జరిగినసంగతియేమి? నాయనా! చెప్పు. నావద్ద నీకు దాపరిక మెందులకు.

మధు:—అమ్మా! దాచుటకింకేమున్నది. జగత్సింహుడు జెప్పినట్లుగానే సర్వనాశనమైపోయినది. ఆపాడుముండనన్ను బడబాగ్నిలో తోసింది. అమ్మా! అడిగో. జగత్సింహుడువస్తున్నాడు. వానినోటనే నీవా కథ విని మీరిఱువురే నన్నేలాగునైనను రక్షించాలి. ఇంక మీరేమి చెయ్యమంచే అదేచేస్తాను.

ఇంతలో జగత్సింహుడు క్రింది తలుపులన్నిటిని జాగ్రత్తగా బంధించి, మఱలపైకివచ్చి, తన యాసనమున నాసీనుడయ్యెను.

జగ:—అమ్మా—ఏమది? అప్పుడేపరిశ్నలమీదప్రశ్నలగ్రుమ్మరించేస్తున్నాపు. ఎమిమధూ? ఎంతమట్టుకు చెప్పేవు కథ?

మధు:—నాయనా! ఇంకనేను చెప్పవలసినదేమున్నది? చెప్పుటకు నాకేమియు నోరాడకున్నది. ఇంక సర్వమును మన అమ్మగారితో నీవేచెప్పి, ముందుసంగతి మీరే ఆలోచించాలిగాని, నాకేమియు దోచకుండా యున్నది. ఇంకనాభారముసర్వమూ మీభుజములపై

బడసెను. తఱువాత మీ యిష్టము.

జగ:—అమ్మా! విన్నావా? ఇప్పుడు. అంతా సర్వనాశనమై పోయింది. పాపము! మధుసూదనుడు దాను తీసికొన్న గోతులో దానే పడిపోయేను. హ్వా. హ్వా.

ఈవచ్చిన చూమె మనకు పూర్వపరిచితయగు మాధవి. ఆమె కృష్ణవసనధారిణియై చూపరకతిభయంకరముగ గానవచ్చుచుండెను. మేన నలంకారములంతట లేకున్నను సామాన్యస్త్రీకుండదగిన నగ్నప్రభలు మాత్రము లేకపోలేదు. ఈయర్ధరాత్రమున, నికరాళభీకర నిశాసమయంబున, నీమె యొంటియై యిలువిడచి, యిట్లుబురసంచార మేల జేయబూనెనో దెలియదు. కాని, మార్గమధ్యమున నకాళికా సదృశమూర్తి యే పాంథునికంటబడినను, యామె భీకరాకారమును, కృష్ణవసనధారణంబునుగనుగొని,పురపాలక శక్తియే మోయని గుండె లసియ భీతిల్లని ధైర్యశాలురుండరని మానమ్మకము. ఆమహాపాథి పరిభాగమున-నానిశామధ్యమున, నానిశ్శబ్దకాలసాగరము ఘూర్ణిల్లు నట్లుగ మాధవి యొక్క-భీకరాట్టహాసమొనర్చి "జగత్! నీవు జెప్పేదే దేమి? నాకేమియు నర్థమగుటలేదు. తొందరిగా సర్వమెరిగింపుము" యనుచు మఱలనొక వికటాట్టహాసమొనర్చెను. అట్టిభీతినాథయంకర హాసవదన మపరిచితులేరైన గనుగొన్న దప్పకవెరగొందక మానరు.

మధుసూదనుడు దలవాల్చి కుర్చీపై జేరగిలబడియుండెను. పుత్రీసమానుడగు జగత్సింహుడుమాత్రీమామెకు బరిచితుడుగాన నించుకేనియు జలింపక "అమ్మా! చెప్పవలసినగాథ చాలగలదు. సావధానవైవినుము. పాపము! మధుసూదనుడు దన తండ్రి గతించుటకు కొలదిదినములక్రిందటనుండియు నొకభోగముదాని చెలిమియొనర్చి యున్నాడని మనమెరింగిన విషయమే గద."

మాధవి:—అవునవును. ఆసంగతి నేనెఱుంగుదును. ఆమె జీన నాథుని తనయ: చక్కదనాలచుక్క. చదువుల సరస్వతి. వలపుల బరణి. యింకా—యింకా—చాలవర్ణనయున్నదిగాని ముందు నీకథ

వినాలి. అప్పను. దానిని మధుసూదనబాబుగారు కాదు—కాదు అదే, మనబాబుగారిని యుంచుకొన్నదని విన్నాము. అయిన నిపుడేమి మునిగినది?

జగ:—వినుము. తఱువాతనీవికటపరిసంగముసాగించవచ్చును. అయితే, అదే యిప్పుడు-వీనికొంపదీసినది.

మాధవి:—ఆ! ఆ. ఏలాగు? ఏమికథ? నాకేమి బోధపడకుండ ఉంది.

జగ:—అదే చెప్పుచున్నాను కదూ—వినుమఱి—ఆరాత్రి—అనగా మధుతండ్రి రఘునాథపండితుడు చనిపోయిన తరువాత, మన మిక్కడనుండగనే, మధుయొందుచేతనోగాని యొకరత్నపేటికను దీసికొనిపోయి జీవనాథుని చేతికిచ్చి, దానిని తనవద్దనే భద్రముగను చక్కనైనయు మఱునాడెల్లవిషయములను దనతో జెప్పెదనసియు, [illegible] పంపివచ్చినాడు. అయితే—ఇపుడాజీవనాథుడు.....

అనుచుండగనే మాధవి వాని మాటలకడ్డువచ్చి "ఏమి? ఆతడిపుడు దానిని లేదనుచున్నాడు. నీవెవరో నీపేటికయెట్టిదో నేనెరుగ ననుచున్నాడు. ఇంతియేనా నీప్రసక్తిపెట్టనది. సరే-అట్లయిన వెంటనే వానిని పాతాళమున కణచివైచి నీపేటికనుదెచ్చి నీపాదములకడ నిమిషములోనుంతును. మధూ! ఇంతమాత్రమునకేనా నీవిచారము." యనియెను—

జగ:—అదికాదమ్మా. నీధోరణినీది. వినునామాటలుబూర్తిగా. కథంతావినకుండా అప్పుడే యొదులకీ ప్రగల్భాలు కాస్త నిదానించు మఱి.

మాధవి:—ఆ! ఆ! సరే—సరే—చెప్పు—చెప్పు

జగ:—ఆజీవనాథుడిప్పుడు తనకూతుర్నుబాలతోను, సర్వసామానులతోను, రత్నపేటికతోనుగూడ యొక్కడనో యేష్యమై పోయేడు.

మాధవి:—అయ్యో! అయ్యో! ఎంతపని జరిగిపోయింది?

అనుచునామె యధోముఖియై, చెక్కిటజేయిజేర్చికొని కొంత వరకాలోచింపసాగెను. పిమ్మటనామె "సఖీ—జగత్! జీవనాథుడు మంచి మాయయే చేసినాడు. అవునొక్క-సారిగినాలు గైదు లక్షల రొక్కము చేతబడునపుడెవ్వనికిచేరు? అయినను, ఆమాయ లాడి మాలతిని పుట్టినప్పటినుండియు నేనెరుగుదును. ఇదతంతయు దాని ప్రతాపమే కాని, పాపము, జీవనాథుడ వట్టి అమాయకుడు. ఆడారి వాడు. వాడినల్ల యింతపని యెన్నడూ కానేరదు ఇదంతా దాని ప్రేరేపణమే. అయితే, మధూ! ఆరాత్రివేళ, ఆపెట్టె పట్టికెళ్ళి దాని యెదాన్న యెందుకు కొన్నేవు? మేము యిక్కడనేయున్నాముగదా? మాతోో కొంచెమైనా ఆలోచిస్తే తప్పా? మేము నీకు పైవాళ్ళమా? నీవు చెప్పితేరూదామని మాకుసంతోషమూ? ఇంతకూఅప్పుడాపెట్టెను జరుపనలసినంత పుట్టిం మునిగిందినీకు? మేమేమైనా దోహంచేసామని నీకుతోచిందా? కాదు—కాదు—మీనాన్నగారు పోయేసమయమునకూడాపోయింది. ఒకవేళ మేమే నీకు ద్రోహంతలిస్తే తండ్రి! అదంతాపట్టికెళ్ళి యెవరికిపెట్టను నాయనా? నారత్నమే నానానమైపోయింది ఇంకనీరత్నాలుపట్టికెళ్ళి యెవ్వరికివ్వనుబాబూ?" అనుచు నామె పాపము వెక్కి—వెక్కి-యేడువసాగెను. మధుసూదనుడామె దీనాననముంగాంచి నీరవ్వై "అమ్మా! మాధవీ! నీవెందుకలా యేడుస్తావు? జరిగినదేమోజరిగిపోయింది. ఎన్నిప్రయత్నాలుచేసినా ఒకవేళ రత్నాలుదొరుకుతాయేమోగాని, మనరత్నం, మిహిర మీ కళ్ళబడేదేదా? నీవు చెప్పినట్లుగనే మాబాబయ్యపోగానే, నామతి కూడాపోయింది. ఇంక నేమంటే యేలాభం? చెయికాలినతరువాత ఆకులుపట్టుకోవడం. కాని యింకముందు యేంచెయ్యనలసిఉంటుందో మీరే ఆలోచించాలి. మీరేమి చెయ్యమంటే అది నేనుచేస్తాను. నీకు జరిగే ఒకటి పోకటికాదుగదా? ఇంక నీయిష్టము" యనుచు దీనముగ బలెక్కెను.

మాధవి:—అయ్యో! నాయనా! ఎంతమాట? తప్పక మా

ప్రయత్నంఅంతా చేసి, మామహిమ అంతాచూపిస్తాము. చూడు మా తడాఖా-ఒక్క సంగతి—నీవునూత్నం మాచెప్పచేతలలో ఉండాలి.

మధు:—అయ్యో అందుకభ్యంతర మేమిటమ్మా? ఏలాగైనా నన్ను ఒడ్డుకుజేర్చే భారం మీది.

అనుచు నాతడు కడుదీనముగ నామెను ప్రార్థింపుచు నామె పాదములపైబడి యశ్రుజలముల ప్రక్షాళనమొనర్పసాగెను. మాధవి యాతని గరములనెత్తి "మధూ! నీవంతభయపడపలసిన అవసరం లేదు. అయితే, జగత్! మీరు వాళ్ళయింటికివెళ్ళి యేమైనా సంగతి సందర్భాలు కనుక్కున్నారా? ఎక్కడికివెళ్ళిపోయి ఉంటారంటావు?" యని ప్రశ్నించెను.

జగ:—ఆహా! నాకీసంగతి తెలిసినవెంటనే, ఆయింటికి వెళ్ళి [illegible]వగా, ఆయింటి ప్రక్కనేయున్న యొకడు వారు యిప్పుడు గ్రామంలో లేరనిన్నీ, గడచినరాత్రియెక్కడికో వెళ్ళిపోయి నారనిన్నీ, ఎక్కడకు వెళ్ళిఉంటారో తనకు దెలియదనిన్నీ, ఆయింటి వారి పూర్వాపరాలు తనకేమి తెలవనిన్నీ చెప్పెడు. అంతతో మేము తిరిగి వచ్చేము. అప్పుడు వచ్చినప్పుడే నీకీసంగతి చెప్పవలెనని మనయింటికి వచ్చేసరికే నీసంగతిఅంతా అఖరుదశలోయున్నది. అందుచే చెప్పడానికి వీలులేకపోయింది. దైవము నిన్ను మరల యీకార్యం కొరకే బ్రతికించేడను కుంటాను.

మాధవి:—దైవం బ్రతికించడమేమిటి? మనమధూత్తనకార్యం కొరకుతానే నన్ను బ్రతికించుకున్నాడు. సరే, మధూ! అంచేమాడుం మన నాటకం ప్రారంభిద్దాం. అప్పుడుచూడు నాతమ్ముడా కొద్ది రోజులలో నీరత్నపేటికను మాలతితో సహా తీసుకువచ్చి నీకాళ్ళ దగ్గర పెట్టకపోతే నన్నిపేరున పిలవకు. సరేనా! జగత్! నీతో చాలాసంగతులు మాట్లాడాలి. ఇటరా. మనం పోదాం. మధూ! నీవుమాత్రం భయపడకు. నీవుమాత్రం చీకటితోనే స్త్రీమరు సిద్ధంగా ఉండాలి. నీవున్ను జగత్‌న్ను కలసి ఉదయాన్నే కలత్తాకు ప్రయా

ణు అయిపోవాలి. ఇంతే నీతో చెప్పవలసినది. జాగ్రత-జగత్ రా— చాలారాత్రి అయింది. ఇంకామనం చాలాయేర్పాటులు చెయ్యాలి.

అంత వారిలోపురును బయలుపెడలి, మార్గమున నానేక రహస్యాలోచన జేయుచు నిలుసేరిరి. అపుడపుడు జగత్సింహుడు మాత్రి మాఁమెతో "అమ్మా! ఏమిటికీయీవాళడోస్ పూర్తిగాపడినట్లున్నదే? చాలా చాలా [illegible] న్నవు." యని బలుకుచుండెడివాడు.

ద్వి తీ య ఖ ం డ ము.

స ం పూ ర్ణ ము.

రత్నపీటిక

తృతీయఖండము.

ప్రథమద్వంది.

అరుణుఁడస్తాద్రిజేరుట కింకెంతయో దవ్వులేదు. విహగసంచయంబు గూండ్లజేరుచు, బవలెల్ల నాహారార్థమెడబాసిన, తమ ప్రియురాండ్రకై నిరీక్షింపుచు, వానిఁజేరిబిల్చుచుండెనో యన దమసహజమధురకంఠంబుల బైకెత్తి పలువిధంబుల గూయుచు, జనులకాహ్లాదముంగూర్చుచుండెను. అచ్చటచ్చట నంబరమున నొకటిరెండుతారలు బొడమూఁపసాగెను. గోవత్సము లంబా యని యరచుచు, నెమరువేయుచు నింటికిజను దల్లుల ననుకరించుచున్నవి. సంతతోత్సాహులగు గోపకులు, జెమటనూడ్చి జీవనమునేయు గృషీవలులును, మిగబాడుకొనుచు, వెంటనరుదెంచు మందగమనలతో ముచ్చటలాడుకొనుచు నిండ్లదరిజేరుచుండిరి. ఆహా! దినమునందెల్లను బ్రొద్దు సాయంసమయములు బ్రతిజీవికినిసంతతానందదాయకములుగదా!

మనకథాకాలమున గలకత్తానగరంబునంగల "పీపిల్సుపార్కు" యిపుడున్నంత నయనానందదాయకముగ నపుడు లేకున్నను, మొత్తమునుపైని జూపరకది యనన్యసామాన్య సౌందర్యాలవాలమై యొప్పుచునే యుండెను. పరమేశ్వర సృష్టింగల వివిధ విచిత్ర జంతుసమూహంబులు, ననేక సుందరవస్తునిచయంబును, వింతవింత వృక్షజాతులును సందు సేకరింపబడియుండ నది యెవ్వని మనమురంజింప జేయనేరదు?

పలురకముల పూదోటలు, నడుమవిశాలమగు బాటలు, నందందు బ్రేక్షకులాసీనులగుటకు చిత్రశిలాసనములు, నచ్చనచ్చట నవవికసిత పద్మరాజంబులలో గనులపండువొనర్చు పద్మాకరంబులు గలిగి నంద నంబువలె నావనమెంతయు మనోహరమై యొప్పుటంజేసి కలకత్తా నగరంబునంగల ప్రజలాబాలగోపాలమును నిత్యమునునందు విహరింప గోరెదరు. సంతతపల్లవిత, కుసుమిత, ఫలభరిత వృక్షరాజములనుండి సుగంధబంధురంబగు మందమలయానిలంబుదెంచి, యచటి జనుల తాపముబాపుచు, మనోల్లాసంబుగలిగించుచుండును. దానంజేసి ప్రతి మానవుడును దీరికగలయట్టి సాయంసమయమున దప్పకనందు జేరుట వింతకాదు. పవలెల్లదమతమ వ్యాపారంబులంబడలి, చల్లగాలికైచను చెంతురు. కొందరచటి వింతలరయుటకైవత్తురు. స్త్రీలు జంకబిడ్డల నిడికొని మృగాలోకన కౌతూహలంబున జనుదెంతురు. కొందరట్లు నచ్చు బ్రేక్షకులజూడగోరి యరుదెంతురు. ప్రతిదినమును నన్యదేశ ములనుండి కలకత్తానగరపుసొంపు విలోకింపవచ్చిన జనులు వేనకు వేలటజేరి, యచటివింతలన్నిటిని నబ్బురంబుగ చూచుచు, మఱలి తమ యూరేగునపుడచట గలకత్తాయెన్న డొరుంగని తమసాటివారలకీ చిత్రములన్నియు జిత్రికధలగా నెరిగించుటకై ప్రతిచిన్నసంగతినిగూడ బరిశీలనదృష్టిని విలోకించి మననము జేయుచుందురు. ఇది మానవుని సహజగుణము.

ఒకవంక జీకట్లు గ్రమ్ముచున్నవి. బహుళనమి యగుటంజేసి యిఱులుదట్టముగ గ్రమ్ముకొనిపచ్చుచున్నవి. ఆవనమందందు దీపము లుంచబడియున్నను, మొత్తముపైని జీకటి గాఢముగనే యున్నది. విహారజనసంఘమంతయు బలుచబడిపోవుచున్నది. గృహమున నాజ్ఞ బెట్టువారు లేనివిద్యార్థులును. సంసారబంధంబుల నింకనుజిక్కువడసి బ్రహ్మచారులును, నాటికేయి దా మొనరింపవలసిన ఘనకార్యక్రమ మెన్నుకొననిలచిన దుర్జనసంఘంబునుదక్క నెల్లరు నావనమునువిడచి జనిరి. క్రమముగ రాత్రిపదిగంటలుకావచ్చుచున్నది. ఇంకనావనమున

నెవ్వరునుండగూడదు. అట్లున్నవారిని వనపాలకులుబట్టి దండింతురు. ఇయ్యది యచటి కఠినమగు నాజ్ఞ. దానంజేసి వనమంతయు గ్రీమ ముగ నిర్జనమయ్యెను.

మృగశాలకు బశ్చిమమున దట్టమగు రసాలవనమొకటిగలదు. అందలి వృక్షములెల్లను బెద్దమ్రాకులగుటచేతను, దగ్గరదగ్గరగ నాట బడి యుండుటచేతను, పేక్షకులకందు జూడదగిన వింతలేమియును లేకుండుటజేతను, యయ్యది సామాన్యముగ జనసంచారములేక, దట్టముగ నల్లికొని చిన్నయడవివలెనుండును. అచ్చటదీపములుంచుట కావశ్యకతగూడలేదు. నేడంతరాత్రికడ నావనమధ్యమున, గుబురుగ బెరిగిన యొకమావి మ్రోకకిందనెవ్వరో యిఱువురు సంచరించు బదములసవ్వడివినవచ్చుచున్నది. వారు స్త్రీలో, బురుషులో మనము జెప్పజాలముగాని, యాచీకటిలో నాతమోనిలయంబున, నాజన సంచారశూన్యంబగు వనమధ్యంబున వారికేమిపని? వారు వనపాల కులా? అట్లయిన వారిందేలనుందురు? వారు నివసించుటకు వనద్వార మునసే చక్కనియిండ్లు వారికింగలవే అయినచో వారు దొంగలో, లేక నరమాంసభక్షకులో— యెవ్వరైనను రహస్యాలోచనా పరులును, నిగూఢవర్తనులుగావలయు, గాక ఇంకెవ్వరికిందు బనియుండును? ఎట్లయినను వారిచర్యల మనముగనిపెట్టి, వారిసంభాషణమాలించిన గాని మనమెద్దియు నిర్ధారణజేయజాలము, కాన పాఠకా! శ్రమయనక నాతోడనేరమ్ము. మనకు జొరరాని చోట్లులేవు కదా.

ఇఱువురును నల్లని దుస్తులనే దాల్చియున్నారు. అందొకనికి దలపాగయుగూడ గలను వానియాకారమును, వానినిడుద గడ్డమును జూడ నాతడొక మహమ్మదీయ హంతకునివలె గానవచ్చుచున్నాడు. వారేమోబల్కుచున్నారు. వినుము.

ఒకడు:—భాయీ! ఇచ్చటమనము కూర్చునిమాట్లాడుకొన వచ్చును. ఏదీ? యీమూడుదినముల కథను జెప్పుము. వింతలేమైన నున్నవా? వారి ప్రయత్నములెట్లున్నవి?

రెండవ:—అబ్బో! పదికావొచ్చిందే. దర్వాజా బనాయించేస్తారు. కావలివాళ్లు చూస్తే మనప్రాణంమీదికి రాదుగదా?

మొదటి:—ఓహో! కూర్చోవోయ్. పదికాదు—పదిహేను కొడితే మనకేమిటి? - నేనంతా బందోబస్తుచేశాను. అంత తెలివి లేదనుకున్నావాయేమి? ఏదీ కథ మొదలుపెట్టు.

రెండవ:—సరే-కూర్చో—చెప్తాను.

అనివారిఱువురునాయంధకారమున నామాఁవిక్రిందనాసీనులై.

రెండవ:—స్వామీ! మీయాజ్ఞప్రకారమీమూడు దినములునూ రాత్రింబవళ్ళు విడువక వారినే యనుసరించుచుంటిని. పాపము శరశ్చంద్రిబాబుగారు యింతవఱకూ యేమీ కూపీదీయలేక, బోనులోని పులివలె కొట్టుకుపోతున్నాడు కాని వానికేమీ అంతుతెలియకున్నట్లున్నది. చూడగా వాడు మిక్కిలి అసాధ్యునివలె గనబడుచున్నాడు, రాత్రివేళల బిక్షకరూపమున నూరంతయు ద్రిమ్మరి,తిరిగి వానియింటి యరుగుపైననే పండుకొనుచు, నాయింటికి వచ్చుచుబోవువారినెల్లరను పరిశీలనా దృష్టితోడనే జూచుచుంటిని. మొన్నటి దినమున మదన్‌శింగుమాత్రమాతని యింటికరుదెంచి, లోనశరశ్చంద్రునితో నేమో కొంతవడి మాట్లాడినపిదప నిరువురును గలసి బజారున కొంతవడి దిరిగి, మఱల నెవరితెన్ననవారుపోయిరి. చూడగా వారియాలోచనలన్నియు నీకేసువిషయమైతప్ప నన్యములుగావు. మనము మాత్రము మిక్కిలి జాగరూకతో మెలంగవలయును, నాపని నేను యథావిధిగ నెరవేర్చుచు నెప్పటిసంగతినప్పుడే మీకు నివేదించు చుందును. అన్నట్లడుగ మరచినాను. అమ్మగారు వచ్చినారా?

మొదటి:—ఆ! మొన్నరాత్రికే యామె వచ్చినది. సంగతులన్నియు నామె కెరింగింప నత్యాశ్చర్యమున ననున్నుజూచినది. నీసంగతిని, నీసహాయమును పూర్తిగా నామెకు జెప్పియున్నాను. నిన్ను మఱల గలిసికొనుటచే నామె సంతోషమున కంతము లేకున్నది.

రెండవ:—స్వామీ! ఆమెకు నాపై చాలదయ. నీవింకను

యెరుంగవ్రుగాని మనయూరమే మిఱుప్రురమును గలసి చేసిన మహా
ద్భుతము లిప్పటికిని నాకెఱ్ఱో యాశ్చర్యకరములుగా గాన వచ్చు
చున్నవి. కారణాంతరములచే మేమెడబాసిపోతిమి. నాబుద్ధియే దానికి
గారణము. అదియొక దుఃఖగాథ. తలచిన నిపుడేమ్రున్నచ్చును. కాని,
అబ్బా! నాటిమొదలు నేటివరకును మాబుద్ధిని వినియోగింప నదనే
దొరకకపోయెను. ఇపుడు నీవ్రుగూడ మాకు దోడ్డై నీతలినిమరపింప
గల వాఁడవైతివి. ఇంకమననాటకము పూర్తిగారకిక్కట్టుటకేమభ్యంత
రమునులేదు. మీకావసరమెట్లున్నది? దాని నింద్రాదులైనను గను
గొనజాలరు. అట్టినిమాత్రమే మరియుండకుడు. మధూ యెట్లున్నాడు?
ఇంక మనకు దాసుడెగద? కాని వానిపొగరు కొంతయణగినిది.

మొదటి:—ఖాన్! కొంతయనలేల? వానికావరము పూర్తిగ
నడగిపోయినది. వాడిపుడు మనకు దాసానుదాసుడు. కాని మనబా
ధీని జూచుటకై వాడు మిక్కిలి తొందరపడుచున్నాడు. మాయమ్మ
మాత్రమందుల కియ్యకొనక, యిపుడామెను జూడవలనుగాదనియు,
జూచిన ముత్పు వాటిల్లుననియు, జెప్పుచు నాతని బెదరించుచుంటచే
వాడాగి పోవుచున్నాడు.

ఖాన్:—అదియును నిశ్చయమే. వాడామెనుజూచిన వారిఱు
వురును బూర్వస్నేహితులగుటంజేసి, యిపుడు గలసిన, వాని వల్లనే
తనకిట్టిదుస్థితి సంభవించినదని, యెట్లయినను వానిని లోబరచుకొని
మనకెంతో నష్టముగలిగింపకమానరు. కాన వారివిషయమైమాత్రము
మెలకువగా ప్రవర్తింపుము. అమ్మగారికి సర్వమును దెలియును. మన
మేమియు జెప్పనక్కరలేదు.

మొదటి:—అది నిశ్చయమే. ఆమె యీవిషయమున జాల
తెలివిగనే ప్రవర్తించుచున్నది.

ఇంతలో చేయవసేయున్న దత్తుగారిమేడలో పదునొకండు గం
టలు కొట్టినధ్వని వినవచ్చినది. తోడనే యొకవ్యక్తి నల్లనియంగీనొక
దానిని దొడిగికొని, చేతనొక పెద్దకర్రబూని, యీయిద్దఱును నిలచి

యున్న రంగమున కరుదెంచుచు, మాటిమాటికి దన చేతికర్రి క్రింద గొట్టుచు, రానిదగ్గు నభినయించుచుండెను. వీరిఱువురును వానింగాంచి రో లేదోగాని, చలింపక నిశ్చలులైయుండిరి. ధ్వనియెనర్చుచు వచ్చు వానింజూడకుండుటయు నసంభవము, గాని వారి ధైర్యమేమో? ఈతడుగూడ వారిలో జేరినవాడా? లేక వనపాలకుడా? వాడింతలో వారిఱువురను సమీపించెను. కాని వారు చలింపక స్థిరనిలచియుండిరి. అంత నాగంతకుడు "స్వామీ! పదకొండయి పోయినది. నేను దోట విడచి యింటికేగుచున్నాను. రెండవవంతుదారు డదుదెంచును. ఇంక మీరు బోయెదరా?"యని సవినయముగ బల్కెను. మొదటివాడు "సరియే"యని వానిచేత నెమోయిడి, చెవిలో నేమో జెప్పి, నెమ్మదిగ దనహితునిగలసి, యాగాఢాంధకారమున దృష్టిపథమును దాటి పోయెను.

వీరెవ్వరైయుందురు? ఆమూనడవ్యక్తి ఫలుకులంజూడ నాతడు వనపాలకుడని దోచుచున్నది. ఆయిద్దరిలో నొకని"ఖాను"యనియును రెండవ వానిని "స్వామీ"యనియును సంబోధించుకొనుచున్నారు. ఈఖానెవ్వడీస్వామి యెవ్వడు? వీరిరహస్యాలోచనము లేమిటి? ఏమియును బోధపడకున్నవి.

౨

నారాయణచందున కింకను వ్యాధికుదుర లేదు. సుప్రసిద్ధవైద్యశిఖామణులనెల్లను గోపాల్‌చందురావించి, తనయుని వ్యాధిమాన్పు బ్రయత్నించుచునేయుండెను. కాని ఫలితము మాత్రము సున్నయగుచుండెను. పాపము! అబలయగు దుర్గాభాయి నిరంతరమును కంటికి మంటికి నేకధారగా నేడ్చుచు, బ్రాణేశ్వరునకట్టిలోపమును రానీక సంరక్షణజేయుచునే యుండెను. దినదినమును నమృతతుల్యములగు

నౌషధములాతని యుదరమున జీర్ణించిపోవుచునేయుండెను. ఇప్పటి కయ్యౌషధరాజములనన్నిటినొకతాతిగంబమునకు బోసిననుగయ్యది చిగురించియే యుండెడిదిగాని నిర్భాగ్యుడగుచందునకవి యణుమాత్ర మైనను గుణమొసంగజాలకుండెను. దైవవిధి తప్పింపనెవ్వరి తరము? లోకమున రాజాధిరాజులు సైతము మందులులేకనే మృతినొందుచున్నారా?

ఇంతవఱకును నారాయణచంద్రుట్టి వ్యాధిచేబీడితుడగుచున్నాడో నేవైద్యుడును నిరూపింపజాలకుండెను. అతనికి యాహారమిసుమంతయును దగ్గుటలేదు. వైద్యుడుజెప్పు పథ్యపానములనైన నాతడు లెక్కింపక సర్వవస్తువులను దినుచునేయుండెను. అపుడపుడు తండ్రితోను, భార్యతోను, మనసారమాటలాడుచు, గష్టసుఖములు లెరిగించుచునే యుండెను. కాని యొక్కొకవేళ మాత్ర మాతడొంటరిగ శయ్యపైగూర్చుని, యర్థరాహిత్యములును, సంబంధములేనివియునగు వృథాలాపములాడుచుండును. శరీరము రక్తవిహీనమై, కాంతి విరహితమై, శుష్కించి పాలలోని బల్లివలెనే దెల్లవడిపోయెను. ఇదియే యాతని రోగము. ఇది యెట్లంకురించినదో, దీనికి బ్రతిక్రియయేమో మాత్ర మెవ్వరెరింగింపకుండిరి. ఇదియే యాతని దౌర్భాగ్యము.

నేడుదయముననే నారాయణచంద్ర యథావిధిగ, మేడపైవీధి కెదురుగనున్న గవాక్షముజెంత బడక కుర్చీలో జేరబడియుండెను. సుగంధబంధురంబులగు ప్రాతఃకాలపవనాంకురము లల్లనల్లన జనుదెంచుచు, నాతనికి మనోల్లాసము గలిగించుచుండెను. దుర్భాయి పక్కనున్న బల్లపై నాసీనయయి, గూటియందలిమందు సీసాలోని మందు నొకకాచపాత్రలోబోసి, ముఖమున జిరునవ్వొలయ ప్రేగంటి ప్రసారముల నాధునవలోకింపుచు, నొక చేత నౌషధపాత్రబూని, రెండవహస్తముల నాతని చుబుకము బుజుకుచు, జంటిబిడ్డనుబుజ్జగించు విధాన నాతనిమందు బుచ్చుకొనుడనుచు దీనముగ ప్రార్థింపుచుండెను.

"అయ్యో! వెళ్ళిపోనా! నాకేమిభోగమున్నదని నిత్యము నన్నే దిక్కు మాలిన మందుల ప్రాపుమని నిర్బంధించుచున్నావు? అబ్బా! యెన్నిదినాలని యీయాసంకటమనుభవింతును? నాకేభోగములేకున్నను నీగుణాధములజూచుసరి కెక్కడలేనిభోగము లొక్కమ్మడి నన్ను బట్టుకొన్నవి. నాసౌఖ్యకరముగానున్నది, నేటినుండియు నీపాపినీళ్ళుమాత్రము నానోటబోయకుము. నిన్ను బ్రతిమాలుచున్నాను" ననుచు నారాయణచంద్ ముఖము జిన్నించుకొనుచు వ్యగ్రభావమున నుండెను.

దుర్గ:—అయ్యో! మీరేయీరీతి నిరాకరిస్తే నేనేమి చేయుదును? ఎట్లో కన్నులు మూసికొని మందు నోటబోసికొనవలెగాని లేకున్న నాకోగ్యమెట్లుగలుగును చెప్పుడీ? ఏరోగము లేదంటారు. పడలేకపోతే చూడండి మీశరీర మేరీతిగ పాలిపోయిందో. మీరెం తనిపించుచిపోయేరో నేచెప్పడమెందుకు కాయదముతో మీ రవ్వలోకినారి చూచుకొండి. ఎంతభయంకారంకొడుతూయున్నారో?

నారా:—ఛీ! ఛీ! ఛీ! దేవుడా! మందూవలదు మాకూనల దనకే నన్నెందుకిలాచంపుతావు. ఈమందుమానెస్తేనే నేను బాగు పడతాను ముమ్మాటికీ బాగుపడతాను. నామాటవిను. ఈరోజునుం డీయంపాపునీళ్ళునేనుతాగను. ఈవైద్యులకేమి పోయింది? వాళ్లకు డబ్బు వస్తూంటేయేంతెప్పా? మనం డబ్బు సారేస్తూన్నాళ్ళు మనకే రోగాలు నదలనే నదలవు. ఈవైద్యులంతకన్నా మనకొంప విడువరు కాబట్టి నేను తాగను. త్రాగను.

అనుచు భాస్యచేతనున్న మందుగ్లాసు నొక్కవిసురున నూప బోగా చూవల బారవైచెను. గ్లాసు ముక్కముక్కలై యందలిమందు నిలువలేకపోయినదని వేఱుగ చెప్పవలెక్కరలేదు. దుర్గ నిర్విణ్ణయై యున్నది.

ఇంతలో "ఏమాధ్వని?" యనుచు పలుచని యాకుచెప్పులు టక్కుమని చిన్న ధ్వని చేయు మేడమెట్లుచెక్క గోపాలచందు

వచ్చుచుండెను. ఆతనివెంట దెల్లనిమస్తులదాల్చి, చేత దంతపుబిడిగల కట్టుబూని యింకొక పెద్దమనుష్యుడుగూడ వచ్చుచుండెను. వారెవరో గొప్పవైద్యశిఖామణులని దుర్గాభాయి పక్కగదిలోనికిబోయి, తన భర్తగూర్చి యేమి చెప్పునోయని యాతురతో దలుపుచాటున నుండి చూచు చుండెను,

"అబ్బాయీ! నీశరీరంలో యీరోజున నేలాగునన్నది? మందు పుచ్చుకొన్నావా?"యని గోపాల్‌చంద్ తనయుని బ్రశ్నించి, తానొక కుర్చీలో జేరబడి, పక్కనున్న నింకొకకుర్చీసన మతిథికిజూప నాతడందుపవసించెను. "అబ్బాయీ! యేలాగున్నదన మాట్లాడ వురా?" యని గోపాలచంద్ తనయునింకొకసారి హెచ్చరించెను.

నారా:—ఏలాగున నున్నదని చెప్పను? నాకేరోగమును లేదని యీవరకే జెప్పియుంటిని. అట్టియెడ నిష్కారణముగా నీపాడు మందు లన్నియుదెచ్చినానీటబోయుచు వైద్యుండనని పేరుబెట్టుకొనిన ప్రతివానికిని సొమ్ము దిమ్మరించుచున్నారు. ఎందులకీ యనవసర వ్యయము? నాకిపుడే రోగమునులేదు. నాశరీరము చాల తేలికగా నున్నది.....బాబా! ఈమహానుభావులెవరు? అడుగమరచినాను.

గోపాల్:—అబ్బాయీ! వీరీయూరనొక ధనికులట, ఏమో నీతో కొంత మాట్లాడనలసిన పనియుండుటచే వచ్చియున్నారట. కొంతవడి వారితో మాట్లాడగలవా? నీకునూడా కొంతయుబుసు పోగలదు.....అని యాగంతకుని దెస దిరిగి "బాబూ! వీడే నా యేకపుత్రుడు నారాయణచంద్. వీనికి రమారమీ గత నెలదినముల నుండియు శరీరమస్వస్థతగానున్నది. ఈయూరగల వైద్యశేఖరులెంద రెందరో పరీక్షించి మందుల నిచ్చుచున్నారుగాని యింత వఱకును వాని వ్యాధియేమో కనిపెట్టి చెప్పగలవారొక్కరునులేరు. ధనవిషయమున లోపమేమియును జేయక వ్యయమొనర్చుచునేయున్నాను. ఇంతకును మాయదృష్టదినములు గలసిరాకున్నవి. ఇంక నీతని భార్య శ్రీమతిదుర్గాంబ నిరంతరరోగపీడిత. ఆమెకు బుట్టినవాటనుండియ

నేటివరకును కూడ నేదోయొక రోగమంకురింపుచునే యుండెను. ఎల్లపుడు నామె యేదోనొక మందు దినుచునే యుండును. పత్యపాన మొలలోనే యామె యాయువు వ్యయమై పోవుచున్నది, బాబూ! మాగృహపరిస్థితులీరీతినియున్నవి హరవేగ్వరునికృప మాపై నెపుడు వచ్చునో దెలియదు."అనుచు నాముసలి తన గృహవిషయములో జీవనల బలవలను బెట్టుచు, నేమో వర్ణించుచునే యుండెను. గాని, యాగంతకునకీకథలసంగమెంతమాత్రము సిష్టములేకున్నట్లాతని ముఖమున ముడుతలే సూచించుచున్నవి. అట్టని యాతడు విసుగుజెందక తలనాడించుచునే యుండెను. అంత గోపాల్ చంద్ "బాబూ! నేనింక నంగడికి బోవలయును. ఇప్పటికే చాలాపొద్దెక్కినది. నాకొక యనేకులు వేచియుందురు. మీకు గావలసిన యంశములు స్వేచ్ఛ మీరీతనితో మాట్లాడవచ్చును. అబ్బాయీ! నీపుమాత్రము మందిం తతో విడచిపెట్టకు. నేడే వైద్యునడగి నీశరీరస్థితి బాగుగ పరీక్షించి యాతడెట్లు చెప్పిన వట్లే చేయవచ్చును. తొందరేమియును లేదు. బాబూ! ఇంక నాకు శలవు దయచేతురా?" యని యాతడు మేడ దిగిక్రిందికింబోయెను. ఆగంతకుడుమిక్కిలిసంతసించినవానివలె నొక్క వేడినిట్టూర్పువిడచి, కొంచెముసర్దుకొని కూర్చొండెను.

3

ఆగంతకుడు:—అయ్యా! తమపేరేనా నారాయణచంద్ గారు? తమకుగలవ్యాధి యేమి? ఇపుడు తమ శరీరములో నెట్లున్నది?

నారా:—చిత్తము. అయ్యా! నేనే నారాయణచందును" ఈవృద్ధుడే నాజనకుడు. ఈమధ్యను నాశరీరము కొంచెము దుర్బలమైపోయినది. ఎందుచేతనోచెప్పజాలను. కాని యిపుడించుక స్వస్థతగనే యున్నది. బాబూ! తమపేరేమి? ఏపనిమీద తమరిందు దయ

చేసి యున్నాను. అటుగ వచ్చునా?

ఆగ్ర:— చిత్తము. అంతియు జెప్పుటకే వచ్చియున్నాను. మిమ్మిపుడొక నిగూఢతరమగుమాత్యవిషయమున కొన్నిప్రశ్నలడుగ వచ్చినాను. దయచేసి నాప్రశ్నలకెల్లను సమాధానము లీయగలరా?

నారాయణచంద్ నిర్విణ్ణుడైపోయెను. ఆతనికీప్రపంచమంతయు దిరిగిపోవుచున్నట్లుండెను. వెఱ్ఱివానివలె నాతడు రెండుచేతులను బైకెత్తి నిమ్మళముగా దలపైనిడికొనియెను. అతని తల గిరగిర దిరిగి పోవుచుండెను. ఒక్కసారి చేయి చూపిది యంత్రమువిధమున నాతని చెవులలో ధ్వని యొసగుచున్నట్లుండెను ముఖమొక్కసారముగా గాఢ విషాదమైపోయెను. చూచుచుండగనే గ్రుంతని నేత్రములశ్రుజలపూరితములైదృష్టికవరోధముగలిగించెను. "అయ్యో! మీరు పోలీసువారా" యని మాత్రమాతడిరచి కుర్చీవెనుకకు జేర గిల పడిపోయెను.

ఆగంతకుడినిచిత్ర హృదర్శనముగాంచుచునే యుండెను. ఆలో చింపగ నీపరివర్గనమున కంతయుకారణమాతడెరింగినవానిగతి గిస్సబ్బుచుండెను. "అయ్యా! చందుగారూ! మీరింతగా భీతిల్లినవసరమిసు మంతయును లేదు. ఏవిధమునన్నైనను మీకు హానిజేయుతలంపున నేనిందు రా లేదు. మీరు నిర్భీతిగ మెలంగవచ్చును. విధిలేక యొకానొక కారణంబున మిమ్ము గొన్నిప్రశ్నలడిగి నాసందేహ నివృత్తిజేసికొన దలచి వచ్చినాడను. అంతమాత్రమున మీరునన్ను సందేహింప నవసరము లేదు. ఈహత్యకాండ మీకు సంబంధించి యుండదని నేనే సంపూర్ణముగ నెరుంగుదును. కాని యందు మీరు కొంతవిషయము నెరింగిన వారలగుట మీనమ్మకు రావలసివచ్చినది గాని వేఱొకటి కాదు. అందుదయచేసి మీరు నాప్రశ్నలకు నిర్భీతిగ నుత్తరము లొసంగ వచ్చును."యనుచు నాతడు చం[illegible]తోష్టుల గరచసాగెను.

నారాయణచందు ఆపరితిభుష్టినను కొంతవడికి ధైర్యముగొని, యాగంతకుని ముఖమున దృష్టిసారించి తదేకధ్యానమున జూడ

సాగెను. ఇంకను నాతడు దన్నను మానించుచున్నాడని యూనూతనను గ్రహించి "అయ్యా! మీరు భయమువలదని తొలుదొల్తనే జెప్పి యుంటిని. మీరింకను నట్లుల సందేహించెద?"రని యాతని బుజ్జగించెను.

నారాయణచందించుక మేల్కని, కన్నులగారు నీటిబిందువుల జేలాంచలమున దుడిచికొని తనస్థితికొంతయుదానే లజ్జించెను. ఆతని కెద్దియో పూర్వచరిత్రస్మృతి పథమున బడియుండబోలు. ఏదియో యనసేల? ఆగంతకుడు తాను హత్యావిషయమున బ్రళ్ళింతుననగనే దనకు బరిచితయగు మాలతి హత్యయని యాతడప్పుడే దెలసి కొనియెను. తోడనే యాతని హృదయాంతరాళమున మెరపు మెరసినట్లయ్యెను. దాననాతడు సంపూర్ణముగ జలించిపోయెను. వచ్చిన యాతడే యభియోగమున దన్ను బరీక్షింపనేతెంచిన రక్షకోద్యోగియని యూతడు గ్రహించుకొనియెను. ఆతనికి దనచరిత్రయంతయు దెలిసియుండుననియు, నింక నాతడెట్లయినను దన్ను విడువడనియు, తలయు నెడనాతడు దన్ను [illegible]నిగ బరిగణించుననియు మున్నగు నాలోచనలతో నాతని మనము దృటిలోనిండిపోయెను. సత్యాసత్యములు గ్రహించుటకు బోలీసువారు మాత్రము దేవతలా? అభియోగము సంపూర్తిగావించుటకై నొకవేళ దన్నెహంతకునిగ నిరూపింపజూచిన నట్లేజేయగలశక్తి వారికడగలదు. ఈకడపటి యాలోచన మాతనికిందోచినతోడనే యాతనిదలపై బిడుగుబడినట్లయ్యెను. "హా! పరమేశ్వరా!"యనుచును నాతడుసుఖుల వెనుకకు జేరగిలబడిపోయెను.

ఆగ:—చంద్రగారూ! ధైర్యమవలంబింపుడు. ఇంతదూరు నేజూడ వలసినపనులనేకములుగలవు. ఇట్లు తమరాలసించిన లాభమేమి? ముఖ్యములనిదోచిన విషయములొకటిరెండుమాత్రమే బ్రళ్ళింతును. దయయుంచి తమరెరింగినదే జెప్పవలయును.

నారాయణచంద్ తుట్టతుదకెట్లయినను నింకజెప్పక దప్పదని యెంచి"అయ్యా శలవీయుడు. నేడునాశరీరస్థితియంతగా బాగులేదు"

యనియెను.

ఆగ:—సరే—వినుడు—కొన్నిదినములకుబూర్వము కాశీఘాట్ లోని జీవనాధుడను భోగమువాని తనయ మాలతీయను నామె వధింప బడెను. ఆసంగతి తమరేమైనను వినియుంటిరా?

నారాయణచంద్ వెళ్లిపోవానివలెనే కుర్చీనుండి లేచి నిలచి, కరయుగమున దల దడవికొనుచు, మఱలనాసీనుడై "ఆ! మాలతీయా హత్యయా—లేమ లేదు, నేనెరుంగను" యనియెను.

ఆగ:—అయ్యా! మీరు హత్యజేయుట నెరుగరా లేదా యని కాదు. నాప్రశ్న-హత్య జరిగినదని వినియుంటిరా?

నారా:—ఆ—ఆ—విన్నట్లేజ్ఞాపకము. నాకీరోగ మంకురింపక పూర్వమొకనాడీవార్త కర్ణాకర్ణిగా వినియుంటిని. అవును. ఇప్పుడంత మాత్రమున నాపలన మీకేమి కావలయును.

ఆగ:—చందుగూరూ! మీరుగూడ నావార్త నలువురివలెనే కర్ణాకర్ణిగ వినియున్నవారే యైనచో తమరడుగు నేరావలసిన యగత్యమే యుండకపోవును. మిమ్ముగూడ నలువురివలెనేజూచియుందును అపుడు మీనామమైనను దెలిసికొన నాకవశ్యమే లేకుండెడిది. అట్లుగాక తమకీవిషయము నలువురికన్న నించుక దెలియునను నమ్మికతో నీగతి మీవద్దకు రావలసి వచ్చిపడి.

నారా:—అయ్యా! నాకెక్కువ యేమి దెలియును? మాలతి వధింపబడినదను వార్తదక్క యితరమేమియు నెరుంగనే.

ఆగ:—అయ్యా! మీరు వృథాకాలయాపన మొనరించుచున్నారు. మీరెరింగినదేమో నాకీవరకేదెలుయునుగాని యందలి సత్యాసత్యములు గ్రహించుటకై మీనోటసరాసరినువినదలచి వచ్చియున్నాను. దయయుంచి నావార్గము సుగమము గావింపుడు.

నారా:—అట్లయిన మీరెరింగిన యీనావిషయమసత్యమని దెలిపిన నన్ను విశ్వసింతురా? ఏల నన్ను జిక్కులద్రోయజూచెదరు బాబూ! మీసంగతిజూడగ మీరారితేరినపత్తేదారులన్న నాయూహా

నిశ్చయమైనట్లు చోచుచున్నది.

ఆన:—ఏల గాగూడదు? విధిలేకమీ రాజనకునికడ నేనీయూర నొకధనికుడనని మాత్రమే జెప్పియుంటినిగాని పోలీసుకర్మచారియగు రామాలాల్ శర్చందుర్గిడను నేనేయనిన మీరువిశ్వసింతురా?

నారాయణచందు మేనొక్క- నిమేషమీ పలుకాలించిన తోడనే మహా వాయుసంచారనంబునందూగు కుసుమలతికవలెనే యల్లల నాడిపోయెను. ఆతని మేనెల్లను జిఱుచెమ్మటలగ్రమ్మెను. ఉష్ణతరంబగు నొక్క- నిట్టూర్పు నాతడు విడచి "అయ్యా! క్షమింపుడు. తమ దర్శనభాగ్యమెన్నడును నాకు లభించియుండలేదు. గాన బుమ్మునేనెన్న డెరుంగను. కాని యీహత్యావిషయమున మాత్రము నేనేమియు నెరుంగననుటకెంతయు జింతిల్లుచున్నాను."యని బ్రత్యుత్తర మొసంగెను.

శర:—మీరేమియు జెప్పదలచుకొనలేదా? అట్లయిన చాలుగారూ! మీరెరింగినదేమో నేనే జెప్పెద వినుడు. ఈ చనిపోయిన మాలతి భోగముకాంత యగుట దానిని తమరు గొన్నిదినములనుండియు మీరుపపత్నిగా నుంచుకొనియున్నారు. నిశ్చయమేనా?

నారాయణచందీ పల్కులాలించి నిశ్చేష్టుడై మాన్పడియుండెను. ఆతనిముఖము గళాహీనమై నల్లవారిపోయెను. ఆతడేమియు బలుకలేదు.

శర:—ఏమీ? మీరేమియు జెప్పదలచుకొనలేదా? నేను మీయెడమిత్రభావమున బ్రవర్తించుచుండ, మీరు వృథాగానన్ను మానించి, గూఢముగా బ్రవర్తింపజూచుచున్నారు, గాని లాభమేమియును లేదు. అదిగాక నావద్దనిపుడు సత్యముబల్క- నిరాకరించినచో, రేపు మీరే స్వయముగా న్యాయసభను సర్వమును వెలిబుచ్చకమానరు, ఈయభియోగమునకు మీరుదక్క- నితరాధార మేమియులేదు గాన సర్వమును మీవలనేవిని హంతకుల జాడలనరయుమార్గమన్వేషింప వలసియున్నది. కాన గరుణించి మీరెరింగినది

పూర్తిగనాకు దెలిసిన నెంతోయుపకార మొనర్చినవారలగుకుండు. మీమేలు మఱువక, మీకెవ్విధమైన యపాయమును వాటిల్లకుండు నట్లు జూచుభారము నాయది. ఇందుమీరు నిర్దోషులని నేను బూర్తిగ నెరుంగుదును, గాని హత్యయేరీతిగ, నెప్పుడుజరిగినదోమాత్రము మీరెరుంగుట వాస్తవము; అపుడు మీరచటనే యున్నారనికూడ నేను నిర్ధారణగ జెప్పగలను. దయయుంచి సర్వము నెరిగింపుడు.

శరశ్చంద్రుడు జెప్పపల్కులన్నిటిని చంచుజీనరహితమగు ప్రతిమ వలెనే వినుచుండెను! మహాదార్ఢ్యాబ్ధిలో మునింగినవానివలె నాతనిముఖముజూపట్టుచుండెను. "అబ్బా! ఈవరకీతనిఘనతవినియుంట కేగాని. స్వయముగ నీతని సమర్థతనెన్నడును జవిజూచియెరుంగను. నేజెప్పటకు బూర్వమే యీతడు నాచరిత్రవంతను గ్రహించియే నన్ను బరీక్షించుటకై వచ్చియున్నవాడు. ఇంకదాచిన లాభమేమి యును లేదు. ఇంతకును నేను నిర్దోషినిగదా? నారహస్యవర్తన మంతయు బయలుపడునను భీతిచే నేమియు బలుకజాలకున్నాడ గాని వేరుగాదు. కానిమ్మింకగత్యంతరము లేదు." అనితనమది నాలోచించి "అయ్యా! క్షమింపుడు. మీరు స్వయముగ నీవఅకే సర్వమెరింగియు నానోట వినదలచియున్నారు—అయిన, నేనెరింగినదిసర్వముబరమేశ్వరుని మ్రోల నివేదించుచున్నాను. అనుగ్రహింపుడు.

శర:—సంతోషము. చంచుగారూ! నేనుమాత్రముగృతఘ్నుడ గానని యెరుంగుదు. ఇంక మీరెరింగినది చెప్పవచ్చును.

నారా:—అయ్యా! క్షమింపుడు. ఇపుడే మ్రొదునిముసములలో వచ్చుచున్నాను. ఇక్కడనే కూర్చునియుండుడు. ఇప్పుడే వచ్చెద" ననుచు యాతని ప్రత్యుత్తర మపేక్షింపకయే యాసనము విడచి యెదుటి గదిలోనికింబోయెను.

౪

"ఏమీ? ఈతడు సత్యము సర్వము నెరిగించెదననిజెప్పి లోనికేగి

మాయమయిగా నున్నాడా? కాదు-కాదు-చూడగ నీతడతిభీకరవ్రతనిరతుడుచున్నాడే. ఏమో? లోకమున మేకవన్నె మృగములెన్ని లేవు. మేక క్రొంది కేగు నోపానములిదేయున్నవే. ఈతడెట్లుబోగలడు? ఈసాధనమున కొకను వేసుమార్గములున్నవేమో? ఏమ్వరెరుంగుదురు. అయిన నీతని జాడలును, నీతనిపలుకులును జూడ నవమాయకునివలెనే యున్నాడు. అట్లయినాతడు నావంటిపతిద్రోహిదారుని గన్నులకుమ్ముగొట్టి పోజూచునా? పోయి యేమంత్రోకమునడ్డగింపగలడు? అయిన నట్టిమాయోపాయము లల్లుటకేనిసికేమిపని? ఎంతగ సాహసించినను నీతడే హంతకుడని మాత్రము జెప్పగలనెనను నాకు సాహసమొదవకున్నది. ఒక వేళ నీతడు హంతకుడు గాకున్నను, హంతకులకు సహాయకారి గా నవచ్చునా? ఎట్లయినమ్ము నీతని బాగుగ బరీక్షింపవలసియున్నది." అని యాలోచి బాపరిపిథకుల నాలోచింపుచు, నవనేంద్రుడు గుర్రపు నుండి దిగి నిస్సంశయముగ బచారు సేయుచు నాసాధమునంతను బరీక్షింపుచుండెను—

నారాయణచంద్రులాయెకుటి గదిలోనికి ద్వారితగమనుడై యేగ గారణము లేకపోలేదు. ఆతనిదండ్రియును, నరనేంద్రుడును మేడపైకరుదెంచునపుడా నూతనపురుషుని వైద్యునిగాభావించి, తన భర్తగూర్చి యాతడేమిచెప్పనోయని వినయుతూహలయై, నారాయణచంద్రు భార్య యాగదికేగి ద్వారముజెంతనే నిలచి యుండుట పాఠకులు మరచియుండరు. కాని పరిస్థితులు తలక్రిందైనవి. వైద్యశిఖామణి పద్మేదానుడై, హత్యాపరాధమున దన నాథుని విచారింపవచ్చి యున్నాడు. పాపమాసాధ్వి నీరవ్రసంగమంతయు నాలింపుచు, గనుల నీరుగార్చుచు, నిశ్చేష్టయై, కరగిపోసినబంగరుబొమ్మచందాన ద్వారము చెంత నిలచియుండెను.

ఇంతలో నారాయణచందు లోనబ్రవేసించెను. ఆతనిజూచుట తోడనే యామెకు దుఃఖము మితిమీరిపోయెను. ఆమె యాతని పాదములపైబడి, కన్నీళ్ళనాతని పదపద్మాళన మొనర్చుచుండెను.

ఆసితినిగాంచిన చంద్రునకుగూడ దుఃఖమాగకుండెను. ఎట్లో ధైర్య చిత్తుడై యాతడామెను లేవనెత్తి "చూడు,దుర్గా! నీవిట్లు దుఃఖించిన ప్రయోజనమేమియును లేదు. అయినదేమో గ్రహపోయినది. నీవు నామాటవిని, యీమాహాసంగమేకిని దెలియనీయనసినమ్మచున్నాను. తరువాత దీనికితో మనమన్ని సంగతులను మాట్లాడవచ్చును. ఇపుడాతడు నాకై వేచియున్నాడు. నీవు పాధ్యమగున నెవరికిను మాపలుకులాలింపక గిర్రిదికిబొమ్మ్మా. బకవేళ నట్లగాదేమో, యీ మాటల మాత్రమింక రెండవ కంటివానికిందెలియ నీయగూడదు సుమా. జాగ్రత్త. ఇంకిదడయుటకువేళ లేదు."అనుచునాతడు బిరబిర శర్చంద్రుని కడకేగెను. పాపమామె కన్నీళ్ళతో మాంరాడుటకు, జేష్టలుటక్కు యత్నించి, యికమిందను తననాథుడేమి చెప్పగోయని యత్యాతురమెయి ద్వారముకడనే వేచియుండెను.

శరశ్చంద్రుడడుగుల సవ్వడి వినవచ్చినంతనే చంద్రు వచ్చు చున్నాడు గదాయని సంతసించి, తన యధాస్థానమునసరపవసించెను. ఇంతలో నాతడువచ్చి "అయ్యా! మన్నింపుడు. నన్నుగూర్చి తెమ కెంతయు జాగయ్యెనని విచారించు చున్నాను. ఇంక నేనెరింగిన యావద్వృత్తాంతమును జెప్పుకొనుచున్నాడను. నన్ను గరుణింతు రనియే నమ్ముచున్నాను.

శర:—అభ్యంతరమేమి? నిన్ను హింసించునంతటి కృతఘ్నుడ గానని యీవఱకే జెప్పియున్నాను. ఇంకనీవెరింగినదంతయును జెప్ప వచ్చును—

నారా:— అయ్యా! ఈజీవనాథుడను వాడు నేటికి గొన్ని మాసములకు బూర్వమే తనకుమార్తెయగు మాలతినివెంటనిడికొని, రంగమునుండి యీపురముజేరియున్నాడట. నేను వారిని గత నాలు మాసములనుండిమాత్ర మెరుంగుదును. నాపూర్వజన్మకృతపుణ్య మున వేశ్యాలోలుడనైయందందీవఱకే సంచరింపుచుంటిని. తుదకొక నాడు నాహితులలో నొకడగు రామశింగను నాతను, యీయగ్రహార

యుత్తమవారకాంతని యున్నదనియు, యీమె నూతనముగ నింకను నచ్చినదనియు, తానొకప్పుడామెను రంగమున నెరింగియుండెననియు, జెప్పి నన్నీమాలతి గృహమునకుందీసికొనియేగెను. నాటినుండి నేనును యీమె మాటమాటాడులకు జిక్కువడి, మంత్రముగ్ధయగు భుజంగంబు జూచిన, యీమెను విడువజాలక, సాధారణముగ సర్వకాలనర్వాపస్థలయందును యీమెకడనే నాకాలము వెళ్ళబుచ్చుచుంటిని. పిత్రార్జితము నింటికి భోజనమున కిరుదెంచుటయే గష్టముగానుండెడిది. బ్రహ్మకు వేళ మోహమ్మల్లతెనయొడ నొకటిరెండు దినములింటికి వచ్చుటయే కరవుగానుండెడిది. ఇటులమాయింట, మాగృహ యుజమాన్యమును, యుగిడివ్యాపారమును స్వీకరింపగు మాజనకు జేజూచుకొనుచుండుటచే నాకే యితర చింతలును లేక ప్రవర్తింపుచుండెడినాడను. మాతృ పితృనమస్కరింపుటచేను, నేనే యేకపుత్రుడనగుటచేతను నాజనకుడు నాకు నలయు ధనసంబొసంగుచుండెడివాడు.

కవి:—అయ్యా! మీరు రెండు మూడు దినములు నడుపగా నింటికివచ్చిన మీతండ్రి మిమ్ము బహ్మించువారుగారా?

నారా:—పహ్మించకేమి? గాని, అతిడడిగినపుడెల్లను యీస్నేహితుని యింటనో నుంటినని వారికి పాకుబెప్పుచుండెడివాడను. అయిన నాతడు నమ్మక, నేబెమచుంటినేమోయని నన్ను మందలింపుచు, యుగిడి వ్యాపారము నేర్చుకొనుమనెడివారు. కాని నేనువారిపల్కులంతగా లక్ష్యింపక యిచ్చానుసారంబుగ మెలంగుచుండెడివాడను. ఇట్లుండనూలతికిని నాకును స్నేహమ్మలముగాజొచ్చెను. మాయిరువురకును సంధాకర్తయగు రామశిరోమణిపుడపుడు నన్నుజూచి యీసందించువానివలెనే నటింపుచు, వలయుకొక్కమునునకటగొని కొన్ని దినముల వరకును మాయిల్లు గాననచ్చెడినాముగాడు.

ప్రాలిదినమును నేనును, మూలతియు మేడపై నొకగ్రంథారమగు గదిలోవిశ్రమించుచుండెడివారము. మాగదికిముందుభాగమునసే నరుగుజాలలో మూలతిపరిచారికయగు స్యాసులనూడనిమరించుచుండెడిది.

మేడక్రింద నొకహాలును, దాని కిరుప్రక్కల రెండు పడకగదులును, యుండుట తమరు జూచియేయుందురు. అందొకగదిలో జీవనాథుడు శయనించుచుండెడివాడు. రెండవగదిలో సామానులుదక్క నెవ్వరును నిదురించుటలేదు. హాలులో మాత్రమాతని సేవకుడగు రామోజీ పండుకొనిడివాడు. ఇంట్లు మాకు దినమొక లిప్తగా గాలముగడచి పోవుచుండెడిది. ఇట్లుండగా నొకినాడు, అనగా నేదినమున మాలతి వధింపబడెనో యానాడు నేను మామూలుగ భుజించి, మాలతి గృహమున కేగుచుంటిని.

శేర:—ఆనాడెక్కడ భుజించితిరి?

నారా:—మాయింటనే. నాడు మాయింటికివచ్చి, తిరుగ మాలతి గృహమునకేగుచుండ ద్రోవలో రామశింగు గానవచ్చి, తానాదినమంతయును భుజింపలేదనియు, నేమైనధనముగావలెననియు గోర నాతనితో మాట్లాడకయే, జేత నొకకూకనిడినాదారిని నేబోన్సు చుంటిని. కాని యింతలో నాతడు మఱల నన్ను వెనుకకు బిలచి "బాబూ! యీరాత్రి చందననగరమున మంచినాటకమున్నదట. నేడు మీరీ మాలతి యింటికేగుటమాని, నాటకసందర్శనమునకుబోదము వత్తురా?"యని బ్రశ్నించెను. కాని నాకు నాటకముల యందంత యభిరుచిలేక పోవుటచే"నా కేమొకపరియాచటకుబోయి, వీలగుచో మేమిఱువురమును గలసియే వచ్చెదము. నీవు, గావలసిన యుండేగు" మని జెప్పి నేబోతిని.

అట్లు మాలతి గృహముజేరి నేను మామూలుగా మేడపై కేగితిని. జీవనాథుడు నేవచ్చినతోడనే వీధి ద్వారమును బంధించి వైచెను. హాలులోరామోజీ యధారీతిగ నిద్రించుచుండెను. శ్యామల నేవచ్చినపిదప తన శయ్యజేరెను. మాలతియు నేనును, సుమారు పదునొకండుగంటలవఱకును యేవో ముచ్చటలాడుచునే యుంటిమి. ప్రసంగవశమున నామెను నాటకసందర్శనార్థము చందననగరమునకు రమ్మని బిలచితిని గాని యామెకానాడస్వస్థతగా నున్నదనియు,

నాటకమున కింకొక దినమున పోవుదమనియు, జెప్పుటచే నాటికా ప్రయత్నము మానుకొంటిమి. తఱువాత గొంతవరకును మాటలాడి శయ్యాగతులమైతిమి. తోడనేయామె గాఢమగు నిద్దుర జెందెను. నేను మాత్రము నిదురరామి, కొంతనఱకటునిటుదొరలుచు, బిదప నిద్రకు లోనైతిని. ఎట్టయెదుట గోడకమర్చియున్న దీపము ప్రకాశమానము గనే వెలుంగుచుండెను. ఇట్లెంతసేపు నిదురించియుంటిమో మేమెరుగము గాని రాత్రి సుమారు రెండున్నరగంటలపుడు, మూసియున్న మాగదితలుపుతీయప్రయత్నమున దెరువబడుటచే యాశబ్దమునకు నాకించుక మెలకువవచ్చెను. కాని మత్తుగనుండుటచే గనుల విప్పజాలక పోతిని. ఇంతలో నెవడో యొకడు నాచేతులదొంటిని గట్టిగనూర్చి పట్టినట్లయ్యెను. నామేన గంపముదయించెను. భీతిచేమాట్లాడజాలక బోతినిగానిబిగ్గరగా నెలుపలనున్న శ్యామలనుగాని, జీవనాథుని, గాని బిలువవలెనన్న యాశమాత్రము నామది నుదయించినది. ఒకవేళ నాప్రయత్నముగూడ జేసియుంటినేమోగాని యెట్టిధ్వనియు నానోట వచ్చినట్లులేదు. ఇంతలో నానాసిక కర్ణగ నేదో దుర్వాసనగలయొక గుడ్డతో నెవ్వరో యదిమిపట్టిరి! తఱువాత నాకు గాఢమగు నిద్ర వచ్చినది. పిదపనేమిజరిగినదో యెరుంగునుగాని, యుదయమైదుగంటల కించుక దెలివిరాగ గన్నులవిచ్చి చూచితిని. నాప్రక్క మాలతి శయనించియే యున్నదనుకొంటిని. మంచముకడ నామోజీ నిలువబడి నాముఖమున నీళ్ళజల్లుచు, నీవకళ్ళు నీవుయాపుము చిన్నదొరో లేదనచ్చపలు మాతోనుంచుకొ నాకు వినవచ్చుచున్నది. ఇంక నాకు యుగగంటలకాలములో నాకు బోధమగు చున్నది, ప్రక్కపై నుండి లేచిజూచి నానాస్త్రీములు పుష్పరమయములై భీతిగొల్పుచుండెను వీరంతా మంచముదిగి క్రిందకుడిపోతిని. నామోజీ నన్ను లేవనెత్తి "బాబూ! ఘోరముజరిగిపోయిన"దని భోరునవేడ్వసాగెను. నాయూపాదమస్తకమును జలించిపోయెను. కనుల బూర్తిగవిచ్చిచూడ, నా మంచముపై మాలతి, శిరఃఖండనము గావింపబడి నెత్తుటివరదల

బొర్లాడుచుండెను తోడనే నాకనులు దిరిగిపోయెను. ప్రక్కనున్న గోడపై నల్లబడిపోతిని. నాశిరమునకించుక గాయముగూడ దగిలెను.

మఱల మెలకువగొనుసరికి జీవనాథుడు నాయెదుట నిలచి ఘోరముగా నేడ్చుచు, క్లుప్తముగా సంగతులన్నియు వివరించెను. నామతి భ్రమించి పోవుచున్నది, నానోట మాట రాకున్నది. బాగుగా దెల్లవారుచున్నది. తుదకెట్లో ధైర్యమూని, యింక నందు దడయుట పరిమాదకరమనియు, మానహానియనియు నెంచి "జీవనాథ్! ఇంక నేను నాగృహంబున కేగుచున్నాను. నీవిట్లీడ్చుచుండిన లాభమేమియును లేదు. వెంటనే రామోజీని పోలీస్సుస్టేషనునకనుపుము కాని యెవ్వరెన్ని విధములు బ్రశ్నించినను, రాత్రి నేనిందుండినని యెంతమాత్రమును దెలియనీయవలదు. తరువాత నన్నిసంగతులను విచారింతము. ఒకవేళ దేనికైనను నాసహాయము వలయునేని, నీవు నేనీయుదంతమే యెరుంగనట్లు బ్రవర్తింపుచు, రహస్యముగా నొక లేఖ నాకనుపుము. దాన వీలైన నేను మగుడ నిన్నుగలిసికొని, నీకు వలయు సహాయ మొనరింపగలవాడను. ఇంక నేబోవుచున్నా"నని త్వరికమైన నటదడయక, పెరటి ద్రోవంబడి, నాయిలుచేరుకొంటిని. తఱువాత మధ్యాహ్న మొకగంటవేళ జీవనాథుడు, తనకు ధన సహాయము వలయుననుచు, నాకు జాబునంపనల్లె, నానినివైద్యాలయము కడ గలిసికొని, దహనసంస్కారమైనపిదప నాతనితోనే యాతని గృహమున కేగి, యానాడు దమ యెమటనే యుండుట జూచియే యుందురు——

శర:——అవునవును. జీవనాథునినేనుబ్రశ్నించుతరి మీరుకూడ నచటనే యుండిరి, కాని నేనావిషయమపుడంతగా గమనించియుండ లేదు. ఎవరో వాని మిత్రులో, బందుగులో, దహనకాండక్రైతోడు పడ వచ్చిరనుకొంటినిగాని తరువాత మాత్రము తమ చరిత్ర దెలిసికొన గల్గితిని——

నారా:——బాబూ! ఆహత్యావిషయమైనే నెరింగిన హాశ్చము

లివ్వియే. నాటనుండి మఱల నేటినఱకును, నేనాగృహమున బదమిడి యుండలేదు. నాటిభయంకరప్రదేశ్మనావలోకనమున నభీతావహుడనై బహుశ, నదేకారణముగ, నింతవఱకును రోగపీడితుడనై నవయు చున్నాను. బాబా! ఇంతకు మిక్కిలి నేనించుకంతయు నెరుంగను. నాపల్కులన్నియు బ్రమూఢవచనములని తమరువిశ్వసించినజాలుదు.

శర:—అయ్యా! నీవు నిర్దోషివని యింతకుబూర్వమే జెప్పి యున్నాను. కాని హత్యాసమయమున మాత్రము నీవచటనుంటినని దెలిసికొన గలుగుటచే, నీవద్దకు రావలసివచ్చినది. ఇంతకును నీవు రాహులెవ్వరో దెలిసికొనుట దుష్కరముగనే యున్నది. ఎన్నరో నిచేతుల రెంటిని గట్టిగా బంధించితిరని జెప్పితివే, యపుడు నీవు కనులవిచ్చి వారి ముఖమైనను జూడనే లేదా?

నారా:—లేదు బాబూ! లేదు. నాకపుడు నిద్రమత్తు కడుగాఢముగా నుంటచే, కనులనైనను విప్పజాలకపోతిని. అడవిమి చిత్రిమో, యింతటనుండియు, మఱల నుసియముపరకును, జచ్చిన వాని వలెనే పడియుంటినట.

శర:—ఇందు చిత్రిమేమున్నది? వారు వారిపని నిరాటంకముగా జరుపుకొనుటకై నీకు మత్తుమందునిచ్చియున్నారు. దాన నీవు జీవన్మృతుడనై పడియుంటివి.

నారా:—ఆలాగున? అయ్యో! అసంగతినేనింతవఱకును గమనింపజాలకపోతిని సుమండీ—

శర:—సరే—ఇప్పటికింతగా ముఖ్యకారములగు విషయము లెవ్వియును దెలియుటలేదు. ఇంకనేబోయెదను. అనసరమైనచో మరల దయదర్శనము జేతును. తమకాయాసము గల్పించితి. క్షమింపుము. ఇంక నాకు సెలవా

శర,—మంచిదే.

అనిచెప్పి, మేడదిగి క్రిందకుబోవుచు మఱలవెనుదిరిగి వచ్చి "అయ్యా! చిన్నమనవి. తమ స్నేహితుడని చెప్పినారే, తమకును,

మాలతికిని సంధానకర్త—ఆతడెవరో చెప్పగలరా?

నారా:—చిత్తము. ఆతనినివాస మిపుడీయూర నటు. ఈతఱి కాతడు కొంతకాలము రంగమునందుమ, మఱికొంతకాలము ఆగ్రా మున్నగు-{స్థలములందును నుండెడివాడట. వానికేమియును పని లేదు. బొంబాయిలీ (బుంబేలు) బ్రాహ్మణుడు కాబోలును. ఆతనికిని నాకును గతమైదారు మాసములనుండి మాత్రమే పరిచయము. ఆతనిగూర్చి యంతగా నేనెరుంగను.

శర:—సరే—ఇంకను విశేషములు గావలసిన మరల వచ్చి యడిగెదను లెండు. సెలవు. అని మేడదిగి తనదారింబోయెను—

—•—

౫

"అయ్యో! ఎంత నిర్భాగ్యుడను? ఈనాటికి నాపాపపుజాత్ర సంతయు నీరీతిగ వెలిబెట్టుకొనవలసి వచ్చెనుగదా? పాపము! నా నోటనె యీదారుణ కథనంతయు విని, నాదుర్గ యెంతగ విలపించు చున్నదోగదా. నన్నుగూర్చి యామె యింకేమి దలపోయునో? ఎన్ని సార్లు నామనోవ్యాధికి గతమేమని యామె తరచి, తరచి యడిగినను జెప్పలేక పోతిని. ఛీ! పాడు కథ నేమని జెప్పుకొందును? ఇప్పుడు [illegible] బుద్ధిపుట్టదా? [illegible] ఇక సిలుకలేమనుకొందురో యని మించి సిగ్గా! ఇది దివ్యగగనమే—ఇంక సిల్పు రాపచ్చును"

అనుచు నారాయణచంద్ పిచ్చివాడుచిత్తుగ్గ, కిటికీయు గాలిని బిలిచెను. పాపమాకు యింతవరకును లేనిబాధను విచిత్రి చర్చ [illegible] కలిగించియుగ్గ్రీష్మ మై, కనుకొలుకులలోనుండి నీళ్ళు [illegible] సిలచియున్నవి, దినవాహుని బిలుపునిసి, ధైర్యము చెరిగిపోగ గనులొత్తు కొనుచున్నండి మరణమనుడైనియాపిల్లలాలిలువ బోయెను.

నారాయణచందామె కరము దన కరంబున గీలించి, చేరువకుఁడిసి, పర్యంకానొక ఆసనముపై గూర్చునబెట్టుకొనెను. ఆసాధ్వి యట్లు దలవంచుకొని, పొరలివచ్చు దుఃఖము నశ్రుపూపంబున వెలిబుచ్చు చుండెను. చందామె చుబుకంబు కరంబున బుజుకుచు. "దుర్గా! ఏల దుఃఖించుచున్నావు? ఈనాచ్రిత చరిత్రియంతయు నీకు గడు కూర్మ ముగా దోచుచున్నది? నీవు నన్ను నీచునిగా జూచుచున్నావా? చెప్పుము-దుర్గా! చెప్పుము. నీమనోభావమేమో జెప్పిన నాసంతాప ముపశమించునేమో? మాట్లాడకట్లు జూచెదవేమి? దుర్గా!

దుర్గా:—ప్రాణపతీ! నిన్నే ప్రైవముగానమ్మి, నిత్యమును సీపాదసేవలచే తృప్తినొందు నీదీనురాలు మిమ్ము నీచునిగా నెంచు నంతటి పాపురాలుగాదు. మీరుదారపురుషులు. తమచరిత్రయందలి లోపాలోపముల లెక్కించుపాటి సామర్థ్యము నాకడలేదు. ఉన్నను యద్దాని నేనెన్నడును దుర్వినియోగముజేయు దాననుగాను. కాని, ప్రియా! తమరింతకాలమును నీసంగతినేల మరుగుపరచవలయును? నాతో జెప్పిన నేనెన్నడైనను మీయాజ్ఞ కెదురాడ సాహసింతునా? అయ్యో! తమరింతటి కష్టముల నొందుచుంటిరని నేనెరింగిన, దమ కష్టముల నేనుమాత్రము సహచరిని గాకుందునా? అధ మాధము రాలగు నొకానొక స్త్రీకై తమరొకరియింటికిబోవ నెందులకు? తమ యిచ్ఛనచ్చినకాంత సిందులనే పెచ్చియించుకొనిన మహదానంద ముతో, మీయిలువ్రతి పాదసేవల నొనర్చు సౌఖ్యప్రదముగ నీ జీవనమున మీపాదకమలముకడ నర్పింతునే. అంతకన్ననాకు గావలసిన దేమున్నది? మీసౌఖ్యమే నాసౌఖ్యము. మీయానందమే నాయా నందము? అట్టిచో మీకీ నిగూఢవర్తనమేల? అయ్యో! తలచుకొన్న నాగుండెలవియుచున్నవి. మీయీరోగమునకానాతియే కారణమను కొందును. నాధా! ఇపుడైనను జెప్పరా?

నారా:—దుర్గా! ఏమని జెప్పుదును? నారోగమేమో నేనే యింతనని కెరుంగను. దానికి గారణమేమో యంతకన్న నెరుంగను.

ఏమి చెప్పమందువు? నుర్లా! నాయొక్కయు మాత్రమే కాదు భారీకార్యము గాదనియు, మాసాసిక మేయనియు నేనే దొలుతనుండియు నెరుగుదును. ఆనాడు నీవదేవిధమున పడుగుచున్నపుడు మాత్రము నేను సహింపజాలకపోతిని. దుర్లా! ఇపుడెంతగ విలపించిన నేమి లాభము. జరిగినదేమో జరిగిపోయినది. ఈనారహస్యవర్తనమే నా నాకొంప కింతవరకును దెచ్చినది. దీనినింక నేనిముప్పువాటిల్లునోయని మిక్కిలి భీతినొందుచున్నది. అయ్యో! ఈనారాక్షసచారిత్రమంతయు తుదకు బోలీసువారినోళ్ళలోబడి ముందుముందు న్యాయస్థానములకు గూడ బోనున్నదిగదా. అపుడీనీచుని లోకమెంతగ నిందించునోగదా. లోక నిందలకు బాల్పడిన వానిముఖముగాంచి భార్యనాతోమెట్లు సహింప నోర్చును? కోపమువలదు. దుర్లా! నే నిజస్థితే జెప్పుచున్నాను.

దుర్లా:— అయ్యయ్యో! అట్లనుటదగదు. మీరెట్టివారైనను నాకు మాత్రము ప్రాణసమానులే. మీగుణాగుణములతో నాకుబని లేదు. వానిని విమర్శింప నాకేయుమంతయు నధికారములేదు, నేనెల్ల పుడును మిమ్ములనే నాయిలవేల్పుగనమ్మి, మీపాదయుగళి సేవించుట దక్క, నాకితరచింతలు గలుగనేరవు. అయినను లోకమెట్టిదిని సత్యమును నిరూపింపజాలను. పలుకపములు నోటికివచ్చినట్లులను బలుకు లోకుల మాటల నేనెన్నడును గణింపబోను. సర్వావస్థలయందును మీ పాదపద్మములును. నాధా! మీరాతని కొరిగించిన దంతయును వాస్తవమే యని నమ్మెదను. ఇట్లాహత్యజరుగునని యైనను మీరెరుంగరు కదా?

నారా:—అయ్యో! అంతమాత్రము నన్ను విశ్వసింపవా? వానియెదుట జెప్పిన వన్నియును బ్రమాణవచనములు. అందొక్కయక్షరమైనను పొల్లుగాదు.

దుర్లా:—మిమ్ములను విశ్వసింపకగాదు నేనడుగుట. అయ్యో! పోలీసువారన్న నాప్రాణములల్లే యెగిరిపోవును. వారెంతకైనను సాహసులు, వారు దలచుకొన్న నిమిషములో నందిని బంధింపగను,

పుధిని సందిగను, జేయజాలుదురు. అందుచే భయపడుచున్నాను. అట్టియిన నీహత్య యొనర్చిన వారెవ్వరైయుందురని మీ యభిప్రాయము?—

నాథా:—ఏమో? నేనెట్లు జెప్పగలను! ఆమె కెవ్వరైనను విరోధులున్నారేమో? నేనెరుగను. భోగములవారిని ప్రేమించువారెందరో, వారిని ద్వేషించువారుకూడ నంతకెక్కువగనుందురు. ఒకవేళ నామె యీవరకున్న రంగములను నామె కెవ్వరైనను శత్రుపులుండిరేమో? నారి భయముచేతనే యీమె యీయూరువిడచి యిందు ప్రోయియుండవచ్చును.

దుర్గా:—అయియుండవచ్చును. కాని మీమాటలువిన్న కొలదిని నాకు భయమధికమగుచున్నది ఒకవేళ నామెను వలచిన యేది నైనను నామె మోసగించి, వారి ధనమపహరించి, యీయూరామె చేయియున్నచో, వారువలచిన యీమెను మీరు జేపట్టి యున్నారని యెంచి, యీధూర్తులు మీపై కూడ బగసాధింప గడంగుదురేమో? అయ్యో! ఆసంగతి దలచుకొన్న నాప్రాణము లెగిరిపోవుచున్నవి.

అని యీమె యేడువనారంభించెను.

నాథా:—దుర్గా! నీవిట్లు బేలవై యేల వృథాగా శోకింతువు? చూడు. వారు నన్నేజాపదలచుకొన్నచో నానాడేనన్నుగూడ నుదయమున్లించియుందురు. నాడు నంటయింటి కుందేటివలెనే వారి చేజిక్కియుంటినిగదా. అట్టిచోవాను నాశోలికిబోక, నాకు మత్తుమందు పాత్రమొసగి, యీమెను గడతేర్చి యుండిరేగాని, నన్నేమియు జేయలేదు. దీనింబట్టిచూడ వారి యుద్దేశ్యమే వేఱుగ గానవచ్చుచున్నది. ఎందులకో వారామెనేజంపదలచుకొని, యిట్లొనర్చిరి,

దుర్గా:—మీరు జెప్పినదిగూడ సత్యముగనే గానవచ్చుచున్నది. దైవము మనల రక్షించుటజేతనే వారికి మనపై బగలేదు. అందుచే బ్రతికిపోతిమి. లేకున్న నాథా! నన్నేయేట ద్రోయదలంచుకొంటిరి?— (అని పాపమామె మిగుల శోకింపుచుండెను.)

నారా:—వెఱ్ఱిదానా! గడచిన దానికై యేల నిట్లు మఃఖ
తువు. అబలవుగాన నీమనమంత మృదులతరంబుగానున్నది. ఇంతకు
నెంత పాపాత్ముడనైనను, నెంత ద్రోహుడనైనను, నీవు నన్ను
మన్నించి నాయెడ నాదరము జూపుచునే యున్నావు.

అనుచు నతడామెను జేరదీసి, బిగ్గరగాగిటఁజేర్చి, కపోలముల
దిగజారు కన్నీటిబిందువుల దనయుత్తరాయంబున దుడుచుచు, బుజ్జ
గింపసాగెను. అహా! వధూవరుల ప్రణయమెంతటి దుఃఖాగ్నినైనను
నిమిషములో జల్లార్పఁ జాలునుగదా?

—•—

౬.

కలకత్తాలో పెద్దపెద్ద పేరులని పేరుబొందిన వానిలో నెల్ల
రాణీగల్లీయొకటి. ఇందుసామాన్య పేదలకుటీరములు మొదలు, ధనికుల
యేడంతస్తుల భవనములుగూడగలవు, సాధారణపరికరములన్నియు
దొరకు బజారు లనేకములిందుగలవు. కాని యీగల్లీని మాత్రము
సర్వసాధారణముగ బేదలు దుర్మార్గులు, దుంటరులు, జారిణీలును
మాత్రమే యెక్కువగ నివసింతురు. అందుచేతనె సామాన్యముగ
మానాభిమానములకై యాసజెందు వారెవ్వరును నిందు గాపుర
ముండరు. కులటలగు జారిణీలు నసించుకొన్నను నెంతటిద్రోహముల
కైనను గొదువయుండదు. దానంజేసి యీగల్లీ నెల్లపుడును బోలీసు
వారలకు పని గలుగుచునే యుండును.

ఫైగల్లీలోని డెబ్బదియైదవ నెంబరు గృహము చిరకాలము
నుండియు నెవ్వరు వసింపకుంటచేపాడునడి, వాసనుకయోగ్యముగా
నుండెను. ఫైన నెల్లపుడును బీగములు వేయబడియేయుండును. ఎన్న
డికి గాని దాని నద్దెకిచ్చుటకాగృహ యజమానుల కిష్టమున్నట్లు
దోచదు. అయినచో వారా గేహమింతటి యపరిశుభ్రముగా నుంచి
యుండరు—

రాత్రి తొలిప్రాయముదాటి రెండవయామము జరుగుచున్నది. పత్తనమంతయు నిద్రాముద్రితమై నిశ్శబ్దత వహించియున్నది. ఇన్ని దినంబుల వరకెవ్వరును లేరనుకొన్న పైగృహంబున, మేడపైనున్న దీపపువెలుతురు గవాక్షములగుండా గానవచ్చుచున్నది. ఇందెవ్వరో నివసించుచున్నారో చెలియకు. ఎవ్వరైనగాపురమున్నచో సంటిని పరిశుభ్రపరచుకొనియుండరా? కాని యిట్లుగానరాదే. ఎప్పటివలెనే సర్వాసహ్యముగా గాననచ్చుచున్నదిగాని శుభ్రపరచినజాడలేమియు గనబడవు. మఱియు వీధిద్వారముగూడ బీగమున బంధింపబడియే యున్నదే. అట్టియిల లోనజనులెట్లు బ్రవేశింపగలిగిరి? ఈదీపమెట్లు వెలిగింపబడినది? ఇయ్యది భూతముల కృత్యమా? లేక నీయిలు జొచ్చుటకింకొకమార్గమేదైనను గలదా? ఎవ్వరెరుంగుదురు?

ఇది మూడంతస్తులసౌధము. క్రిందయంతస్తునముందు చక్కని కిచేరిచావడియు దానికిఱుప్రక్కలరెండుగదులును, యందొకగదిలో బైయంతస్తునకేగ సోపానపంక్తియుగలవు. దీని వెనుకనె విశాలమగు భోజనశాలయు, దాని నంటి పాకశాలయుగలవు, కాని, యిపుడవి యన్నియు బాడువడి, యెలుకలకును, గబ్బిలములకును నివాసస్థాన ములై యున్నవి. పైయంతస్తున విశాలములగు రెండు పడకగదులును గలవు. ఇక మూడవయంతస్తున విశాలమగు నొక హాలును, దాని జుట్టు రెండుగదులు, వరాండాలును గలవు. ఇవిగూడ నట్లే పాడువడి యున్నవి—

నేడేలనో యింను వెలుంగు గానవచ్చుచున్నది. రెండవయం తస్తున నొక పడకగదిలో నొకకాంతామణి, విచారపూరిత హృద యముతో, నొక చాపపై శయనించియున్నది. కాని యామె మేలు కొని జూచుచునేయున్నది. ఆమెముఖముగళావిహీనమై రాహుగ్రస్త చంద్రబింబమువలెనే గానవచ్చుచున్నది. ఆమె వామకరంబు దల కుషధానంబుగాజేర్చి, దక్షిణహస్తము గటిపరిదేశమున బ్రేలవైచి యున్నది. చూడజూడ నామె నయనపద్మము లశ్రుపూరితములైనట్లు

గానవచ్చుచున్నవి. ఒకటి రెండక్షణంబులామె నునుజెక్కిళ్ళపైబడి, దీపపుగాంతి నాణిముత్తెములవలె మెరయుచు, నామె ముఖమునకొక తసోయగంబు గూర్చుచున్నవి. మాటిమాటికామె యస్సరనుచు వేసినిట్టూర్పులవిడచుచు, మృగలోదరంబును వసివాడజేయుచుంచెను ఆమె దీనాననయై ద్వారమువంక నట్టే జూచుచున్నపుడు భీతహారిణీ క్షణయను పదమును సార్థకపరచుచుండెను.

అట్టియెడ మెల్లగ దలుపు దెరచుకొని యొక భీకరాకారుడా గది ప్రవేసించెను. ఆతని నల్లని దేహచ్ఛాయయు, కరకు మీసములును, నిప్పుదగడ్డమును, మిడిగ్రుడ్లును, వంకరపండ్లును, నాతని భీకరాకారమునకు వన్నె బెట్టుచు, మతాంతభయప్రదునిగానొనర్చుచుండెను. ఆతని యాహారము గాంచినంతనె పాపమాయబల పులిని గాంచులేడి వడువున దిగ్గనలేచి గోడచేరునకుంబోయి, మార్పిస్పడి నిలచి యట్టే యాతనిదెస జూడసాగెను. అంతనాపురుషుడల్లనల్లన లోనంజొచ్చి, కవాటమెప్పటియట్ల దగ్గరజేర్చి, "ఆబ్బా"యని పెద్దయూవులింతలదీయుచు, భీకరగహ్వర సృదశానానాంతర కరాళదంష్ట్రాళిని జూపుచు, జూపరులకు వెరపుగొలుపుచుండెను. అంత మెల్లగ నచటి చాపపై నాసీనుడై, భయపడుచుంటివా? పిల్లా? ననుజూచి భయమొంద నవసరములేదులే. ఇలాకూర్చో. నిన్నుకొన్ని సంగతులడుగవలెను"యని యామె నుపవసింపుమనుగతి దనకరంబున సన్న జేసెను. పాపమీతని చేష్టలగాంచుకొలదిని యామె కడుంగడు భయమందసాగెను. అయ్యో! ఈతడెవ్వడు? ఈతడేనా నన్నీరీతి బాధించితెచ్చినది? అట్లయిన నాతో నీతని కేమిపని? నాప్రాణముల దీయుటకుగాదు కదా? అట్లయిన దానికింత కాలమేల? ఎప్పుడో నింతకు బూర్వమే యీపని నతిసులభతరంబుగా జేయజాలియుండునె. అది యీతని భావముగాదు, మరినాతో నీతనికేమిపని? నాతో గొంత మాట్లాడవలయునట, ననొక్కవేళ మోహించి, తెచ్చినక్రూరాత్ముడా యీతడు? అబ్బా! నాదేహము గడపెత్తుచున్నదే. ఈతని నేనెన్న

డెరుంగనే. అట్టి నాపై సతసికింతటి పగయేల? ఈపాడు గృహమున నన్నీరీతి బధించియుంచ గారణమేమి? బధనమునను నాకు నాకెట్లోపమును జేయక సంరక్షింపనేల? మోహమే యీతని వాంఛయా? కైనమా! ఈరాక్షసుని ముఖముజూచుకొలదిని నా ప్రాణము లెగిరి పోవుచున్న వే. ఇపుడీతడు నన్నేమి చేయునోకదా? నాకిట నెప్పుడుదిక్కు—"యనుచు సిగతి నామె పలుభంగుల మడియుచు పోయుచు, గోడకుజేర్చగిలబడి యట్లనిలచియుండెను. ఆమె నిలచి యున్నను, యామె కన్నీళ్ళుమాత్రము నిలుపక సోనలై బారుచు మనోముఖమును వెలిబుచ్చుచుండెను. ఆమూర్తి భవించినశోకాపరాన తారంగాంచిన నెట్టి కఠినుఁడురక్కసైనను జాలిగలుగకుండునా? అదృశ్య ముంగాంచిన, గుండెనీరుగాని మానసపు డెవ్వడుండును? ఉన్నచో నాతడు మానవ మాతుర్డుగాడు, ఏభీకరవన్యమృగమో, యేరాక్ష సుండో యెయుండనోపును.

ఆహా! ఈపాషాణ హృదయుఁడుగూడ నాజాతిలోని వాడేనా? ఆతడామెంగాంచి వికవికనగుచు, నిమిదగ్ధ్రమును సపరించుకొనుచున్నా డు గాని, జాలివహించియించి నట్లులగపడదే. వారిపసంగ మెట్లుండునో వింతము గాక.

పురు:—తరుణీ! నీయవస్థ జూడ పాపము నాకు చాల జాలి కలుగుచున్నది. కాని యేమిచేయను? విధివశమున నిన్నీతీరున గష్ట పెట్టనలసి వచ్చినది. అయినను నీవు నీహితకోటియందే యుంటివని గ్రహింపుము. నీకేమియు భయములేదు. మాకు నీవలనగొంతకార్య ముండుటజేసి నిన్నీస్థితియందుంపవలసినచ్చినది. కాన, మాకువలయు సంగతులెరిగింతువేని నీవు నిర్భయముగా, తోడనే విముక్తురాల వగుదువు. రమ్మిట గూర్చుండి నాయడుగు వానికెల్ల నీవెరింగిన యుత్తరములిమ్ము.

"ఈతడెవడో? నేనెన్నడునుజూచి యెరుంగను. నావలన నీతని కేమిపని? ఈతడడుగుఅంశము లెవ్వియో? ఒకవేళ వానిని నేనెరుం

గకనో, మఱియేయితర కారణమ్మ ననో బహుళీయకున్న నీత డేమి సేయునోగదా? అయ్యో! దైవమా! తుద కిట్టిస్థితిని దెచ్చిపెట్టితివి? కాపాడ్మమిసేయుదును? నాకిదెవ్వరును దిక్కులేరుగదా—"యని యామె దలవాల్చి యోచింపుచుండెను.

పురు:—ఏమాలోచించుచున్నావు? నీవేమియు భయపడ నవసరములేదని యీవఱకే జెప్పియుంటినిగదా. కాన భయముడిగి నామాటలకు బహుళీయ సమ్మతింపుము. నీవెరుంగనివిషయములడుగ బోను. తుట్టతుదకామె ధైర్యమెట్లో యవలంబించి "అయ్యా! తమ రెవ్వరో నేనెరుంగను నన్నేల నీరీతి హింసింతురు? దాన మీకు ఫలమేమి?

పురు:—అయ్యో! ఫలము లేకేమి? ప్రతిఫలములేక నెవ్వ రెట్టి కార్యమైన నొనరింపరని నీవెరుంగవా? నేనడుగు వానికెట్లు సమాధాన మిచ్చిన పిదప ఫలితమేమో, కార్యమేమో నీవే యెరుంగ గలవు.

స్త్రీ:—అయ్యా! తొలుత మీ రెవ్వరో జెప్పుడు. పిమ్మట మీకువలయు నాశముల నివేదింతును.

పురు:—అయ్యయో! ఇంతకాలమెరుగనే యెరుంగవా? నేను నీకాపుడనే. ఈవఱకనేకసారులు నీవు నన్ను జూచియే యుంటివి. అపుడే సర్వమును మఱచియుంటివా? ఎంత టక్కరివి?

స్త్రీ:—అయ్యా! ఏలనట్లు నను పరిభవింతురు. ప్రమాణ పూర్వకముగా మిమ్మెన్నడును నేజూచి యెరుంగను. ఆసత్యముగాదు మిమ్మెరింగియే యున్నచో దెలిసినవారుగదాయని ధైర్యమున నుండకుందునా? ఆంతభయమేల? నేనుగలనైననుమిమ్మగాంచియుండలేదు.

పురు:—అబద్ధము. శుద్ధఅబద్ధము. నీవు ననుబూర్తిగా నెరుగుదువు. అది నేనెరుంగుదును. ఒకవేళ నీగడ్డముచే బోల్చికొన జాలకున్నావేమోగాని, పోనిమ్మికనైనను దెలిసికొంటివా? ఇపుడెవ్వరనో చెప్పగలవా?

అనుచు నాతడొకచేత నాకృత్రిమముగు నిడుదగడ్డముంబట్టి యూఁపబెరికెను. తోడనే యాముసుగమూడివచ్చెను. స్త్రీ [redacted] మోముంగాంచి పొల్చికొనెగాబోలు "ఔరా! నీవా?"యనుచు మిన్ను డెలిపిడిపిడ్డి యట్లే వెనుకకు బడిపోవ్రుచుండెను. కనుమూసి దెరచునంతలో నామె వెనుక గోడపైబడ, దల శతధాభిన్నమైపోవలసినదే, కాని, యంతలోనే పురుషుడామెదరిజేరి, పటిలముగ కరయుగంబున నామెనగ్గిగబట్టి, చేతులనున్న చాపపై బడవైచి, శీతలజలంబుల నామెమోము దడుపుచుండెను-

౮

అంతతను గొంతెనకును శీతలజలంబుల మోముపై జల్లుము, పలుగితుల చేతోన్యపచారంబులొవరించినపిదప, నామెకిబ్బందుక డెలివి గలిగెను. అంతనాతడొక ప్రీవనగొని హాయిగవిసరసాగెను. మంద మలయానిలమ్మున నించుక సేదదేరి, మెలనలేచి, గోడచేరునగూర్చుని యామె దృష్టి నాతనిముఖమండలమున నిలిపి, కొంతవడి యట్లే యాతనిజూచెను. అంత నాపూరుషుడు నీవనగ్రిందబారవైచి, నగుచు ఇపుడైనను బోల్చికొంటివా? నేనెవ్వరో డెలిసినదా? ఆ! నిశ్చయముగా నన్నెరుంగుదువు. అట్టయిన నేనచ్చిన కార్యముగూడ సర్వమీపాటికే డెలిసికొనియుందువు. నేజెప్పనేల?ఇకనైననుభయముడిగి ప్రత్యుత్తరమిత్తువా?"యనుచు వికటహాసమొనర్చుచుండెను.

స్త్రీ:—ఔరా! పాపీ! నీకు నేనేమి హాని జేసియుంటినిరా? నాకడ నీకుగల రాచకార్యమేమిరా? ఆంతమాత్రమునకై నన్నీరీతి నర్ధరాత్రమున బాధించి, యీపాడుగృహంబున బడవైచి, ప్రాణంబుల డీయ నెంచితివా? నీదోహములెంతి మితిమీరుచున్నవి? దైవమే లోకమున నున్నచో, యీపాపకార్యములకైన్నడైనను దగిన పరిణి

ఫలమీ లోకమనసే బూడకుంపువా? నాతోసీకు బనియున్నట్లో
[illegible]స్య పర్యవసానమేల? నిరాటంకముగా నీవు నాయిష్టంబు
యీచటనే నీకార్యమేమో యెరిగింపరాదా? ఈచొంగ దోపిడు లేల?
నీతుచ్ఛపుబుద్ధినంతను సార్థకపరచుకొంటివి. ఛీ! నీవంటివాని ముఖ
మెనుట నిలచి మాట్లాడుటకన్నను హేఖయమింకొకటిగలదా?

పురు:—ఓహో, ఈయయ్యారిజేరి చాలా వేదాంతము నేర్చు
కొంటివే. అబ్బో! నానద్దనా నీపతివ్రతా మహిమ నంతిను వెళ్ళి
బోయుచున్నాపు! చాలుసింకగర్జించెదము, ఎవ్వరిననుపిన్న చూ పవిస్తి
పోవుదుము. ఓహూ! ఎంత పతివ్రత? ఎంతపతివ్రత? నీవంటివాశీలోక
మున నుండబట్టిగాని, లేకున్న నీపాటకీర్తిచిహ్నమంతయు దల క్రిందై
పోయి యుండునుగదా! పాపము! నాల్గులక్షల గొక్కి మొక్కి నాగ
మాటగట్టుకొని, రాత్రికిరాత్రి యూమపిడచి లేచిపోయిన మనవా
నాస్వేమునీవి, నీవే యీగీతిగ శ్రీరంగనీతుల జెప్పకున్న నింకెవ్వరు
దగుదురు?

ఏలాకో? పాపమీపలుక్రా లాలించిన క్షణమునుండియు నయ్య
బల్లపళయకాలప్రభంజనా హతయగునుకుమారకుసునబ్బరంబో లె
గడగడ పడుటకిపొవ్వుచుండెను. ఆవాక్యములామె జెప్పులకు ములుకుల్లె
దగిలియుండినోవు. లేకున్న జూచుచుండగనేయామె సర్వాంగములును
స్వేదసిక్తములైపోవ్చునేల? కట్టిప్రేమనుజెచినను నెత్తురు లేకుండనామె
ముఖమనలగవాడిపోయెను. నోటదడి యూరిపోయెను. పాపమామె
యప్పీ గోడకుజేరగిలబడి పోయెను.

పురు:—చాలుజాలును, మరలమూర్ఖాగతురాలివలె నటింప
కుము. నీకు క్షమొక్కెదను. మరల నీకుపచారములుజేయలేక నేజావ
వలయును. కొంచెము తాజాపడిన తరువాతనే మాట్లాడవచ్చును.
ఎందకీమియును లేదు. నీమట్లు జూచుచున్నావు?

స్త్రీ:—మెల్లగ హీనస్వరంబున "అయ్యా! నీపలుకులేమో
నాకర్థములుగాకున్నవి. నీయుద్దేశమేమో సరిగజెప్పుము"యనియెను

పురు:—పాపము! నామాటలు నీకెబ్బ్బులగును? సరే, చెప్పకతిప్పనుగదా. వినుము. రంగిపురనివాసుడు గీర్వాణోపమునగు రిషునాథపండితుని యేకపుత్రుడు, శ్రీ శ్రీ శ్రీ పథుసూదనబాబుగారి నైన నెరుగుదువు సంగువా? లేదా? తమరు నొంతికాలము వారిసి భాగుచేసి, తుదకు జప్పజేతికిచ్చుట జ్ఞప్తియుండున్నదా? ఉండవచ్చును. ఇంతలోనే మరచెప్పవచ్చునా? పాపము! వారిని మరచిపోవుదమున్నను, యాయుపత్నియును, నిలలో సహోదరియు వారిత్మపేటికి గాసనచ్చుచున్నయుండిరి. ఇ తవరికును చెలిసినదా?

స్త్రీ:—యేనియనుమాత్రబాలికి లేదు. ఆమె భర్తృదర్శనాపేక్షగాతోచెను, పిశ్చేష్టయై, నిదుర ధ్యానమున నాతని ముఖము వీక్షించుచుండెను. పురుషుడిట్లు చెప్పసాగెను "వారంటికినాను, వారి జనకుని మరణానంతరమున, యిటనున్న మేమేమిదోషమును దలపకమో యను భయమున, యప్పటాతోషమున నాత్మపేటికను చెచ్చి, యపరిహారిశ్చిహ్నములగు, తనుజన్మకుని చేతికిచ్చియున్నాను. నామాటల వినుచుంటివా? శ్రద్ధతో వినవలయుమా, ఆపేటికయందమూల్య రత్నములు, రమారమి నాల్గులక్షల ద్రవ్యముల కివ్వగల్గి యిలపియున్నవి. పాపిష్ఠినము పాపాలవాలము. నేమిచేయను. ఆది లోక సహజము. ఒక్కపారిగ నంతరొక్కము, చేబుటచే, మీతండ్రి యెవ్వరికిదెలియకి దానిని దక్కించుకొనదలచి, యీయమటసటి నాటి రాయియే రంగమునువిడచి, యీయూరు చేరుకొన్నాడు. పిదప, నమాయికి మనుసూదనబాబుగారు మీయింట మిమ్ముగాసకి నాలో పాలో యను యేర్పుచు, మాకీసంగతి మనవిచేసికొన్నాడు. అందుచే నీకీతగ వినుగట్టపెట్టవలసి వచ్చినందులకు మిగుల చింతిలుచున్నాను. కాన నికనైనను, బూర్తిగా నాపలుకు లక్ష్యముచేసికొని, యాపెట్టి పేటిలో యెందున్నదో దయచేసి చెప్పిన, నది మాచేజిక్కిన తోడనే నీవు సంపూర్ణముగా విముక్తిబడయగలవు. వింటినా? ఏమందువు"?

అనుచు నాతడు ఏచిచుకథనమును విని స్త్రీ ముఖమువాల్చి

కన్నీరు గాల్వలుగట్ల విలపించుట దక్క మాటుబల్క లేదు. ఆనితిలో నామె దీనానన మెట్టిధీరుడు గాంచినను, యాతని ధైర్యమంతయు, కార్యరశ్మిచే, మంచువలె వికావికలై జనకమానసము. కాని యాపుణ్యశీలుడు మాత్రము జలింపక చిరునగవు నగుచునే యుండెను. అతడు పాషండుడా?

కొంతసటి కామె చేలాంచలమున గన్నుల దుడిచికొనుచు, "ఆర్యా! నన్నేల నీకీతి గష్టపెట్టెదవు. ఆరణ్యపేటికి యెట్లో నీవిల నైనను గాంచియుండలేదు. దానిచరిత్ర నేనిసుమంతయు నెరుంగను. అంతధనము మాయింట నెన్నడును నీజూచియుండలేదు. నిశ్చయము గ వారాపేటిక నెవ్వరికిచ్చియుంటిరో మాత్ర నే నెరుంగను. ఎవ్వరైనను బూచ పెట్టిన దోచుకొనగు. దానినాతడింతవరకును వ్యయమొనర్చక భద్రముగనే గాపాడుచుండును. అంతటి ధనమును వెచ్చించుటకాని సామర్థ్యమాతనికుండదు. అట్టి వ్యయమొనర్చిన నిసరకి మాత్రము నెఱో మార్పుగలిగియుండును, గాని, యట్టిదేదియును సంభవించియుండలేదు. కొన్ని యత్యావశ్యకకార్యములపై మేనూయాయూరువిడిచి రావలసి వచ్చినదిగాని వేఱుకాదు. శ్రీమధుసూదనబాబుగారే యాపేటిక నెవ్వరికొసగయుండిరో వారికడ కాతడే స్వయముగబోయి గానినడిగి బుచ్చుకొనవచ్చునుగాని యందులకైనిపాత్రణముగ నన్నీకీతి గష్టపెట్టనేల? ఈరహస్యమన్నదేమేల? కాన నన్ను దయయించి విడిచిపుచ్చుము. నాప్రార్థనమంగీకరింపుము. ఆపేటికతో నాకెట్టి సంబంధమును లేదు. ఒకవేళ నింకొకవ్యక్తికిమాఱుగనన్ను భావింపుచుంటివేమో? బాగుగ యోచింపుము.

పురు:— బాగుగనే చెప్పితివి. పరమేశ్వరుడింకను నాదృష్టికి మాంద్యము గలిగింపలేదు. నాకున్మాదము ఘటింపలేదు. నేనింకను జాగ్రదావస్థలోనేయుంటిని. కనులువిచ్చి జూచుచుంటిని నీవెవ్వరో నాకుబాగుగదెలియును. నాకెవ్వరితో కార్యమున్నదియో నేనెరుగుదును. ఏల నీవృథాలాపములు? సీతాక్రియే న్యాయానువర్తియైన

చూ నొవలకెకుకలేక అర్ధరాత్రమున నాపురము విడువ వలసిన యగత్యమే లేదు. ధనాపహరణము దక్క నాతనికింకొక యవశ్యకార్యమెయ్యది యను లేదని నేరూఢిగ జెప్పగలను ఏమైననేమి? నీవిట్లు బలికినటుగనే యాతనికడ కేగి చేటిక నడిగి జూచెదము. సవ్యముగా సది మాచే జిక్కినసరియే, లేకున్న దనువాతసంగతి నాలోచింపు సమ్మను. అంతవరకుమాత్రము నీవిందేయుండవలయును, మామూలు గ నీకెంపసుపాయములును జరుగుచునే యుండును.

స్త్రీ:— ఆయ్యో! నన్నెల వీపాకారణముగా జంప జూచుచున్నావు. దానసీకు లాభనిసుమంతయును లేదు. నీపాదములపై బడి మ్రొక్కుచున్నాను. నిన్ను వేడుకొందును.

అనుచు నామె యాతని పదములపైబోయెను. పురుషుడు నిశ్చలముగా "ఛీ! ఛీ! ఏల నన్ను నిర్బంధించెదవు? నిన్నిపుడు విడుచుట కెంతమాత్రమును వీలులేదు. నాకార్యము సఫలమగుదనుక నీవిందే యుండవలయును" యనుచు నాతడు బిరబిరగ వాటముంజెరచి నడలిపోయెను. పాపమా యబల యస్పృహపైబడిపోయెను. మరల నామె దెలివిగొని జూచునరి కరుణాంతులు లోకమంతయు గ్రమ్మ్ర కొనుట గవాక్ష మార్గమున గాననయ్యెను.

కాళీఘట్టము నంటున్న జీవనాథుని మేడ యిప్పుడు మిక్కిలి పాడునడికి శోభావిహీనమైయుండెను. పుష్పోద్యానములన్నియు సంరక్షణ లేమి యెండి, కంటకావృతమునైపోయెను. సౌధరామణీయకత యంతయును మాలతీతోనే నశించిపోయెను, పై యంతస్తు తలుపులైన నెవ్వరునుదీయువారు లేక బందికొక్కులకును, గబ్బిలపుమందలకును నావాసములై, గదులన్నియు మర్కటపూరితములై, వియ్యముల

కొంపయై పోయెను. కిందమాత్రము శల్యావసిష్టుడగు జీవనాథుడు వృద్ధసేవకుడగు రామోజీతో నివసించుచుండెను. అతడు తన పడక గదిలోని కుక్కమంచమును పిడచి, యొకనాడైనను నీవల నడుగిడి యుండలేదు. వృద్ధరామోజీ యాతని సపర్యలన్నియు జేయుచుండెను. ఆతడే జీవనాథునకు బుత్రుడును, బుత్రికయు, సేవకుడును, సంరక్షకుడునైయుండెను. అతనకు మిక్కిలి యాతని నాదరించువారెవ్వరును నాయనారలేరు. వృద్ధచరుగు పాలియాయనునాపెమాత్రము, పిన్నమును రెండుపూటల సింతికిలియో గంజియోగాచి, యాతనికింతబెట్టి దానింతతిని వెతలిపోవ్చుచుండెడు. ఆమె జీవనాథుడీయగారు వచ్చిన నాటనుండి వారింట పాటుపడుచుండెను. ఇట్లొడ్డికత్తరవిద్యాసులగు నీయిరువురు సేవకులును దక్క జీవనాథుని గృహాంతర్గమున సంచరించువారెవ్వరునులేరు. మాలతి మృతినొంది న దిన మునుండియు వాడెన్నడును బాహ్యపరిభాగమునకు బోయియుండలేదు. నిత్యమును సన్నిధాత్రిమున మాలతియు, నామె పిల్లయు డును గ్రొత్తమలయుగలసి, పరిహాసమాడుకొనుచున్నట్లును, గిలకిల నవ్వుచున్నట్లును వెలుకొక్కటివేళ సన్నిధియొలుంగున బొలుపుచున్నట్లును, వృద్ధరామోజీవినుచు, నుదయమున వాటాయి టనీరికిని గూర్చుచు, తంబాకుసేవించుచును, పచనకార్యనిమగ్నయగు మాలతినీ చిత్రకథల సన్నిధిపై దినయాసు నవిరాహ్యోగశిక్షితియగు చిత్రముగ వర్ణించి చెప్పుచుండును. అపుడామె "అవ్వను. నాయనా! బలవంతాన చచ్చినోళ్లు దయ్యాలుగాక మరేమవుతారుబాబూ? నువ్వు మాత్రం జాగర్తగానుండు బాబూ. ఎప్పుడైనను మేడి మాతోర్ యెక్కబోకుమీ. దయ్యాలకి రాత్రేమిటి పగలేమిటి? ఎల్లప్పుడూ అవి అక్కడనే తిరుగుతూ ఉంటాయి. జాగ్రత బాబా!" యనుచు నాతనికిబుద్ధిగరపుచుండును. అందుచే వారెవ్వరూ నెన్నడైననామేడ నెక్కిదో యెసంగరు. అక్కడిసామానులన్నియు నెక్కడివక్కడనే బడి బూజులబట్టియుండెను. ఇంకవానితో నెవరికేమిపని?

శేషనాథుడు గడు వృద్ధుడు. పాఠమాత్రసిద్ధికి యేకపుస్తకిక గతిం చిన నాలుగోలె నాతడు మంచమంటి, శల్యావశిష్టుడై, చావలేక బ్రతికియున్నాడు. ఆతనికి మనోవ్యాధి యంకురించినది. మనోవ్యాధికి నౌషధము మాత్రము లేదు. అది మానసపుత్రోపమైన యుపశమించు దీర్ఘ వ్యాధి. అది యంకురించిన మానసప్రజన్మటికిని వృద్ధిలోనికి రాజాలదు. ఆయోగమెలపుమను నరుని వినాశనమునే గోరుచుండును. అట్టివాని నొక్కింకవేళ నున్మాదావస్థగూడ సంభవించుటగలదు.

ఇపుడు జీవనాథుడాస్థితిలో నెయున్నాడు. ఆతడన్మాత్రుని కన్న సధికుడుగానున్నాడు. ప్రియశేషకుని సహితమాతడు బలుకరించడు. ఎప్పుడును నాయకుక్కమంచముదిగి యావల నడుగుపెట్టడు, మనోవ్యథల మాటసి యెవ్వనితోనొకరి సహవాసమిచ్చగింపడు. ఆ స్థితిలోనుండి గూడ కెవ్వరితోడి మాటలాడడు. వృద్ధిగామోక్షదీక్ష యుదాత్తనిగ్రహో కెవ్వరును రుగాను. అతనితో కెవరిదిమంచి, యిది చెడ్డదయని యెవ్వరును బలుకరన నాతడు బలుకడు. ఎలపుడామంచముపైబడి, పిచ్చివాని వలెనె జోత్రేవులు లెక్కింపుచు, దనలో దానేమో బలుకుకొనుచుండును. ఆమాటలు విన్నను మనకర్థములుగావు. ఆని యెయికదాని నొకటి భాషకి, గిడు నసందర్భములుగానుండును. ఒక్కొక్క దినమా తడు బిగ్గరగా యేడ్చుచునెయుండును. కాని మచ్చునకొక్క యక్షరమైన నాతని కనుగొలకులగానరాదు. ఆతని కన్నీళ్ళెవగ కెప్పుడో దినములకు బూర్వమే యింకిపోయినవి. మరియొకపరి నాతడు సందర్భరహితముగ నదేపనిగ వెఱగునవ్వునవ్వుచుండును. ఇది యాతనికి సహజమైపోయినది. ఆతని గాలచక్రమీకీర్తిగ దిరిగిపోవు చున్నది, దాని నడ్డుకొను వారెవ్వరు?

నేడుదయమునుండియు నాతడు బూర్వాపరసంకోచపరివాహమున బడి, కొట్టుకొనిపోవుచుండెను. ఒక్కొక్కసారినాతడు బిగ్గరగ బాలుని గతి యేడ్చుచుండెను. కరయుగమ్మున శిరము మోదుకొనుచుండెను. ఆతని నోదార్చువారెవ్వరు? ఆతని రోదనధ్వనులతో నామ దిన

మంతయు బ్రతిభ్వసించుచుండెను. పాలి యూమాత్రమొప్పటి వలెనే యాతని కాహారమిడి "బాబా! ఎంతనియేచ్ఛాదప్పి? ముసలిప్రాయము సొమ్మసిలిపోయెనప్పు. ఎంత యేడ్చినను లాభమేమైనను నున్నదా? ఊరకుండుము"మని మూమూలుపాటినప్పగించి తనుదానినిబోయెను. ఇది యూమెకు నొక్కొత్తగాదు. ఈతని యేమ్మలును, నెడిగినప్పుడులును, యూమె కభ్యాసమునుగాపోయెను. ఇపుడు వాని యుదాసమెకు వింతలేదు. ఆతడిట్లే యేమ్మచుండెను. నిశ్శబ్దముతో యతో, మొగిలి పడు నాతడినమున నొకకణమైనను మిన్నకలేదు. దాని గిన్నెలో నూడ్డనైనలేదు. పాలియూ భోజనపాత్రి నెప్పుడంచెనో యది యట్లే బడియుండెను.

సాయంసమయము గానచ్చినది. బాల్రిభోజనమును పాలి యూ సంటయింటసిన్నహరచుచుండెను. నృసింహరామోజీ మధ్యాహ్నమునుండియు నెండేగనోగాని, యిపుడాతడు దిరిగివచ్చి పీఠతిలుపుగొట్టుచుండెను. పాలియూ బోయి యూతనికి తలుపుదెరచి, మరల దనపనులయిం నేగెను. నృసింహరామోజీ, వెనుక నొకి నూతన పురుషుడుతో లోనబ్రవేశించి, కివాటము వెన్నుకోయట్లు బంధించి "రండు బాబా!"యని యూగంతరుని హెచ్చరించి, జీవనాథునిశయనాగారముబ్రవేశించెను జీవనాథుడు వీరిని జూచెనో లేదోగాని, యెప్పటియట్లు దన నోదనము నాగించుచునేయుండెను. నూతనపురుషుడు పాపము సరలహృదయుడు పగుటంజేసిగాబోలు, యూతని విపరీతచర్యలకాంచి, కనులు నొకటి రెండుసుర్యాణులరాల్చెను. నృసింహరామోజీ యది గాంచి యుండలేదు, అతడు జీవనాథునిమంచమునదరిజేరి మోకరిలి, యూతనిజెవికడమోము జేర్చి "బాబా! చూడు బాబుగారిని దీసికొని వచ్చియున్నాను. ఇదిగో వారందుండలచియున్నారు. ఒక్కసారిలేచి కూర్చుండరా?"యనియు చుక బిగ్గరగానరచెను. ఈపలుకుల నేచివిశేషమున్నదోగాని జీవనాథుడు సత్వరమ జెలివొంది, కనులకుడిచికొనుచు, సుధ్ధపురుషుడీనిభంగి నొక్కయుదుటనలేచి మంచముపై నొరిగ్గిక్కానీనుచు "వచ్చితివా

బాబా? రా—తండ్రీ! యిలా నాప్రక్కనుకూర్చో— ఎంతపుణ్యదినము యిది? రా, బాబూ! నాప్రక్కరా" యనుచు నాతనికిస్థలము జూపి, యొక్కవెడగునప్పుడనవ్వెను. ఏలోకోనాపూర్వపుణ్యనికనుల సవిరళాశ్రుధారలు గారుచుండెను. ఆతడు జీవనాథుని పల్కులాలింపని వాని వలె నిశ్చేష్టుడై విలపియుండెను.

అంత జీవనాథుడాతని హస్తముబట్టి చేరువకు దీసికొనవెంచి, వేనబోయిమరల మంచముపై కూలబడెను. రామోజీ చూతాని బ్రతికొనినగాని లేకున్న నాపాపుడు నాతడు గోడపైబడి, కఠినా ఘాత మొందు దినవలసిన వాడే.

ఇంతలో నాగంతకుడులికిబడి, తన స్థితికితియు లజ్జించి, కనుల చేలాంచలమున దుడిచికొనుచు నాతనిప్రక్క నాసీనుడై, ఏమి లకు విలిపించితిరి బాబూ?"యని మెల్లగనవనెను.

శివ:—"చెప్పచున్నాను బాబూ! కొంచెమోపికబట్టుము. చాలా ఆయాసముగానున్నది. చెప్పవలసిన కథ చాలాయున్నది. రామోజీ! వీధిద్వారము బాధించితిగదూ? రా. నీవు కూడా ఇచ్చట కూర్చో బాబా! నీదర్శనమిప్పుడగుట నాకెంతయో బలముచేకూర్చినది. నేను పుణ్యాత్ముడను తండ్రీ! నీకు నాయందెంతో ప్రేమ. ఏమి చేయను? దైవఘటన. అయ్యో! కూతురా!"యని రెండుచేతుల ముఖముగప్పుకొని యబలలోలె నాతడు వలవలనేడువనాగెను.

ఆగంతకుడాతని వీపున జేయివైచి "వేల నేడ్చెదగు బాబా! అయినదేమో యైపోయినది. మనచిత్తముగాదు. నన్ను బిలచిన కార్యమేమో చెప్పుము అని బలికెను.

ఈయాగంతకుడీవరకు మనకు గృతపరిచయుడగు నారాయణ చంద్. ఈతని చరిత్రపాఠకులీవరకెరింగిన వాడే. ఈతడట్లు బలుకగనే జీవనాథుడు "బాబా! తొందరగా నున్నదా? అవును చీకటి గమ్ముచున్నది. నీవు మరలనింటికి బోవలయునుగదా? సవిలాసముగా నాయింట నీవు రాత్రింబవళ్లు నిలుచుకాలము గతించిపోయెను గదా!

అవ్వను. మన పెన్నిధిపోయి చాలాకాలమైనది. బాబా! మరల మన కష్టదినములు రావుగదా, రావు-రావు. ఎట్లు వచ్చును? అయ్యో! వృథాప్రసంగములతో నిన్ను శ్రమపెట్టుచున్నాను గదా. వినుము. సావధానుడవైవినుము. నాయంకు నీకు గోపమా?"అని దీనముగా బలికెను.

నాథా:—లేదుబాబూ, కోపమెందులకు? చెప్పుము అంతయు జాగ్రత్తగనే వినుచున్నాను.

అంత నామోము నొకవేపునిట్టార్చుబుచ్చి "అయ్యో. ఈతనికి దినదినమునకు పిచ్చి యెక్కువనే పోవుచున్నది. మాట లాకర్ణా, కొకటి సందర్భశుద్ధిలేదుగదా. పాపమెంతవాని కొట్టగితీపట్టినది"యనుచు లవాల్చి విచారింపసాగెను.

జీవనాథుడు మరల నొకసారి బిగ్గరగ నవ్వుచు "దగ్గరిగా రా బాబా! నిన్నుజూడ నాతనయను జూచినట్లున్నది. నాదగ్గరా వచ్చి నీచెప్పినది బాగుగాలేను" యనియెను.

నారాయణచంద్రుడు గావింప నాన్యగ్రహీతుడనైపోసాగెను.

బాబా! అతి నిగూఢతరమగు నొకానొకసంగతి నిపుడు నీకు నేను జెప్పుమన్నాను, గాన శ్రద్ధతో వినవలయునుజుమీ. నాపూర్ణ మగు నేక పుత్రిక మాలతి యకారణ మృత్యువాత బడెనుగదా. ఇంక నాకెందుజూచినను దిక్కెవ్వరునులేరు. నాస్థితియంతయు నీవు జూచుచునేయుంటివిగదా, ఇట్టి స్థితిలో నేనెంతయో గాలము జీవింప జాలనని దృఢముగా జెప్పగలను. నాకు గల వ్యాధియెట్టిదో నేనెరు గనుగాని, నాశరీరమునాతో మనుదినమును గృశించి పోవుచున్నది. ఇంక నేనెన్నిదో దినములు భూమిమీదతో నుండజాలనన్న

యధైర్యము నేను నాకు గలిగినది.

నారా:—అయ్యో! యట్టిల యధైర్యపడవలయుము? చచ్చిన వానితో పనిము జావగలమా? ఏదో దగిన వైద్యకొకనిజూచి యౌషధము నేవించిచూచో మీరుదప్పక జీవించగలరు. దుఃఖముచేసిన్లు గృశించియున్నారుగాని వేఱుగాదు.

భవ:—నిశ్చయమే తండ్రీ! నాదుఃఖమే నన్నింతకుదెచ్చినది. ఇంకనా దుఃఖసముద్రమునకు పారము లేదు. దీనికంటె మృత్యువు దిక్కు వేఱొకటుండదు లేదు. ఏల వ్యర్థాపేక్షనాసము? జీవనమునకు నాకు గోరిక లేదు. నే జెప్పినదేమన? ఇంక నేనేమిచెంపుట దుర్లభము. కాన యని వీడికిని నింక నీవే దిక్కు-నిన్నిన్ని నాచరిత్రగొంత సతో జెప్పదలచుకొన్నాను వినుము. నేనీయూరుజేరక బూర్వము రంగమున నుండి వాడను. అచట నాతనయ నాకు కోరికేశ్వరుని యేక పుత్రుడు సరగిసహాయుడుగాపించి సౌఖ్యవాంఛతో లాలించెను. ఆతడుగూడ నీవలెనే రతిప్రగల్భుడుగానుండు. మాయాదృష్టంబున మేమే యూరనున్నను, మాకు దమ్ముబోలు కుబేరుల యాశ్రయంబులే దొరకుచున్నవి. కాని, యింతలోనో మానాలుకము ముగియుచున్నది. తండ్రీ! చెప్పిన నమ్ముమో లేదో గాని నావనిపిపుడు బకనేల సూర్యుడు గ్రుంకుచున్నది. తెల్లవార చదాన్నమాతను నింటితో నీవు జూచియే యున్నావు. కపుడు నేనెప్పుడేమన. నాయీవదాన్యయు నింతనుండి యు నిపరంబుగాపించుచున్నాను నీవు దానినింకొనిపోయి నాయింకొక్కలాంఛీర్ప వలయును.

ఊన్నస్తుడు, రామోహనీ నన్ను నమ్మినబాలు—నాయాపత్కాలమున నైతము నను వీడక, సకలవిధంబుల సంరక్షించినవాము. ఇంత నమ్మకముగల సేవకునింక వేయిజన్మములకైనను నేనుపాదింపజాలను. కాన నీవు నాయాస్థిలోని రెండువేల సూవర్ణము నీతనికిచ్చి, యీవ జీవము ననుభవింప మనుము. నేడు బోయినను, వృద్ధుడగు నాతని కష్టసుఖము లప్పటప్పట నీవరయుచుండ వలెనుజుమీ.

ఇంక పాలియా యున్నది. ఆమె కూడ నాకు నచ్చిన సేవకురాలు. అమాయకురాలు. ఆమెకీలోకమున "నా" యనదగు వారెవ్వరును లేరు. అందుచేతనే భగవంతుడు మమ్మొల్లర నొక్కచోజేర్చెను. కావ యామె కొక వేయిరూప్యములిమ్ము. ఏమందువు, రామోజీ? నీకు సంతసమేనా?

రామోజీ ప్రత్యుత్తరమీయలేదు. ఆతని మనోభిప్రాయము లెల్ల నాతని యశ్రుజలంబులే వెలిబుచ్చుచున్నవి. ఇంతకన్న నాతడు జెప్పనదేమి? మరల జీవనాథుడిట్లు జెప్పదొడంగెను.

"తండ్రీ! ఇంకొక్కటి జెప్పుచున్నాను. ఏకాలమందైన, నా యనుంగు గూతుతో సమానురాలగు శ్యామల నీకు గానవచ్చినచో యామెను జేరదీసి, నాచూస్తిలోనియైదువేల రూప్యములామెకిమ్ము. ఆమె జననియే నన్నుంబెంచి, పెద్దవానిజేసినది. నాటి నుండియు వారి సంతతి మాయింటనే గాచికొనియున్నారు. ఈ శ్యామల కొక యన్న యుండెడివాడు. పాపమాతడు బసితనమందే యకాలమృత్యు వాతంబడిపోయినాడు. ఈ శ్యామల మాయింటనేబుట్టి, నాతనయతో సమముగ బెరిగినది. వయసున గొంచెము పెద్దదైనను, యిరువురు నక్కచెలియండ్రాయనిలోకము బెరగందుచుండెడిది. కాన నాకో రెక్క ముఖ్యనుగా దీర్ఘవలయుజుమీ.

ఇంక మిగిలినది రెండులేల రూప్యములును జరాస్తియును గలవు. దీనిలోనే మృతినొందు తరి నీపాపికి నుచిత క్రియల జేయు తరి నెంతవెచ్చించిన న్యాయముగనుండునో, యంతయే వెచ్చింపుము.

ఇంకొకటి జేయగోరుచున్నాను. దుర్మార్గులెవ్వరో నాయనం గు బిడ్డను వధించి, శ్యామలనుహరించుకొని పోయియున్నారు, కాన నీవు తుదకు లక్షరూప్యముల వెచ్చించిననుసరే నేసంతసింతునుగాని యాహంతకుల బట్టి రూపుమాపి, యింకను జీవించియున్నచో శ్యామల నేరీతినైనను వెదకిదెచ్చి. యామెకాధారొక్కమందింపుము! ఏమీ! లక్షరూప్యములైనను సరే వెచ్చింపుమంటినని నీవు నీలో నవ్వుకొను

చున్నావా? వెఱ్ఱివాడా! ఇంకను జెప్పవలసిన ముఖ్య విషయము నీతో జెప్పనే లేదు."

అనుచు నాతడు బిగ్గరగా నొక్కఁ డెగసినవ్వినవ్వెను. నారాయణచంద్రునకు దేమియు బోధపడకనట్లు జూచుచుండెను. విచారమనమున మునింగియున్న వృద్ధరామోజీగూడ దలనెత్తి చూడసాగెను. అంత జీవనాధుఁడిట్లు జెప్పముసలిడెను.

"బాబా! ఇంతవరకు నే జెప్పవిషయములంగ వింటివి గాని, యికనే జెప్పనది మాత్రము నీవు ముఖ్యముగ గమనింపవలయును జుమీ. ఇదిగో వినుఁ. రంగమునుండి నేనీయూరు జేరుటకొక ముఖ్యకారణముగలదు. అచట నాతనయకొక రత్నవర్తకుని సూనునితో స్నేహమలవడినని జెప్పియుంటినిగదా. ఆతడాతనితండ్రి మరణానన్న సమయమున దాదాపునాల్గులక్షల రూప్యములకిమ్మని యొకరత్నపేటికనుబెచ్చి భద్రముగా గాపాడుమని నాచేతి కొసంగియున్నవాడు. అట్లుదాచనిచ్చుటకొక కారణముగలదు. ఆతని జనకుడు, దన భాగ్యమతించుటంజేసి, యొకయుపపత్నిని బరిగ్రహించి యున్నాడు. ఆకాంతకు పాలకమాతయు, నిజసోదరుఁడునుమాత్రము గలరు. ఆకథయంతయు నిపుడేలగాని, వారుగడుంగడు కూరిరులు. ఎపుడాతని జనకుడు గతింప సంసిద్ధుడైయుండెనో నాటకేయి వారెల్ల రాతనియింటజేరిరి. దాన వారెట్టిద్రోహంబుదలంతురో యని బెగడొంది, యాతడమూల్యమగు రత్నపేటికను మాత్రము గూఢముగ నా జేతనిడి, భద్రముగ గాపాడుమని జెప్పిపోయెను. కానినరితాత్ముడ నైన నేనాపేటికంగాంచి నంతనే దాని నెట్లయిన నపహరింపనెంచి, యనునాటికేయి నెవ్వరి కెరుకలేకుండ రంగమువిడచినరాసరినీయూర పేక్షించికొంటిని. ఇట్టి పాపశీలుడనగు నాకు దగు ప్రతిఫలము బరమేశ్వరుడనుగ్రహించియేయున్నాడు. న్యాయాన్యాయములు భగవంతుని యదిక్కాలు విచారింపబడకపోవనియు, మనుజులు వారి వారి పాపపుణ్యములసాధ్యమగువరకీలోకమున యనుభవింపక దప్పదనియు

నిపుడు నాకు బాగుగ బుద్ధివచ్చినది. ఏమివచ్చిన నేమిలాభము. అయిన జేదో యైపోయినది. నారత్నము నశించిపోయినది. నాబుగరుకొండ బ్రష్టులైపోయినది. చెయిగాలిన పిదప నాకుల బ్బుకొనుట వలన నుపయోగమేమి? చెప్పనదేమన—నిపుడాపేటిక మేడపై నాతనయ శయనాగారమున నినుప మందసమున గ్రిందయరలోనున్నది. బాబా! నీవు దానిని బరిగ్రహింపుము. నీజనకుడు గూడ రత్నవర్మకుడగుట దాన మీకెంతయో లాభము గలుగనచ్చును. కాని, యాపిత్తను తయు నీపు జేర్చి హంతకుల జాడలగనుటకు వెచ్చించినది పోను, మిగతధనముతో నాయనుంగు మాలతిపేర నొక ధర్మశాలను నిర్మింపుము, ఇది నాముఖ్యప్రార్థన. బాగుగ వింటివా?"

అనుచు నాతడొక నూర్రూడుబాలక మంచమైబడి మోడన మొనరింపసాగెను.

ఆశ్చర్యభయసంభ్రమము లొక్కమ్మడిగ్రమ్మికొన, నారాయణచందును, వృద్ధరామోజీయు నాముసలి పల్కులాలింపసాగిరి. వినుకొలదిని వారు నిశ్చేష్టులై, శిలాప్రతిమలవలె గదలక యటే నిలచిపోయిరి. కొంతనరకును జీవనాథుడశ్లీయుండి, పిదప లేచి గూర్చుని "బాబా! నామాటలన్నియు ముఖ్యముగా వింటివా? అరొక్కటైనను మఱువగూడదు సుమా నాయనా! నాయాకడసారి కోర్కెలన్నియు దీర్పగల యాపుడవీవొక్కడవే యని యెంచి, యీ యంత్యకాలంబున నీకివాగ్దానంపియుంటిని. ఇపుడు నాతలపై భారమంతయు దిగిపోయినట్లైనది. ఇక నేస్వేచ్ఛగ మరణింపగలను. కాని నీవు శీఘ్రముగా నాపేటికను, ధనమ్మును జేకొనుము. ఇవిగో రండీస దాశములున్నవి. రామోజీ! మెల్లగననుబట్టి మేడపైకొని పొమ్ము. త్వరపడుమని యాతడు దిగ్గనలేచి నిలువంబోయి రామోజీ యాతని బదిలముగ బట్టి, చందుసహాయమున నాసారు సౌధోపరిభాగమున కీడ్చికొనిపోయెను.

ఇపుడా మేడ యెట్టి స్థితి యందున్నది. వాకకు లెరిగిల

యున్నారు. మాలతి గతించిన పిదప దాసి దోజూడిన వాడెవ్వనును లేకుండుటచే, జూచుటకాస్థలమంతయు ధూళిధూసరితమై, కడుననసహ్యముగా నుండెను. వారెట్లో మాలతి శయనాగారముండెరచి లోన ప్రవేశింపగనే, జీవనాధుని కెక్కడలేని దుఃఖమొక్కసారిగ బొరలి వచ్చెను. ఆతడు శోకాకులబడి, కరయుగమ్మున దలదాచి కొనుచు, భూమిని నేలవణ్ణెచ్చెను. ఆతని యాదీనావస్థగాంచి రామోజీ సహితము గనుల భాష్పకణాబుల బొరలింపకయుండ నేరకపోయెను. ఇంక నారాయణచందమాట జెప్పనక్కరయే లేదు.

ఒకానొక సమయమున నేమందిరము తన సర్వసౌభాగ్యానంద ములకాలవాలమై, భూలోకస్వర్గమువలె వెలిగిపోయెనో, యాగృహ నిపుణు, యెలుక కన్నములతోడను, గబ్బిలపుబెంటలతోడను నిండి, యీచూటకుశ్మశానవాటికనందలపించుచుండెను. ఏశయ్యాజేరి, తానును మాలతియు నొకప్పుడత్యధికానంద కేళీలాలసులంబున నీకులాడికో, యాశయ్య యిపుడు మలినాచ్ఛాదితమై, యట్లీ జూచువారిగుండెలవియజేయుచుండెను. ఒకవంకమాలతి సంగీతపరికరము, లింకొకచెన నొకప్పుడామె యత్యాదరమునకు బాల్పడిన ముద్దులయద్దంపు బిరువయు నిపుడట్లీ భూళిధూసరితమునైబడియుండెను. ఇవియన్నియు దిలకించుచున్న నారాయణచందు గన్నీటినాపుకొనజాలక, వెక్కి-వెక్కి బాలునివోలె నేడువదొడంగెను. పాపము! వారి నోదార్చు వాడెవ్వడు?

కొంతవడి కెట్లో చందు దుఃఖోపశమనము గావించికొని "బాబా! ఏలనిట్లువాపోయెదరు? ఎంత దుఃఖించినను మరల మాలతిమన కంటబడవుకదా. ఇంక నేడ్చిన బ్రయోజనమేమి? ధైర్యము వహించి కర్తవ్యమాలోచింపు"డని నెట్టకేలకు జీవనాధుని దెప్పిరిలి "చందూ! ఇవిగోదాళపుజెప్పులు ఇనుపమందస మీవెరుంగుదువుకదా పదిలముగ దానిందెరచి, యాపేటికంపైకొనుము. అందే లోన నొక చిన్నయరలో గొన్ని బంగారువెండినాణెములును, గొన్ని కాగితము

లును గలసి రమారమి బదివేల చిర్లరయున్నవి. వానింగూడ్చైగొను ము. చీకట్లుగ్రమ్ముచున్నవి. త్వరపడుమన నాతడ్లట్లు మందసముం చెరచి, జీవనాథుడు జెప్పిన యావదాస్తిని రత్నపేటికతో సహా తీసికొనెను. అదిగాంచుచున్న జీవనాథుడు మరల దుఃఖమాపుకొన జాలక గొంతెవడి విలపించెను.

రామోజీ "అయ్యో! తండ్రీ! పండుసుంటి సంసార మీనాటికి భస్మమైపోయినదా! నాయాశాసాధన గాధమునగూలిపోయినదా" యని భోరునఏడ్చెను. తరువాతి వారెల్లరును, యెప్పటియటుబీగములు బంధించి, సాధానరోహణమొనర్చి, జీవనాథుని పడకటింటినేరి. అంత నారాయణచందు "బాబా! ఇక నాకనుజ్ఞదయ చేయవేము చున్నాను. చీకట్లుగ్రమ్మినవి. మీరు స్థైర్యముగా నుండుడు. నేడటి నుండియు నేనైనసాహసము నేమింపుడు. అందులకుదగిన ప్రయత్నమే నొనరింతును. ఉదయమునసే యొకివైద్యునంపగలను. మీరు నిశ్చింతగా నుండుడు. మీ యీధనమంతయు నావద్ద భద్రముగా గాపాడగలను. మీరు త్వరలో స్వస్థతజెందగలరు. అపుడు మీకు మరల మీవైకమంతయు సమర్పింపగలవాడను. ఇక నేబోయివచ్చెదను." యని బలికెను!

జీవన:—చంద్! నీకింక నీపిచ్చిభ్రమ వదలనేలేదా? నాకొక్క మందులునువలదు. ఇంక నాయాయువు దినములపై నున్నదని నే నిశ్చయముగా జెప్పగలను. కాన, నాయారోగ్యమునకై నీవెట్టి ప్రయత్నములును జేయనవలదు. నేనెంత త్వరితముగాబోయి నాచిన్ని మాలతిని గలిసికొందునా యని, యనుక్షణమెదురు జూచుచున్నాను. ఇంక నీవీధనమును మరల నాకీయనక్కరలేదు. కాని నాకొడసారి పార్శ్వసలమాత్రము నెరవేర్చి మరలమరల బ్రోద్భించుచున్నాను. నీవు మాత్రము బ్రతికినమొకపరివచ్చి ననుజూచి పోవుచుండవలయును. ఎపుడీప్రాణవాయువు లెగిరిపోవునో జెప్పజాలను. ఇంకనాకెవ్వరును దిక్కులేరు. రామోజీకడువృద్ధుడు. ఆతడొక్కడును నేమియుజేయ

జాలము అంతగా నత్యవసరమగునేని, నేనే నీకు వాగ్దానంపగలను. ఇక సీపుబోయిరమ్ము. నాతీరికసమయమున దినమొకసారి నన్నుజూచి పోవుట మరవవలదుసుమా. జాగ్రత్త. చీకటులలముకొనుచున్నవి. ధనమంతో బోపుచున్నావు. భద్రము ఏడేని యొక గుర్తుపు బండిని మాట్లాడికొనిపొమ్ము. నాపలుకులుమాత్రము మరువకుము. ఆయ్యో అంతయు నేటితో చేరిపోయినదా?

అనుచు నాతిము గొల్లున నేడువసాగెను.

నారాయణదాతనినూరడించి, యనుజ్ఞగొనివెడలిపోయెను రామోజీయాత్రని ద్వారమువరకును సాగనంపి, కవాట మెప్పటి యట్లు బంధించి లోనికిబోదాను.

౧౧

కాంఫూట్‌నందే నాస్త్రక్షాణ పరాయణాయు, భక్తసంరక్షణీయు మహాశక్తియునగు కాళికాలయమున్నది. దానినే యూఫుల్లమున కా నామము గలిగినది. ఈయాలయముదాటి కొంచెముదూరమేగిన నట నాల్గు బాటలుకలయుచున్నవి. ఇందొకబండ్లదొడ్డి యందొకమూల జట్కాలును, నెద్దుబండ్లను, మోటారులును, మున్నగు వాహనము లనేకము లెల్లవేళలను నిలచి, బాటసారుల ప్రయాణములకై సిద్ధమ్ముగాయుండును. ఇందెల్లపుడును బండివారల కేకలతోడను, పక్షుకుల భేరములతోడను వృషభములరంకెలతోడను, హాయహాయిలతోడను భూనభోంతరాళములు మారుమ్రోగుచుండును. బండి వాండ్రొకొక నిమిషమైనను దీరికలేక, బట్టణమున నేదేనియొక భాగమునకు బ్రయాణము గలుగుచునేయుండును. కలకత్తానుబోలు మహాపట్టణ మున బాటసారులకు గావవయేమి?

చీకట్లు దశదిశలను గ్రమ్మి యొకగంటకావచ్చినది. పురపాలిక శుద్ధసంఘము (మునిసిపల్) వారి ధర్మకార్యదీక్ష నెల్ల నందందుగల గృష్టిదీపపుగాంతులు జాటుచున్నవి. బహుళపక్షము. ఆకసంబున దారకాగణంబు మినుకుమినుకని వెలుంగుచు, దను శక్తి కొలది దమోసంఘమును దరుముచునే యుండెను. అయినను దనకుటిల కుంతల జాలము దశదిశలను బర్వ, భయంకర వదనగహ్వరము చెరచికొని యొక్కమ్మిసి గాలచక్రమును గబళించుచున్న యా తమోదేవత, కుటిలమార్గావరోధముంజేయ మిట్టి బొక్కల గిమి యని నెంత?

అప్పటియొక గారికాలయముందాటి బ్రహదాక్షకిష్కనొకయువకుడు జేతనొక చిన్నమూటబట్టి "బండీ—బండీ"యని రెండు మేకలు వెంబడి తోడనే బయలుదుగు—నూర్వురు బండీవాతనిబట్టి జేరి, చేతమూట నొకడూడదీసికొనుచు, వాతని జేతులబట్టి కొందరీడ్చికొని పోవ్చుచు, భుజమున నున్న కీయ మొకడులాగుచు, "బాబూ! నాబండీ—నాబండీ బాబూ—నాగుట్టు యేలాగుందో చిత్తగించండి. నిమిసంలో వ్వలు గాడీని మించిపోవాల—ఆగ్జిగ్రం జేయ్యకు బాబూ నాది—లోనపడపుపు నేసుంది, దయచెయ్యండిబాబూ—ఈబండి నెక్కండిసార్వమీ! కిరాసా తమ చిక్కి, నేనేమి యపుగను" యనుచు నీకీటిగ బెట్టగోలజేయ సాగిరి. వారిని వారించువారెవ్వరు? పాపమాతడెరివరి బండి నెక్క గలడు? ఒకనివద్ద దనమూటయున్నది. ఇంకొకనివద్ద దనయుత్తరీయ మున్నది. కొందరాతనిబట్టి యాడ్చికొని పోవుచుండిరి. ఎవ్వరి శకట మాత డారోహింపవలయును?

ఇంతలో మోటారులు నిలుచు స్థలమునుండి యొకపూరుషు డరుదెంచి "సాబ్! ఎక్కడికి దయచేస్తారు తమరు? మోటారు సిద్ధ ముగా నున్నది. ఈచీకటిలో సర్దంటుగాపోప్రటయుత్తమము. సెలవా? తారు స్టార్టుచేస్తాను. దయచెయ్యండి"యని సవినయముగాబలెక్కను.

ఆతని మేనించుక చామనచాయ గలది. నిడివిపాటిగడ్డము.

మహమ్మదీయసుస్థుల నాతడుధరించియుండెను. రమారమి ప్రొదపు గుల చిల్లరపొడపుండును. చూచుటకు ముప్పదియేండ్లు యువకునివలె నుండెను. తిలపై జుక్కచుక్కల పెద్దసరిగంచుపాగా చిరీదీపుగాం తిలో మిల మిల మెరయుచుండెను. చూచినతోడనే యాతడొక మహమ్మదీయ యువకుడని దెలియకమానదు.

ఆబాటసారి జీవనాథుని సర్వసంపదను గ్రహించి, చిన్న మూటగాగట్టికొని, గృహమునకు మరలిపోవుచున్న నారాయణచండీ, ఎల్లకేలకాశ్చర్యంలో బుడివానిజేతిలోనుండి దనమూట దీసికొని, మోటారును బోసిస్నేయించి, త్వరితముగ దాసింగొనితేర ననుజ్ఞయిచ్చెను. అమహమ్మదీయుడుగూడ నాతని యాసతో పిసుటయే దడవ్వగ, గాలి చెప్పులు టపటపధ్వనింపుచుర్వ, బిరబిరిదనడకటముకిపకేసి "భాయీ! స్నాస్తచేస్." యని యంటున్న నికొనసితో దెప్పెను. బహుశ నాత డితని భాగస్వానియో తోక, సితనిక్రింద బనిచేయువాడో గావచ్చును.

ఆతడు గాలిమనుజుపగాంచి "మొహిదీన్! వచ్చినాడా? చూచి తివా నేజెప్పిన ట్లయ్యెనది. అన్నిటి నేనుగడుజాగ్రత్తగనేవిని విన్నుగాను దెమ్మని జెప్పితిని. చూచితివా? ఎంతపదిలముగ, నెతిచురుకుగా బనిచ్చెదనో? నీయిష్టము. ఇంకొకమాట్లు. దగ్గరగా రా" యని నిలచి, యెప్పుడును విసకుండ నేమో యాతనిచెవిలో రహస్యముగా జెప్పి "ఖుదీ—స్తా స్తు చేస్" యనెను.

తోడనే యాతడొప్పుగాపింప నిగుప్పుగు నందానీయుటై నారా యణచండుకడకాబాటసారిదెచ్చి నిలిపి "సార్! దయచేయుము. ఎక్కడికి బోవలెనని యాజ్ఞ" యని ప్రశ్నించెను.

నారా:— బోబజారునకు బోవలెను. రన్నివన్నకులు-గోపాల చంద్‌గారి మేడకు బాడుగ నేమి దీసికొనియెదవు?

ఒకడు:— బాడుగ కేమున్నది సార్? రమవంటి ప్రభుప్రుల కడనా మా బెరములు? ఏలినవారి చిత్తానుసారమే నడచుకొందుము. లోనకు దయచెయ్యండి— భాయీ! చూస్తావే? మొగ్గలాగ భాబూ

ఈ మాటనందుకొని గాడి తలుపు తెరుచు"మని చుచోదకుడుబల్క-రెండవవాఁడట్లే గావించెను.

చూదు బండిలో వెనుకభాగమున నాసీనుఁడై "మాటనిలాపే డైవర్. ఇక్కడపెట్టకు టగాను. ఎంత శీఘ్రముగా బోనిచ్చెదవో? యినాఁ లభించునులే" యనుచు దనమాట దీసికొని ప్రక్కనిడి కొనియెను. డైవరు "చిత్తముప్రభూ! అయిదునిముసములలో తగుని నింటికిఁ దీసుకొనిపోతాను. చూఁడండి తమదయమాత్రం ఉండాలి. అంతే" యని బండిని విసచిపెట్టెను.

కారు వాయువేగమున వీధులదాటిపోవుచుండెను. క్రమముగా వది వంశతలాశ్చేరెను. ఇది దాటినచో బోబజారునకుపోవును. కాని చోద్యము-మోటారు బోబజారుదోపినబోవుట లేదు. లోనగూర్చొని యున్న నారాయణచందుగూడ దానింగమనింప లేదు. అతడు దిక్కుల కరంబుపై శిరంబు నానుకొని, యేమేమో దీర్ఘాలోచనలలో మునిగి యుండెను—

కారు వాయువేగ మనోవేగముల బోవ్రచు వంశతలా సమీక్రమించి, ధర్మాహాట్ వీధిగుండాబోయి, బాడన్‌వీధినిగూడదాటి, క్రమక్రమంబుగా జోడాబాగాజేరెను. కాని యిప్పటికైననాడైవరు, తాను బోబజారునకేగుదోడ్త దాటివచ్చితినని గుర్తించియుండలేదు. కారణమేమి? అతడాపట్టణములగల మార్గములెరుంగడా? లేక నెరింగియే నేడైన ద్రోహముండలంచి యట్లు మార్గముందప్పించెనా? ఒకవేళ నాతిమ మరచినను, యీతని సహాధ్యాయుడగు నారెండవమానిసి స్థయిన నెరుంగడా? లేక నీయిరుపురుగూడ ద్రోహులేనా? ఏమో? యెట్లు దెలియును?

మోటారు గర్వితక్రమంబుగా గంగనొడ్డున గల విశాలమగు బాటఁ బోవ్రచుండెను. బాటకుగుడిపక్కనే ముల్లోక పావని యగు గంగానది ప్రవహించుచుండెను. ఆనదినుద్భవించు భీకరతరంగ మాలిక లొడ్డున రాయుచు నిశ్శబ్దముగానున్న యాస్థలమున భయం

కరనాదము లుప్పతిల జేయుచుండెను.

నారాయణచండీధ్వనినాలించి, త్రుళ్ళిపడి యాపక్కజూచెను తోడనే యాతడొక్క యురుటన నాసనమునుండిలేచి "డ్రయివర్, డ్రయివర్! కారునాపుము, మనము మార్గముదప్పిపోయితిమి. ఎంత పని చేసితివి? ఇంతమాత్రము జూడవలదా? ఏమిఘనబడదా?, ఇంకను బండి నాపవేల?" యని నాతనిపీపుపైగట్టిగ దట్టసాగెను. కాని యా డ్రయివరాతని పల్కులవిపించుకొనినట్లులేదు. బండియాగుటలేదు. అదియెప్పటియట్ల మహావేగమున బోవుచునే యుండెను.

'ఏమి? వీరి విపున దట్టుచున్నను నాపల్కుల వీరాలించుటట్లు లేదు? వీరుదప్పత్రోవగియెడలెయింగిక మైకమునవుంటిరా? గాకవీరే మైన ద్రోహముందలపెట్టిరా? అయ్యో! నైవమా! ఏగెవ్వరో. నన్నెం దుల గొంపోవుచుండిరో గదా? ఇంకనాకు దిక్కెవ్వరు? ఇంకెవ్వరి సహాయమపేక్షింతును? వీరేమి చేయనుంటిగోగదా? డ్రైవర్! డ్రైవర్! ఓ డ్రైవర్ ఏమివీరెంతపిలచినను బలుకరేమి? నిశ్చయముగా వీరేదో ద్రోహముదలంచిరినుట సిక్కము. ఎంతదాగి యున్నను నొడలిపై గొల్చున్నను దేరిచూడనైన జూడకుందురా? అయ్యో! అయ్యో! ఇంకనాగతియేమి"యనుచు నాతడు బోనున జిక్కుపడిన వ్యాఘ్రమువలె, లేచుచు,గూర్చొనుచు, బిగ్గరగావారింబిలచుచు, బరి పరి విధంబుల యాతననుభవించుచుండెను. కాని యాతని మాట వినువారెవ్వరు? ఆతని యాజ్ఞల బాలించువారెవ్వరు?

మోటారింకను మనోవేగమున బోవుచునేయున్నది. తుదకాత డోర్వజాలక "బాబూ! డ్రైవర్‌సాబ్! నీకు నమస్కారము తండ్రీ కారు నాపవేమి? మనము దారితప్పిపోతి"మనుచు నాతడు వెనుక భాగమునుండి యంత్రమున్నకడకొక్కయురటున లంఘించి డ్రైవర్ జేతనున్న చక్రమును గట్టిగబట్టి, యటునిటు ద్రిప్పసాగెను.

ఇదియంతయు జూచుచున్న మొహిదీనాతని నమముదనరెండు చేతుల గట్టిగబట్టి వెనుకకొక్కత్రోపుదోసెను. క్షణములో రెండవ

వాడుగూడ గలసి కూడెని నట్లీగూలనైచెను.

మోటారిష్టమువచ్చినగతి బోవుచుండెను. ఎవ్వరుగూడ దానిని సరియైనమార్గమున బెట్టలేదు. చందును లేవనీయకుండ నిసువుసను గట్టిగనదిమిపట్టియుండిరి. అంత దొలుతటి మహామ్మదీయ యువకుడు జేబునుండి యొక పిస్తోలునుదీసి చూచుముఖమున కెదురుగ నిలిపి "ప్రభువుగారూ! జాగ్రతి. మీబలము జూప బ్రయత్నించితు రేమో? బక్కయంగులనైనను లేవ జూచినచో నిదిగో—యీగుండు తోడనే నీవక్షము దూసికొనిపోవునట నిశ్చయము. కదలకుడు"అనుచు పిస్తోలు నాతని వక్షమున నిలిపియుంచెను. రెండవవాడాతని తలబ్రద్దె వెనుకకు బ్రొక్కుచుండెను.

కాలే గతిని బోవుచున్నదో ఎవ్వరును గమనింప లేదు. నిమిషములు మూడు దొరచునంతలో నది యెదురుగనున్న యొక మామిడితోపుకొని. యంత్రమాగిలి, వాయువేగముస వెనుకకిరిగి రోడ్డునుండి క్రిందకు దిగుము మూడుసారులుండొరలి గుగాహత్యావాహమున బడిపోయెను.

౧౧

మోటారుయొక్క వెనుకచక్రములును. నీటముంచి యుండెను. ముందటిభాగముమాత్రి మొండున నేటవాలుగ బడియుండెను. యంత్రమాగిపోయెను. బండిరోడ్డుపైనుండి దొరలుసమయమున యండ్ర ముప్పరును చెరియొక ప్రక్కకుబడిపోయిరి. చందునకు శిరమున గటినతరశిలాఘాతమొండు దగులుటంజేసి యాతడట్టి నేలన్ బడి తెలివిదప్పిపోయెను. ప్రాయవరకు నామహామ్మదీయుడొకప్రక్కకు గంతుపైచిసను యాతనికిగూడ గాలువిరుగకపోలేదు. మొహిసీను

నకుగూడనకినములగుచెబ్బలే దగిలియుండెను. కొంతవడికాత్మోయివగు బుజియున్న మొహిదీను లేవనెత్తి "ఏమి భాయీ? నీకు కఠినములగు చెబ్బలుదగుల లేదుగదా? నాకు కాలుజ్జైమాత్రము గట్టిచెబ్బదగిలినది. ఎట్టయినను మనమింక దడియరాదు. ఈతడొడ్డులిప్పెచెలివి పిప్పియున్నాడు. పదిలముగ సీతని మేల్కొల్పి పడవేయవలెనుగాని ఇందే విడచిపోయినచో పాడము! ప్రాణహాని గూడ గలుగవచ్చును. అదినాకిష్టము లేదు. ఏమనుకున్న? వెటనే యీతని ముఖమున గొప్ప నీళ్ళజల్లుము. దానినాతడు మేల్కొనవచ్చును. శీఘ్రముగాగానిమ్ము."

మొహ:—గుహా! మనకు గావలసినదేమో మనచేతబడినది ఇంకా చితాభ్రం చచ్చినదేమి? ఇతనితో మనకికనియేమి? ఎన్నటి లేసి కిరణ నేడిల సీతపైన గలిగినది?

ప్రియ:— అట్లుకాను భాయీ! నేచెప్పినదిసినుము. మన కార్యము సుసంపన్నగ జక్కబడినది కినుకే యీతని ప్రాణముదీయుట మన యుద్దేశముగాదు. విషాక్రాంతముగా సీతని నేల జంపనలయును ఇంకను సీతడొదయున్నచో శీతిమున బలముగుగాయము దగులుటలు చేసి చెలుకి వేసమరశించిసను మరశింపవచ్చును. దాన మనకెప్పుయో మాప్పిలు వాటిల్లగలవు. మనవాటకాంతమింతటితోగాగూడదు. కావ వేగముగా దెలివివచ్చునట్లు చూడుము.

మొహిదీను దోడినే గొన్నిజలములగొనిచ్చి యీతని ముఖ మునజాలువారు నుత్తరీయమునుదిడిపిపైచి నోటగొన్ని నీళ్ళుజల్లెను. కొంతవడికాతడు గనులువిచ్చి దిక్కెల్లను గలయజూచి, తా నెందున్న దియు నెఱుగజాలకి మరల గనులమూసికొనియెను. మొహిదీను గొంతవడి శిశిరోపచారములజేయ నాతడుకిబూర్తిగా మెలకువగలిగెను ఆంత నాతడు గనులవిచ్చి యెదటనిలచియున్న యీయిరుప్రు హంతకుల గాంచి భయమున నొక్కకేకవైచెను. ప్రియనాతని జేరి అయ్యా! ఇపుడేమియు మాట్లాడవలను. మాట్లాడిన నాయాసము గలిగి ప్రాణముగూడపోగలదు. జాగ్రత్త. బలమగు గాయములచే

నీశరీరమునిండియున్నది. కాన గొంతవరకు శ్రమదీర్చుకొనదలము గా నిల్లుచేరుకొనుము"అని హెచ్చరించెను. పాపమాతడట్లే కొంతవరకు మాట్లాడక బడియుండెను. అప్పటికాతనికి పూర్తిగా మెలకువ గలిగి నది. కడచిన పరిస్థితులన్నియు నొక్కసారి నాతని మనమున మెరసిపోయినవి. భీతిచే నాతని యొడలెల్లను వడక సాగినది. కొంతవడి కాగజెట్లో ధైర్యమూని లేచి కూర్చుని "అయ్యలారా! మీరెవరు, నన్నేల నీరీతి నకారణముగా బాధబెట్టుచున్నారు. నే నెన్నడునుమిమ్మెరుంగనే. మీకేనేమియపకార మొనర్చినాడను. దయ యుంచి నాధనము నాకొసంగి ననువిడచిపెట్టుడు. మీపాదములకు మ్రొక్కుచున్నాను"నని కడుదీనముగా మొరవెట్టెను. కానియాతని మొరలాలించువారెవ్వరు? డ్రాయివరాతనిజేరి "అయ్యా! మేమెన్న గో దెలిసికొనుట నీకనవసరము. ఒకవేళ కాపని దెలియబ్రయత్నింతు వేని నీవుజన్మమున దెలిసికొనజాలవు. ఇపుడు నవు గొనిపోవుచున్న ధనము మాయది. ఇది కొంతకాలమొక ద్రోహి చేతంబడి మమ్మెడబాసి యున్నది. మరల మాపూర్వ పుణ్యవశమున మాచే జిక్కినది. కాననిన్ను హింసించుట గాని వధించుటగాని మాయుద్దేశ మెంతమాత్రమునుగాదు. ఇకమమ్ముగూర్చి నీవెరుంగనలసినదింతియే నీవు నీయిచ్చవచ్చినరీతివి బోవచ్చును. ఒకవేళ బోలీసువారిజేరి మమ్ము గనుగొన బ్రయత్నింపకుందువు గాక మీరేగతిదప మొనర్చి నను మరల మమ్ముగాంచుట దుర్లభము. అది మీతరముగానిపని. ఇక నీవు పోవచ్చును. మొహిదీన్! చూచెదవేల?" బుడినియొడ్డున జేర్చి యుదేమిపోయినదో శీఘ్రముగా జూడవలయును. ఆలసించిన ముప్పు దప్పదు. రమ్మ"ని వారిరువురుంజేరి, శక్తిగొలదిగ బ్రయత్నించి బుడిని యొడ్డునజేర్చిరి. పిమ్మట దీపమువెలిగించి, దాని సహాయమున యాత్రమున నేమి పడియెనో గనిపెట్టి తోడనే మరమ్మత్తు జేసిరి. ఓమున ఢీకొనినను యాత్రమంతగా జెడకుండుటుజేసి వారంత లోనే యించుమించుగా దానిని యధారూపమునకు దేగలిగిరి. ఇం

నకును ధైనము వారిపట్ల ననుకూలత చూపుచుండెను. ఇక మనుజ మాత్రులెవ్వరడ్డుకొనగలరు?

అంత నిరువురుండేరి బహుళతరప్రయాసమున నాశకటమును దోసికొని గోడ్డుజేర్చిరి. యంత్రము యథారీతిగ బనిచేయుచుంటచే వారి ప్రయాసంబము మిన్నుముట్టెను. ఇంక క్షణములో మోటారు గతి లుటకు సిద్ధముగనుండెను.

అంత నారాయణచంద్రుడెట్లో కాళ్ళీడ్చుకొనుచు, బండికడజేరి, "ఓయ్యాలాగా! ఆధనము నాయదిగాదు. దయయుంచి నన్నురక్షింపుము. మీకు నలసిన ధనము నేనీయగలను. నాతోడ నిపుడే దయ చేయుము. ఆపేటికినుమాత్రము నాకిచ్చివేయుడు. ఏలనిట్టియన్యాయమున కొడిగట్టికొనెదరు? రక్షింపుము. మ్రొక్కుచుంటి" ననుచు భీకరగా నేడుచసాగెను.

నెహి:—"వెఱ్ఱివాడా! ఆధనము నీదికాదనుసంగతి మేమే జెప్పియుంటిమి. అదిమాది గినుకనే మేము దీసికొనసాహసించితిమి. అందన్యాయమేమున్నది? పొగు—పొగు. బండివిడుపుము. లేకున్న నది కదలినచో మరలనీవు పడుట నిశ్చయము. ఈసారి మృత్యువు దప్పదు. పొమ్ము"

అనుచు నాతని చేయిబట్టి దూరముగా దోసివైచెను. పాప మిక నాతడేమి చేయగలడు. ఆతని కష్టపడువారెవ్వరు? చుట్టు ప్రక్కల నెందైనను జనసంచారములేదే. అనిర్జనప్రదేశమున నాతని దీనాలాపము లాలించువారెవ్వరు?

బండికదలిపోయినది. క్షీమముగానది వాయువేగమున బరువు లిమిచు దృష్టిపథమునుదాటి పోయినది.

చంద్రుడు నేలపైగూలబడిపోయెను. ఆతనికీప్రపంచమంతయు దిరిగిపోవుచున్నట్లున్నది. శిరమునుండి రక్తధార లవిచ్ఛిన్నముగా గారుచునేయున్నవి. ఆతని వస్త్రములెల్లను రక్తసిక్తములైపోయినవి. తల ప్రేయివక్కలగు చున్నట్లున్నది. ఆయాసమంతకంత కధికమగు

చున్నది! కనులు జీకట్లుగ్రమ్ముచున్నవి. ఇట్టికష్టకాలమున, నీనిర్జన ప్రదేశమున, నీనిశాసమయమున నాతనికిందోడ్పడు వారెవ్వరు?" హా పరమేశ్వరా! ఎంతటికష్టము సంభవించినది? ఈదుర్ఘటనెవ్వరో గదా? మరణాసన్నుడగు నానిర్జీవ జీవనాధుడు దన యావదాస్తిని నాచేత నేలబెట్టను? ఇంతధనమును గాపాడ నేనేల బూనుకొంటిని? అయ్యయ్యో! ఈహంతకులు మాకార్యక్రమము సఫలము ముందుగా గనిపెట్టి యిట్టిమాయోపాయమునుగావించియున్నారు. నేనాధనమును గొని బండికెక్కి యటకేగుదెంతునని వాసముందుగనే నిశ్చయించుకొని యున్నారు. అయ్యో! ఎంత ఘోరము సంభవించినది? అంత్యకాలమున నామదుసలి కోడినకోర్కె లింకెట్లు దీర్చగలను? వందలుగావు, వేలుగావే? నాసుపదసంతను ధారవోసినను వాని ఋణముదీరునా? శేషాతడాగోగ్యవంతుడై నాధనము నాకిమ్మని యడిగిన నేమి సేయగలను? అబ్బా! యీగాయముల బాధసహింప నాతరముగాకున్నదే ఇక నాజీవితావస్థయే సందేహముగానున్నదే. అయ్యో! ఎట్టియనలిసేరిన బాగుగనుండునుగదా? ఒక్కయడుగైనను వెట్టశక్తి లేదు. ఇంకెంటికి బోగలను? ఇక నాకెవ్వరుదిక్కు? పరమేశ్వరా! ఒక రక్షకభటుడైన నీదారిని రాడే, వచ్చిన నాతనికీచరిత్రనంతయు జెప్పి నిశ్చింతగా ప్రాణముల విడచియుందునే. ఆయ్యో! ఈదుర్ఘటనెవ్వరో? యేయీరి వారలోగదా? అంచొకనిపేరు మొహిదీనని వారి సంభాషణవలన దెలియుచున్నది. ఆతడు మహమ్మదీయుడై యుండును. రెండవవాని వేషభాషలజూడ నాతడుగూడ మహమ్మదీయుని వలెనేయున్నాడు. కాని యాతనిపేరేమో దెలియుటలేదు. మొహిదీనాతని "గురూ" యని యొకటిరెండు సార్లుపిలచుటవింటిని. ఆతనిపేరు గురునాథుడా? గురుకులుడా? గురుచరుడా? ఎవ్వరో? తలిసికొనిజాలను. లేక నీదొంగకాపోపిడిగాడు గురుడేమో? అయిన గావచ్చును. వారెవ్వరనిజెప్పగలను? బండ్లదొడ్డికడ దీపపుగాంతిని జూచునపుడు, కారు నంబరు "M 0026" యని జూచి యున్నాను.

ప్రహరీ యీసంగతిముఖ్యమైనది. దీనిని మరువగూడదు. ఎంతమాత్రమును మరువగూడదు.

"M 0026_ M 0026_ M 0026"యనుచునాతడక్షరకోడ్ పై బడిపోయెను—

౧౨

తెల్లవారుచున్నది. చెట్లపై గూండ్లబక్షులెల్లను "రెపరెప" రెక్కలగొట్టుకొనుచు, మేలుకొని మృదుమధుర కంఠములెత్తి కలస్వనంబుల ప్రభాతగీతములపాడుచు, బురజనుల మేలుకొపుచున్నవి. గంగాతరంగంబులందూగుచు, నవవికసితకుసుమ సౌరభంబులంగొని, మలయసమీర కుమారుడల్లనల్లననరుదెంచుచు, చేయెల్లను దన కిదనమున నలసి, యొకరినొకరెరకబాయక, హాయిగసయ్యాల వీడక. నిదురించు మిథునంబుల మేనికెంతో సౌఖ్యమొనగూర్చుచుండెను. భుజముల నాగళ్ళనెచికొని, యెద్దులజతల దోలికొనుచు, పొలముల కేగు సేద్యగాండ్రును, యుదయమాదిగ సాయంతనము వరకును మేనువంచి, పలుగిష్టములకు లోనయి పొట్టకూటికై పాటుపడనేగు కూలీలును, నక్షత్రముల దృశ్యముగాకుండగనే సంధ్యావందనాది క్రియలనిర్వర్తించుకొని, యగ్నిహోత్రాది విధులంబొసగబూజింప నలవాటుపడిన శ్రోత్రియజనంబులుందక్క తదితరులెవ్వరును బుర మున మేల్కాంచియుండలేదు. అపుడపుడేయంతాల్రయములన్నియు భోరున ఘోషింపుచు, గూలీల నాహ్వానించుచున్నవి. వృద్ధులగు స్త్రీపురుషులు గొందరపుడపుడే ప్రాతస్స్నమముల నేకరువుపెట్టుచు, జేతుల నిత్తడి, తామ్రపాత్రల నిడికొని, ప్రాతస్స్నానార్థము గంగా ఘట్టముదరి జేరుచుండిరి.

పరులేరైన దమ్ముంజూతురను సిగ్గున దలల మేలిముసుంగుల

నిడి విటులెల్లరును వడివడిసందులబడి జనుచుండిరి "మేనికొక్కింతయు గష్టములజెందసయక బితార్జితధనంబుల నిచ్చానుసారంబుగ వెచ్చింపుచు, మదమున విహరింపుచు, మైకమున నొడలెరుంగకనిద్రించునో మందమతులారా! ఇకనైనను మేలుకొనుడు, మేలుకొను"డను గతినందందు గృకవాకంబులెలుగెత్తి గూయుచునే యున్నవి.

అట్టియెడ గంగాఘట్టమున నొక వృద్ధమారువాడి గంగాస్తోత్రమును బఠింపుచు, ప్రాతస్నానార్థమేగుచుండెను. అంతనాతనిపదరుస కేదో మెత్తనివస్తువొండు దగులుటుజేసి యాతడు రెండడుగులు వెనుకకువైచి, మరల ముందున కరులెంచి యాపదియున్న దేమోయని బరికింపసాగెను. రాత్రిహాంతకులచే వంచింపబడి, మోటగు నుంచి పడునపుడు కఠినతరాఘాతములుమేనదగులుటుజేసి, యవసన్నుడైన నారాయణచందే యీగతిబాడపైబడియుండెను. ఆతనిపాదమాతని మేన బడినను యాతడు దెలివొందలేదు. ఆతడు జాలగడస్సియుండెను. శరీరమునుండి రక్తమింకకు స్రవించుచునేయుండెను. దాన నాతడు గడు బలహీనుడై యిపుడు గాఢతర నిద్రావస్థందగిలియుండెను—

అట్లు బాటసారికొంతవడి యాతని బరికించి, తనపాదమునకున్న దొక మానవ కళేబరమనిగ్రహించెను. అయిన నీతడెవ్వడు? ఇందేల నిట్లు బడియున్నాడు? ఏతాగ్గుబోతో మైకమునగొడలెరుంగక నీతీరున బడియుండునా? అయినంగావచ్చును. లేక హంతకు లేరైన నీతని దుదముట్టించి యుండిరా? ఈతడు జీవించియే యుండెనో లేదో?" ఈకడపటి యాలోచనమాతనికి దట్టుసరికాతని ప్రాణములు నిలువున నెగిరిపోయి నట్లయ్యెను. ఆతని యాపాదమస్తకమును గడగడవడంకజొచ్చెను. "బాబా! ఇది నాకంటనేలబడినది? పోలీసువారిది గాంచిన నాకొంప కేమిదెత్తురో గదా? వారెంతకైన దగినవారలే. తొలుత నీతడు జీవములతో నున్నాడో లేదో గనుగొనవలెను." అనుచు నాతడాతని మేన జేయివైచి చూచెను. శరీరముష్ణముగనేయున్నది.

ఆతడు ధరించిన వస్త్రములన్నియు రక్తసిక్తములై యించుక నార్ద్ర ములైయున్నవి. "అయ్యో! పాపమీతని నెవ్వరో జంపదలచి యీ రీతిగ గొట్టియున్నారు. కాని దైవకృపచే నీతడుమరణించియుండలేదు ఇంకను గొనప్రాణమున్నది. ప్రయత్నమొనర్చిన జీవింపవచ్చును." అని యించుక ధైర్యమందె, యాతడు తన భుజమునగల యంగ వస్త్ర మున నాతని ముఖమున మెల్లగ వీవసాగెను.

ఇంతలో బాగుగ దెల్లవారినది. సూర్యోదయ సమయము గానవచ్చినది. బాటలన్నియు క్రమక్రమంబుగ జనసంకులములైనవి. అనేకులాయోధను వచ్చుచుచుబోవుచున్నారు. వచ్చెడివారెల్ల క్రమ ముగ నీచిత్రముగాంచుచు యటజేరి యాసేవలొనర్చుచున్న పాంథుని గని సంగతులేమనుచు ప్రశ్నల గురిపింపసాగిరి ఆతడు దాగాంచిన దెల్లయు వారికిదెలియజేయ నెల్లరాతనికైవగచి, శక్తికొలదిదోడ్పడ జొచ్చిరి. వారి సపర్యలవలన చందుగొంతవడికించుక దెలివిరాలేచి కూర్చొనెను. కాని యాతనినోట మాటరాకున్నది. కనులు జీకట్లు క్రమ్ముచున్నవి "దాహము—దాహ"మనియాతడు సంజ్ఞమాత్ర మొనర్చి యధారీతిని వెనుకకు బడిపోయెను. అందొకడుపరువులిడుచు నీరముం గొని దెచ్చి, కొంతయాతని నోటబోసి, రక్తసిక్తమగు యాతని ముఖ మును గుడిచినై చెను. చంగునకించుక యూపిరియాడసాగెను. మరల నాతడు గూర్చుని, అయ్యలారా! ఆసుపత్రి—బండి—తీసుకొనిపొండు-నమస్కారములు వేగము."యనిమాత్రముచెప్పెను. అంతదయామయు డగు నొకపాంథుడు సత్వరమ శకటము నొకదానింగొనిదెచ్చి, యంద తని బడవైచి, వేగముగ హారిజన్‌రోడ్డుననున్న వైద్యాలయమున కాతనింగొంపోయెను.

అప్పటికింకను డాక్టరుగారు వచ్చియుండలేదు. కాని యచటి సేవకునొకనిబిలచి "అయ్యా! గంగాతీరమున రాత్రి ఖూనీయొకటి జరిగినది. యీబండిలోని యాతడు జావసింసిద్ధముగానున్నాడు. వేగ ముగా డాక్టరుబాబుగారినిదీసికొనిరావలెను. మంచియినాం ముట్టును

పో యని హెచ్చరించినాతడు "యీనా" మను పల్కు వినగానే, యుదయమున దామేల్కొనిన వేళావిశేషము మంచిదనిదలంచి, పరుగున డాక్టరునకైబోయి సంగతి నాతని కెరిగించెను. ఆతడు గూడ సత్వరమరుదెంచి, రోగిని బరీక్షించి "బలమగుగాయములే దగిలినవి. కాని ప్రాణాపాయముగలుగక పోవచ్చును. లోనికి దీసికొని రండు. వేగముగమందువేయవలె"నని చెప్ప, వారట్లుగావించిరి. చందు కొక నుంచెమునకై బగుండబెల్లుసరికాతడు గనువిచ్చి "దాహ"మని యడిగెను. డాక్టరు వేడిపాలందెప్పించియిచ్చెను. దాన వాతని కించుక బలముగలుగ లేవదోయెను, కాని డాక్టరాతని వారించి "నీవు లేవ గూడదు. ఇంచుకైనను గదలక యట్లే పరుండవలయును. జాగ్రత్త" యని చెప్పెను—

చందుహీనస్వరంబున "చిత్తము. అమూసమెక్కుడుగానున్నది తలభాధ యధికముగానున్నది. బహుశాజీవింపను. చెప్పవలసిన సంగతులు చాలాయున్నవి. డిక్టర్—శరశ్చంద్రిబాబూ—అర్జంటు—వార్తనంపుడు" అని, తన్ను వైద్యాలయమునకుంగొని వచ్చిన యాతనిదిక్కు మొగంబెడి "బాబా! నమస్కారములు. నారక్షకుడవు. నీబుణము దీర్పజాలను. అంతే"యనెను. ఆతడు "బాబూ! ఇపుడు నీవేమయు మాట్లాడవలదు. కొంతవఱకును విశ్రమింపుడు. లేకున్న వ్యాధిహెచ్చును నేను మఱల సాయంతనమఱుదెంతును. సెలవు" యని యాతడు డాక్టరువద్దను గూడ శలవుగొని మఱలసాయంతనము దర్శింతుననిజెప్పి వెడలిపోయెను. డాక్టరు చందునకు గాయముల యందెల్లను మందువైచి, కట్లుగట్టి, భయములేదు. హాయిగ నిదురింపుము. సాయంత్రము శరశ్చంద్రుని రప్పింతును. అంతవరకేతోడను మాట్లాడక విశ్రాంతి గొను"మని జెప్పివెడలిపోయెను.

చందట్లే నిదురించెను—

౧౩

డాక్టరుగారు మధ్యాహ్నము మూడుగంటలకే రోగివృత్తాంత మంతయు నొక సేవకునిద్వారా శరశ్చంద్రునకు దెలియజేసి, యాతని నొకపరి యారోగిచూడగోరుడున్నాడనియు, యాతనితో జెప్పవలసిన సంగతులేమో యున్నవనియు, హంతకులచే దనకిట్టిదుస్థితిబట్టినదని యాతడు జెప్పుటచే వెంటనే రావలసినదనియుగోరెను. అట్లేయని యంత శరశ్చంద్రుడు వైద్యాలయముంజేరి, డాక్టరుంగూడి రోగిని జూడనేగెను. నారాయణచందప్పకి మంచముపై గనులమూసికొని మెలకువగనే మూల్గుచుబడియుండెను. శరశ్చంద్రుడాతని ముఖముం జూచిన తోడనే "అయ్యో! ఇదేమిపాపమీతడు బోబజారున ప్రసిద్ధ రత్నవర్తకుడగు గోపాల్ చందున కేకపుత్రుడు. ఎట్లీతనికీగతిపట్టినదో గదా? పాపము!" యనుచు మిక్కిలి విచారింపసాగెను.

డాక్టరుగారాతనింగాంచి "ఏమీ? మీరీతని సేవరకెరుంగుదురా? ఉదయమునసే యెవరో యొకతగుమనుష్యుడీతని బండిపైగొని వెచ్చి రాత్రియెవ్వరో దుర్మార్గులు, పాపమీతనికీదుస్థితి గల్పించి యుండిరనియు, దానుదయమాబాటనే బోవుచుండకొందరీతని జూచుం జేరుటచే దానుగూడబోయి వీనింగాంచి, యితడు మెలకువగొని వైద్యశాలకు దన్నుగొనిపొమ్మన దానట్లే జేసితినని యెరిగించి మఱల నిపుడు వత్తునని బోయెను."

శర:—ఆతడపరో మీరు దెలిసికొన లేదా?

డాక్టరు:—లేదు. ఈతనికింక ప్రాణాపాయమేమియు లేదు. కాన మనము సర్వమీతని మూలమునసే దెలిసికొన వచ్చును.

శర:—సరే. ఇపుడీతనితో మాట్లాడనచ్చునా?

డాక్టరు:—ఆ—ఈసరికితని బడలిక చాలవరకు వీరి యుండ వచ్చును. గాయములంత యపాయకరములైనవిగావు. కాని హంతకు

లీతని నేదేనియొక యెత్తైనస్థలమునుండి క్రిందకు ద్రోసినట్లున్నది. అంతియేగానిచేతోగాని యాయుధములతోగాని కొట్టినట్లుగనబడదు. ఆతడేమి చెప్పనో వీడము రండు.

అంత వారిరువురును రోగిమంచముకడనే రెండుకుర్చీలపై నాసీనులరైరి. డాక్టరుగారు రోగిహస్తమునుబట్టి పరీక్షింపసాగెను. దాన నాతడు గనులవిచ్చి పరికించి యాసీనుడైయున్న శరశ్చంద్రుని గూడిగాంచి, యబ్బురమందుచు లేనబోయెను. కాని శరశ్చంద్రుతని బట్టి "లేవవలదు. పరుండుము. నీబాధయిపుడెట్లున్న"దనియడిగెను.

నారా:—తలపై గాయమువాత్సల్యకొంత బాధాకరముగానున్నది. బాబూ! మీరుదయచేయుటచే నాబాధలన్నియు బూర్తిగా వదలి పోయినట్లున్నవి. బాబా! నాకథనంతయు మీరు సావధానముగా వినవలయును.

రర:—నేను వినుటకుసిద్ధముగనేయున్నాను, గాని నీవాయాసము నొందకుండ జెప్పగలవా? ఒకవేళ మఱల వేదనపుట్టినొందునేమో? తొందర లేదు.

నారా:—ఆ-భయములేదు బాబా! నిమ్మలముగా జెప్పెదను. వినుడు. భయములేదు.

శర:—సరే—అట్లయిన జెప్పుము.

నారాయణచందు గడచిన సాయంసమయమున దాను జీవనాథుని యింటికేగుటయు, వారిరువురి సంభాషణమును, యాతని ధన మీతడు గైకొనివచ్చుచు మార్గమున బండిపై యాహంతకులవలలో బడుటయు, వారొనర్చిన మాయోపాయమును, దనకాగాయములెట్లు దగిలినవియు, వారి పలాయనమును, బాటపై దనపతనమును మున్నగు సంగతులెల్లను బూసగుచ్చినట్లుగ జెప్పియేమువసాగెను. "బాబూ! ఒకటిగాదు రెండుగాదు, లక్షలకొలది ధనము. ఇంకనాకేమిగతి? మీపాదమేదక్కనితరము ననురక్షింపనేరదు, బాబూ! ఆధనమంతయు దోచుకొనిన యాదుర్మార్గులు ననుగూడ జంపిపైచిననుజాలగ సంత

సించెడివాడను. అట్లుసర్పక వారు నన్ను జీవచ్ఛవముగా జేసి వెడలి పోయిరి—"

శర:—ఏడువకుము. భయమేమియును లేదు. గాకున్న కేపై నను వారు దొరుకకపోరు. చూడగా మాలతి హత్యకును నేటి యీ ప్రకోర్యమునకును నేదేనియొక యవాచ్యసంబంధముండి తీరవలయునని నాయంతరాత్మయేలోకో జెప్పక జెప్పచున్నది. వారునువీరునుగూడ నొకరేయైన యుండవలెనని గూడ సందేహించుచున్నాను. సరే—వారి పేరు లేమైన దెలిసికొంటివా?

నారా:—అందొకడు మొహిదినట. అతడు రెండవ వానిని "గురూ" యని మాత్రము బిలువగావింటిని. ఇఱుప్రురును మహమ్మదీయుల వలెనేయున్నారు. చామనచాయవారు. రమారమి యైదడుగుల నున్నర యెత్తుందురు. ఒకనికి పెద్దబారుగ గడ్డమున్నది. రెండవ వానికి సాధారణ గడ్డమున్నది.

శర:—సరే-వేషములకేమి? యెన్నిటినైనను వేయవచ్చును. అంతమాత్రమున నదియే వాని నిజరూపమని యెంచదగదు. కాని, భోగమువాడగు జీవనాధునకిట్టి యమూల్యములగు రత్నములెక్కడి నుండివచ్చెనో? తరతరములనుండిగూడ బెట్టినను, యింతటి యమూల్య మణులు చేకూరుట కష్టము. ఇది యసంభవమగదా? లేక, నీవుగూడ రత్నవర్తకుని తనయుడవే యగుట నొకవేళ నీయనుగ్రహమునసే సంపాదింప గల్గెనా?

నారా:—రామ—రామ. అట్లెన్నటికినిగాదు. ఈరత్నవేటిక కొక విచిత్రకథ నాతడెతింగించియున్నాడు. చెప్పెదవినుడు. పూర్వ మాతడు రంగపురవాసియట.

శర:—అవునాసంగతి నేనెరుంగుదును.

నారా:—అచటగూడ నాతని తనయ నొకరత్నవర్తకుని సూనుడే యుంచుకొనెడి వాడట.

శర:—విచిత్రమే. ఎక్కడికి బోయినను యాతని తనయకు

రత్నములే లభించుచున్నవి. ఎంత పుణ్యమో? తరువాత.

నారా:—ఆతడాతని జనకుని మరణాసన్న సమయమున నా పేటికంగొని వచ్చి భద్రముగ గాపాడుమని యీజీవనాథుని వేడి కొనెనట.

శర:—జనకుని తదనంతరము సర్వమాతనిదేగద, రత్న పేటిక నపుడే యీతనికేల నిచ్చెనో?

నారా:—ఆతని తండ్రికి భార్యలేమి నొకయింపుడు కత్తె యుండెడిదట. ఆమెయు నామెజననియు, సోదరుడును గడుక్రూరులట. జనకుని మరణకాలమున వారాయింటనే యుంటంజేసి వారేమి ద్రోహమొదలంతురో యని.....

శరశ్చంద్రుడాతని మాటలకడ్డువచ్చి "ఏమి ద్రోహమొనర్తురో యని యారత్న పేటికదెచ్చి యీహరిశ్చంద్రునిజేత బెట్టినాడు. దానిని చేజిక్కించుకొని యీప్రభువువారీ పట్టణము జేరుకొన్నారు, అంతెనా నీవు జెప్పనది. విచిత్ర కథయే. చాతుర్గ్రహకూటము బలే"యనెను

నారా:—అట్లే జరిగినది. పాపము జీవనాథుడిపుడక్కార్య మునకై మిగులబరితపించుచు, దానికెంతయోకాలము జీవింపనసియు దనకింక నెవ్వరుదిక్కులేరనియు జెప్పి నాకా ధనమంతయునప్పగించి కొన్ని కార్యముల జేయుమని జెప్పినాడు.

శర:—ధర్మకార్యములేనా? అబ్బా! ఏమి పరితాపము? ఏమి త్యాగము? ఏయే కార్యములకై ధనము వెచ్చింపు మన్నాడో?

నారా:—తన సేవకులకు కొంతధనమును, మాలతి హత్యాప రాధవిషయమున హంతకుల జాడలరయుటకై కొంతయు, నొకవేళ శ్యామల దిరిగివచ్చినచో గొంతయును, మాలతిపేరనొక ధర్మశాల నిర్మించుటకై కొంతధనమును వెచ్చింపుమని జెప్పియున్నాడు.

శర:—ద్రోహి—ఆహంతకుల కన్న నీగడే హంతకాధముడు. మాలతి హత్యారహస్యమంతయు నీతని చరిత్రలోనేయిమిడియున్నది అందులకు సందేహమేమియును లేదు. సరే, రంగమునమాలతినుంచి

కొని యున్న యాతని పేరేమిటో, యాతని చరిత మేమో జెప్పి యున్నాడా?

నారా:—లేదు. అదినాకెఱిగింపలేదు. అవశ్యము గాకుంటచే నే నద్దానిని ప్రశ్నింపను గూడలేదు.

శర:—సరే, మించినది లేదు. తొలుత నామునలిదొంగ నీ విషయమున ప్రశ్నింపవలసియున్నది. ఆరత్నపేటిక యధికారియే యీనాటకమునకు నాయకుడు. అందుచేతనే వారు నిన్ను సీతో "యీధనము మాయది"యని జెప్పియున్నారు. దానిగూడార్థమిదియే సరే, ఇంకొక సంగతి. మీరుమోటారులో బోతిరిగదా. ఎప్పుడైనను నామోటారు నెంబరేమో గమనించియుంటిరా?

నారాయణచందుత్సాహమున లేచి "ఆ—ఆ—చూచినాను. బాబా! చెప్పెదనుండుడు. అయ్యో! అయ్యో! ఏమది? మఱచితినే" యనుచు నోట ప్రవేలిడి గరచుకొనుచు, ఒక్కనిమిసమాగుడు. జ్ఞప్తికి దెచ్చుకొని పనవిజేయుచున్నాను. రాత్రి యదేపలుసార్లు కంఠస్థము గావించుకొన్నాడను గాని నిద్రలో మఱచిపోతిని. ఆ—ఆ—జ్ఞప్తికి వచ్చినది. M-0026-ఆ-ఆదే బాబా, అదే, యనియొక్కయుదుటున లేచెను—

శరశ్చంద్రుడు నిశ్చేష్టుడైపోయెను. ఏలొకో జూచుచుండగనే యాతని మేనెల్ల స్వేదసిక్తమైపోయెను. బెబ్బులివలె నాతడొక్కసారిగ కుర్చీనుండిలేచి "ఏమనుచున్నావు? 0026 యా? బాగుగా నాలోచించుకొనుము. నీకు మతిపోయియుండవచ్చును" అని యుఱుముచు బలికెను.

నారా:—లేదు బాబా! లేదు. నాకు మతిపోయిన నింకొక నంబరు జెప్పగూడదా? బాగుగా జ్ఞప్తియున్నది. హంతకుల జాడ లరయుటకై బనికివచ్చు సూత్రమని యెంచి యానంబరు వేయితడ వ్వలు కంఠస్థముగావించుకొన్నాను. ఎంతజ్ఞప్తి లేకున్న నీవిషయమున మాత్రమించుకైన వ్యత్యాసములేదని దృఢముగా జెప్పగలను.

శర:—అయినచో గొంప మునిగి పోయినది. వాదెవ్వరో యఖండపు ప్రజ్ఞానిధులవలె గన్పట్టుచున్నారే. నేనెంత మందమతినై సంచరించుచున్నాను.

అనుచు నాతడటునిటు విసువుతో బచారుచేయసాగెను. అతని యబ్బురపాటుగాంచిన డాక్టరుగారు కూడ నిశ్చేష్టుడై కొంతవడికి "ఏమండీ ఇపుడేమైనది అనంబరున గల మాహాత్మ్యమేమి? మీరంత కంగారు? పడుచుంటిరేల?"యనెను.

శర:—ఇంక కంగారున కేమున్నది? ఆమోసగాండ్రి నాయండ్లనే దుమ్ముజల్లుచున్నారు, M-0026 నంబరు గల కారు నాయది. మొన్న సాయంత్రము మాసూపరెంటుగారి కారునకేదో మరమ్మత్తులుంటచేతను యెందో దొందరగ బోవలసి నాకారునడిగి నాకారునకై నాగ్నానుపతోడనే నాడయినరు ద్వారాదానిని వాడుకొనియున్నాను. నాకారు బంపినందులకై సంతసించితినని యు, మఱల మఱుసటి దినమే దానిని బంపివేతుననియు వారు ప్రాసిపంపిన చీటియిదిగో. ఇప్పుడాకారు వారి కడనేయుండవలెను. అది యీదుర్మార్గులకేరీతి దొరకినదో యాశ్చర్యకరముగా నున్నది."

డాక్టరు:—ఒకవేళ వారింకొకకారునకు లోకమును మోసగించుటకై యీనంబరువేసి యుండరాదా? నంబరు మీదైయుండవచ్చునుగాని కారు మీదే యని యెట్లు దెలియుట?

శర:—అయిన నదియునుగావచ్చును. ఏసంగతియు నిపుడే బోయి విచారింపవలెను. తమరు కటాక్షించి యీరోగిని మాత్రము పర్యవేక్షణశ్రద్ధతో జూడవయును జుడి. ఈతడొక గొప్పయింటిబిడ్డడు. పాపమీతని వృద్ధజనకుడును భార్యయు నెంతగా గుందుచుందురో గదా? వారికీసంగతి యెట్లుదెలియును. ఇంక నాకు సెలవొసంగుడు. మఱల దీరిక గల్గుతరి దర్శింతును. సెలవు"

అనుచు నాతడు బిరబిరవీధికింజనుదెంచి యొకగుఱ్ఱపుబండిపై శీఘ్రగమనమున సరాసరి సూపరెంటుగారి బంగాళాకేబోయెను.

౧౪

సూపకారుగారు బంగాళాలో వరండాపై నటునిటు బచారు చేయుచుండెను. అచట మదనసింగుగూడ నొకయాసనమునగూర్చొని యుండెను. వారిరువురు నేమో మాట్లాడుకొనుచున్న - సమయమున శరశ్చంద్రుడు వడివడి బండిదిగి లోనికరుదెంచి సూపకారుగారికి సవినయముగా నభినాదనమొనర్చి యాతని యనుమతి నొకయాసన మలంకరించెను. దొరగారుగూడ నొకచో నధివసించిరి.

సూప:—ఏమి? శరశ్చంద్రబాబూ! మీప్రయత్నము లెంత వఱకు వచ్చినవి?

శర:—ప్రయత్నలోపము లేమియు లేవు. కాని హంతకు లింత వఱకును బట్టువడలేదు. వారి యూగడములంతకంతకును మితిమీరు చున్నవి. ఇపుడు మనకండ్లలోనే దుమ్ముగొట్టినట్లున్నారు.

సూప:—ఏమీ? ఏమి జేసినారు? విశేషము లేమి?

శర:— చేయుట కేమున్నది, కాని నామోటారిపుడొక్కడ నున్నది—?

సూప:—ఏమీ? మోటారొక్కడ నున్నదను చుంటివేమి? నావద్ద పరిశ్నజూపించు కొనుటకు వచ్చితిరా? నాకు ప్రశ్నశాస్త్ర మంతగా తెలియదు. దానియందు నాకు నమ్మకము లేకపోవుటయే దానికి కారణము. (అని నవ్వుచు బలెక్కను.)

శర:—తమ పరిహాసములకేమిగాని యది యెక్కడనున్నదో యిపుడవశ్యముగా దెలియనవలెను.

సూప:—అన్నా! నీవునన్ను విడచునట్లులేదే! అయిన జెప్పెద వినుము. అయ్యది యిపుడు నీశకటాలయననున్నదని నాయూహ.

శర:—అయ్యయ్యో! నేననుకొనినట్లే కొంపమునిగిపోయినది.

సూప:—ఏమట్లనుచున్నావు? అదియిపుడు నీకడలేదా?

శర:—నాకడకెట్లువచ్చును? దానికై మీరు వార్తనంప మీ యధీనముగావించి యుంటినిగదా?

సూప:రెంటుగారాశ్చర్యచకితులై "శరశ్చంద్రబాబూ! మీరే పరిహాసములాడుచు మఱల నేనే హాస్యమొనరించుచుంటినందురేల? నిన్నసాయంతనమేగద తిరిగి మీకడనుండి వార్తవచ్చుటచే మీ డ్రైవరు ద్వారానే కారు నంపియుంటిని. అదిమీకు చేరలేదా?

శర:—అదియే ఇపుడువచ్చినచిక్కు. నిన్నసాయంత్రమెవరో ద్రోహులిద్దఱొక పురుషుని యాకారమునగొంపోయి యాతనికడనున్న నాల్గులక్షలవిలువగల యొకరత్నపేటికను, కొంతనగదును, దోచుకొని వానినివిడచిరి. వారాధనమునకై పోవ్గాడుసమయమున కారొక టామునకు ఢీకొని, రెండుమూడు పల్లటీలగొట్టి, తుదకు గంగలో బడినదట. ఆపురుషునకు బలకరములగు గాయములు దగుల నిపు డాతడు హోజన్ రోడ్ వైద్యశాలలో చావసిద్ధముగానున్నాడు.

సూప:—ఏమీ కథ విచిత్రముగనే యున్నది. ఆహంతకు లెవరో యేమైన నాపురుషుని వలన దెలిసినదా?

శర:—ఆపురుషుడెన్వాడోగాదు. మాలతి హత్యాసందర్భ ముప నీవరకు మనకు బరిచితుడగు గోపాల్ చంద్ గారి పుత్రుడు నారాయణచంద్. ఆధనమంతయు మాలతి జనకుడగు జీవనాథునిదట. ఆతడిపుడు శుష్కించి రోగపీడితుడై మరణశయ్యానుంటచే నాధన మంతయు చందధీనముగావించికొన్నిధర్మకార్యములొనర్పుమనియెనట. కాని, యిందు చిత్రమేమన? ఆరత్నపేటిక జీవనాథుని యన్యాయార్జితము. దానికొక చిత్రకథ గలదట.

అని యాతడు నారాయణచందువలన విన్న యావదృత్తాంతము నివిస్తరముగా నాతని కెఱిగించెను. దొరగారదివిని యాశ్చర్యమానసులై "అట్లయిన మాలతి హత్యకును నీకథకును దృఢతర సంబంధముండితీరవలెను. ఆతడింకను జీవించియే యున్నాడుగదా. మీరిపుడేబోయి యతడెవనికడ నారత్నపేటికనపహరించెనోయాతని

వృత్తాంతమంతయు బూర్తిగసంగ్రహించిరావలయును. దాన మన మార్గము గడుంగడు సులభతరమగును. అంతనాహంతకులు మనచే జిక్కగలరు. అయ్యది నిక్కము. వెంటనేబోయి యీసంగతి విచారించి రావలయును. జాగుసేయరాదు. ఒకవేళ నావృద్ధ మర్కటము గతించిననుగతింపవచ్చును. అపుడాసంగతి నెరుంగుటకైనమనకంతగా నాధారములు లభింపక బోవచ్చును. పర్యాసపడి, మఱల రంగమున కేగి యచట బయత్నింప వలసియుండును. అపుడునునపనియంతయు మొదలిడిన చోటికే వచ్చును. ఏమందువు?" యని పలికెను.

శర:—నిశ్చయమే. నేనుగూడ నదే యాలోచించుచున్నాను కారు ణ్యమై దెలిసికొన నింత త్వరగా తమదర్శనము జేయవలసి వచ్చినది గాని లేకున్న నేనట్లేదొలుత జీవనాథునిజూచి వత్తమనియే యోచించి యుంటిని.

మదన:—ఆలోచింపగా నూలతిహత్యకు రెండుకారణములు గనబడుచున్నవి. మొదటిదిధనము. హంతకుడొక్కసారిగ నీజీవనాథు నిచే మోసబోయి యమూల్య రత్నముల గోల్పోయెను:

సూప:—అదియే కారణమైనచో యమాయికయగు మాల తిని వధింపనేల?

మధు:—అదియే జెప్పుచున్నాను. రెండవకారణమేమన? ఈర్ష్య. తాను వలచియున్న యొకానొకతరుణీమణి తన్నీగతి మోస గించి తనయావదాస్తిని తృటిలో చేజిక్కించుకొని, పలాయనమై, యెవ్వరినోగూడి హాయిగ సుఖించుట. హంతయామెను బధించుటకు పూర్వము కొంతకాలమామె వృత్తాంతమంతయు సంగ్రహించియుండ వలయును. దాన నాతని మతిచెడియుండబోలును. యీస్థానలము హెచ్చిపోయి యుండును. ఈర్ష్యగొన్నమానవుడెట్టి యకార్యమైనను జేయనోడడు గదా?

సూప:—సరియే. నీవు చెప్పినది యొకదానికొకటిసరిపోవుట లేదు. ఏలనన హంతకుడుధనముగూర్చియే పర్యత్నించియుండిన-చో

మాలతి వధయేయనసరము. అకారణముగా మాలతిని బట్టి వధించుటంజేసిధనమెట్లాతనికింజిక్కును? ఆతడుదొలుతధనమునకే ప్రయత్నించియుండవలయునుగానిచో నిట్టిదుష్కార్యమొనరింపడు. లేక రెండవ విధమున నీర్ష్యచే నామెను వధించెనన్నచో నదియొకటియే యాతని యాశయమై యుండనోపును గాని ధనము ప్రధానముగాదు. ధన మాశించినవాడు దన్ను మోసగించిన జీవనాథునితొలుత ఖండఖండములుగాజేసి యుండునుగాని, యట్లుగాక కిరీటియంతస్తునే దనజేత వంటయింటి కుందేటివలెనే జిక్కిన జీవనాథుని విడిచి ప్రత్యేకముగా మేడపైనున్న మాలతినే సంహరించెను. ఇంకను నాలోచింపగా తొలుదొల్త హంతకునకు ధనముపైనాస లేదు. అపుడాతనికి ధనము కన్నను గామపిశాచా వేశితుడగుటంజేసి, యీర్ష్యానల జ్వాలలే యెక్కువగ బ్రజ్వలింప నాగెను. దాననాతడు దొలుతనెట్లైనను మాలతివధ్యాక్రమమే యుత్తమమనియోచించెను. అట్లేజరిగిపోయెను. తఱువాత నాతనికి ధనాశగలిగినది. దానింగూర్చి ప్రశ్నించుటకాతడు జీవనాథునిదరికేగు సమయమునకే యాతడు దన యాస్తినంతయు నారాయణచందున కొసంగుచుండుట గమనించియుండును. దాన నాతడు లోనికింబోక నారాయణచందెట్లయినను దన గృహమునకేగ బండిని జూచుకొనునని గ్రహించి యీమాయ గావించియుండును—

మధు:—ఆతనికి శరశ్చంద్రుని కారు తమవద్దనున్నదని యెట్లు దెలియును?

సూప:—పిచ్చివాడా! ఇది తెలిసికొనుటే కష్టమైనపనియా? ఆతడంతమూర్ఖుడుగాడు. ఎపుడుదానొక హత్యగావించియున్నాడో, నాటినుండియు బోలీసువారిపోకడలగనిపెట్టుటకై మనలవెన్నాడుచునే యున్నాడు. కాన యీయొకకారుసంగతియేగాదు, వానికి ప్రతినిమిసము మనమొనర్చు ప్రయత్నములన్నియు బూర్తిగ దెలియుననియే నానమ్మకము.

శర:—తమరు సెలవిచ్చినదంతయు సత్యమేగాని, యీహత్యలు నీబుద్ధిపోటుదనముగూడ నారత్నవేటికయ్య కారిచేతనే గావింపబడి యుండవు. అతడొకధనికుడు. కాంతాలోలుడు. నీతిబాహ్యుడు, గాని మృదులహృదయుడై యుండవలెనని నానమ్మకము. ఇపుడీనాటకమున నింకను గూఢతర హృదయులగు వేఱొకరెందుపాత్రలున్నవని మఱు వకుడు. ఆతని జనకుడు, భార్యానిమోగియగుట నొకయంపుడుకై నుచుకొని యున్నవాడట. ఆమెకొకపాలకమాత్రయు నొక నిజ మోడగుమును గలరని వినియున్నాము గదా. ఇపుడీకిధనంతయు వారే నాగింప గూడదా? ఎటయిసను వారినామములను, చరిత్రలను దెలిసి కొనునంతవఱకును నేమియు మనమునిశ్చయింపజాలము. తొలుత జీవనాథుని జూడవలయును. సెలవైన మేమిఱుప్రమును బోయి వచ్చెదము.

సూత:—శీఘ్రముగా బోయి రండు.

౧౫

శరశ్చంద్రుడు మదనసింగునుగూడి కాంపిష్టమున జీవనాథు నింటికిబోవుచుండెను. మార్గమధ్యమున నుదయము నారాయణచం దును గంగాతీరమునుండి బండిపై వైద్యాలయమునకు గొంపోయిన యాతడు వారికెక్కురై నమస్కరించి "చిత్తము. తమరేనా బాబా! శరచ్చంద్రబాబుగారు." అన్నాడు.

శరశ్చంద్రుడట్టే వాని ముఖము నిదానించి చూడసాగెను. తానానూతనవ్యక్తి నెందునుజూచినట్లూతనికిజ్ఞాపకమునకువచ్చుటలేదు గాని బహులిడకుండుట భావ్యముగాదనియెంచి "చిత్తము. నన్నే శరశ్చంద్రుడంటారు. తమరెవ్వరో నేనెఱుంగ వచ్చునా?" యని పలికెను.—

నూత:—ఉదయము నారాయణచందుగారు గంగాతీరమున హంతకులచే గొట్టబడి పడియున్నతఱి వైద్యశాలకానని నేనే గొని పోయినానండీ. అపుడు వారు తమ్మొకపరిజూడగోరినారు. తమరచటకేగి యింటిరా?

ధర:—ఆ —పోయి వచ్చితిని. మీరాత్రినుదయ మేపైపిలో జూచియున్నారు?

నూత:—ఉదయమునసే వాయు సేవనమునకై వేగిలగాత్రమున బోవుచుండ కొందరునునుజులటగుమిగూడి యుండుటజూచి దగ్గఱ నదియేమోయని జూడబోతిని. చూచునపరికాతడొకతిలోనొక తెఱుంగిన బడియున్నాడు. శిరోగోపచారములు గొంతసేపు చాతము మేల్కాంచి తన్ను వైద్యశాలకుంగొంపొమ్మని చెప్పి నట్లు జేసినాడు. ఏమైనను పరోపకారము గదా?

ధర:—అవున్యా! ఎంతటిమాట? తమ్ముబాధలు కిరుఁబాలును పరుల కష్టములజూచి యెవ్వరా? తమనామమేమో సెలవిచ్చి నారు కారు—

నూత:—తమరడుగ సెలవిచ్చుట పాడిగాదు. ఇంకు నేదేనిన దేమిగలదు? బాబా! నైనమే యాతనికిందోడ్పడినాడు. నరులమగు మన మెంత?

శరశ్చంద్రు డెన్నిగతుల బ్రశ్నించినను నీపూరుషుడు దన నామమేలొకో యెఱిగింపక నింకొక తోవబ్రొక్కుచుండుటజూచి యించుక యనుమానించెనుగాని, తోడనే యాతడు "కొండ దుత్తములు దనుఁతట దమునామమెఱిఁగింపరు. ఇది కొందరి యాచారమే. ఆతని వేషభాషలజూడ నాతడొకసంపన్న గృహస్థుడలె గన్పట్టు చున్నాడు. పోనిమ్మింతమాత్రమునకై యాతని నిర్బంధింపనేల?" అని యూరకుండెను.

మదకసింగు వాని ప్రసంగమాలింపుడు నన్వ్వకొనుచుండెను. శరశ్చంద్రుడు చీకట్లు గ్రమ్ముకొని వచ్చుచుంటచే "అయ్యా! మాకింక

సెలయేరంగుము. కొంచెము పరియున్నది. తమరనుగ్రహించి యీ నారాయణ చందను మాత్రము కొంచెము కూపెట్టుచుండుము." అని పోపసాగెను.

భూగుహుడేమో కొంతవడియూంగోచించి, తలపంచి "సెల" వరుచు దవడదారి బట్టెను.

మాళ్వకుమార మదనసింగు "శరశ్చంద్రమహాశయా! ఈదయాళు పనవ్వా"వని యుడిగెను.

శర:—ఏమో వినుచుంటివిగదా మాకాడలుకులు. ఆతడేగొంకో దవనారమో పెట్టుగీడు సూచియించినట్లు గనబడుచున్నది. అది కొందరికి సహజము. ఎన్నడైన నేమి?

మద:—అన్నగారము. అనరుపేపసముజూడగా నాకేగొంకో యను మోహమదయి చుచున్నది. ఎన్నడో యసి యిపేక్షనదగినవాడుగా నినబడలేదు.

శర:—అయ్యది మన సహజము. మనసెడినే యొక్కొక్కతెటి మనము సాదేహంపవలసివచ్చును. పోలీసు జన్మమే యట్లది. ఇంక నీదోస్తుమేమున్నది.

ఇట్లు వారు ముచ్చటింపుచు కాళీపట్నమున జీవనాథుని మేడ డిగియూ చోడ. శరశ్చంద్రుడు చలిపుపైగొల్పుచు జీవనాథుని పిలచెను. రామోజీవచ్చి "ఎవరుబాబూ?"యనుచు తలుపుదెరచెను. మంచము నంబడియున్న జీవనాథుడు"ఇంకెవరు రామోజీ! నాతండ్రినారాయణ చంగునచ్చును. దయచేసి బాబా!" యని హీనస్వరంబునబల్కెను. రామోజీ శరశ్చంద్రు లోనికితోడ్కొనిపోయెను.

శరశ్చంద్రుడు లోనికేగుచు నిద్దివంక నొకపరిజూడగా నింతకు మున్ను తనతో మాట్లాడిన యీపూగుహుడాదారింబోవుటగాంచెను. ఇంతలో రామోజీ కవాటముబంధించినైచెను. "ఏమో? ఆతడేనిక్కి బోవుచున్నాడో? లేక, యీతని గృహాధికారి సరమునసేమో?" యని దిలపోయుచు నాతడు లోనికేగెను.

జీవనాథుడు వ్యాధి పీడితుండై చెప్పలేని యాతనకొంచుచుండెను. నిన్నటినుండియు నాతనికేలొకొ నిద్రాహారములు సైతము గిట్టువడి పోయెను. ఆతని శరీరము మిక్కిలి శుష్కించిపోయెను. ఇంక నెంతయో కాలమాతడు జీవించుననునాశలేదు. శరశ్చంద్రి మదన సింగులాతని మంచముకడ నిలచి యాతని దీనావస్థదిలకించుచూడిరి. ఆదృశ్యముగాంచిన శరశ్చంద్రుని మనసు నీరైపోవుచుండెను. ఆతడపర్యత్నముగ "పాపము"ని యొక్కనిట్టూర్పువిడిచెను.

శరశ్చంద్రుడీవరకొకపరి జూచియున్నను వీరనాగుడిపుడాతని నానవాలుబట్టియుండలేదు. ఆయిపుపురేన్వగో నూతానులని దలచి వెక్కివానినలె నాతడట్లు జూచుచుండెను. తుదకాతడొక్కో నోరుదెరచి "ఎవరు బాబూ? మీరు—వైద్యులా? నారాయణచంద్రు మిమ్ము బంపినాడా? ఆతడు చాల దయాళుడు. కాని, నాకు మందేమియు వలదు బాబూ. మీకు నమస్కారము. ఇపుడు నాబ్రతుకు మందులు దిను నవస్థలోలేదు బాబూ. గడియో—క్షణమో—అంతకన్న నెక్కువ లేదు. అంతే-దయచేసికూర్చోండి. రామోజీ—చాపవెయ్యినాయనా' అనుచు నేమో యొకరుపు బెట్టుచుండెను.

శరశ్చంద్రుడాతని స్థితినంతయు బాగుగ గ్రహించి యాతడు మనోవ్యాధిచే బూర్ణముగనున్మాదావస్థలోనున్నాడని దెలిసికొనెను ఇట్టివానినోట నారత్నపేటిక రహస్యమెట్లు బయలు వడునా యని యాతడు దొలుతసందేహించెను. అయిన నొకసారి యూహిచూతమని యెంచి "జీవనాథుగారూ! నన్నుమీరు మఱచిపోతిరా? నేను పట్టే దారు శరశ్చంద్రుడను. నాడు..."అని పలుకు చుండగనే జీవనాథు మొక్కయుమట్టున మంచమునుండి లేవనుంకించియు సర్వాంజేయజాలక, నుదల పరుండియే "శరశ్చంద్ర బాబా? తండ్రీ! నామాలతిని, నాముద్దు కూతును వధించిన యాచాత్ముని బట్టికొంటివా? మీ ఋణము యసాధారణము. నేనీవఱకే వినియుంటిని బాబా. ఈసంగతి జెప్పుటకేనా త్రమరు దయచేసినది? బాబా! నాపుత్రిమంతయుజూచుచుంటిరిగదా.

అహంతకుఁడు నెట్లు శిక్షింతురో మీదేభారము. అబ్బా! ఇప్పటికి ప్రాణము శుచివచ్చినది, ఇంక మరణించినను సంతోషమే" అనుచు నాతడొక్క-పెట్టున నేడువ దొడంగెను.

అదిగాంచి శరశ్చంద్రుఁడు "ఓహో! యీతనియున్మాదమునకు మూలతి హేచుయే ముఖ్యకారణము. ఈతనికెల్లవేళల నదేచింత. పాపమీత్రోవిపోసినేమంచముబట్టియున్నాడు. దైవవిధి"యని మనమున దలపోసి "అరిరా! హంతకులు ద్వారలో బట్టువడ్డనైయున్నారు. కాని మీరొక్క సభ్యతి నిపుణు మాకెటింగింపవలయును. కొంచెము శ్రద్ధ వహించి మాప్రశ్నలకెల్లనుసమత్తరములీయవలయును. ఏమందురు" యనెను.—

జీవ:— అయ్యయ్యో! హంతకులు జిక్కినారనుకొన్నాను. ఇంకను ప్రశ్నలు—ఉత్తరములతోనేయున్నది వ్యవహారము? పోలీసు వారి వ్యాపారమేయిది. ఇట్లిగొంతకాలముగడపి, తుదకుకేసుపూర్తి చేయుట కెవనినో యొక యనామధేయుని ప్రాణముల బుచ్చుకొని పరిసమాప్తిగావింతురు. మీరు యమదూతలు. అడిగిన ప్రశ్నలకు బదులు జెప్పినదప్పు—చెప్పకున్న నంతకంటెనుదప్పు—ఏమైనను జెప్పక దప్పదుగదా? బాబూ! అడగండి మీయిష్టం—ఏమడుగుతారో అడగండి. నేనెఱిగినదేదో యీవఱకే చెప్పివేసినాను. ఇంకను జెప్పవలసిన దేమున్నది? నాపిండం—బాబూ! ఇన్నిప్రశ్నలడుగుటకన్న వెయ్యో, రెండువేలో రొక్కముగ గూడదూ? నిముసములో బారవేతును.

శర:—అయ్యా! మీధనమంతయు నారాయణచంద్రుగారి కప్పగించి వేసినాఁడే. యింక మీకడ ధనమెమున్నది?

జీవ:—ఓహో మీరు త్రిలోకాంతర్యాములవలె నున్నారే! ఇంతవేగముగ మీకీసంగతిగూడ నెక్కడ దెలిసినది. బాబూ?

శర:—జీవనాథుగారూ! సాధారణముగ మాకు దెలియని విషయములు లోకములోనుండవని తొలుత దెలిసికొనుము. ఎల్లపుడును

మాపనిచేయు యది. ఇపుడుమాకుగా ...లగొన్ని
మీరు వేగమెటింగింపవలయును. అ... తో మాకు
బనిలేదు. చాలారాత్రి గావచ్చుచున్న ...న్న నారాయణ
చందసకు మీయాపదాస్థిని యొసంగు ...కొక్కమతో
గూడ నొక యమూల్యరత్నపేటికసహా ...రియుంటిరి.
అంతటి వీలువగల యాపేటిక మీకెట్లు ... దెలుప
వలయును—

జీవ:—ఓహూ! గట్టిప్రశ్నయే! రామో ...కటినీబాధ్యతగా దెరచివేయుము. నాయొడలు మంటలెత్తుచున్నది. ఇంచుకగాలి రానలయును. బాబూ! మీరు నిలువబడియే మాట్లాడుచున్నారు. అచట గూర్చున్నచో మీకుగావలసిన సంగతులన్నియు బూర్తిగా జెప్పగలను. నాకీ లోకములో నుండుటకింక బూర్తిగా ఋణముదీరి పోవుచున్నది. అట్టియెడ నేనెన్నిఅశములన్నైనను సత్యముగామీకు దెలుపగలను, దాన నాకేమియు నష్టములేదు. నాపాపములన్నియు భగవంతుడే గొలది కాలములో విచారింపనున్నాడు, గానమీనలవ నాకెట్టి భయమునులేదు. నేజెప్పనదంతయు బ్రీమాణపూర్వకమని మాత్రము మీరు విశ్వసింపవలయును. అబ్బా! ఏమి యాయాసముగా నున్నది—?

రామోజీ గవాక్షము బూర్తిగా దెరచివైచెను. లోనున్న సన్నని దీపకాంతులు గవాక్షమార్గమున గోడ్రైబడుచు, మార్గమున బోవువారి లీలలు మాత్రము గానవచ్చుచుండెను. శరశ్చంద్ర మదన శింగు లిటుపుగును జీవనాధుని మంచమునకించుక దూరమున జాపపై నాసీనుడైరి. ఆంతజీవనాధుడిట్లు జెప్పదొడంగెను.

"బాబూ! నేను జాల పాపాత్ముడను. దుర్మార్గుడను. నాపాప ములకుందగిన బ్రతిఫలమీలోకమునసే జాలవఱకనుభవించియున్నాను. ఇంకను యనుభవింపుచునేయున్నాను. పఱలోకమునగూడ ద్వరలో ననుభవింపనున్నాను. ధనమునకై యెట్టి యకార్యములనైనను

జయ నించుటయు వెనుదీసినవాడనుగాను. ఇపుడు బశ్చాత్తాపము నొందిన లాభమేమి? నాగృహమంతయు బూడిగదగులబడిపోయినది. ఇంకగాలిన ప్రేమోదునగు నేను మాత్రము జీవించియున్నాను, అయ్యో—!"

అనుచుండ నాతనిమాటలకడ్డుకచ్చి శరశ్చంద్రుడు "అయ్యా! మీరు లేనిపోని దుఃఖములతో గధబెంచివేయుచున్నారు. రాత్రివేళ మించుచున్నది." అని, తన జేబుగడియారమునుజెసబూచి "చూచితివా? పొమ్మనగానచ్చుచున్నది. మాకింకను జేయవలసిన పనులనేకములున్నవి, గాన, మేనుడిగిన సంగతి ద్వారలో ముగింపుడ"ని యాతని హెచ్చరించెను. ఆపలుకులకు జీవనాథుడు విసివికొనుచు "ఆహ్వా! చెప్పసియరుగదా? ఇపుడు నేజెప్పచున్నది మాత్రము కథకు సంధించినది కాదా? ఏమో—దుఃఖోద్రేకము నడుమ రెండు మాటల జెప్పియున్నాను. నాబ్రతుకు దుఃఖముగాక సంతోషమా? అదిగాక యనుతాపమున గొంత దుఃఖముపశమిల్లును. పెద్దలు మీతెరుంగని దేమిగలదు? ఇంకవినుడు, రత్నపేటిక వత్తాంతమే జెప్పచున్నాను. అయ్యో! నాకు మతిపోయినది. అడుగమఱచినాను క్షమింపుడు. నేను నాయీవదాస్తిని నారాయణచందునకొసంగినట్లు దమకెట్లు దెలిసినది—?

శర:—నేడాతని నొకానొకపనికై గలిసికొనవలసివచ్చినది. అపుడుప్రసంగవశమునమీస్థితియు, మీయేర్పాటులను జెప్పినాతడా పేటికనుదెచ్చి మాకుజూపించెను. ఆదిగాంచి మేము విభ్రాంతులమై, యీతటి యమూల్య పేటిక నాతడెట్లు సంపాదింప గల్గెనోగదా యను విషయమెఱుంగుటకై మీవద్దకే రావలసివచ్చినది.

జీవ:—నావద్దకేలను? పేటికనాతని కొసంగునపుడట్లానెట్లు సంపాదింప గల్గితినో గూడ నాతనికిం జెప్పి యుంటినే. అతడాకథ మీకెఱిగింప లేదా?

శర.—లేదు. ఏకారణముననో యాతడేమియు జెప్పలేదు.

లేకున్న మేమిట్లేల రావలయును.

జీవ:—ఆతనికి నామీద జాల్రపేమ. అందుచే దెలిసియుండి యు నాపరువు బయటబెట్టనెంచక దాచియుంచినాడు. సత్పురుషుడు ఎట్లయిన నాకథమీరు దెలిసికొనవలసినదే. అబ్బో! మీరు బోలీసు వారు. ఇట్టి రహస్యవృత్తాంతముల గనిపెట్టుటయే మీపని. అందు చే మీకేల విడతురు? అయిన జెప్పెదవినుడు. నేనీకలకత్తా నగరము జేరక బూర్వము రంగమున నుండెడివాడను. అచ్చట నాముగ్గుల మూలతికొక రత్నవర్తకుని కుమారుడితో స్నేహము గుదిరినది. ఆపేటిక యాతనిదే. ద్రోహినగు నేనాతనివంచించి దానింగైకొంటిని.

వర:—మీరింత మాత్రము క్లుప్తముగా జెప్పినజాలదు. ఆరత్నవర్తకుడెవ్వడో? ఆతని కుమారుని పేరేమో? ఆపేటిక మీ కడకేల, నెట్లువచ్చినదో? మీరెట్లాతని వంచింపగల్గితిరో? మున్నగు విషయములన్నియు విపులముగ జెప్పితీరనలయును. ఈయంశములన్ని యు మేము విలాసార్థమెఱుంగగోరి మీకడకు రాలేదు. మీరతని దుడముట్టించినయపరాధులబట్టుకొనుటకు, మీరపుడెరింగించుకథయే ముఖ్యసూత్రమని దెలిసికొనుడు. దానకి దీనికిని యజ్ఞాతమగు నొకా నొక సంబంధ మేర్పడియున్నది.

జీన:—ఆలాగునా? బాబూ! నామందబుద్ధి యంతదూరము బోలేదు. అంతముఖ్యకరమగు విషయము నేనేల దాచనలయును? చెప్పెదను. చాలాఆయాసముగానున్నది. రామోజీ! పదిలముగనన్ను లేవనెత్తి పక్కపై గూర్చుండబెట్టుము.

రామోజీయట్లుగోడకొక మెత్తనిదిండుజేర్చివైచి, జీననాథునా డింట్లు నానుకొనులాగున గూర్చుండబెట్టి, తాను బక్కనే నిలచి వీవనతో వీచుచుండెను. జీవనాథుడించుక జలమడిగి పుచ్చుకొని చాల్చివి "అబ్బా! ఇపుడించుక సౌఖ్యకరముగానున్నది బాబా! మీ కంతయు విశదముగా నిపుడు జెప్పగలను. సావధానముగా వినుడు, వలయుచో నేజెప్పుదాని నొక కాగితమున వ్రాసికొనుడు. పోలీసు

వారెంత చిన్నసంగతినైనను మఱువరు. జ్ఞాపకశక్తి హెచ్చు. అందారి తేకిన మీకు జెప్పవలయునా? హ్వా—హ్వా—"

శర:—అదిగో మఱల ననవసరగాధలోబడి పోవుచున్నారు. అసలు సంగతిని మఱచిపోవుచున్నారు.

జీవ:—లేదు, బాబా! లేదు. కోపపడకుడు నేను మీ జాగ్రత్త కొఱకై వ్రాసికొనుడంటిని. అంతమాత్రమునగోపమా? మీ యిష్టము చెప్పుచున్నాను వినుడు. రంగములో బేరుపొందిన రత్నవర్తకుడు, సత్పురుషుడునగు రఘునాథపండితుడను దగు మనుష్యుడొకడుండెడి వాడు. ఆతనికొక పుత్రుడు నుధు.....

అనుచుండగనే గదిలో "ధాం" మను శబ్దమొకటి గలిగెను. గదియంతయు బొగతో నిండిపోయెను. అచట వెలుగుచున్న చిన్న దీపముగూడ నారిపోయెను. గదియంతయు గాఢాంధకారానృతమై పోయెను. శరశ్చంద్రిమదనశింగు లత్యాశ్చర్యభయ విషాదముల మునింగిపోయిరి. కొంతవఱకును వారెవ్వరినోటను మాటరాలేదు. ఎట్టకేలకు శరశ్చంద్రుడు చెలివొంది "రామోజీ! దీపము—దీపము—వేగము—వేగము"యని బిగ్గరగా గేకవైచెను. మదనశింగు దన జేబున నున్న నిప్పుపెట్టెదీసి యచటి దీపమును వెలిగించెను.

ఆశ్చర్యము—పరమాశ్చర్యము. మంచముపైగోడకు జేరపడి యున్న జీవనాథునిమేను రక్తసిక్తమై యల్లోబాన్పుపైబడిపోయెను.

౧౬

ఆతనివక్షమువ నొకపెద్దగాయమునుండి యవిరళధారలు గారుచుండెను. నిముసములో బాన్పుగొంతవఱకును దడిసి ముద్దయై పోయెను. రామోజీ భీతిచే వడకిపోవుచు నొకమూలబడియుండెను. శరశ్చంద్రుడు వడివడిబరుగులిడుచు నీధితలుపుందెరచికొని నోడ్డపై

సటునిటు బరుగిడసాగెను. మదనసింగాతని వెంబడింపో తానుగూడ నటునిటు వెదుకసాగెను. ఆమార్గమున బోవు బాటసారులనేకులు వారికింగానవచ్చిరి. ఎవ్వరీసాహసకార్యముగావించియుందురు ఎవ్వరిని వారనుమానించిపట్టుకొనుట? శరశ్చంద్రుని మతిచలించిపోయెను. ఆతడపరాధపరిశోధకవృత్తి బ్రారంభించిన నాటనుండియు నేటివఱ కెన్నడిట్టి యమానుష సాహసముంగిలకించి యుండలేదు. కలకత్తా నగరమున యపరాధపరిశోధకాధికారంబున బ్రబలివహించిన యీ యిరువది పదేండ్లను నేను దృణప్రాయములుగా, మట్టిబొమ్మలుగా జేసిపైచి వారికల్పనగారసుజ్ఞి, యమానుషంబును, నవాచ్యంబును నగు నొకానొకమునతిరసాహసికి పరిచర్యసమును గాంచివచ్చిరి.

ఎంతయోచించినను శరశ్చంద్రునకేమియు బోధపడుటలేదు. మార్గమున సహస్రసహస్రజనంబులు దరలిపోవుచుండిరి. అందెవ్వరి ననుమానించి బాధించుట,బకవేళ నెవ్వరికష్టమైనను గుహాకి, రివాల్వరు మున్నగు నాయుధంబులేకాని నుండునేమోయని, బాటజనులగొందరి నాపి యాతడు బరీక్షించెనేగాని, యాతనిబుద్ధిసాహసత నాతడుగోరినే గ్రహించుకొని యాపని విరమించెను. పోలీసువారియెరుకలనే యిట్టి సాహసికకార్యమెసరించినవాడింకను నుండే "నన్ను బట్టుకొనుము— ఇదిగో నాకడ రివాల్వరున్నది"యనుచు వారియెరుకలనే దిరుగాడ గలండునా? కల్ల—కల్ల. బకవేళయున్నను, యెక్కడా—యిక్కడా? ఎంద రో కాలినడకనుబోవుచుండిరి. అనేక శకటములు పరుగెత్తుచున్నవి. మోటారులసంఖ్య లెక్కింపనశక్యమేగాదు. ఇందుదేనిని బట్టుకొనుట. ఇది పిచ్చితలంపుగాదా?

మదనసింగు నిశ్శేషద్వార ద్వారముకడ నిలచియుండెను. లోన రామోజీ తెలివిదెచ్చుకొని, యచటి స్థూలతరప్రదర్శనమాలోకించి, భోరున నేడ్చుచుండెను. శరశ్చంద్రుడు లోనికరుదెంచెను. మదనసిం గాతని ననుగమించెను. వారికేమియుబోధపడుటలేదు. శరశ్చంద్రుడనేక గతుల నాలోచించిచూచెను. కాని, యీముసలిబడుగు నిట్లుకారణ

ముగ నింత్రకూరతరముగ నధించుటకేమి హేతువో యెంత యోచించినను యూతనికిందట్టుటలేదు, అతని మెదడిప్పుడు శూన్యమైపోయెను ఇంకనందువిలచుటకుగూడ నాతనికి విసుగుజనించెను. అంతనాతడు మదనశిగ్గుతో "నయ్యా! ఇంక నిట మనముండుట యనావశ్యము. మనమునచ్చినవని తుదకీరీతిబూడ్డైనది. దీనికికారణమేమో యెంతని యూహించినను నాకిసుమంతయు బెలియుటలేదు. ఇంక మనము లిటికింపోయి యుదయమునసే దక్కుగల కర్మకాండనంతయు జరిపింపవలయును. కనుపోదము. రామోజీ! నీవుమాత్రముజాగరూకుడవై యుండి రాత్రి నిండేనిలచియుండుము."

అనుచుండగ రామోజీ "బాబూ! నాతరమా? ఇంక్ నిట నొక్కనిముసమైనను నిలువనలాలను. నాకిప నిండేనిదుసియున్నది?" యని గుండెల బాదికొనుచు బల్కెను.

నర.—రామోజీ! నీవొక్కడుండవేయిగుండెలనన్నను లేదు. మేమేగి నలువురు రక్షకభటుల నిపుడేబంపుదుము. వారు వచ్చువరకునూడ నిండేకావలి గాచికొనియుందుము. నీవుకూడ వారితో నిందుండవలయును. జీవనాథుడుగతించినను, యాతని వస్తువులన్నియు నూడ నిండేయున్నవిగదా? కాన, నీరాత్రి చెయ్యోగ్గి వేగుచిన నుదయమునసే తక్కిన దహనసంస్కారాలన్నియు మేమే గావింతుము.

రామోజీ:—బాబూ! మీరు నమనాక్కరము. రక్షకభటులు వచ్చువఱకైన నేనొక్కడనిందుండజాలను. ఈదృశ్యముగాంచుకొలది నాప్రాణములు నిలువున నెగిరిపోవుచున్నవి. బాబూ! మీరొ నొక్కరేగి భటుల రప్పింపుడు. లేక, నెలవైన నేనే పోయి వారిందొసి వత్తును—

నరశ్చంద్రుడాలోచించి రామోజీతో నొంతసేపటికు సింగుగాని నుండనియమించి, తాను వడివడి బోలీసుస్టేషనునకేగి, యందుండు నిరువుర ద్వారపగమనమున జీవనాథుని గృహమునకేగియుండి రాత్రి సహకారానొసంగ వలసినదిగా నున్నరక్షకులనియ్యకోరెను.

రాత్రి పదిగావచ్చినది. శరశ్చంద్రుడు భుజించి, తన శయనాగారమున మంచముపైగూర్చుని, జరిగిన విచిత్రసంఘటనమును మనోవీధిందిలకింపుచు, నేమియు నిశ్చయింపనేరక నట్లే నిద్రాముద్రితుడయ్యెను. మామూలుగా నుదయమైదుగంటలకే యాతనికి మెలకువవచ్చెను. తోడనేయాతడు పడివడి దనముఖప్రక్షాళనాది నిత్యకృత్యములు ముగించుకొని, కాఫీనిద్రావి, దుస్తులదాల్చి ముందు సూపరింటిగారింటి కేగెను.

దొరగారింకను మేల్కాంచియుండలేదు. కాన, నాతడుగొంతవఱకుదే వేచియుండవలసినవాడయ్యెను. పిమ్మటదొరగారు మేల్కాంచినతోడనే తన యాగమనము వారికిందెలిసి, వారి యనుమతిని గోరి కరిగి, రాత్రిజరిగిన విచిత్రచర్యలన్నియు నామూలాగ్రముగానాన డాతని కెరుంగజెప్పెను. దొరగారాకథనాలించి యత్యాశ్చర్య భయసంభ్రమములకు లోనైరన్న నొకవింతగాదు.

"శరశ్చంద్రబాబూ! ఇపుడేమందువు? దీనికి కారణమేమో యోచించితివా?"యని యాతడు దీనముగ బల్మించెను.

శర:—యోచించియున్నాడగాని, సరియైనకారణమింతవరకును నూహింపజాలనైతిని. కాని, ఎట్లైనను, యీహత్యలన్నిటికిని మూలకారకుడొకడేయని యనుకొనుచున్నాను.

దొర:—సందేహమేమి? ఇంకొకరికీవృద్ధుని నంతమొందింపబనియుండదు. నాకీవిషయమున నొక్కయవశ్యకారణము గానవచ్చుచున్నది—

శర:— ఏమది? నాకేమియుదోచుటలేదు. ఈవయస్కుర్తుని విపరీతచర్యల గనుగొనుగొలది నామతిబూర్తిగ జలించిపోవుచున్నది కొంతవిశ్రాంతి నైకొనినగాని యీసంగతి గూర్చినిశ్చయింపజాలను.

దొర:— దీనికంతయాలోచన మనావశ్యకము. జీవనాధుడు వృద్ధుడు. ఆతనికింకెవ్వరును బందుగులులేరు. ఆతని తనయు సీవఆకే యాంతకుడు బరిమార్చియున్నాడు. దానితోనాతని యీర్ష్యానలము

జల్లాడిపోయినది. రెండవది, యాతడు పోల్పోయిన విత్తమునుగూడ నాతడీవఅకే సంపాదింపగల్లిగినాడు. దానితో ధనాశగూడ వదలి పోయినది. ఇంకమిగిలినది క్రోధము—ప్రతిహింస— తన్నువంచించిన వాని దెగటార్చుట— తన్నిడుములగుడిపినవాని బరిమార్చుట. అంతటగాని వానిక్రోధముపశమింపదు. వానికిగూర్కురాదు. ఆహారము బోదు. దానకైయాతడు వేచియుండి నేడుబగదీర్చికొన్నాడు. ఇదియే ముఖ్యకారణమనుకొందును.

కర:—ఈవిషయమున నీవఅకే శంగుగారితో జర్కించి యున్నాము. హంతకునకు జీవనాధునిపై బగయేసాధింపనలయునను గోర్కెయేయున్నచో, అది యాతడేనాడు మాలతిని సంహరించి యుండెనో, మూనాడే, యంతకుబూర్వమే-యానిశితకరవాలమునసే దొలుతొలుతనీవృద్ధుని దెగటార్చియుండును. నిర్దాక్షిణ్యచిత్తముతో, భయంకరభిష్ణముజేబూని యెప్పుడాతడు యనదయగు నొకస్త్రీని బరిహరింపసమకట్టియుండెనో, ఆక్షణమునసే, దన్ను మోసపుచ్చి తన కొక్కి యిడుములగూర్చిన మానవుని మాత్రిమాతడు గనికరించి యుపేక్షించునా? అదిగల్ల. రెండుగాదుకదా, యాతడు దలచుకొన్న నారేయి బదిమార్తలైనను జేయగలడుగాని, యెన్నడును వెనుదీయువాడుగాడు. చేజిక్కినతఱి విడచి, దీనుడగు నొకవృద్ధ శత్రువునకై యాతడిన్ని దినములు గాచికొని యుండవలెనా? కాన, యిది కారణము గాదు—

దొర:—అదియును నిశ్చయమే. అట్లయిన నీతని వధించిన వాడు వేఱొకడైయుండునా?

కర:—అట్లైన్నటికిగాదు. ఎవ్వడుమాలతిని సమయించెనో, యాతడే బందిపోటుగొంగయై నారాయణచెంచు కడ ధనాపహరణ మొనర్చినాడు. ఎవ్వడాధనము సంగ్రహించెనో యాతడే నేడీజీవనాధునిగూడ దెగటార్చినాడు. ఇందు సంశయింపవలసినదించుకంత యును లేదు. ఈమాటికిని యొకేసంబంధసూత్రము గట్టబడియున్నది.

సశ్చాయము. ఇపుడునాకీతయు నవగతమగుచున్నది. నాబుద్ధికిఁచుక పదను గలిగినది——

చోర:——అట్లయిన నీవిషయమున నింకొక కారణము నీవేమి చెప్పగలవో నాలోచింపుము చూతము.

శర.——ఇదిగో చెప్పెదనినుడు, ఆ! ఇపుడు బూర్తిగాదెలిసినది. మూలతి హత్యారహస్యము రత్నపేటికయందిమిడియున్నదని యొప్పుకొందురుగదా? రత్నపేటిక నెవ్వరినిమోసగించి జీవనాథుడు చెచ్చెనో యాతని చరిత్రముంజెలిసికొన్నచో హంతకుని బట్టుకొనుట కింక వ్యవధియుండదు గదా?

చోర:——అ—అ—ఇదియా? తెలిసికొంటిని. తెలిసికొంటిని. ఎంతచమత్కారము. బలే! చెప్పు—చెప్పు.

అనుచు నాతడపరిమితానందమున గుర్చీనుండిలేచి యటునిటు దిరుగసాగెను. శరశ్చంద్రుడుగూడ నాతనినెనుకనే దిరుగుచునిట్లుజెప్పు చుండెను. "కాని, నారాయణచంద్రసహితము మనకాపేటిక యధికారి నామాత్రుల నెరిగింపజాలకపోయెను. అందుచే మనము జీవనాథునికడకే బోవలసివచ్చినది. అట్లయొనప్పటికిమి, కాని, ఎవ్వడో యనలేల హంతకుడు, మహనీయుడగు రత్నపేటిక యధికారి స్వయముగనో, సహకారులవలననో, మన రహస్యమునంతయు గనిపెట్టి మనకెనుకనే జీవనాథునియిల్లుజేరుకొనియెను. మేము లోన జీవనాథుని చరిత్రముగుమంటిమి. దానినాతడుగూడ వినియున్నాడు. జీవనాథుడింక నాపేటిక హక్కుదారుని చరిత్రనంతిమ్ము జెప్పనున్నాడు. ఇంక సర్వము బట్టబయలుగానున్నది. ఈఅంశములన్నియు సవిస్తరముగా జెప్పగల వాడుజీవనాథుడొక్కడే. ఇంక నెవ్వరీసంగతి నెరుంగరు. కొద్దియోగొప్పయో యెరింగిన నారాయణచందునకు వారినామములు దెలియవు. అట్లయినచో మనము జీవనాథునికి యగత్యమేయుండకబోయెడిది. హంతకుడీ యావద్వృత్తాంతమును బెట్టి, తనచరిత్రను జెప్పబోవు జీవనాథుని దుదముట్టించిల్లా.

చరిత్ర గడుసిగూఢమైపోవును. అల్లో
గోరెక్క యిప్పటికి ఫలించినది.

దొర:—నిశ్చయము. నీవు చెప్పినట్లు—ఇంతత్వరగా నాతనికి మనఃప్రయత్నము.

శర:—ఎట్లయిన నేమి? ఆతడు సర్వము. చూడగా నాతడు మనలను సర్వదా వెన్నాడుచు

దొర:—సుదేహ మేమి? లేకున్న నాతడేగు దైవం

శర:—ఇంక మనము బోయి యాశవమును బరీక్షింపవలయున్నది. తనుదుగూడ దయచేయవలయును.

దొర:—శవపరీక్షలో విశేషము లేమైన దెలిసికొనవచ్చునా?

శర:—ఏమో? చెప్పజాలను. ఆతడు గుండు చెబ్బచే మరణించియున్నాడు. ఆతని వక్షమున దుపాకి గుండునాటియుండును. అది మనకు ముఖ్యకరమగు వస్తువుగాన. పోయి చూతమురండు.

"సరియే"యని దొరగారు దుస్తులనుదాల్చి, శరశ్చంద్రునితోగూడ వైద్యశాలకరిగి, డాక్టరుగా నాథుని గృహమ్ము జేరెను.

అప్పటికిపుడే మదన్‌శింగుగూడవచ్చి శవమునుజూచిరి. అటునిటునిల్లగా నేమున్నది. హంతకుడు పీఠి తుపాకితో జీవనాథుని చంపెగాని, యింటిలోనా బాదమిడుట కాతడ

డాక్టరుగా

ఱాముగా నెటుజ

ఁ చూతము." అని దానినంది కొని,
ుభాగమున "ఆర్నాల్డు కంపెనీవారి
ువి.

ృతీయ ఖండము.

సంపూర్ణము.



ఆతీభయంకరుఁడు. జగద్విద్రావణుఁడు

ాయంకరుఁడు.



ాు)

ుముడిగి స్తంభీభూతుఁడు
ాములు హ్యాద్గోచర
ుుల ఁగల్పించుచు
రెండు భాగము

రత్నాపీఠము

చతుర్థఖండము.

శత్రువిజయము

నవకుమారబాబు శరశ్చంద్రుని బావమరది. భార్యసోదరుడు. గవాారమి యిరువదేండ్లప్రాయమువాడు. స్ఫురద్రూపి. ఇంతవరకును బ్రహ్మచారి. ఈతని తలిదండ్రులు గతించి చాలాకాలమైనది. వాడు వరకు బొంబాయినగరమున నుండెడివాడు. జననీజనకులు గతించిన నాటి కాయనత్సరములప్రాయంపు నవకుమారుని శరశ్చంద్రుడే జేరదీసి, విద్యాబుద్ధులగరపి, పెద్దవానినొనర్చెను. ఇంకను నాతని విద్య పూర్తిగాలేదు. కలకత్తానగరమున దనకారోగ్యము జెడుటంజేసి యాతని శరశ్చంద్రుడిపుడాగ్రానగర పాఠశాలబ్రవేశబెట్టెను. గత వత్సరమునుండియు నవకుమారుండేవిద్యనభ్యసింపుచుండెను. వేసవి కాలమగుటచే రెండుమాసములవరకును బాఠశాలలన్నియును మూసివేసిరి. అందుచే నవకుమారుడిపుడక్కడగారియింటికరుదెంచియుండెను. పరీక్షలుగూడ బూర్తియగుటచే నాతనికిపుడెట్టి యలజడియుండలేదు. పరీక్షాఫలితములెపుడువచ్చునో యను చింతతడక్క నాతనికేయితర విచారములులేదు. రెండవవత్సరపట్టపరీక్షకాతడు మొన్ననే బోయియున్నాడు. బాల్యమునుండియు నాతడెన్నడు నేతరగతి యందును విఫలుడుగాలేదు. ఆతనిదెవిడేబలత్యక్షుశరీరములు అందుచే శరశ్చంద్రుని కాతడనిన బహిఃప్రాణము.

నవకుమారుడు కోటీశ్వరుడు గాకపోయినను ధనవంతుడనియే చెప్పవచ్చును. ఇపుడాతని యాస్తినంతయు శరశ్చంద్రుడే భద్రముగా గాపాడుచు. పరితివత్సరమును మూలధనమును వృద్ధిబొందించుచుండెను. నవకుమారుని విద్యకగు వ్యయమాతియు దానేభరించుచు, నాతని రాబడినుండి కాసైనను వెచ్చింపక మూలధనమున జేర్చుచుంటచే నది యనునిత్య మపరిమితవృద్ధి గాంచుచుండెను.

ఇందులకొక కారణముగలదు. శరశ్చంద్రునకు బుత్తెస తానమితనరకును బరమేశ్వరుడనుగ్రహింపలేదు. లలితకుమారి యాతని యేక పుత్రిక. ఇప్పుడు పదునెరుదువత్సరముల భాగ్యంపుబాలా గా. సౌందర్యఖని. సుగుణవేటిక. విద్వన్మణి. ఇంతకన్న నామె చక్కదనమును గాని, సుగుణగణంబులుగాని వర్ణింపబూనుట హాస్యాస్పదము. ఈవిషయమున సీమాలేఖని నెంతబతిమాలినను నొకపద్యమైన నడనని పట్టుబట్టి కూర్చునియున్నది. ఒకవేళ నిర్భందించితుమనుకొందుము. అయిన బ్రయోజనమేమి? ఈవరకెందరో మహానుభావులు బీల్చి పిప్పిజేసినను పదముల నన్వింటిని సమకూర్చుకొని పదుప్పులిడుచేగాని నూతనమార్గముల దొక్కజాలదు. ఈమాత్రపుబన్నికై మాలేఖినిని నిందింపదగదాలము. సుందరీకుల భూషణంబగు లలితకుమారి వర్ణనాశమునసొక్కమాలేఖినియేగాదు, శతసహస్రలేఖినులొకచో గూడినను నూతనోక్తిమాలంకారములచే పాఠక హృదయముల రంజింపజేయుసేరవని నిశ్చయముగా జెప్పగలము.

కాన, పాఠకా! లలితకుమారి శృంగారాభివర్ణన నీవు వినగోరుచో—ఆమె సుగుణగణంబుల నీవు బేరొకనెంచినచో,—ఆమె విద్యాపాటవము నీవు బరీక్షింపదలచినచో—నీవే కవివై—నీవే చిత్రకారుడవై—నీమనోఫలకమున—నీవాంఛనీయమగు నొకానొక సుందర కన్య విగ్రహమును చిత్రించికొనుము. దానినీయిచ్చవచ్చినట్లభినర్ణించుకొనుము. ఆంతియేగాని, మేమాపనిని బూనికొనినచో జగంబున నీబోంట్లవిమర్శకశిలాభూతంబులచే మాతలలు వాచిపోవుట నిశ్చ

యము, గాన, మాకానిందయేల?

నవకుమారుని కెనిమిదేండ్లపార్యంతము లలిత జన్మించినది. బాల్యము నుండియు నారీగుప్తకును బ్రాణమ్మతీ యలవడినది. "మామూ—మామూ"యనుచు లలిత యితని నొక్కనిముసమైనను విడువజాలకుండెడిది. కలకత్తాలోనున్నంతకాలమును నవకుమారు డామెకు విద్యాగురుస్థాయుండెను. అయిన నాతనికడ లలితకు జనుదే గాని భీతియెన్నడును లేదు. వారొక్కరికంచమునదిని, యొక్కమంచ మున బండిడివారు. ఒక్కక్షణమెడబాయుటలన్న వారికొక యుగము వలె గానవచ్చెడిది. నవకుమారుడెట్లో పోతిశాలకేగు సమయమున మాత్రము లలితను విడువక డప్పెడిదికాదు. ఆయెడబాటుస్థితము వారికెంతో యసహనమైయుండెడిదన్న వింతకాదు. తుదకు నవకుమారుడు గలకత్తావిడచి యాగ్రాకేగినపుడు లలిత నెలదినముల వరకును దిగులొంది నిద్రాహారముల వర్జించి మంచము బట్టిపోయినది. ఒకనాడపాయస్థితిలోనికిగూడవచ్చినది. అంత శరశ్చంద్రుడు వెంటనే నవకుమారుని రావించి, యొకనెలవరకందేయుంచినగానిలలిత కారోగ్య మలవడలేదు. రానురాను జ్ఞానములవడుటచే లలిత నవకుమారుయెడ బాటున కెట్లోసమ్మతించినది వారిస్నేహపాశమంత సుదృఢమైనది.

ఇన్నిదినాలకు మరల నవకుమారుడు గంటబడుటచే లలితకు బ్రాణములు లేచివచ్చినవి. ఆమె బాల్యానస్థయించుమించుగ గతించు చున్నను, నవకుమారునికడమాత్రమామె బాలయే. తలిదండ్రులయెడలనే మామయొడిలో జంటిబిడ్డవలెనేగూర్చుని, లలిత లలిత వాక్కుల జననీజనకుల కానందముగూర్చుచున్నది. ఆమె ప్రేమ నిష్కళంకము—నిరుపమానము. అట్టిదివ్యప్రేమ యనుభవైకవేద్యమే గాని వర్ణింపనలవిగానిది.

నవకుమార లలితాకుమారి కల మూలమున శరశ్చంద్రుడును యాతని భార్యయగు రాధామాయియు మాత్రమే యిపుడట్టి ప్రేమాబ్ధితరంగమాలికాడోలికలనూగుచున్నారు. అది దైవదత్తము

సర్వసాధారణము. నవకుమారుని యాగమనదినము నుండియు దమ గృహము సర్వసంపదల కాలవాలమగుటం జేసి యాదంపతులాతని దమ కన్నకుమారునివలెనే ప్రేమించుచున్నారు. ఆతడు శుభకరుడని నామకరణము. రాధామాయికిగూడ సోదరునిపై సమిత్రప్రేమ. వేయేల నాగృహ మ్రేమనిలయము.

శరశ్చంద్రుని గృహోద్యానభాగమున భాకశాలనుగలసినే యొక చక్కని పూదోటగలదు. అందనేకజాతుల పుష్పలతలు, పుష్పతరులును గలవు. నవకుమారుడాగారమున నున్నంతకాల ములు లలితయే యీవనమును సంరక్షించుచుండును. ఆమె కాసన మన్న ప్రాణప్రదము. కలకాలమునుండునంత కాలమును నవమును నవ కుమారుడే పెంచెను. ఇపుడు లలిత దానినిబోషింపుచున్నది. అగ్ని నుండి యెన్నడు నవకుమారుడు కిలకిలాయరుచెంచినను ముందుగ నాతడు బూదోటజూచి సంతసించుట యీతని యలవాటు.

నేడాతడట్లే లలితనుగూడి యీతోటనంతనుబరీక్షించుచుండెను. లలిత యీతనికి ప్రత్యేకముగా బ్రీతిపుష్పమునుబూపుచు, దాని యభివృద్ధికై తా నెంతపాటుబడెనో, యీతడు లేనితరి నామెకు యెన్నితడవులు బుష్పించెనో, యీపుష్పములగోసికొని తా నెంతగ శృంగారించుకొనెనో, దానిపరిమళమెంతటి మనోహరముగానుండెనో మున్నగు యమాయికపు బలుకుల బలుకుచు నవకుమారు నలరించు చుండెను. ఆతడా భాల బేలతనంబునకు జాలినొందుచు, ఆమె వాక్కులు మాధుర్యమున జొక్కి పారవశ్యమందుచుండెను. తుదకు వారొక యంటుమామిడి గున్నక్రింద నాసీనులరై, వారి యెడబాటు సమయమున జరిగిన వింతలన్నియు జెప్పుకొనుచుండిరి.

నవకుమారుడు లలితవాక్కుల నాలించి యలరుచుండెనేగాని, తానేమియు విశేషముల జెప్పుచుంటలేదు. కాని, లలితమాత్రము మామూ వచ్చినతోడనే సంతోషముగ ముచ్చటలాడుట కెన్నియో సంగతుల జ్ఞప్తి యందుంచుకొనియెను. అమె నవకుమారుని తొడపై

తలనిడికొని చెప్పినసంగతి జెప్పక నెన్నియో అంశములఁ జెప్పుచుండెను. "మామా! నీవు ఆగ్రా యేలపోయెదవు? ఇక్కడ నీకు గావలసిన చనువులు లేవా? ఇక్కడ నీవున్నచో మనమిం పూదోటలోనే యొకగది గట్టించుకొని హాయిగా జనువుకొనవచ్చునుగదా? అపుడు నాబొమ్మలన్నియుఁ దెచ్చి మనగది చక్కఁగాముస్తాబుజేస్తాను. నిత్యమూ! గులాబీ,- మల్లెపూవులు దొరుకుచునే యుంటవిగదా! అంటుమామిడిచెట్లు చూచేవా యేలాపూచేదో! మామా! నీవు గనుసువాఁడివేసుమా! ఉన్నప్పుడల్లా ఆగ్రాలోనేయుండి పళ్ళకాలు రాగానే సరిగా యిక్కడ దిగుతావు. అంతవరకూ నేను రెక్కలు విరిగేటట్లు నీళ్ళుపోసి పీటిని పెంచాలిగదా! పాపం—అమ్మ కూడా చాలాసార్లీ చిట్టకన్నింటికీ నీళ్ళుతోడేది. అదిచూసి నాన్నగారుకూడా యొక్కొకపుడు సాయంచేసేవారు. అయితే వారికి దీనికెక్కడ? మామా! చెపితేభయంవేస్తుంది. ఈమధ్యనాన్నగారు, ఏమో కూలీ కేసులట. అవిచేసిన దొంగలనిషట్లుకోడానికిరాత్రిపగలూ అనకుండా తిరుగుచున్నారు. ఒక్కొక్కప్పుడు రెండుమూడురోజులవరకూ గూడ యింటికిరారు. అమ్మకునాకు ఎంతోభయం. ఏం చెయ్యను? పాపం—ప్రతిరోజూ యిద్దరుపోలీసువాళ్ళు మనయింటిదగ్గర పడుకుంటారు. అదేమిటో. ఎంతమందియున్నా నాన్నగారులేకపోతే మాకు ఎంతో భయంవేస్తుంది. అన్నంకూడా సహించదు. కానీ, మామా! నాకు ఆగ్రానుండి ఏమీ తెచ్చావుకావుగదా? సోనీలే. నాపైనీకు మునుపటి వలె ప్రేమలేదు, ఆగ్రాలో మంచిమంచిముత్యాలబొమ్మలుంటాయట కదూ? ఏం—ఏం—పోనీ, మామా! మాటాడవూ? కోపంవచ్చిందా? ఎందుకూ కోపం? చెప్పు—చెప్పుమతి" అనుచు నామె యాతని చుబుకమునుబట్టి యటునిటునాడించుచు, బ్రతిమాలించుచుండెను. ఆముద్దరాలి యమాయిక ప్రవర్తనముంగాంచి నవకుమారుడపరిమితానందము నందుచుండెను. ఎంతటివారికట్టి సౌఖ్యమువదును?

మోమున చిఱునగవంకురింప నాతఁడు"లలితా! నాచిట్టీ! నీకు

గావలసినన్ని బొమ్మలు తీసుకొనివస్తాను. ఇంతస్వల్పానికేనా విచారము? లలీ! నీకుగావసిన యాటవస్తువులు, నీయిష్టంవచ్చిన బొమ్మసామానులు, యిక్కడదొరుకవా? దేవునీకు యేరకం బొమ్మలు కావాలో చెప్పు. నిముసంలో తీసుకొని రాకపోతే నన్ను మామూ అని పిలువకు. సరేనా? వెర్రిదానా! ఆగ్రాలోయున్న వస్తువులీపట్నంలోమాత్రంలేవుగా? ఎంతమయాకురాలివి!"యని బలికి యాతిడామె న్నునుజెక్కుల బలుగతుల ముద్దుల ముద్దించెను.

లలిత:—సరేగాని, మామూ! ఆబొమ్మల మేళమో నేనిచ్చు జెప్పలేనుగాని నన్నుకూడా దేవునితో బజారునకు దీసికొనిపోతావా? చెప్పు. ఆలాగైతే నాయిష్టం వచ్చినవేమో అక్కడే యెంచుకొనను ఆలాగేలా? అన్నట్లు మనపొరుగునేయున్న శారదారాయినిగూడా తీసికొనిపోదాం. నాన్నగారిని అడిగి మోటారులో వెళదాం. ఏమంటావు. కలకత్తా అంతా చూడాలని నాకెన్నాళ్లనుండో యుంది. నాన్నగారిని ఎన్నిసారులడిగినా యెక్కడికీతసి కెళ్లరు వారిష్టనేవారిది.

అనుచు నామె యప్పుడే మామూతోను, శారదతోను మోటారులోగూర్చుని బజారుకనకేగుచున్న క్రీసంతసించినవకుమారుని కంఠము గౌగలించుకొని యానందవార్ధినోలలాడసాగెను. నవకుమారుడామె బేలతనముగాంచి మిగులసంతసింపుచు, నదుమనదుమ యామె చంద్రవదనమును ముద్దాడుచునేయుండెను. ఆహా! యెట్టినిష్కల్మష ప్రేమ—?

అట్లు వారెంతతడవుముచ్చటించిరో వా రేయెరుంగరు. అరుణుడస్తాద్రిజేరనింకెంతయో వేళ లేను. అరవీడినమల్లెల సౌరభంబులగొల్లగొని మందపవనాంకురంబులు మేనికి జల్లగ వీచుచుండెను. గండుకోయిల రసాలవృక్షాగ్రభాగంబునలిచి కుహూకుహూ ధ్వని యొనరింపుచు శ్రోతలకు గర్ణానందమొనగూర్చు చుండెను.

ఆసమయమున ననోత్తరద్వారమెవ్వరో దెరచుటచే "కిర్రు"మను ధ్వని వినిపించెను. లలిత నవకుమారునియంకముపీడి ద్వారము

వాక దృష్టినిగుడించెను. నవకుమారుడంతకుమున్నే యూసవ్వడినాలించి యెవ్వరో యూవచ్చెడివారని బాకిపుచుండెను. అంతట లలిత "మామా! ప్రొద్దుబోవుచున్నది. తోటలో పురుగో పుట్రయో యుండును. లే—యింటికి బోద"మని యాతని హెచ్చరించుచుండెను. ఆతడు "లలితా! మనము ద్వారము మూయుట మరచితిమి. ఒకవేల నాన్నగారే యిత్రోవను వచ్చుచున్నారేమో? వారని గలిసిగొని బోవుద"మని బుజ్జగించుచుండగనే యొకవ్యక్తి తలుపునిచుకదెరచి, దాని గుండా దల నినలబెట్టి సలుదిశలబరికింపుచుండెను. నవకుమారుడది గాంచి "ఎవరువా"రని బిగ్గరగగేకవైచెను. తోడనే యావ్యక్తి తలుపు బూర్తిగదెరచుకొని సరాసరి వీరికడ్డజేరి "నీవుశరశ్చంద్రుని మరచితివా? అన్యను. నీవే. అటయిన నీలేఖ భద్రముగ మీ భావగారికొసగుము. అంతియే-జరుగుడు" యనుచు నాతడొక లేఖను దనయంగీనుండి దీసి నవకుమారుని హస్తమునబెట్టి, లలితముఖమ్మీదయొక్కక్షణమాత్రం దిలకించి గిరుక్కున వెనుదిరిగి పోవుచుండెను.

ఆతని వాడిచూపుల కోర్వజాలక పాపము, లలిత నవకుమారుని బాయనకేగను. అంత నవకుమారుడు "అయ్యా! మీరెవ్వరు? ఇట్లు ద్రవ్వెతోనినరుదెంచితిరేల? ఒకవేళ మా భావగారు వీధిలోనే యున్నారేమో? వారికి స్వయముగా మీరే యీలేఖ నొసంగి, వలయు సంగతుల మాట్లాడుకొనవచ్చునుగదా?" యనెను.

ఆవ్యక్తి—"అక్కరలేదు. ఇపుడు వారినిజూడ నక్కరలేదు. ఈత్రోవనేబోవుచు నీద్వారము దెరచియుంటచే నిందుబ్రవేసించితిని. క్షమింపుము" యనుచు నిలువకయే దనదారింబోయెను. నవకుమారుడాతని వేషభాషల బరికింపుచు, నాతడేగిన కొంతవడికి ద్వారము భద్రముగబంధించి, లలితకరము దనకరమునబూని గృహాభ్యంతరమ్ముఖుడై పోవుచుండెను. మార్గమున లలిత "మామా! ఆతడెవ్వడోగాని, యాతనిముఖముజూచిన నాకేలొకో మిక్కిలి భయముగల్గినది. ఆదుర్జాగ్రడు—చూచితివా? యెట్టినాముఖము నిదానించిచూచెనో!

అపుడు నేను నీచాటున కేగితిని. ఆతడెవ్వడు మామా?" యని సాశ్చర్యమున ప్రశ్నించెను.

నవ:—లలితా! ఎవ్వడైన నేమి? ఏదో జాబు నొసంగుటకై మనమాద్వారము చెరచి యుంటజేసి యాత్రోవనే నచ్చినాడు. లోకమున నందరును నీవలెనే సౌందర్యనంతులుండరు. కొందరి ముఖములు భీతిగొల్పుచుండును. అట్టివారినిసృష్టించిన పరమేశ్వరునిదాంతోపము గాని వారిది గాదు. (ఇంతతో వారిలుసేరి.)

ఆర్మ్నాల్లు కంపెనీవారు బ్రహ్మస్థవహించిన తుపాకిమందుగుండు వర్తకులు. వీరికర్మాగారము జోడాశాంకువీధిలోనున్నది. ఈకంపెనీలో బనిచేయు వారందరును మూడుపాచ్యు ప్రాంచిదేశస్థులు. వీరు తుపాకిగుండ్లు—రవలు—తూటాలు—రీవాల్వర్లు మున్నగునాయుధములు వేనకువేలు దయారుచేసి, పర్యంచమున సాధారణముగా నన్ని భాగములకును నెగుమతిజేయుచుందురు. అందుచే నొక్క కలకత్తానగరమునే గాక ననేకదేశముల నీకంపెనీవారిపేరు మాఱుమ్రోగుచున్నది. తుపాకీపరిచయమున్న ప్రతిమనుజుడును వీరిపేరెఱుంగకుండనుండడు—

జోడాశాంకు పెద్దబజారువీధి. ఇందనేకరకములసుకాణములు గలవు. బాలుడైననునావీధినిజనునపుడు "W. C- ఆర్మ్నాల్లు కంపెనీ తుపాకి—గుండు—గుండువర్తకులు—"యని తాటికాయలంతటి యక్షరములతో జెక్కిన వారిబల్లనుగాంచకుండుట దుర్లభము. ఈవీధిని పేరొందిన యితర కంపెనీలనేకములు గలవు.

ఆర్మ్నాల్లువారి కర్మాగారము రమారమి యొక చదరపుమైలు విస్తీర్ణముండును. అదు ముందరిభాగము మూడంతస్తులమేడ. ఇందలి

చిత్రవిచిత్ర పరికరములు, వాటినెల్లనుంచినతీరును, గాంచిన, చక్రవర్తుల యాయుధాగారములు దలంపుసకు వచ్చుట సహజము. ఈ సౌధమున ననేకగదులుగలవు. సౌధమువెనుక భాగమున యంత్రముల సహాయమున నాయాయుధములన్నియు దయారగుచుండును. సౌధమున మొదటిద్వారము చాటినతోడనే పెద్దహాలొకటగలదు. అందే కంపెనీ యజమానియగు ఆర్నాల్డుదొరగారు సమున్నతాసనముపై నధిష్ఠించి, వస్తువులగొని జనువారొసంగు ధనమును జమకట్టుకొనుచుండును. ఇతనికిందనేకగుమస్తాలు, నెఖస్తునుబరిచేయుచుందురు. ఆగంతకులకు నలయు బరికరముల జూపించుటకొందరిపని. వాటివాటి ధరల నెటుంగజేయుటగొందరిపని. వానిందీసిమొసంగుట మరికొందరిపని. ఇచ్చినవస్తువులకు రశీదులిచ్చుట దక్కుంగలవారిపని. ఇట్లే నచటిజనమంతయు నెవనిపని వాతడు జూచికొనుచు, క్షణమైనను వ్యర్థముగ మాట్లాడుటకిగిలిగియుండరు. అట్టితరి వారిచాకచక్యముల జూచి తీరవలసినదే—

సిన్నటిదినమున శరశ్చంద్రునకు జీవనాథుని హృదయకోశమునుండి వైవశ్యము గోసిదీసి యొసంగిన యగ్నిగోళముపై నీయార్నాల్డు కంపెనీవారి ముద్రాక్షరములే యున్నవి. దానింగూర్చియాకంపెనీలో విచారించిన నేమైన గ్రొత్తసంగతులు దెలియునేమోయని శరశ్చంద్రుడాగోళమును జేబూని నేడీకంపెనీకిబోయెను. నాయకుడగు నార్నాల్డుదొరగారాతని గాంచినంతనే, తనపక్కనున్న యాసన మాతనికిజూపి"దయచేయు"డనిగోరెను. శరశ్చంద్రుడందు పవసించెను.

ఆర్నా:— అయ్యా! తమరు దయచేసిన పని యేమో నెఱింగితురా?

అని సవినయముగా బల్కించెను. శరశ్చంద్రుడుతనజేబునుండి యాగుండునుదీసి దొరగారి బల్లపైనునిచి "ఆయ్యా యీగుండుపై తమ కంపెనీముద్రాక్షరములున్నవి. దీనినేతుపాకికిగాని, రివాల్వరునకుగాని, జేసితిరో? అట్టితుపాకుల నీవరకెన్నిటి నెవ్వరెవ్వరి కిచ్చి

యుంటిరో దయచేసి చెప్పవలయు"నని కోరెను.

గారగాసు దానిందీసి, యటునిటు త్రిప్పి చూలవంకకు బక్కించి "అప్పను. ఇది మాకు పెనిమిటే దయారియిచ్చెను. నిజమేగాని, యిదేమో తుపాకికి సరిపోవునో మున్నగుషయములు లాలోచించుటకు యిప్పుడుమాకు తీరికలేదు. దయయుంచి యింకొకసారదర్శనమిప్పింపుము." అనుచు నాగుండును మూలబల్లపై బడవైచెను.

శర:—అయ్యా! దయయుంచి మాకీవృత్తాంతమిప్పుడే చెప్పియశ్వాసనచో సంతసించెదను. దాన మాకెంతయోప్రయోజనమునగలదు. అలస్యమున పనికానిసమయములు గలుగవచ్చును.

ఆర్చాల్డ్:—శివశివా! ఏమిటా! ఇదెక్కడిసైసయ్యా మాకు! మాకిప్పుడాంతిమాత్రమును తీరికలేదు. గుఱ్ఱమును జూచి దాని చరిత్రి చెప్పచు గూర్చున్నచో మావ్యాపారములేనికావలయును? అంతయగత్యమైనచో నధిమొక గంటవఱకైనను వేచియుండవలెను. అంతవరకీమాత్రమును తీరికలేదు.

శర:—అయ్యా! తమకంతతొందరమొగులకు? ఇది నాకాతగారి పనిగాను. పోలీసువారి వ్యవహారము. ఒకానొకకూసీకేసు సందర్భమున నీవిషయము అగత్యముగ గావలయును. ఏమందురు?

ఈమాటలపిని తుర్రిల్లపడియెను. ఆతని యీపాదమస్తక పర్యంతమొక్కసారి కంపించిపోయెను. శరీరమంతయు స్వేదసిక్తమయ్యెను. నోటనుమాటరాదు. తుదకెల్లో "పోలీసులా? కూసీయా?" యని మాత్రమనగలిగెను.

శర:—అప్పను కూసీసందర్భమునకే. మీరిప్పుడు మాట్లాడుచున్నది యపరాధపరిశోధకుండగు రామాలాల్ శరశ్చంద్రునితోనని తెలిసికొనుడు—

శరశ్చంద్రునిపేరార్చ్బల్డుదొర యీవఱకెన్నియోసార్లు విని యున్నాడు. ఆతని బ్రతాపము స్వయముగా గనుగొనకపోయినను, గణ్ణాకర్ణిగ నిత్యమును వినుచునేయున్నాడు. అట్టిధీశాలి నెయిందగక

దగ్రీకరించియుండుటకై తదాలో మనమున బాహ్యాకాశ మొందినాడు. అంత నాతడు "అయ్యా! క్షమింపుడు. పరిశోధనలో నేమో బాహ్యాకాశగాని మఱేదియొకటికాదు. తమకు వలయు గ్రూపస్థ సంగతులును నిమిషములో జెప్పగలను. ఒక్కక్షణముమాత్రముగడపిండు"అనుచు నాతడు దన గుమస్తాలలో నొక్కని బిలచి "ఈగుమ్ము నందుజూచి, యుపరియో దివాల్వరుగో? ఆదివాల్వరుపెన్ని రెండ్వరెవ్వరిపేర ఖుర్చు పడియున్నవో? మున్నగు వెంనసంగతులను వెలువే వెదియుజేయు నవలెను. త్వరిలో నావలయు"నని యాజ్ఞాపించెను.

ఆకడాగుమస్తా పరీక్షించెను. వెలువే గొన్ని పుస్తకముల దిరుగవైచెను. బాహ్యాకాశు "అయ్యా యీగుమ్ము నెం 42 యి అరుగురిదివాల్వరుపి. ఇవి మనకింపెనీలో నీవర కెపమిడివాత్రమే ఖుర్చు పడియున్నవి. అందు నాల్గు గతవత్సరపు లెక్కలలోనున్నవి. రెం డారుమాసముల కొకతిమే ఖుర్చుపడియున్నవి. ఒకటి గతనెలలో ప్రద్రమఖ్ బెనర్జీగారిపేర ఖుర్చుపడియున్నది. ఇంకొకటి మూడు దినములకుపూర్వమెవిమిది పేజనుల గుమ్లతోసహా (శ్రీ జగత్సింహా బాబుగారు. రాజీగన్లీయని ఖుర్చుపడియున్నది."అని యెరింగించెను.

అపలుకులాలించి శరశ్చంద్రుడానందభరితుడైనవాని పిలిచి నొక్క-యుమటను నాసనముసీడి "అయ్యా! మీకు నాకృతిజ్ఞతా పూర్వక వందనములివే యందుకొనుడు. మీ రుపకరించిన యీసంగతి వలన మాకు జాలనుపకారము జరుగవచ్చును. సెలపు దీసికొందును. అగత్యమగునెడల మరలదర్శింతు"నని బల్క- తనదారిబోవుచుండెను వారగారాతని గొంతివఱకును వెంబడించి "బాబూ! నయమాత్ర ముంచుము తమకేసంగతి కావలసినను గాకిచే గబురంపినను నేనే వెంటనే స్వయముగా వచ్చి తమకెఱిగించుకొందును. ఇంకనాకు సెలవిండు"అని తిరిగి తన కర్మాగారము జొచ్చెను.

శరశ్చంద్రుడట్లు తొలుత సూపగెంటుగారింటికేగి జీవనాథుని గాల్చినగుంపుసహాయ్యమున దానెట్టిచిత్ర సంపాదింపగలిగెనో వినిన

ముగ నాతనికెటెంగించి, కొంతవడి సంతకుని జాడలరయుమార్గముల ముచ్చటించి, యికముందు దానొనరింపబోవు ప్రయత్నముల దెలిపి, పిదప దన గృహాభిముఖుడయ్యెను—

3

పాఠకా! చాణక్యుల్లోనడిబ్బడియెదవనంబు గృహామునకిపుడు మనము బోవలసియున్నది, అచటివిశేషము లెరింగి చాలకాలమైనది. కాన, నిపుడచటి పరిస్థితులగొంత జూడవలసియున్నది.

ఈగృహము మూడంతస్తులమేడ యని యీవరకే జెప్పియున్నాము. క్రిందియంతస్తున ద్వారములన్నియు వెప్పటినలెనే బంధింపబడియున్నవి. అందీవఱకుసంచరించు జనులెవరును దానిలోపలెరచి యుండలేదు. ఏలాగోకో కారణముదెలియకు. కాని, లోనవారెప్పటి రీతిగనే నిర్భయముగ సంచరించుచునేయున్నారు. మూడవయంతస్తున రెండు పెద్దగదులును, వాని నడుమనొకహాలునుగలవు. ఇవిగూడ వీధివంక కిటికీలును ద్వారములును మూయబడియేయున్నవి. లోనహాలులో నిద్దరు పురుషులును, నొక స్త్రీయును నేమోసంతసము లాడుచున్నారు. స్త్రీ నేలనొక తివాసీపై నర్ధశాయినియై వారిసంభాషణమును బ్రీత్యుత్తరములిచ్చుచున్నది. పురుషులామె ప్రక్కనేకూర్చుని వాదోపవాదములుజేయుచున్నారు. అందొకని నాడు మనమీమేడలోనే రెండవయంతస్తున నొకస్త్రీతో బ్రసంగింపచూడగ గాంచియుంటిమి. రెండవవాడెన్నడో యెఱుంగము. కాని, వారి కథాసందర్భమునుబట్టి మనకు వారలగుర్తింప ననువుపడునేమో చూతము.

అందు మొదటివాడు రెండవయాతనిగాంచి"స్వామీ! ఇంకను నెంతకాలమీ బంధమున నన్నుంచెదరు? మనకార్యములన్నియును చక్కబడినవి. ఇంక మనము గోరదగినదేదియును లేదు. ఇపుడామెను

జూచినచో నెట్లో యొందరయును గలుగనేరదని నాయభిప్రాయము. కాన, నాకీనాడే యామెను సీక్షింప శేలవొసంగవలయును. తప్పీదు. ఇందు నష్టమేమియును లేదు.

రెండ:—మధూ! నీకంతకంతకును మతిపోవుచున్నట్లున్నది. నీకామాగ్ని నీయుక్తాయుక్తవిజ్ఞానమును దహించివేసినటులున్నది. లేకున్న నసనిత్యమును సీవిట్లు నన్ను నిర్భంధింపవు. తుచ్ఛమగు సిసొఖ్యము కొఅకాసించి మనప్రయత్నములన్నియు మంటగలుప జూచుచున్నావు. ఈమాత్రపు టూహ నీమదికేల దోచకున్నదో యాశ్చర్యకరముగానున్నది. ఇకముందామెయెక్కడికేగును నీవెక్కడికేగెదవు. అపుడు మేమెన్వరమును సీకు గనబడము సరికదా మము సిగుమ్మైనసుచొక్కనీయవు. అంతమాత్రమున కింతయొందరయేల? సివన్నట్లు మనసాటకమింకను బూర్తికాలేదు. అందులకింకను రెండు మూడంకములున్నవి. ఇల్లలుకిగానే పండుగకానేరదు. ఇపుడుమనము నడిసముద్రమున నున్నామనితెలియదా? సాహసించి మన పడవను నట్లోటద్రోసితిమి, ఇంకను తీరముజేర లేదు. మననావను దీరము జేర సీకుండ నడుమనే తుత్తునియలుగావింపవలెనని భీకరతరంగములెన్నియో గాచికొని యున్నవనుసత్యగతి మఱువకుము. ఇట్టి యాపత్సమయమునసా నీకిట్టి కోర్కెగలుగుట.

మధు:—స్వామీ! మీగంభీరోపన్యాసము వినుకొలది నాకు నవ్వువచ్చుచున్నది. నారికేళమునకును దూడగడ్డికిని ముడివెట్టి మీరు సాకుజెప్పుచున్నారుగాని, యీనాకోర్కెకును, మన ప్రయత్నములకును సంబధమించుకేనిగలదా? అట్లంటిసని మీరొకవేళ నన్ను గామాంధుడని దూషించిన దూషింపవచ్చును గాని, నాపల్కుల భాగుగ నాలోచింపుము నేజూడదలచిన కాంత మన యధీనమందే బంధింపబడియున్నదిగదా? అట్టిదాని నొకపరి గాంచినంతమాత్రమున నామె యెవరెవ్వరిదేమి?

రెండవ:—ఆహా! నీవు మూర్ఖుడవు. నిన్నా బ్రహ్మయైనను

మరల్పజాలము. "ఇంతను మునింగినదేమో?" యని యడుగుచున్నావా? ఇంతమాత్రమెఱుంగజాలనా? ఆమె నీప్రియురాలు—నీమనోహారిణి—నీముద్దులమూట. మాకొఱగాల్చుటకింకేమిగావలయు? మీ యిఱువుర సమాగమమే మాచేతికి దప్పక చిప్పనిచ్చును. మాకంతమున కుత్రాసు దగల్చును, ఇంకేమి కావవలెను? ఇంతకన్న ముప్పేమున్నది—

మధు:—గురూ! మీరు విపరీతముగాబొబ్బ చున్నారు. నన్నంత కృతఘ్నునిగా నేలజూచుచున్నారో నేనెఱుంగను. నేటివరకును మీయానతి గలనైనను జవదాటియెఱుంగను. అర్థించో నాతుచ్ఛరాలిని, యూమా చూవిని. యీదోహళరాలింగాంచినంత మాత్రమున, నామె మాయీవాగురిలోన జిక్కికొని సమయభంగము గావింతుననుకొన్నారా? ఇన్నిదినంబులు నన్నెఱిగియు—నాయుదాత్తగుణములజూచుచుండియు మఱులనన్నారీతినిసుదేహింప న్యాయమా? మీకిష్టములేక జూచుచుంటినిగాని, లేకున్ననీపాటికా పాపాత్మురాలి సింహాకమునుండి యంపివేయకుందునా? నాకొసగ్గిన దోహమీజన్మమున మఱుపగలనా?

కొండ:—ఆమె నీకేమి సమ్మగలిగించినది? ఆవిషయమున నామె యమాయకురాలే గదా?

మధు:—అదెట్లు?

కొండ:—అంతయు జేసినదామె జనకుఁడుగాని యీమెయెన్నటికిని గాదు—

మధు:—అయినమాత్రి మామె యీసంగతి నెఱుంగదా? ఎఱిగియు నిట్లుజేయదగునా?

కొండ:—అందామెకధికారములేదు. తప్పైనను యొప్పైనను యింకొకని బలవంతమున నామె యట్లొనరింపవలసివచ్చినది గాని వేఱుకాదు. అందుచేతనే నిన్నామె యిప్పుడు గాంచినచో నీసమ్ముఖమున దన నిరపరాధిత్వము నీపరికారముగా వెల్లడిజేసికొని, కల్లబొల్లి

నూ లసన్నానందింపజేసి, ప్రేమపాశమునసనిన్ను మఱల బంధించి, తన వలుజిక్కించుకొని, పలాయనస్తూత్రీమునుబెరించుట నిశ్చయము. అపుడు మేమున్నిగుండమునను ఱుపుటకన్న వేఱుగతి లేదు. ఏమందువు?

అంతనాశయనించిన స్త్రీ లేచి, వాని భుజముదట్టుచు "బలే. జగత్—బాగుగా జెప్పితివి. నీవన్నది మువమ్మాటికిసత్యము. అందొక్క-యక్షరమైనను దప్పలేదు. నిజముగనట్లేజరిగితీరును. ఈవిషయమున నాకు మీకన్న నెక్కుడనుభవముగలదు" యనెను.

మధు,—అమ్మా! నీవుగూడ నట్లే వాదింతువా? నేనంత మోహాంధుడనను కొంటివా? మోహమేనాస్థాశయమైనచో, వెనికి, వెనికి మఱల నీతిచ్ఛ్రాలినే మెడకు గట్టికొందునాదునా? ఆమె మాయమాటలకు లొంగిపోవుటకు నేనంతవివేక హీనుడనా? నన్ను నీవెఱుంగవా?

స్త్రీ:—నిశ్చయమేగాని, ఆది యిప్పట్టిన గార్యకారికాదు. నీవెంతగ నామెను బహిష్కరింపజూచినను యామెమాత్రము నిన్ను ఁడువదు. ఇపుడామె విముక్తికి నీవేమూఢారభూతుడవు. ఈఅకామె మోహాన్మత్తము గొంతివఱకు జపిమూచిన నీవిపుడామెకు లొంగకి దీరదు. ఆమెనట్లే చాతుర్యమున్నది. ఆమె జన్మనుట్టిది. తరువాత నీవామెను జేరదీసినను, దిగద్రోసినను సరే యామె లక్ష్యపడుగాని, పర్యస్తము నీవామెకు జోహారొనర్చితీరవలయు. కాన నీవింకను యోపిక బట్టవలసియున్నది. అయిసను వైదేహీయుల ప్రయత్నము లెట్లున్నవో యెఱుంగకుండ మాత్రము నీకోర్కె చెల్లింపబడనేరదని నేనుగూడ జెప్పవలసియున్నది. కాన, విచారింపకుము.

మధు:—విచార మెందులకు? ఇంతమాత్రమునబోయెఱిదేమో మీరెంతచెప్పినను నాకు బోధపడుటలేదు. ఇంతకును మీరు స్వతంత్రులు. నేనస్వతంత్రుడను. మీరు చెట్టిన దేబిక్ష—సరిలెండు, మీ యాజ్ఞానుసారమే నడిచికొందును. ఇంకనాయాలోచనమెందులకు.

అనుచు గోపమున ముఖమెర్రవడ నాతఁ పాదములను విడచి

వడివడి సోపానావరోహణోహణమొనర్చి క్రిందకుబోయెను. ఆతనియూ దుడుకుతనమున కాస్వామియు, స్త్రీయును మదిలో జాలనొచ్చుకొని నట్లు వాఁముఖములే చెల్పుచున్నవి. వారాబోపునాతనిఁజూర చూ జూచిరి. ఆచూపులే వానిని భస్మమొసరింపఁజాలును.



ర

అట్లాతఁడు వెడలిపోయినపిదప నాస్త్రీ యాపూరుషునింబిలచి "జగత్! మనము కొంతరహస్యముగా మాట్లాడవలసియున్నది. మన మాగదిలోనికి బోవుదమురమ్ము" అనుచు నాతని దోడ్కొని చూ హాలును విడచి యొకగదిలోనికిబోయి లోనదలుపు మూసికొనెను. వారిట్లు మాట్లాడుకొనుచుండిరి.

స్త్రీ:—జగత్! యీతఁడుజూడ వట్టివూళునివలెనున్నాఁడు. కాకున్న, నిపుడారాక్షసిబజూడ వీనికింతతొందయేల? అంచు వీని యుద్దేశ్యమేమో దెలియకున్నది. మనచేత జక్కఁయున్నదిగదా, యెందుబోగలదనియెంచి, యిపుడీతని నామెకడకు విడచితిమేని యొక వేళ నీవు జెప్పినట్లుగ జరిగితిరుననియే నానమ్మకము. ఏమందువు?

జగ:—నిశ్చయమే. నేనంతమాత్రము గ్రహింపకుండనట్లు బలికియుండలేదు. నాకీతని యవివేకమును మనోనిశ్చలత్వమును సంపూర్ణముగా దెలియును. ఈతడు మోహాంధుడనుటకు సందేహము లేదు. వీని నడచుట యెంతపనిగాని, మనవాడీవేళ వత్తుననిజెప్పి యున్నాడే. ఇంకను రాలేడేమి చెపుమా?

స్త్రీ:—తొందరెందుకు మాటలు జెప్పనంతచుల్కనగా బనుల జరుపుట గష్టము. మనవలెగాక నాతఁడు రెండుపాత్రముల ధరించి నాటకమాడవలయును. అందిసుమంతయైన ననుమానాస్పదుఁడైనచో, తనకొంప గూల్చికొనుటయేగాక, నిమిసములో మనలనెల్ల మహా

సముద్రమున ముంచినైచుట నిశ్చయము. అందుచే నాతడు గడుజాగరూకతతో మెలంగవలయును. తలచిన కార్యములు కెన్నియో విఘాతములు గలుగుచుండును. బుద్ధిబలమున వాని నన్నిటిని దప్పించుకొనుచుండవలయును. ఎల్లరను మెప్పించుచుండవలయును. అందుసను చూతని పాత్రములు రెండు కొకదానికొకటి సంపూర్ణవిరుద్ధములు. ఎంతటిచతురుడుగాని నంతటివివేకమున బ్రవర్తించుట గష్టతరము.

జగ:—నిశ్చయము. అమ్మా! నీవన్నది సత్యమును. ఎంతైధైర్యసంపన్నుడు. అహా! ఈయయోధనుసకా మహాకుభోపుసు గుడిభుజమై నిలుసబట్టగాని, లేకున్నసుసప్రయత్నమాత్రతత్పరిలోఫలోన్నతిఖములు కాగలవా? ఆసామాసికుసిసాహాయ్యము లేసది మసమొక్కటియైన సాధింపగలసా? ఆతని బుణమును దనశక్తికము జెప్పసిట్టి యిచ్చినను, బుణముగుసు దీర్చికొనగలడా. ఇంతజేసియు నాసాతనైన నభిమానమున్నదా? ఎంతసేపు దన మాట్లాడే తెసదిగాని, మసపలుక్కలయుసు గిట్టిపోచయు లేనను వీలున నుంచుచున్నాడా? ఇంటగూర్చుని పూటుగా మెక్కుచు, పెద్దమ్మవలె సిసువది నాల్గు గంటలును నిద్రించుట దక్క, నొక్కయుద్యోగ మైన నాతలబెట్టి దిద్దిశేపసిచైన సాతసు జేసియున్నాడా? చేయగలడా? ఇట్టిది దట్టమైన కిసాంకారము మాత్రము మెండు. దుర్యోధనులకు మేసగు లేరు. కుట్సితుడు—

స్త్రీ:—అయ్యో! వెఱ్ఱివాడా! వీనిసంగతి మనకెరుకగ్రొత్తయగునా? నాటినీయి మనమింటనుండినసునియు, సంగసన నీవు మేసపై నాతని గంటబడుటయు గాంచి, ఎంతటిదూరాలోచన మొనరించి, నేటికిను మాయమొనర్చినాడో మనమెఱుంగమగునా? అయ్యెక్కనిదిన్ని నముజాలదా? వీనికి మనస్థగల యభిమానమును దెలిసికొనుటకు పరమేశ్వరుడు న్యాయమార్గమునబోస్తులబట్టి వెంటనే దగినఫలమీ తనికి లభించినది. లేకున్న నీకుర్యోధనుడు మనవలలో నొక్కరి, యింతగా దాసోహమ్మని మన పాదాక్రాంతుడగువాడా? పోనిమ్మా పదియు

దున్నాడుగదా యని జాలిదలచి, దిక్కుమాలినవాడను చూడజాలక మనము బూనికొని, కార్యమిూరీతి సాధింపగలిగితిమిగదా యన్న సంతసమాతనికానంతమైనదన్నదా? పైగా మనకెదురుతాడసాహసించినాడు. ఇపుడీతనికి బాగుగ కోపము వచ్చిసట్లున్నది. అనుభవింపకపోడు.

జగ:—రానిమ్మ్. ఇట్టి యత్నయోజకునకు గోపమువచ్చిన నెంత? రాకున్న నెంత? ఇప్పట్టున సీత్రసికిగోపమువచ్చిన, దన్ను దానే జెరచుకొనునుగాని, మనల జేయునదేమి? ఇపుడు సర్వము నాశని ప్రాణముల సహితముగ మనచేతనున్నవని యెరుంగిడు గాబోలు? నిమరించుపులిమీసములలాగ సాహసించుచున్నాడు. ప్రపీడల మొక్కక్షణములో బొందగిలమ్ము. తలచిన పని యెంతయోనేపా? హ్వా—హ్వా

స్త్రీ:—తప్ప—తప్ప—జగత్! అట్టి దురుద్దేశ్యము మనకెన్న డునుగూడదు. మనలో మనకంత్రకలహములు జనించిన మన మీ నశింతుము. కాక, మనకపరిమిత సహాయమొసగూర్చుచున్న మొకానొక యమాయకుని నిష్కారణముగ జక్కులదోర్యవలసినచ్చును. ఈ నీచునిపై గక్షబూని యింతపనిజేయుట హానికరము. పీనికియము నను, భయమునను మనమేబుద్ధిజెప్పవలెగాని, భయమొందగూడదు. ఇంతకును నీవన్నట్లాతనిసర్వస్వమిపుడు మనచేతిజిక్కియున్నది. కాన, నాతనికెంత కోపమువచ్చినను మనతోగలహింపజాలడు. నీవుమాత్ర మెన్నడును దొందరపడక నిదానింపుము.

జగ:—అమ్మా! ఏమో కోపమున నొడలెరుంగక నట్లంటిని గాని "ఆరుమాసముల సాముజేసి మూలనున్న ముసలి బఱుగునా బొమ్మచుట"? చాలుజాలు. ఇదిమన వంటయింటి కుందేలు. ఎక్కడికి బోగలదు?

అనుచు నాతడు"ఎవరువారు? అమ్మా! ఎవ్వరో దలుపు సందున నుండి చూచుచున్నారు." యనెను.

స్త్రీ:—తలుపుతీయుము. బహుశౌమనవాడు వచ్చెనేమో?

జగత్సింహుడు దలుపుదీసెనుగాని, హాలులో నెవ్వరు నాతని గంటబడుటలేదు. అతడు సలుమూలల బరికించెను. అచ్చటగూడ నెవ్వరును లేరు. స్త్రీగూడ బయటికిఱుచి పరీక్షించెను గాని, యామెగూడ నెవ్వరింగనుగొనబాలకపోయెను. "ఊరకే భ్రమించి యుంను"మని బల్కుచు నామె మఱల గదిలోఁ జొచ్చెను.

జగత్సింహునకింకను యనుమానము విడువలేదు. అతడు వడి నడి మెల్లదిగి, రే పనయంతస్తును వెదికి. యటనేరనింగానక, గర్వము మిగా క్రిందకుపోయెను. అచ్చటగూడ నెవ్వరాతని గనబడుటలేదు. బకిగదిలో మాత్రోమాతని హితుఁడగు మధుబాబిదాక నాతనిపై గోపమూని నచ్చి యొకమంచముపై మేనువాల్చి పొగ్గమునొకదాసి జూచుకొనుచుండెను. అగదిద్వారము వెలుపలబడియేయుండెను. అతని మొగమునుజూడ నలసినవానిలె జెమ్మటగ్రమ్మియుండెను. ఉచ్ఛ్వాస నిశ్వాసములు నడినడి నేపెరుచుచుండెను. అయినవాతడేయని పించి తమపల్కులాలించి, తామది గ్రహించుతరి జనుదెంచి, యెమియు నెఱుంగనివానిలె నిర్లక్ష్యమనించియుండునా? ఎట్లయినను జగత్సింహుడాతని మనమునానించెను. కాని వానికిట్లు మూర్ఛముగవమపల్కుల పిన కారణమేమి? ఏమో? యెవ్వరెఱుంగుదురు? అయినపదిగనుగొని నెంచి "వధూ ఇప్పుడెవ్వరైన నీదారిని మేడపైకుండి వచ్చుటగాంచితివా?" యని యడిగెను.

ఆతఁ జురచురఁజూచుచు, చేలినున్న పొగ్గమూనలబడనెచి "ఏమో? నేనెవ్వరినిజూడలేదు. ఈమేడపైకి పరులెవ్వరెట్లురాగలరు? నీప్రశ్న యెంతయసందర్భముగానున్నదో నీవేయాలోచించుకొనుము మనకుదక్క పరులెవ్వరైనను మనమించుంటిమనియైనను యెఱుంగరే! ఇదికాపురము లేక పాడుపడిన గృహమని లోకమెఱుఁగదా? ద్వారము లన్నియు మూసియేయున్నవి కదా? అట్లయెడ నిందెవ్వరు ప్రవేసింపజాలుదురు? నేడు నీకిట్లభ్రమయేల గల్గినదో తెలియకున్నది. ఎంతవిపరీతము" అని తీక్ష్ణముగా బలికెను.

జగత్సింహుడు నిశ్చేష్టితుడయ్యెను. ఒకవేళ నాతడే పారబడి యుండవచ్చునని భావించెను కాని యీపాటికి లాలింపగనే యొకవేళ నితడే యట్లు వచ్చియుండునా యని దలపోసెను. ఇందేదో మోస మున్నదని యాతడు గ్రహించెను. ఇంక నాతడేమియు మాట్లాడక వెనుదిరిగి మేడపైకిరిగి యాయువతికీయుదంతమెఱిగించెను. "జగత్! అయిన నేమాయె? ఆతడన్నట్లుగనే పరులేరికిని నీగ్రహామబ్బి వేషాంతరములవిగాను. నీవేభ్రమసియుండవచ్చును. లేకున్న నాతడేబాంచి మన మలుకులాలించి యుండవచ్చును. రెండవదియే సత్యముగానచ్చును. ఏలనన నాతడు మనపైగోపించి పోకున్నుగదా? అట్లేమనసుగూడ నాతనిపైగోపించి, యాతనిగూర్చి యేమి చెప్పుకొనుచుంటిమో మన వలెనన్న కుతూహలమాతనికి గలిగియుండవచ్చును. అది సహజమే. అయిన గానిమ్ము. అంతమాత్రమున భీతియొడిదేమియును లే"దని యామె బలికెను—

జగ:—ఎట్లయినను వ్యవహారము మించివచ్చుచున్నట్లున్నది. మనలోమనకు భేదాభిప్రాయములుగలుగుచున్నట్లున్నవి. ఇంకమనము గడు మెలకువతో ప్రవర్తించుచుండవలయును. ఏవేళకెట్టి యూహలు పాడమునో చెప్పజాలము. నాకింకొక యోచనదట్టుచున్నది. మన వానితో బాగుగ యోచించి యీవ్యాపారముగొంతవఱకును జక్కబడుదాక నీతనిగూడ నుపేక్షసేయక నొకవిధముగా బాధించి యుంచుటయే మేలనిపోచునున్నది. అట్లని యాతనికి హానిజేయు సంకల్పము నాకు గలిగెనని భావింపవలదు. ఏమందువు?

స్త్రీ:—నిజమేగాని, యిపుడంతగా మునిగివచ్చిన దేమియును లేదు. విధిలేనపుడట్లు జేయవచ్చును. మనమిపుడు బయటిసంగతు లెట్లున్నవియో దెలిసికొనినగాని, యేమార్గమును దొక్కగూడదు. అందులకు మనవాడు రావలయును, నేడొట్లయిన నాతడు దప్పక గలిసికొందునని చెప్పియున్నాడు. చీకటిపడుచున్నది. ఇంక నాతడు

రావచ్చును. నీవుపోయి యాతనిరాకకై యీద్వారముకడనే గాచి కొని యుండుము. పొమ్ము.

౫

నీకటి జగన్మల్లనామధేయుఁడు చెను. రాజగృహాధ్యక్షుఁడగు శృంగియను నింకను జనసన్నాహములుగనే యున్నవి. అట్టియెడ నామార్గమున నొకభీకరాకారుఁడు, కృష్ణనసనాచ్ఛాదితుఁడై యరుగుచుండెను. వలని బారుగడ్డమాతనికి భీకరత్వమునవడ జేయుచుండెను. ఇంచుకేసియు ధ్వనియొనర్పజాలని పాదరక్షల నాతఁడుదొడిగి, క్రమముగా డెబ్బది యైదినసంబు గృహామునకు జనుదెంచెను. ఈగృహమున ద్వారము లన్నియు నెప్పటివలెనే మూసియేయున్నవి. అతడాగృహము వెనుదిరిగి, యొక సన్నని మార్గమునబోయి పోయి, పెరటింగల యొక తోటఁజేరెను. ఈతోట చుట్టుప్రక్కల నెందునుదగ్గరగా గృహములు లేవు. అతఁడట్లు పోయిపోయి, దొడ్డిగుమ్ముముంజేరి, నిమ్నళముగ దానిపై దట్టనారంభించెను. కొంతవడికెవ్వరో దానిందెరచిరి, అతడు లోనకేగి యెప్పటియట్ల దానిని మూసివైచెను. ద్వారముదెఱచిన వాఁడు జగత్సింహుఁడే. ఆయునతి మూర్ఖానుసారమాతనిందే యీగంత కునికై వేచియుండెను. ఇరువురును లోనికేగిరి. ఎప్పటియట్ల వారు మూడనయంతస్తున హాలులోఁజేరిరి. అది వారి కిచ్చేచానఁడి. ఆగంత కుని గాంచి స్త్రీసహజసంభ్రమమున "వచ్చితివా? నీవు నేఁడు రావేమో యని భయపడితిని" యనెను.

ఆగ:—సలనమ్మా? మాధవీ! అంతభయమేల గలిగినది?

మాధ:—అబ్బే, ఏమియును లేదు. వచ్చుటకు జిక్కులేమైన గలిగినవో యని యనుమానించితిని గాని, మఱేమియును లేదు.

ఆగ:—ఓహహో! ఈచిక్కులు మనకెల్లప్పుడు నున్నవే. వీని కంతమెక్కడ? కాని, విశేషము లేమి?

మాధ:—అవియే నిన్నడుగబోవుచున్నాను. వింతలు విశేషములు సేవు చెప్పనలెగాని, మేమేమెరుంగుదుము?

ఆగ:—ఇపుడంతగా జెప్పవలసిన విశేషము లేమియు లేవు. పూర్వమేవిధముగనున్నదో, నిపుణుగూడ వారి ప్రయత్నములల్లి యున్నవి. ఈనాటకమున కాద్యంతములు గనుగొనలేక పాపము, శరశ్చంద్రుడు విలవిలదన్నుగొనుచున్నాడు. కడచిన సంగతులన్నియు నీవెఱుంగుదువు గదా? క్రొత్తవిశేషము లేమన, నిన్న శరశ్చంద్రుడు, జీవనాథుని మేనినుండిదీసిన గుండు బరీక్షించి, యందున్నయీకార్మ్మికుల కంపెనీవారి ముద్రజూచి, వారి కంపెనీకేగి, దానిగూర్చి విచారించినాడట. ఆదారకము గుర్తుగొన్న వారి నామములెలిసికొన్నాడు. అందు శ్రీశ్రీశ్రీ జగత్సింహబాబుగారు గొప్పగ మొన్ననే యీ గుండ్లను దుపాకితో సహాగొనియున్నట్లు వారెరిగించిరట.

మాధ:—అయ్యో! కొంపమునిగినదే. ఆగడు మనవేర్లగూడ గనుగొనినాడు? వీడొంతటిబుద్ధిహీనుడో జూచితివిగదా? స్వవిషయముల వీని మతి మాట గలిసిపోవును. ఛీ! ఛీ! ఎంతటి తెలివితక్కువ? ఇట్టిసమయముల నెవ్వరైనను దనపేరే జెప్పకొందురా? ఆమాత్రపు టాలోచనమైనను జేయవలదా?

జగ:—అ! ఇప్పుడు మునిగిపోయినదేమియును లేదు. నీకెందులకింతభయము? ఆ మూర్ఖుడాయూర జగత్సింహుని గనుగొనుటకు నేఁటిక జన్మమెత్త వలయునుగాని, యీజన్మమున నదిసాధ్యముగాదు. పరమేశ్వరుని కృపవలన నాకుగావలసినన్ని వేర్లున్నవి. అందుకేమియును గొదువలేదు. ఇంకనీవు ధైర్యపడుము.

ఆగ:— అట్లనుటకు వీలులేదు. ఆతడు మాత్రమింత యవివేకియనుకొంటివా? ఆతని సంగతి నీకింకను బాగుగ ననుభవము లేదు. ఆయినను మించినది లేదులే. నేనుబ్రతికియున్నంతకాలమాతని

నీ ప్రక్కకైనను జేరనీయకుండ జేయగలను. ఆపని నాపైబెట్టి నీవు నిశ్చింతగా నుండవచ్చును. సరే, యిప్పటికేమియును భయములేదు గాని ముందాలోచనయేమి? మధు ఏడీ?

మాధ:—ఆసంగతియే జెప్పబోవుచున్నాను. అందులకే నీవు నేడువత్తువో రావోయని బెంగపడ్డాను. ఇంక మనలోమనకంతఃకలహాములు ప్రాప్తించునట్లున్నది.

ఆగ:—ఆ! ఆ! అంతఃకలహాములే—కారణము? వేగముచెప్పు చెప్పు.

అనుచు నాతడొక చుట్టదీసి, నిప్పంటించి, ధూమమున జిన్న చిన్న మేఘములగల్పించుచు, నాతురతతో మాధవి ముఖము వంక జూడసాగెను. మాధవి యిట్లుజెప్ప మొదలిడెను.

"నాయనా! చెప్పటకేమున్నది? ఆ బుద్ధిహీనుడానగలాడిని జూచుటకై మిక్కిలి తొందరపడుచున్నాడు. అదికూడదనియు, దాన ననేకానర్థములుగలుగుననియు రెండుదినము లోపికబట్టుమనియు, మే మెంత చాగ్రించుచున్నను వినకున్నవాడు. నేడు బహుప్రకారములతో మమ్ముగూడ కొప్పించి, మాపైకోపించి, క్రిందికు బోయినాడు. ఇంకొకసంగతి—అట్లు వాడుబోయినపిదప మేమేమో మాట్లాడికొను చుండగా నాతడు జాటుననిలచి మాపలుకుల వినుచున్నట్లుగా జగత్ కని పెట్టినాడుగాని, వెంటనే దలుపుతీసికొని పరీక్షింపగ నాతడు గిందగదిలో మంచముపైననే యున్నాడట—విచిత్రముగానున్నది. ఈతనికిట్టి బుద్ధులేల బుట్టుచున్నవో తెలియదు. అందుచే భయముగానున్నది.

ఆగ:—ఏమో? జగత్ పొరబడియుండగూడదా? ఆతడెటు గకుండ మీరుమాత్రమే మీరహస్యములమాట్లాడుకొందురు. ఆతడు విన రానిసంగతులు మనకేమున్నవి? అదికల్ల.

జగ:—ఛీ! ఛీ! నేనుపొరబడుటెగల్ల—ఆతడో, యెవ్వరోగాని నేచెప్పజాలనుగాని, తలుపుమాటున నిలచి మాపలుకుల నెవ్వరో

వినయుటచే స్పష్టము. నిశ్చయము. ఇంద సత్యమేమియును లేదు.

ఆగ:—మతి యాతము రాకున్న నింకెవ్వరువత్తురు? ఇంకను బోతుటీగకైనను జొచ్చుటకవకాశము లేదే. అట్లయిన నాతనినే యనుమానింతునా?

ఇట్లు బలుకుచుండగనే మధుగూఢయందు ప్రవేశించెను. ఆతడు వారిని సమీపించి "ఇంక మీమాముప్రభుని గూఢిసవెనుక నను మానముల కేమింతోపము లెదుము—ఎత్తవానికైనను మీకును లభునూనముగనే జూచుచుండును. మీజన్మమే యనునానము. మీప్రభునర్థనములంతకన్న ననుమానములు. ఇంకనునుమానముల కేమింతోపము? అనుమానమే మీపుట్టినిల్లు. చాలు—చాలు—ఇన్నిదినముల స్నేహమును తుదకిట్టి యనుమానముల కీడ్చినదా? బలే—ఎంతగొప్పవారలు?" యని సకోపముగబలికి, కూర్చొనక యట్లు నిలచియుండెను.

ఆగు మధూ! కోపమెందులకు? జగత్ చేసినది మంచిపనిగను. నమ్ముము-ఏమి? కాదనుదువా? ఎవ్వరైనను మనజాడలరసి, చాటుగ వినుచున్నచో మనకొంప మునుగుట కింకేమైన దడపుండునా? అనుచే నాతడు మెలకువగనే ప్రవర్తించినాడు. మనలో నెవ్వరు బయటనడినను, సంఘమంతయు నాశనమొందుట తప్పదుగదా? అమాత్ర మాలోచింపక గోపపడుటయేనా?

మధు:—ఆహా! ఏమిచాకచక్యము? అయిన నిప్పుడు జాటున నుండి విసినవారెవ్వరందువు? ఇందితరులెవ్వరును ప్రవేసింపజాలరా? వారిప్రభునే పూర్ణుడికొనుచుండిరా? ఇంక మిగిలినవారెవ్వరు? నేనొకడనేగదా? ఇంక మీయనుమానమెవ్వరని—ఎవ్వగోవచ్చుట మాత్రము నిశ్చయమునిజగత్ చెప్పుకునే యున్నాడుగదా?

ఆగ:—నరే-మధూ! ఇపుడే వితండవాదమెందులకు? ఎవ్వరైనను, మనమింక ముందు జాగ్రత్తగానుండవలెను. అదియే మనతీర్మానము. ఇంక నేనుబోవలెను. రాత్రిచాలయ్యెవది. చాలా పనులున్నవి?

మధు:—నన్ను వీడిపోవచ్చునుగాని, రెండొక్కసంగతి నడుగదలచినాను. మన కార్యములన్నియు నిష్పత్తికి బూర్తిగ సానుకూలపడినవిగాని, నాపేటికి యింతవఱకును నాకడకురాలేదు—ఎందున్నదో జెప్పనైనలేదు. ఏమి మూలోచన?

ఆగ:—అది చెప్పుట కిదియే వేళయనా? తీరుబడిగ జెప్పుకొందము లే. ఎక్కడికి బోవును. ఇంత ప్రయాసము గూడదానికొఱకే గదా?

మధు:—అసంగతి నేనెఱుగుదును. అదియిపుడేల జెప్పగూడదు?

మాధవ:—మధూ! నీకింత లోగ దనగూడదు—పేటికి మొక్కడికి గోప్రుకు. నీ మొక్కడికి బోయెదవు?

మధు:—అది నే యిపుడు చెప్పనుచున్నాను?

మాధవ:—అబ్బా! ఎంతపట్టుదల! అన్నియసవిమ—ఇప్పటికి మనస్సునున్న చొక్కముతోయు ఖుష్బుయిగ్రోయినది. ఇంక నొక కాసైననుజేత లేకుగాని, పేటికి మనదేవుడను, యింతఘనపడిన పిదప మనకడనింత మాత్రముండరాదు. కాన, దాని నేగత్రిచ్చైనను నెచ్చించి చొక్కముగా మార్చుటకై మావద్దనే యించియున్నాము అందుచే దానినీకీయలేదు.

ఆగ:—చాలమంచి ప్రయోజనము—బలే మాధవివినతల్లియై మనలనెల్లర గాపాడబట్టిగాని, యిట్టి యీలోచన మెవ్వరికి దోచినది? మంచియుపాయము—అపుడు మనము సిమ్మళంకముగా బ్రిమకవచ్చును.

మధు:—చాలు—జాలు—ఇదియా మీమూలోచనము? కాన లసిన నింకను వలయు నొక్కముగొని వచ్చెదిగాని దానిని విక్రియించవీలులేదు. ఎంతమాత్రమును వీలులేదు. ఇపుడే దానిని నాచేతికిచ్చి తీరవలయును. ఎన్నిపాట్లు బడినను, యెందరిపాదము లొత్తియించినను, తుదకు దానిందక్కించుకొనుటకేగద—అట్లుచో దానినెంతమాత్రమును విడువజాలను. మిమ్మాటికిని విడువను.

జగ:—మధూ! నీకోపము, నీపట్టుదలయు మితీమీరి పోవు చున్నవి. ఓొక్కరు నీవెచ్చటినుండి తెచ్చెదవు?.. ఇంటికి బోయియూ చాలు—జాలు—ఇక్కడినుండి నీవెంతమాత్రమును గదలవీలు లేదు? కోపమునిగిపోవుగాన, మాధవి చెప్పినదేనిశ్చయము. అట్లేజరిగి తీర వలయును. అదిగాక నదిమనకడనున్నచో నెన్నటికైనను మనకుహాని దప్పదు. కాన, దానిని వెచ్చించివేసినచో గడిగిన ముత్తియములనలె మనము నిర్మలముగానుండవచ్చును. ఎందరెన్ని గతుల మనల బరీక్షించినను, దలకిందుగ దపమాచరించినను మనసేవముల రుజువుస కుదేజాలుగాన, నీవు మాఱుమాట జెప్పక దీనికి సమ్మతించి తీరవలయును.

మధు:—మీకుగావలసిన నాప్రాణములనైన నిచ్చెదగాని, దీనికి మాత్రమేననుమతింపజాలను. ఇంకమీయిష్టము.

మాధ:—చూచితివిగదా? యీతనిమూర్ఖత—తుదకెంత తలకెక్కినదో? ఇట్టి వానింబట్టుకొని మననాటకము బారంభించితిమి. ఇది తుదముట్టువఱకు నాకునమ్మకములేదు. ఎపుడేగతి ప్రాణముల పైకివచ్చునో యని భయముగా గూడనున్నది. ఏ యాలోచనమున పైన నాతడేయభ్యంకగా నున్నాడు. నాకేమియు దోచకున్నది.

ఆగ:—మధూ! నీవుజాలపొరబడుచున్నావునుమా! మేమెన్న డైనను నిన్ను బాడుచేయు దలంపుతో నుంటిమనుకుంటివేమో? అట్లయినచో నడుముల బిగించుకొని, యింతటి సాహసమునకై యెడంబడుదుమని నీవు దలంతువా? అగ్నిగుండమున మమునకుట కెవ్వడు సాహసించును? ఇంతకష్టమెవ్వరికొఱకు? నిను బాడుచేయు టకేనా? ఇంతమాత్రమాలోచింప వలదా?

మధు:—సరే— మీయిష్టము వచ్చినట్లుజేయుడు. నాయడ్డంకి మీకేల? ఏమో దెలియక వెఱ్ఱివాడనై, ముందువెనుక లాలోచింపక బలుకు నాపలుకుల బాటించుటేల? ఇంక మీరేమిచేసినను సరే. నేనేమియు నడుగు వాడనుగాను.

ఆగ:—భేష్ భాయీ! నీవుమాత్రము విలాసార్థము మమ్మొక పరియాపి జూతువుగాని, యింత మాత్రము దెలియనివాడవా? మాపైకోపమా? కష్టనష్టములాలోచింపవా? జగత్! యింక నీ యిష్టము. సర్వాధికారమును నీచేతబెట్టినాడు—మధూ—ఇంక నీట ముంచినను, బాలముంచినను నీదే భారము సుమా" చెప్పు—ఇంక నీయాలోన లేమి?

జగ:—ఆలోచనకేమున్నది? అమ్మగారెలా శలవిస్తే. అలా నడచు కోనవచ్చు. ఆమె చిత్తము.

మాధవి:—జగత్! దీపు చాలామంచిది. తగినముస్తాబుతో పోయి బేరమాడుకొని రా. ఇంక జెప్పవలసిన దేమున్నది? ఇదిగో! రత్నపర్కులలో గొప్పవాడిని యెఱుగుదువా? మన స్నేహితుని మాట మరచిపోకుమా!

జగ:—అమ్మగ్యా! ఎంతమాట? కుబేరుడు. ఆతని మరచి పోవుటయే? ఇపుడాతనినే మాశ్రయింపవలెను. లేకున్న దానిని బుచ్చుకొనుట తటి వాడేడీ యీయూరి?

ఆగ:— నాకు ఆలోచనలు మితిమీరి పోవుచున్నాయి. హ్వా—హ్వా—హ్వా. జగత్! ఇంకో యుపాయం తోచిందినాకు. సాహసించగలవా?

జగ:—గురూ! నీదయయుండాలిగాని, సాహసానికేం లోపం? వర్ణంలాగ కురిపిస్తాను. చెప్పు—చెప్పు—ఏదీ? ఏదీ? నీవు బంగారు పిచ్చుకవు. తాడీ!

ఆగ:—అయితే విను-మాధవీ! ప్రియురూ! కాదు—కాదు పాత పాటు. అది పూర పుమాట. బి. సి నాటి కథ. ఈవిషయంలో మాత్రం నాబుద్ధి ,గడ్డితింటూంది. పాడుమది. ఛీ—హుషార్—వింటు న్నావా? కునికిపాట్లు పడకు. కోపం లేదుగద? ఇప్పుడు మన ఆట రాజపదహారుమీదఉంది. మనంపెట్టిందిబిక్ష. చేతికిప్పుడుఅడ్డులేదు.

మాధవి:—అబ్బా! మాటలపోగు. అసలుసంగతిచెప్పవుగదా'

ఆగ:—తొందరపడకు మఱీ. మీకు పనిచెయ్యడం యెంత కష్టమో! ఆలోచన చెప్పడం నాకంతి కష్టం. తెలివితక్కువవాళ్ళు చెప్పడం సులభం. చెయ్యడం కష్టం అంటారు. వెర్రిభర్మ. ప్లీడర్లకి ఊరికేనా వేలకొలదీ పోస్తేస్తారు? ఒక్కమాటకే—సమయోచితమైన యొక్కయాలోచనకే—ఏమంటారన్ను?

మాధవి:—అవునులే—చెప్పకు. ఊకదంపు.

ఆగ:—అదే వెర్రియంటాను. పోసి— ఈమెయిలు యేలా పోతుందో చూస్తూయుండు. ఎంతలాభం కొడతావో చూడు. నా తడాఖా. ఇంక మన మధూ మనల్ని దగ్గరకైనాచేరనిస్తాడా? తానూ తానూ పిల్లా-తోడుమీద తోడా ఏం మధూ! ఏమ్మాట్లాడన్ను?

జగ:—పిల్ల యెవరోనూ? చెప్పేవుకాన్ను.

ఆగ:—తెలియనే తెలియదు. నిన్న తెచ్చినపిల్లని నీవే యెసుగువా? ఎంత నంగనాచివి?

మాధవి:—అయితే, అసలు సంగతిలోకి వస్తావా, రావా?

ఆగ:—ఇదిగో, వస్తున్నానువిను. జగత్! భయపడకు. విను "ధైర్యం, పురుష లక్షణం" అన్నాడు. పిరికితనం విడచిపెట్టు. జాగత్రి రేపు నీవు పేటికను బేరమాడి, యేలాగైతేనేం ముసలాడికే అంటగట్టు. వింటున్నావా? తరువాత చెప్పవలసినదేమున్నది? ఇది వరకు రెండు అయేయికదా. ఇంక త్రికరణశుద్ధిగా మూడవదికూడా కానీ, అగలుమాత్రం వెల్ళకుమా. రాత్రి, వాడు కొట్లకట్లు వేళప్పుడు బేరంపెట్టి, లోపలనెవ్వరినీ యుండనీయకు. జాగర్తి. కారులో మాత్రం వెళ్ళు. కావలసిన పరికరాలు మాత్రం మరచిపోకు. పని కానిచ్చెయ్. పెట్టెను యిలావాడిచేతిలో పెట్టి మరలనలా అంచుకో వడ్డీకింద నక్కడనున్న రొక్కాన్ని చూసుకో. సరిపోతుంది, దానితో యిక్కడ మనమకాం యెత్తేదాం. ఏం? మాధవీ నీయాలోచన నచ్చిందా? ధైర్యం మాత్రం యుండాలి. లేకపోతే లాభంలేదు. జగత్! నీవు అది ముగించెయ్. తరువాత నేను యేంవచ్చినా కాం

కుటూరు ఫరవాలేదు. బాగాయీరాత్రిమీరుకూడా నాలోచించండి. రేపు పగలే బహుశా నేను మరలమిమ్ములగలిసికొంటాను.—నేను వచ్చేదాకా మాత్రం తొందరపడవద్దు. రేపుకూడా బాగావీలు చేసికొని యెల్లుండి పని జరిగించవచ్చును. ఇంక నేవెళ్ళాలి...జగత్ప్రకాశ్—తలుపు వేశేయ్.

అనుచు సాతము వెడలిపోయెను. మధుసూదను డీదియంతయు నాలోచించుకొనుచు దన గదిలోనికిబోయెను. జగత్సింహు డెప్పటియట్లు ద్వారము జాగరూకతతో బంధించివైచి మాధవికడకేగెను.

౬.

సూరపరెంటుగారి యిల్లువిడచి కొంతవరకును శరశ్చంద్రుడందు దిరిగి, తిరిగి, గృహమునుజేరికొనియెను. వచ్చుసరికి నవకుమారుడును, లలితాకుమారియును ముందరిహాలులో గూర్చొని, యేమోముచ్చటించుకొనుచుండిరి. లలిత నవకుమారుడున్నవిడచి యాగాకేగినది మొదలు ఆమె సంపాదించిన బొమ్మలన్నిటిని యాతనికిచూపుచు, వానిని దానెప్పుడెప్పుడెంతెంతకుగొనియెనో దెలుపుచు, వాని శృంగారమెల్లను గవయిత్రీమణిబోలె నభివర్ణించుచుండెను. నవకుమారుడా బాల ముగ్ధాలాపములకుంజొక్కి— యపుడపుడు బాల నిశ్చింత నందుచుండెను. సంపూర్ణమందహాస రుచులిరువురి ముఖాబ్జములందును దొలుకాడుచుండెను. ఇట్లిసంతోషసమయమునసే శరశ్చంద్రుడందు ప్రవేశించెను. వానింగాంచినతోడనే లలిత "అప్పా! అప్పా! వచ్చితివా? ఇంతరాత్రివరకెక్కడ దిరుగుచుంటివప్పా? చెప్పవూ? భోసీ—ఒక్కనాడైన వేళకింటికిరావుగదా? అదేమి యుద్యోగమో? అమ్మ యొక్కరిత వంటయింట గనిపెట్టుకొని యున్నది. పద. అప్పా! నేను కూడా యీవేళ నింకానన్నం తినడంలేదు. మామూ, నీవు

నేనుగలసి యిప్పుడుభోజనంచేదాము. వేగంలే. మళిగొట్టకో. అపా" యని ముద్దులొలుక బలుకుచు, నాతనిబిగ్గగవుంగలించుకొని యాతని ముఖమట్టే జూచుచు నిలచియుండెను. శరశ్చంద్రడామెంజేరదీసి చెక్కిలిముద్దాడి "చూడు, లలీ! నీవుఅల్లరిచేస్తున్నావట, మామయ్య, చెప్పేడు. పాఠాలు చదువుకోనేలేదట. ఈలాగైతే మామకి కోపం వచ్చి వెళ్ళిపోతాడట. ఏం? వెళ్ళిపోమన్నావూ?" యని నగుచు బలికెను.

పాపము లలిత ముఖకళలొక్కనిమిషములో మాడిపోయెను. ఇంకొక నిమిషమునకా యమాయికపాల నేడ్చునట్లుండెను. ఆమె కనుకొలకు లపుడపుడే యశ్రుపూరితములగుచుండెను. ఆమె యీ మాగ్పుంగాంచి నవకుమారుడు నవ్వుకొనుచుండెను. శరశ్చంద్రుడు గూడ పెదమొగముజేసికొని నవ్వుచుండెను. అంత నామె జనకునిం జుట్టిన టాహుబంధముంబాసివైచి, నవకుమారుని దరికేగి, యాతని యొడిలో గూర్చొని, చిగురుగేల నాతని చుబుకముబట్టి ద్రిప్పుచు, "మామా! చెప్పు—నిజం చెప్పు నేనలరి చేస్తున్నానా? పాఠాలు చదువుకోలేదూ? ఉదయమూనే నీవు నాకు తోటలో మల్లెపొదదగ్గర కూర్చొని "సత్యము" గురించి పాఠం చెప్పలేదూ? అబద్ధం ఆడకు చెప్పు-చెపు—మతీ" యని దీనముగా బలెక్కను.

నవకుమారుడామె మోమున నొకముద్దువెట్టి, బుజ్జగింపుచు "లేదు చిట్టీ! లేదే నాన్నగారు ఊరికే అలాఅంటారు. ఆలా అంటే నీకు మరింతబుద్ధిచ్చి బాగాచదువుకుంటావని గదాయని. అంతేగాని నేనలాయెప్పుడైనా చెప్పానా? నీవు యెఱుగవూ?"యనెను.

లలిత:—ఆలాగైతే, మరినీకు నామీద కోపంయెందుకూ? ఇప్పుడాగ్రావెళ్ళిపోతా ననన్నావట కదూ?

నవ:—లేదమ్మా—నీమీద నాకుకోపంలేదుచిట్టీ. ఇంకా కొన్ని నెలలదాకా యిక్కడనే నీవద్దనే యుంటాను. అన్నిపాఠాలూ చెప్పుతాను. అంతేగాని వెళ్ళిపోనమ్మా. ఇప్పుడు శలవులుగావూ

సె

స్న
య
రుని
గున ది
తే, అప్పా
మామూ నివ
మామూ చాలు
అమ్మతో చెప్పుటె

ఆమె మాట
లలిత యానందముగూ
తండ్రి జేబులన్నియుండడం
సంగ్రహించెను. దానికిశరశ్చె
బెన్నిధిగజూచుకొను నాటినికి గ
సుగుణాలవాలయగు ముగ్గులబాలిక.
కినుడెవ్వడుండును. లలిత యేమొనర్చినను
అట్లని యామె కలనైన నొకివంకరపనినైనను
సుశిక్షితయగు బాలిక.

ఇట్లు గొంతవఅకానందంచిన పిదపవారెల్లరును భుజింప బాక
శాల కేగిరి. అందు రాధామాయి సర్వమును సంసిద్ధము గావించి
వారి యాగమనమునకై యెదురుజూచుచుండెను. వారువచ్చినతోడనే
యామె దన విధికృత్యమెట్లో యట్లేనెఅవేర్చెనన్నజాలును. వడ్డన
భోజనాది వర్ణనలతో విసివించుటేల? ఇది యెవ్వరెఱుంగనిది గాదు
భోజనసమయమున మాత్రము రాధామాయి "నీవు బావగారికా
స్నుత్తరమేదో జూచిపితివా?" యని ప్రశ్నించెను.

రెయొక

దోచుట
ుందాకమ్మం
ోయి, లేఖం
ని పిప్పి యిస్తు

నే జేసియుండ లేదు. కాని,
నాలించియున్నాను. తమతో
మాట్లాడదలచికొంటిని. అవి
రాజకీయములు—నిగూఢములు. అం
యెందునురానగత్యము లేదు. నేనేస్వయ
పాదసన్నిధినెల్ల సంగతుల విన్నవించుకొందును
యి దమకెట్టి యగత్యకార్యమున్నను విడచి, యేకాం
తముగ దమముందిరమునసే దర్శనమొసంగ ప్రార్థించుచున్నాను.

రాత్రి పదునొకండుగంటలకు సరిగ, నొకబండి తమవాకిటి
వచ్చినిలచును. అపుడుదయయుంచి, తమరు గవాటముందెరువవల
యును. నామాటలనమ్మకముంచి, నన్ను శత్రువునిగ దలంపక పుత్రీ
భావము వహింపగోరెదను.

ఇంకనాపై దమకు నమ్మకముగుదురనిచో, దమయిచ్చివచ్చి
నటులస్వీయరక్షణార్థమై జాగరూకులరైయుండవచ్చునుగాని, యొ

మాట. ఆసమయమున మనమిరుప్రమేదక్క- నన్యులెవ్వరునుండ
కూడదని మాత్రమింకొకపరి హెచ్చరించుచున్నాను. వ్యవహారమం
తటిని కూశతరమని గ్రహియింపుగాక.

శత్రుమధ్యమున నుంటచే బలే తమదర్శన మొనర్పజాల
నందుకుజింతిలుచున్నాను. అయిననేమాయె నేనొక్కన్యక్తినేవచ్చెద
గాని, నాకితర సహాయులెవరునుండరు. హానిదలచుట నామతము
గాదని ధర్మాణపూర్వకముగా శపథమొనర్చుచున్నాను గాన,
సమ్మతముచి దర్శనమిప్పింపగోరు—

తమ విధేయురాలు,

యోగిని.

ఆమియన్న యాలేఖజూచి మాతాపితృవ్యులన్నమాటనుండ
మన్నారు. దానియర్థమూశసికిమంతయు బోధపడలేదు. దానిం
గూర్చి మాతాపితృ బలుగతుల దలపోయునాగను. "ధర్మాధర్మమాయగ
నున్నదే! ఈయోగిని యెవ్వరు? ఇదివరకు నేగాంచిన మాతాపూనంద
యోగినియెవ్వడు? వానికి నిమెకు నేమైన సంబంధమున్నదేమో? లేక,
నీయిరుప్రయోజనమూశకొకేవ్యక్తియా? ఇదిసమయానుకూలవేషమా?
ఏమియుందోచకున్నదే. ఈమె నాతో సమిత్యములగు సంగతుల
మాట్లాడవలయునట. వైగానవి రాజకీయములట. ఆసంగతులేమై
యుండునో? ఎంతయోచించినను బోధపడకున్నది. ఇంతకు నిమెయే
వ్యవహారముతో సంబంధించియున్నదో? ఒకవేళ నన్ను వంచింప
మంతకులేదైన బన్నిన పన్నుగడయేమోయిది. తన్నుమిత్రభావమున
గాంచవలయుననియు, దనపలుకుల సమ్మకముంచవలయు ననియు
వ్రాసియున్నది. ఏమియుందోచకున్నది. ఎట్లయిన నీసంగతి పూర్ణ
ముగ బరీక్షించి తీరవలయును. ఇందేదో మోసమో, లేక, నిగూఢ
తర రహస్యమో యిమిడియున్నదనుటకు సందియములేదు. ఒకవేళ
ళీసంయోగము మాలతీహత్యాపరాధ పరిశోధకవిషయమునకే జేయు
యత్నములకు దోడుజూపినను జూపవచ్చును. కాన, నామెకోర్కె-

నిరాకరింపదగదు." అనుచు నాతడు గోడపై గడియారమునుజూచి, ఇదిగావచ్చుచున్నదని తెలిసికొనియెను. ఇకనొక గంటలో నామె రాగలదు. తోడనే యాతడు, నవకుమారుని, లలితను, మేడపై శయనాగారమునకనిపి, తాను రాత్రిదుస్తుల ధరియించెను. సమయమునకు బనికివచ్చునదా యని తన దివాల్వారును గూడ సిద్ధముజేసికొనియెను. అంత నాతడొకపరిబోయి గృహముజుట్టును దిరిగివచ్చి, తలుపులన్నిటిని జాగ్రతగా స్వహస్తములతో బంధించి, పైనుండి యేదిని గ్రిందకుదిగిరానలదని యాజ్ఞాపించి, హాలులోనొకదిక్కొనుచి యోగిని రాకకై నిమిషముల లెక్కింపుచు ముందు హాలులో వేచి యుండెను—

౭

రాత్రి పదునొకండు గంటలుగావచ్చినది. శరశ్చంద్రుడు డాల్లే మాటిమాటికిని గడియారము దిలకింపుచు, యోగినిరాకకై యత్యాతురత నయనంబుల వీక్షింపుచుండెను. చాలవఱకును బ్బ్బణమునగల సందడియంతయు నణగిపోయెను. శకటములు రాకపోకలుతగ లేవు. కర్మాకమంబుగ బాటలన్నియును నిర్మానుష్యములగుచుండెను. అట్టి యెడ నెంతటి చిన్నశబ్దమైనను వీనులకు బరిస్ఫుటముగా వినవచ్చుచుండెను. ఒకకుర్చీలో జేరబడి మాటిమాటికిని శరశ్చంద్రుడు బండియేదైన దనవాటిట నాగినదేమోయని చెవులనిగుడించివినుచుండెను. కాని యంతలోనే నాతనికాశాభంగమగుచుండెను. సాధారణముగ నాబాటను బండ్లేయంతగ వచ్చుటలేదు. వచ్చిన యేయొకటిరెండైన నందాగక వడివడి దరలిపోవుచుండెను. గడియారపు "టిక్కు-టక్కు-" మను శబ్దముదక్క- నాతడింకేదియు వినుచుంటలేదు.

ఇట్లుండ, గడియారమాసిశ్శబ్దకాళరాత్రిని భేదించుకొనుచు "టంగు—టంగున" బదునొకండు గంటలగొట్టెను. కుర్చీలోదూగుచు, గునికిపాట్లబడుచున్న శరశ్చంద్రుని వీనులకాహ్లాదభీకరశతఘ్ని నినదమువోలె వినవచ్చుటతోడనే నదరిపడి, యాతడొక్కసారిగ కుర్చీనివిడచి నిలువబడెను. మఱల నాతడు గడియారముందిలకించెను. ఆతడు బొరబడలేదు. అప్పుడాతడు విన్నది పదునొకండుగంటలే. ఆతని హృదయము దడదడగొట్టుకొనసాగెను. ఆతనిజీవిత మధ్యమున నాతడెన్నడిట్టి భీతిని ననుభవించియుండలేదు. నేడేలొకో నాతనిమనము బహువిధాలోచనలలో మునింగి దేలుచున్నది. "ఎందుచేతినో? యోగిని యింకను రాలేదు. సరిగ పదునొకండు గంటలకేగద యొకబండివచ్చి నాకిటనిలుచునని యామె వాగ్దానమున్నది. బండిరాలేదే. నేను నిదురించియుంటినా? లేదు—లేదు. ఇంతవఱకును, మేలుకొనియేయున్నాను. పదునొకండు గంటలిప్పుడిప్పుడేగద గొట్టినది. బండివచ్చి యున్నదేమో? వీధితలుపుదెరచి చూడకుంటినా? ఎందులకంతతొందర? వీధివఱకును వచ్చినవాగు ద్వారముగడకు రాకుండునురా? రాకున్న నష్టమేమియును లేదు. ఆమె శత్రుమధ్యమున నున్నట్లువ్రాసియున్నది. ఒకవేళ నామె రాకకు వారి యాటంకమేమైన గలిగినదేమో? ఇంక నొక గంటమాత్రము జూచి శయనింతు"నని మఱలనాతడు కుర్చీలో చేరగిలబడెను.

ఇట్లొక పదినిమిసముల కాలమేగినది. వీధిలో నొకబండి చప్పుడు దనవాకిట నిలచినట్లాతనికి వినవచ్చినది. తోడనే యాతడు లేచి, ద్వారమువరకునుబోయి, యేమొకో వెనుదిరిగివచ్చికుర్చీకడనే నిలువబడెను మఱల బండి పరుగిడిపోవు శబ్దమాతని వీనులబడెను. తక్షణమే వీధిద్వారము కడ నెవ్వరో నిలచి మెల్లగ దలుపుపై గొట్టుట యాతనికి వినవచ్చెను. ఒకపరి నాతడు దన దివాల్వారును జూచికొని, దానిని యథాస్థానమునందుంచి, కవాటముందెరచెను.

అంత నొకవ్యక్తి యాపాదశిరఃపర్యంతమును కాషాయాంబర

మున గప్పికొని, కనులకడ మాత్రమించుక దెరచి, లోనజొచ్చెను. శరశ్చంద్రుడెప్పటియట్ల ద్వారమును బంధించివైచెను. ఆమె వడినడి హాలులో నొకమూలకుంజని, ముఖాచ్ఛాదనమైన వొలగింపకయే "తమరేనా? గామాలాల్ శరశ్చంద్ర మహాశయు"లని ప్రశ్నించెను. ఆకోకిల స్వరమాలకించినతోడనే యావ్యక్తి స్త్రీయే యనియు, విశేషించిసుందరియనియు నాతడు దెలిసికొనగలిగెను. ఆతడు "అవును. నన్నే శరశ్చంద్రుండ"ని యుత్తరమొసంగెను.

స్త్రీ:— అట్లయిన నిది రహస్య ప్రదేశమనియే నేనమ్మవచ్చునా—?

శర:—ఆ—నీవు జెప్పదలచిన సంగతులన్నిటిని నిస్సంకోచముగా నిండే దెలింగింపవచ్చును. ఇందుపరులెవ్వరును లేరు. ఎవ్వరును బ్రోవేసింపనేరరు. మనకెట్టి యంతరాయమును గలుగదు.

స్త్రీ యొక్కవేపినిట్లాపువిడిచి "అమ్మయ్యా! ప్రపంచకీర్తి బయట బడితిని దైవమా" యనుచు దలనూడి కొండదిగినట్లగ నిస్సంశయపుచు, మన ముసుంగెడలించెను.

ప్రకాశమానములగు దీపశిఖలామె ముఖాంబుజము నంతను నిమిషములో గాంతిపుంజమున గప్పివైచెను. జలదవీథిక్షీత కరుని భాతినామె పూర్ణచంద్రవదన మాకాంతులలో మెరసిపోవుచుండెను ఆమె నిండుజవ్వని. లావణ్యరాశి—అపరరతి. కుసుమకోమలి—బాలా గుణ ప్రభావిభవాభిరామమగు నామె నిమ్మని కాంతికా కాపాయాంబర మెంతయు వన్నెబెట్టుచుండెను. ఫాలాక్షునికై దపంబొనరించు గిరికన్యాదలపించు నబ్జాలమోగిని విశాలఫాలతలము శాంత రసమయంబై, వెడందనన్ను లపారకృపాపారస ప్రపూర్ణములై దన రారుచుండెను. దీపపుగాంతులతో రదనచ్ఛటలు వియ్యమందు చున్న వోయనునట్లుండెను. ఇట్టియెలనాగకీ లేభార్యయున నేయీయాశ్రమ స్వీకారమేల గలిగెనో? పరమేశ్వరునిలీల లత్యద్భుతములు. అమోఘంబులు. అగ్రాహ్యంబులు. ఆతని కృత్యము లొక్కొకతరి నాతడే

యెరుంగకుం. ఇంక నరుడన నెంత?

శరశ్చంద్రుడాతనిన్వంగి యనూన సౌందర్యాకృతి నంతవరకును గాంచి యబ్బురపడసాగెను. అరూపము—దానికెంతయు వ్యతిరేక భావముండెలుపు నామె వేషమ్మునుజూడ నాతనికామెచరిత్ర మవ్యక్తమయు గోచరింపలేదు. కొంతవరకుసరుపురుని మానసముదాంకితమ్మై యల్లో నిలచిపోయిరి. అంత శరశ్చంద్రుడు ప్రకృతమునెరింగి "అమ్మా! నివెవ్వరో? ఎన్నడును నీదర్శనమ్మేనుజేసినవాడనుగాను. నేడు నీవు విరచించిన యీ లేఖయందలిత నిగూఢములగు కొన్ని గహస్యవృత్తాంతములు నాతోమాట్లాడవలయునని కోరితివి. దయయుంచి యదేమో నెరిగింతువా?" యన్నియడిగెను. ఆతని కామెయందొకరీతి భక్తిభావముదయించి యుండనోపు. లేకున్న నాతడంతటి వినయముగా గరయుగముమోడ్చి పల్కునా?

యోగిని కొంతవరకును మాట్లాడక రెండుచేతుల ముఖమును మూసికొన్నది. గొంతనడిగామె చేతుల యుసరికి సరోజపత్రముల భంగిం చెనామెనయనద్వయ మశ్రుజలపూరితమైనట్లుగానవచ్చెను. గతపుకాలములో నాకన్నీటి బిందువు లాశాముక్తాములబోలి మిలమిలా మెరసిపోయ్యచున్నవి. ఎట్టకేల కామె కనుల జేలాంచలమున దుడిచికొనుచు "ప్రభూ! నీవేనారక్షకుడవు. రక్షింపవలయు"ననుచు నామె యాతని పాదములంటబోయెను.

శరశ్చంద్రునకదియేమియుబోధపడుటలేదు. ఆతడింకనెనుకకిరిగి, "ఈమె వర్తన మతిచిత్రముగనున్నదే. యోగిని రూపొందిన నామెని కాదుగదా యీమె? ఛీ! ఛీ! సంగతి సందర్భము లెరుగక నట్లాతలోచింప న్యాయముగాదుగా"దనుచు "అమ్మా! ఇపుడు నీకు గల్గిన యాపదయెట్టిది? నావలననీకు గావలయు సహాయమే"మని యడిగెను.

యోగిని:—అయ్యా! క్షమింపుడు. నాచరిత్రమంతనుదమ్మోలవిస్తరించుకొనుటకే వచ్చియున్నాను. నన్నుమీరు గాపాడవలయును

మీరిపుడొక హత్యాపరాధము కడకు రావలసివచ్చినది. అందు ముగా చెలిపికొందును. కాని, యి కులు చేజక్కి నంతదనుక నన్ను గలరని వాగ్దత్తమిచ్చినచో సర్వము గాపాడ సమ్మతింతురా?

ను బరిశీలింపుచుంటిరని విని, తమ నేనెరింగిన దంతయు దమకు విశద సాక్షణమునుండియు మరల హంత మీయింటనే యునిచి, కాపాడ నెరిగితును. ఏమందురు? నన్ను

శర:—సాదేహమేమి? తల్లీ! యీ [illegible] నులొనరించినను దరిచేరజాలక గొల్పికొనుచున్న చేచ్చచే నసుబెంచిన డెవీమాయిని గాపాడుకొనకు విధి—నివుపేక్ష జెప్పనలయునా? అమ్మా! నీక్కోయి నున్నను, వలయునేని, నాప్రాణములనైధారపోసి, ని నని, భగవంతుబ్మమోల బ్రమాణపూర్వకముగా బాల ఇంక నీవు సాదేహింపక నీచరితనంతను సంపూర్ణ నామాగ్గమును సుగమము గావింపుము. రమ్మని నాసే నెల్లసంగతులను మాట్లాడుకొనుము.

[illegible] నన్ను [illegible] సీక్ష [illegible] నునా? అదినా [illegible] సంభవింప [illegible] న్ను గాపాడగల [illegible] రుచునాను. [illegible] నా చెలిపి [illegible] నై తీరికగ

అంతివారిజూపును చెరియొక యూహసమలంకరించిది. గడియారము పర్యండొండుగంటలు గొట్టినది. జగమంతయు వహించెను. అంతయోగిని శరశ్చంద్రుని దగ్గరగాజేరి, ప్రకా మూడవవ్యక్తి కైన నెరుంగరాకుండునట్లగ నేమో హీనస్వరి జెప్పుచుండెను. శరశ్చంద్రుడు వికసితవదనారవిందుడై మాటిన వలపంకించుచుండెను. ఆతడుగడుంగడు భయ, సంభ్రమ, దాశ్చర్యాది రసంబులకు లోనైనటు లాతని రేఖాంకుచిత ఫాలత జెప్పుచుండెనుగాని, యూయోగిని యెరింగించు విషయమెట్టిదో చెలియరాకున్నది. వారి పల్కులు మనకు వినరాకున్నవి. క తొలుగొల్ల నామి "హత్యావిషయమై నాయెరుంగునది విన్నవిం నని జెప్పుటచే, శరశ్చంద్రుడిపుడు బరీక్షించు మాలతి హత్యా యికముల జెప్పుచున్నదేమో యని మనమూహింప వలసియుం

సమయమునుదే మంచో సర్వమును దసంతదానే బయలువడకుండునా—?

అట్లు రహస్యముగనే వారిఱువురును రెండుగంటల కాలము మాట్లాడిరి. అంతశరశ్చంద్రుడు "ఆహా! నేడొంతటి సుదినము? తల్లీ! నిదర్శనభాగ్యమున నేను నేనెంతటి యానందమొందగలిగితిని? నీవా కారుణ్యామృత కిరణజాలమున నెంతటి నిగూఢతర విషమసమశ్యాంధకార మొక్కక్షణములో బాపివేసితివి? ధన్యోస్మి—ధన్యోస్మి" యనుచు నానాడానంద పీచిలాడోలి యూగించు, యాసనముపీడి, యటునింగి దిగుచు బలికెను.

యోగీశ్వరుండు పట్టరాని మొగంబున లేచి, యాతని వెనుకనే దిగుచు "కాని, నీవే నిర్భీతియత్నము గాని పనులయను. ఆత్మ మంత్రి మోహాస్త్రము. తుంటరుల సహవాసమున నది నాతనిం జిక్కిపోవు నన్నాడు. నీవుబోంట సహాయమిపుడాతని నిశ్శక్తుం జేయును. ఆతని మోహాస్త్రమును గలిసికొని మీయుద్దేశ్యములాత్మ ప్రకాశించినచో నతడు దిప్పుక నశ్యుడుగాగిలడు. ఇది నిశ్చయము. పిమ్మట సర్వము మనకూలింపగలదు. ఆక్రూమిలమూలమున నిష్కారణముగ నెందరో యమాయకులు హతులబోయిరి యున్నారు. ఇంకను బోదగలదు. ముఖ్యముగ నాతడు సర్వనాసనమొందితేరును. ఇయ్యదిమమాట్లకిని నిశ్చయము. కాన, నిపుడాతని వేఱుబరచినచో నందరును సుఖింపగలరు" యని విన్నవించెను.

శర:—నిశ్చయమే. నీవన్నదిసత్యము. తప్పక నట్లే గావించి తీరుదును. ఇంక నేమాత్రమును జాగుసేయుటకెడములేదు. ఇంగితజ్ఞసత్యనూర్గము గోచరింపక బోవ్వుటంజేసి, నాగమనమున కించుక తక్కువగలిగినది గాని, నేటితో నాసంశయములెల్లను పరిపూర్ణవిచ్ఛేదన మొందినవి. ఇంకనీవు జూపిన యీరాచబాట నెట్లుచరింతునో నీవే గనుగొనియెదవుగాక. ఒక్కసంగతి. నీవుమాత్రము గొంకక న్యాయస్థానమున నీచరిత్రనంతయు జెప్పవలసి యుండునుసుమా!

యోగిని:—సందేహమేమి? అట్లేగావింతును. కాని, ప్రభూ! ఎంతచెడినను నాతము నాసోదరుడు. ఆమెనాపాలకమాత. ఎట్లు దరిజేర్చి రక్షింతునో? నీదేభారము. ఎంతటి దుష్కర్మలంపటులైనను వారిపై నాప్రేమముడి మాత్రము దెగగోయజాలకున్నాను. ననుజూచి యైనను వారల గాపాడవలయు జుమీ!

అనుచు నామె చేలాంచలమున నయనయుగళమద్దికొనుచు వెక్కివెక్కియేడువసాగెను. ఆమెదీనస్థితింగాంచి పాపము శరశ్చంద్రుడెంతయో జాలినొందెనన నాశ్చర్యముగాదు. అతడు "ఇంతమాత్రమునకేల విచారింతువు? నేనొనర్పగల సాయమంతయు నాయావచ్ఛక్తిని వినియోగించి నీకొరకుజేయగలవాడను. ఇంక విచారముదక్కియుండుము. ఉదయమెల్లసంగతులను విచారింతము. రమ్ము నీవు బండుకొనుట కేర్పాటు గావింతును"

అనుచు నాతడామెను సౌధాంతరమునకుంగొనిపోయి, రాధామాయికామె చరిత జెప్పవలసినంతవరకునుజెప్పి, యీమెకువలయు సౌకర్యములన్నియు గూర్పుమని యామెకాజ్ఞాపించి, తనశయనాగారమున కేగెను.

ఆ

సాంధ్యరాగముదిశలసలముకొనుచుండెను. పద్మబాంధవుడపరవార్ధి మునింగిపోయెను. విహంగసంతతులు దమతనుకులాయముల జేరుకొనుచుండెను. లోకమంతయు బంగరునీటముంచి యెత్తిన వడువున వింతకాంతులీనుచుండెను. "దినరాజెంతట నస్తంగతుడగునా? ఎంతటజగమెల్ల నాక్రమింతునా?"యని యోచింపుచు, దమోదేవత మూలమూలల వేచియుండెను. కలకత్తానగరమంతయు దివ్యజ్యోతి

ర్మయమై, ప్రభావంతమై వెలింగిపోవుచుండెను. కటిక చీకటులందు దలము కొనుచుండినేగాని, దీపపుగాంతులున్నచోవులంజేర వెరచును గదా? కుత్సితులు లెన్నడును సత్పురుషులడాయ వెనుకంజలిడుట సహజము. ప్రభునిముందలి బంటులనలె దారకలందాకసమున వెలుంగుచు, సాధ్యమగునంతవరకాచీకటిగములు తరిమివేయుచుండును.

ఆజానుబాహుడు—నిడుద గడ్డముపాడు. నల్లని దుస్తులపాడు, నగునొక మహామ్మదీయుడొక పెద్దికూజా నొకిదాని జంకనిడికొని, పడినడి రాజీగల్లీలోబడి, పోవుచుండెను. ఆతని తలపాగా ప్రాతని కన్న రెండుమూరల పొడవై, యించుమించుగ భూమిని జేరాడు చుండెను. ఆతడు వట్టికుంబోలె గంతులిడుచు, రెండుచేతుల గట్టిగనా కూజానుబట్టి, మధ్యనుధ్య నేమో కూనిరాగమునులీయుచు, నెవ్వరి వంకను దిరిగిచూడకే దనదారినిబోవుచుండెను. కాని, యాతని వేష మింగాంచినామహాశ్చర్యమగ్నదృష్టిధరుండాతో యాత్రము జనుదనుకి పింతగ నాతనిజూచుచు, వారిలోవారు నవ్వుకొనుచుండిరి. వారి నవ్వులంబాటించు పాటి తీరికి యాతని కెక్కడిది?

ఆతడుపోవుచు, గొన్నిసంగులదిరిగితుదకు నె 75 వ గృహ మాముముందొచ్చెను. ఆతడాతోటబడి పోయిపోయి, యాగృహ ద్వారమందరియంజని, పదిలముగ దలుపుదట్టసాగెను. కొంతవఆ కాతని కెవ్వరును బదులిడలేదు. తలుపు నెవ్వరును దెరువలేదు. నంతమాత్రమున విసువొందక నాతడక్కే దలుపున గొట్టుచుండెను. తుదకు లోననుండి "ఎవరువా"రను ప్రశ్నమాతనికివినవచ్చెను. దాన నపరిమితానందభరితుడైన పోల్క్— నాతడు మరింత గంతులువైచుచు "తలుపుదీయుడు. తలుపు యుడు. మిత్రులమే. అమృతము. అమృతము. యీవేళ పండుగ"యని బదులిడుచు నాతడదేపనిగ దలుపు గొట్టుచుండెను. లోనివారు వినివిగాబోలు, తుదకు ద్వారముందెరచి భూదీర్ఘకాయుని. యాతనివేషమునుంబరికించి, "నీవెవ్వరు? ఇచ్చట నేమిపని?" యని ద్వారమున కడ్డగ నిలచి ప్రశ్నించెను.

ఆగ:—ఎందులకంతభయము? అడ్డములే. లోనికిపద. సంగతి చెలిసికొందువుగాని. ఈవాళ విమానాలెక్కాలి. సముద్రాలమధ్య ప్రయాణము. జాగ్రత. కళ్ళుమూసుకో. లేకపోతే కళ్ళు తిరగగలవు. అడ్డం లేవవే?

ద్వారముదెరచినయామె స్త్రీ. పాఠకులామెను మాధవిగా గ్రహింపకబోరు. ఆతడెవ్వడో వెళ్తివాడనియు, దవమిత్రులెవ్వరో బంపిన వార్తావహుడనియు, నాతని చూడకేమో యుండుటచే దాని నెవ్వరో దమకనిపియుందురనియు, నామె గ్రహించి, లోనికాతని విడచి, మరల ద్వారము నెప్పటియట్ల బంధించివైచెను. ఆమెయాతని నేమియు బ్రశ్నింపక దిన్నగి మూడవయంతస్తునకుగొంపోయెను.

అచట జగత్ప్రసిద్ధికెక్కిన యాసనమున నధిష్ఠించియుండెను కీర్తిదేవీ! నోడకునానికొని మధుసూదనుడు గూర్చునియుండెను వారు నూగింతకుని వేషమాద్యంతమును బరిశీలించి, నిశ్చలులై, యట్లే యూగిని ముఖమునకే దృక్కులనిలిపియుండిరి. మాధవిగూడ నొక కుర్చీపై జేరగిలబడెను. ఆగంతకుడంతి "అబ్బా!! ఎంతభార మున్నాడుదేవుడు? దిగుస్వామీ! మెల్లగచూకతిగు. హ్వా—హ్వా—హ్వా" యనుచు నాకూజాను గ్రిందబెట్టి యొక్కగంతువైచెను. అదిగాంచి వారెల్లరొక్కపెట్టున నవ్వదొడంగిరి.

మాధవి:—ఓయీ! నీవెవ్వరు? ఈకూజాయేమి? నీవిందేల వచ్చితివి—?

ఆగ:—నేనెవ్వరా? ఎవ్వరిలాగున్నాను? తురకబిడ్డడిని. తెలిసిందా. తెలకపిండి. కూజా యేమంటావా? హ్వా—హ్వా—హ్వా, పిచ్చిదానా! నీముక్కు మూసుకుపోయిందా? రొంపచేసిందా నీకు? గుప్పెనవాసన—సంపెంగపూవు వాసన విరజిమ్ముతూయుంటే. కూజా యేమని అడుగుతావా? బాబూ! మీకుతెలియనేలేదా? మీరు పోల్చుకున్నారు. ఓ—పశిపట్టేశారు. ప్రభువులు. ఈపిచ్చితల్లిమాత్రం పోల్చుకోలేకపోయింది. హ్వా-హ్వా—హ్వా—చూడు—ఇప్పుడుచూడు—

ఏమో తెలిసిందా?"అనుచు నాతడాకూజానుదెరచి, తన తర్జన్యాగ్ర మందు, ముంచి యామె నాశికకడబెట్టెను. ఏలొకో నాసావాసనకామె ముఖమించుక వికసించెను. అందేమియున్నది. మనవంటివారి కసహ్యమును, దుర్గంధపూరితమునునగు సుర—వారికమందానందప్రదాయిని సంతతసౌఖ్యదాయిని. బంధురసుగంధ పరిపూర్ణమగు సమృతమే యందుగలదు.

అడిగాంచిత్తోడనే వారిమేను లొక్క-సారిగ బులకరించెను. జగత్సింహుడు జిత్తమునుబట్టజాలక, గూజాకడకేగి, యది యెంత వరకును నిండియున్నదో బరీక్షించెను. మధుసూదనుసకీ ప్రసక్తియేమి యును లేదు. ఆతడు వారిచేష్టలగాంచి మౌనందించుచుండెను. అంత మాధవి సరే—బోధపడినదిగాని, దీని నెవ్వరుబట్టిరి? ఆపంపినవారు పికెనుగానబడిరి? వారితో నీకేమి సంబంధము"అనుచు యడిగెను.

ఆగ:—ఎవ్వరా? మాముషమామలకే ప్రీతుంజా పూర్తిగా దెలియును. మావాడే యొక మహమ్మదీయుడు నేను మాయంగడికి యచట దీనిని బూర్తిగా సేవించి, యీకూజాను దినుకిచ్చి రమ్మన సుని, ఆనవాళ్ళు చెప్పటచే నిమునచ్చియున్నాను. లేకున్న నాకేల సంత కిష్టము?

మాధ:—అట్లయిన నీవానుకాణ చాయడవా?

ఆగ:—హ్వా—హ్వా—హ్వా—అంత అదృష్టమా నాకు? అల్లా! నేనే దుకాణదారుడనైతేనా? నాక్రింద వందమంది సేవకులుండాలి. దినానికి నాలుగు పీపాలుండాలి. ఇంకేం చెప్పను? అప్పుడునాపోక—నాసీటు—నాదర్జా—ఎందుకు? అల్లా అంత అదృష్టం రాశేదుకాదు నాముఖాన్న.

మాధ:—అయితే నీవెవరోయ్? అసిరమ్మా! వెధవగోల.

ఆగ:—హ్వా—హ్వా—హ్వా. నేనే అసిరమ్మనైతే యీపీపా నీవరకూ గానిస్తానూ? కర్మ—కర్మం నేనెక్కడ సేవకుడను.

మాధ:—సరే—ఇంతేనా? ఇంకా వారేమైనా చెప్పేరా?

ఆగ:—ఓ—చెప్పకే? చెప్పేను.

మాధ:—ఏమని? వేగం చెప్పు.

ఆగ:—నీవు చూడగా పిచ్చిదానిలా కనబడతావు. ఏంచెప్పేరని అడుగుతావు. ఆమాత్రం తెలిసికోలేవూ? అమాయకురాలా!

మాధ:— బాగుగనే యున్నది. నీతో వాడేమిచెప్పేడో నాకెలా తెలుస్తుంది? నాకు కర్ణపిశాచమైనా లేదు.

ఆగ:—అబ్బో! అబ్బో! పిశాచాలే? పిశాచాలే? నీకాళ్లకు మ్రొక్కుతాను. తల్లీ! పిశాచాలని, భూతాలనీ మాత్రం పిలువకు. దండం—దండం—దండం—

మాధ:—ఏడిశావులే. వాడేమిచెప్పేడో వేగంచెప్పు.

ఆగ:—సరే—మొదటి కొచ్చించి. వ్యాపారం, వినుకోండి చెప్పేరు? ఈకూజాను సారా, కిందను, విలాను చూపిస్తుండా కడగడిగొంతుకలో పోసుకొమ్మన్నాడు. ఉంటే ఏమైనా ఫలహారం చెయ్యమన్నాడు. లేకపోతే నాలుకచప్పరిస్తూ యిష్టం వచ్చినట్లా మనస్సులో యీలోకం అంతాయేలుకో మన్నాడు. ఇంకేంచెప్పాలి. ఇంత కన్నా.

మాధ:—ఛీ! ఛీ! తాగుబోతా! ఇదా నీవు చేప్పేసంగతి? మరేమీ చెప్పలేదూ?

ఆగ:—బలే మాటన్నావు. నేను తాగుబోతును. బలే—నీవో? నీవు తిండిపోతువు. హ్హా—హ్హా—హా —సరిపోయింది.

అనుచు నాతడొక పాటనుబాడుచు, కరతాళముల వైచుచు, గంతులవేయసాగెను. వారాతని వర్తనమునకెంతయు నవ్వుకొనుచుండిరి. జగత్సింహుడు వడివడి గదిలోనికేగి, యొకకాచపాత్రను దెచ్చెను. మాధవి జగత్సింహులిరువురును దాగుట మొదలిడిరి. పాత్రవెనుక బాత్ర వారికంఠనాళముల దిగబారిపోవుచుండెను. వారి యానందము మిన్నుముట్టిపోవుచుండెను. "అన్నా! నాకేమైనా ఉంచండీ. మీకుదండాలు"అనుచు నయ్యాగంతకుడరచుచుండెను.

మధుసూదనుడీవిచిత్ర ప్రదర్శనమును నిశ్చేష్టుడై కనుగొను చుండెను. మాధవీ జగత్సంహారులు సంపూర్ణముగా నాసురాపాన మహాతార్కర్యమున విలీనులరై, క్రమక్రమంబుగా మేనుల మరచు చుండిరి. వారెంత ప్రొద్దగుచు డిరో, యెంతవరకు ప్రొద్దగినవారికాయా సము గలుగకుండునో, వారెంతమాత్రమును నిమనింపలేదు. వారి శరీరములాబ్రహ్మానందామృతప్రవాహమున గొట్టు కొనిపోవుచున్నవి. ఇంక నీలోకమేమైపోవుచున్నదో వారెరుంగరు.

ఆహా! సురాపానమెట్టి విచిత్రవ్యసనము? వారింతకుబూర్వ మొక్క నిమేసమందున్న స్థితిలో నిపుడు లేరుగదా? క్షణకాలములో వారి జీవితమందెంతటిమార్పు సంభవించినది? ఆహా! సురాదేవీ! నీయందెంతటి నిగూఢతర మహాత్మ్యమిమిడియున్నదో మాబోంట్లకెట్లు నగతమగును? తల్లీ! జన్మజన్మాంతరములకైనను నిక్షిప్తపాపముల మాపై ప్రబలింపకుండుమమ్మా. నీకొక నమస్కారము.

మాధవీజగత్సంహారులింకను సర్వం దాగుచుండిరి. వారీ బాహ్య ప్రపంచమునంతను సంపూర్ణముగా మరచిపోయిరి. అదియొక చిత్ర మిగాదు. దానియందంతటి శక్తియున్నది. అట్టితరి నదనుగాంచి, మాయాగంతకుడొక లేఖను దన యుష్ణీషనమునుండిదీసి, వారికెరుక నీడకుండ, పదిలముగ మధుసూదనున కందిచ్చెను. ఆశ్చర్య భయ సంభ్రమంబులొక్కమ్మి బెనగొన మధుసూదను డద్దానింగైకొని, యుచట దెరచి, చూచుట యపాయకరమని యెరింగి, మెల్లన దన జేబుననిడికొని యాస్థలమువీడి జనుచుండెను.

జగత్సంహారుడాబోవువాని కరముబట్టి, యిటునటు గుంజుచు, "మధూ! ఒరే—మధూ! వింటావూ? నామాట—వినూ. ఒక్క—గ్లాసు. ఒక్క—గ్లాసు పుచ్చుకో—తమాషాచూడు—కైలాసం—కళ్ళకి-కట్టినట్లు అదిగో—అదిగో-చీ! కనబడకపోతే—నాచెవి కోసెయ్య—కోసెయ్య—ఏం? రా—భాయ్ రా—ఇ-ది-గో—పు-చ్చు-కో" యనుచు, దూలుచు, నాతనిబట్టి లాగుచుండెను,

మధుసూదనుడెట్లో యాతనిపట్టువిడిపించుకొని, నీకునమస్కారము. జగత్! అదిమీరే యానందించండి. నాకుపడదు. నాసంగతి నీవెరుగవా? వలదు. నాకదిఎల"దని వెళలిపోయెను.

"జగత్సింహుడాతని దెసనట్లే దృష్టినిలిపి యట్లేనిలచిపోయెను

మాధవియాతనిగూర్చుడంబెట్టి "బాదుఖా—బోసీ—వాడిని బ్రతి మాలేదేం? కుక్కకుకుక్కకు నెయ్యబ్బుతుందా? పెట్టిపుట్టాలి. పోయేవాడికి బలవంతమేమిటి? వాడుకూడా గయావైతే మనకూసు పడిపోతుంది, ఇంకకాస్తుంది. రా. బనాయించేదాం" అనుచు మరల పాత్రనుబూరించి, సంపూర్ణమొనరించివైచిరి.

అగంతకుడు గూజానుజూచుకొని "అయ్యో! బాబూ! మీరెక్కడ? గురుదేవుల్లాగ కనబడుతున్నారు. నాయనా! ఇంతమందిని చూచేనుగాని, యింతటి మహానుభావుల్ని యెక్కడా యీజన్మంలో చూడలేదు బాబో! కూజావాసనకూడా నాకేసారు. నాయనా! ఎంతటి విద్వాంసులు? గురూ! నమస్కారాలు. ఇంక నేనెందుకు? ఇక్కడ? ఏమైనా దొరుకుతుందని ఆశపడ్డాను. అబ్బా నావరకూ రావడమే? గురువులు పూనుకుంటే. ఇంకవచ్చినపని అయిపోయింది అమ్మా! మహాకాళీ! తల్లీ! శలవా? ఇంక నాకనుజ్ఞ దయచెయ్యి. దాసుడు శెలపుతీసుకుంటాడు. అల్లా, నిన్ను పొరపాటున యిలా పుట్టించేడుగాని, నీవే యేరాజ్యానికో రాణివైతే, తల్లీ! ఆరాజ్యాన్నీ అందులో ప్రజలనీ — కోటలనీ — పేటలనీ — అన్నింటినీ ఒక్కగుక్కకే తాగేస్తావు. తల్లీ. నమస్కారము. సెలవా? ఎవ్వరేనా చ్చి తలుపువేసుకోండి. లేకపోతే కొంపమునిగిపోతుంది." యనుచు గాతడు వశీవడి మేడమెట్లుదిగి, తనవారిని బోయెను.

"తలుపుతీసియున్న గొంపమునిగిపోవు"నన్న యాగంతకుని పలుకులు జెవులకు శతఘ్ని నినదమువలె వినవచ్చుటదోడనే మాధవి యెట్లో మెలకువవహించి, తూలుచుదూలుచుబోయి, యాద్వారము నెబ్బటియట్లు బంధించి, మరల బహుప్రయాసమున జగత్సింహుని

గలిసికొనెను.

ఇంకవాని ప్రవర్తనమును వర్ణించుట గడుహేయము. అట్టి నీచాతినీచ వర్తనమును వర్ణనరూపమునబెట్టి, యీమాలేఖని కపయశస్సుకొనగూర్ప జాలముగాన, బుద్ధికుశలురగు పాఠకులే యద్దానిని మనోపేథి నవగతము గావించు కొందురుగాక—

నూత్నపీఠగతిన్రాహులవిడచి, మధుసూదనుడు గ్రీడియంతస్థున దనగదిం బ్రవేశించెను. ఆతని మనమనేకాలోచనలకు లొంగి, తుట్టతుదకెట్లాపని నిర్ణయింపజాలక పోయెను. ఆతనికా లేఖయందేమియున్నదో గాంచవలెనన్న కుతూహలమ్మల్లలపై పోయెను. తోడనే సూతుడు దన గదిద్వారమును లోనదిట్టముగబంధించి, దీపమునువెలిగించెను. జేబునుండి లేఖందీసి చదువబోవుసరికాతని కరయుగము వడవడ వణంకిపోవుచుండెను. కారణ మాతని కావంతయును బోధపడుట లేదు,

మధుసూదనా!

నేను నీకు గొత్తవాడనైనను, నీపుమాత్రము నాకు జిరపరిచితుడవే. ఈవఱకనేకసారులు నాపేరు నీవాలకించియుందువు. కాని, యిపుడు నా నామమెరింగించిన నీవించుక సంశయమునకు లోనుగావచ్చును. అది ముందుముందు నీవే దెలిసికొనగలవు.

నేనిపుడీలేఖను నీకందించుటలో బరమార్థమెంతయో నిమిడియున్నది. నేను నీకెన్నటికిని శత్రుడగాను. నీచరిత్రనంతను సంపూర్ణముగా నాలించినాడను. కొంతవఱకును గనులార గాంచినాడను. ఇప్పటి నీ దీనావస్థనుగూడ గుర్తెరింగితిని. ఇపుడు నాహితవాక్యము

లాలించక బెడదాడిబట్టినచో, యింతకన్నను సైన్యాయునకు నీవు బాల్పడవలసి వచ్చుననుటకు సందియమిసుమంతయును లేదు—నా ప్రార్థనలాలింపుము. నాముఖ్యోద్దేశ్యమును గమనింపుము—నామార్గమునను కోరింపుము. దాన నీకిష్టహానియు, ననర్థమును గలుగనేరదని, యింకొకసారి నొక్కి-నొక్కి- చెప్పుచున్నాను. వినకున్న నీపాట్లుగుక్క లైనను బడనేరవు. ధైర్యమవలంబింపుము.

నీనిగూఢ చరిత్రాంతను వినియున్నాడనని యీనఆకే జెప్పియున్నాను. కుత్సితులు—క్రూరులు—మాయాప్రులునగు గొందరి ప్రోత్సాహంబున నీగోయి నీవే తర్విప్పుకొంటివి—ఇంకను ద్రవ్వుకొనుచున్నావు. ఇంకనైనను మేల్కొనుము—కనులవిచ్చి దివ్యజ్యోతి ప్రభావంబున నీయజ్ఞానతనుఘటలంబును బొగదోలుము—ధైర్యకవచము దాల్చి-సుజ్ఞాన వజ్రాయుధంబునుజేబూని, నైరిభూధర పక్షసంహరమొనర్పుము—సన్మార్గ గామివై రణరంగమున బ్రవేశింపుము—నీకేల జయమబ్బకుండునో చూచెదగాక.

నీకై నేనిట్టివేస మూనితినని నీవు విశ్వసింతువా? ఇపుడైన నను క్షమనమున సంశయంబుల కెడము లేకుండ జేసితినా నేను నీ హితచింతకుడనను నమ్మకము నీకుగలదా? నీవికనైనను బాగుపడ నభిలషింతువా?

నీవు సంరక్షింప బడదలంచితివేని—హత్యాపరాధాది నింద లదొలంగించుకొన గోరితివేని—క్రూరసహవాసముద్యజింపజూతువేని—నీపూర్వవైభవాంబుధి నోలలాడనిచ్చగింతువేని-నేటిరాత్రి పదునొకండుగంటల కాలమున—ధైర్యమూని—యీ భవనప్రాంతవనమున నీవు నన్నుగలిసికొనవలయును—అందుకొఅకై యీశౌన్యమూల వేచియుందును—తప్పక రాగలవని నమ్ముచున్నాను—భయము విడువుము సిన్నడ్డుకొనువారెవ్వరును లేరు—మాధవీ జగత్సింహు లొడలెరుంగక ద్రాగిపడియుండుట నీకనులార గాంచియేయున్నావు. ఇట్టిసకుణమింక జిక్కబోదు. దీనిని వృథపోనీయకుము.

నేను నీవట్లురా నుపేక్షించినను—యీ చుక్కేయు సంశయించినను—యే కారణముచేనైననేమి యన్యథావర్తించినను, నీమెడకు నీవే స్వయముగ యీని దగిలించుకొనుచున్నాడవని నిశ్చయముగ జెప్పుచున్నాను. ఈ పల్కులు నిన్నుభయబెట్టుట కెంతమాత్రమునుగావు. నీవలన బ్రత్యుపకారమును బొందుట కింతకన్ననుగాదు. ఈవఱకే మీచరిత్రలు—మీప్రవర్తనములు—మీదురంతములు—మీహత్యలు వేయేల మీజీవిత పాతమంతయు బూర్తిగా జదివియే యున్నాడనని గ్రహింపుము—దాన మీకు లాభమో? నష్టమో? బాగుగనాలోచింపుము. ఇంతకన్న నధికము వ్రాయ నగత్యముండదని తలంతును. నీపు వచ్చునప్పుడీలేఖను సీతోగొనిరమ్ము. తప్పక నీకై వేచియుందును.

ఇట్లు,

నీహితుడు.

అనియున్న యుత్తర మాద్యంతమును జదువుకొలది మధుసూదనున కాశ్చర్య మినుమడించుచుండెను. అది వ్రాసినవారెవ్వరో నాతడెంతయోచించినను గ్రహింపజాలకపోయెను. అందలివిషయము లెల్ల జదువుకొలది నాతనిమేను స్వేదసిక్తమైపోవుచుండెను. భయాతిశేకంబున నోడలు గంపించిపోవుచుండెను. ఇంతవఱకెంతయో గూఢతరంబుగ జరిగిపోవుచున్న వాని కృత్యముల నన్నిటి నిపుడు లోకమంతయు దెలిసికొన్నట్లాతడు గ్రహించెను. పిల్లి కనులమూసికొని పాలు ద్రావిన జగమంతయు జీకటిగ్రమ్మెనని భావించురీతి నాతడు దలపోసెను. కాని యిపుడీలేఖాంశములు దవతలంపులన్నిటిని దలక్రిందుజేసినవిచెను. ఆతనిమనమనేకాలోచనలకులోనైతుదకు గర్తవ్యమేమో నిర్ణయింపజాలకపోయెను. ఆతని మేధాశక్తినశించిపోయెను! తుట్టతుదకాతడన్ని యాలోచనలను విడచి, యిపుడాతనిజూడనేగుటా! మానుటా? యను నాలోచనకువచ్చెను. "ఈతడు వ్రాసినరీతిగ నాహితచింతకుడా? లేక ననుమంచింప బన్నిన వలయా యిది? మేమపరాధులమని యాతడెట్లో యెరింగెను. అది నిశ్చయము. స్వయముగా

నేనే హంతకుడగాకున్నను దోషులకు బోధాహకుడ నగుదును గదా! అట్టియెడ నన్ను దొలుతబట్టి, నామూలమున నేరస్థుల జాడ లరసి, తుదకు మమ్మెల్లర నాశనమొనర్ప నీయుక్తి బన్నెనేమో? ఏమిచేయవలయును? ముందునూయి, వెనుకగోయిగ నున్నదే నా బ్రబుకు. ఏమైనను నన్ను రక్షింతునని వాగ్దాన మొనర్చియున్నాడు. ఆతని వాగ్ధనుబట్టిచూడనాతడుత్తముడనివలెనే గానవచ్చెడిని. ఏమో? లోకమున నెన్ని గోముఖ వ్యాఘ్రములులేవు. ఏమైనను పోయి చూచెదను. పైన దైవమేతోడు."

అని పలుగతుల దలపోసి, తుదకాతనిజూడనేగి సిద్ధాయించుకొనెను. అప్పటికి రాత్రి త్రొమ్మిదిగంటలు దాటిపోయినది. కొంత వరకును నగరమున నిశ్శబ్దత నెలకొనినది. నిముసముల లెక్కింపుచు నాతడట్లు మంచమునబడి, యనేకగతుల నాలోచింపుచుండెను.

కాలమొక్కరికొరకునాగదు. అది వాజు నెవనను లెక్కింపదు. సృష్టికర్తనే లక్ష్యింపదు. అందుచే నది నిలుకడలేని చక్రమని లోకులందురు. దానికి గష్టసుఖములు సమానములు. రాత్రింబవళ్లు సమానములు. సర్వదేశములును సమానములు. సర్వలోకములును సమానములు. సర్వప్రాణులును సమానములు. ప్రియతముడగు భర్తపోవ శవముకడ బడియేడ్చు నబలకడ నది యొకేరీతి పరిభ్రమించును. ప్రియురాలి కౌగిట నిష్టాగోష్ఠి విహరించు పూరుషునికడ నొకేరీతి బరిభ్రమించును. పవలెల్లు గడచిపోవునో, రాత్రిగూడ నట్లేగడచి పోవును. దాని పరివర్తనమున కీదేశమనిగాని, యీలోకమనిగాని వ్యత్యాసములేదు: ఈతడు జక్రవర్తియనియుగాని యీతడు నిరుపేద యనిగాని యది లెక్కింపదు. కాని, మానవుడు దనపకృతికనుగుణ్యముగ కాలమును విభాగించుకొనుచుండును. కష్టసమయముల నాతడు దినమున కెన్నివేల ఘడియలనో లెక్కించును. సుఖమయదివసంబుల గుణించును. ఇయ్యది మానవుని సహజప్రకృతి. ఇది యెల్లరకును ననుభవైకవేద్యమే.

మధుసూదనుడిట్లు మంచమునవాల్చియుండి "ఎంతట పరు నొకండు గంటలగునా? యెంతట నానూతన పురుషుని గాంచి యాతని మనోభావములు గ్రహింతునా" యనుచు నిమిషములు లెక్కించుకొను చుండెను.

క్రమముగ బదిదాటిపోయెను. ఇంకనొక యరగంటగూడ గడచిపోయెను. ఆతడు బడిలముగ లేచి, తన దుస్తులధరించి గదిబైట నొచ్చెమువైచి, పైయంతస్తున కొకపరి బోయెను. అందుడపమైనను లేదు. దీనిమును వెలిగించువా రెవ్వరు? పైనున్న వారిసపుఱు, మాధవీజగత్సింహులు. వారు కంతగతెముగ్రాదావి, యణుమాత్ర మైన చెలివి యున్నంతవరకు నిష్టాను సారంబుగ గంతులిడి, నిగూఢ జీవన మొనరించుచుండిరైన దలంపక నింటి కొచ్చిరిపోవుసట్టగ గాన వచ్చి గుర్తించి, మైకముదల కెక్కిన తోడనే యుపాపిష్ఠ లోక సుతో మనకేమి సంబంధమని శరీరములు మడిపడియుండిరి. వారి కింతలో మెలకువ వచ్చునట్లగ లేదు. మధుసూదనుడెప్పటి యట్లు కిందకురికి, చొక్కిద్వారముంజేరి, రవంతయు ధ్వనిసొనర్పక దానిం దెరచి, తలుపువర్తగవైచి, తోటలోబడి యదృశ్యుడాయెను. కాని యతనిపదములుమాత్రము గంపించిపోవుచుండెను. ఒకవంక మాధవీ జగత్సింహులేరైన మేల్కొనినచో దనకాయుపు మూడినదన్న మాటయే. ఇంకొకవంక నాపురుషు డెప్పుడో? ఆతని మనోభావ మేమో? తనకేమి సూనిరానున్నదో యనుశంక.

౧౧

సాయంసమయమున సారాయముగొనివచ్చి మాధవీ జగత్సిం హుల కొసగిన యాతురకయే మధుసూదనున కాయుత్తరమ్రాసి యుండెను, ఇపుడాతడాతని రాక్షణనియమితస్థానమున వేచియుండెను.

ఆతడు నల్లనిముస్తల వాల్చియుండెను. పనాంతరమగటచేతను గాఢముగ జీకటులలమునొని యుండుటచేతను, ఆతడు గృష్ణవసన ధారుడగుటచేతను, అంచు మానిసియున్నట్లెవ్వరును దెలిసికొనజాలరు. కర్రిముగ బరునొకండుగంటలాయెను. ఒకదెసనుండిమధుసూదనుడు మెల్లగ బదములిడుచు, దనయీకృత్యమెవ్వరైన గాంచుచుంటిరేమో యని మాటిమాటికిని వెనుదిరిగి చూచుచు, యేవృక్షముకడ నించుక శబ్దమైనను భీతిచే వెనుకకు రెండడుగుల నిడుచు, నెట్టో చియమిత స్థానమును జేరికొనియెను. కాని, యట నాతనికెవ్వరునుగానరారైరి. "ఇదేమి చిత్రము? నన్నిటరమ్మని యంతగ నమ్మించి యీతడు రాకుండునా? అయిననాతడువంచకుడా? ఇట్లెందులకు జేసియుండును" అని దలపోయుచు నటునిటుజూచుచుండెను అంత "ఇటు—ఇటు"యను పల్కులాతని కర్ణములబడియెను. తోడనే మాత్రబద్ధబగుభుజంగంబు గతి నాతడానవ్వడియరుదెంచినదెసకరిగెను. ఆపురుషుడెదురుగవచ్చి, మధుసూదనుని కరమొకచేతబట్టి, "వచ్చితివా? మంచిది. ఆవృక్ష మూలమునకు బోదము ర"మ్మనుచు నాతను దీసికొనిపోవుచుండెను. మధుసూదనుడేమియు బలుకక నాతని వెనువెంటనే జనుచుండెను. కడకు వారు దట్టముగ బొదరింటిమాడ్కి బెరిగిన యొకఏటవృక్ష మ్రిందజేరి యాదానవులైరి.

ఆగ:—మంచిది నీకు నాపైనమ్మకముదయించినదా? సందేహమేమియును లేదా?

మధు:—చిత్తము. సందేహమేమియును లేదు. మీరు మిత్రులని నాభావము.

ఆగ:—అవును. మిత్రుడనే. నావలననీకు సాధ్యమగు నంత వరకు నుపకారమే గలుగవచ్చును. సందేహింపకుము.

మధు:—లేదు. సంశయమేమియును లేదు. కాని, తమరెవ్వరో నాపై నీయకారణ వాత్సల్యమేల కలిగెనో? ఇపుడు జేయబోవు నుపకారమేమో దెలిపెదరా?

ఆగ:—అంతయు జెప్పుటకే మనమించుక సమావేశమైతిమి. ఇపుడు నాయడుగువాసికెట్లను సత్యముగ సమాధానము లీయవలయును, ఒక్క-యక్షరమైనను దాచితివా, ప్రమాదము వచ్చుట నిశ్చయము,

ముద్దు:—చిత్తము. అన్నిటిని జెప్పెదగాని, తొలుత దమ రెవ్వరో మాత్రము జెప్పవలయును. భ్రమింపుడు వీలనో నాకు భయముగుచున్నది.

ఆగ:—భయ మెందులకు?

ముద్దు:—ఒకవేళ మీరు పోలీసువా రనో యని.

ఆగ:—పోలీసు వా రైన భయ మెందులకు? నీపై నిరపరాధివని నీవు నిదా—?

ముద్దు:—అవును. కొంతనమ్ముకుంటిని.

ఆగ:—పోలీసు వా రయినను, నిగ్రహించి మనమేమి చేయుగలరో?

ముద్దు:—సంతసింతును.

ఆగ:—అట్లయిన నీవొనర్చిన నేరమును దాచెదవా?

ముద్దు:—నేనెట్టి నేరములను గావించి యుండలేదు.

ఆగ:—అయిన నీకు పోలీసువారికిడ నట్టి భయమేల?

ముద్దు:—ప్రభోహాలతో గలసి యుంటిని జుమీ.

ఆగ:—అందు ద్రోహమొనరించిన వారెవరు?

ముద్దు:—తొలుత దమ రెవ్వరో జెప్పనిలయునని కోరితిని నిదా—?

ఆగ:—భయపడకుము. నీకుమిత్రుడను. నాపేరు రావూలాల్ సరస్వాదు.

ముద్దుసూదనుని స్థితి యెట్లున్నదో వర్ణింపనలవిగాదు. అతని శరీరమాపాదమస్తకమును గంపించిపోవుచుండెనయి, సర్వాంగము లును స్వేదసిక్తములయ్యెనయి జెప్పనలాలును. కొంతసటి కాతడు బ్రకృతము నెరింగి "అట్టియనమీరు నాకు సహాయమొనరింపనేల?

ఈరీతిగ నను శేరదీసిగుట్టంతయు దెలిసికొనుటకా? అదిమీకు సహజము. మీవృత్తి" యని బల్కెను.

శర:—అట్లుగానుము. నీవు సంపూర్ణముగ నిర్దోషివని నేనెరుంగుదును. మీచరిత్రలన్నియు నెరుంగుదుననియే వాసియేయున్నాను. కాని, యిపుడు నీవు విరళముగ దోహలాలెవ్వరో జెప్పవలయును.

మధు:—మీరు అభయహస్త మిచ్చినచో,

శర:—భయపడకుమని మున్నే జెప్పలేదా?

మధు:—అట్టయిన మీకే విషయములు గానిలయును?

శర:—మాలతి నేనధించినట్లు నటింపుచు, శ్యామలను బరిమార్చిన వారెవ్వరు?

మధు:—మీరు మహానుభావులు. మీరర్థ్ర నీవరకే వినియుంటిని. ఈసంగతి బ్రహ్మాయైన నెరుంగడు. మాలతిగతించినదనియే లోకమాడుకొనునని దలంచియుంటిని.

శర:—అది కల్ల, మీరు లోకమంతటిని మాయజాలరు. సత్యమెన్నడును దాగ నేరదు.

మధు:—నిశ్చయమే. శ్యామలను జగత్సింహుడును, మొహిదీనును.....

శర:—మొహిదీనెవ్వడు?

మధు:—ఆతడెవ్వడో నేనెరుంగను, కొంతకాల మాతడు రంగమున నివసించునపుడు మాధవికిని, తన్మాలమున జగత్సింహునకును మిత్రుడట. ఇపుడీయూరనేయుండి, యపుడపుడిటకువచ్చుచు పోవుచుండును.

శర:—సరే. నారాయణచందును మోటారున గొంపోయి, రత్నపేటికను హరించిన వారెవ్వరు?

మధు:—వారిరువురే.

శర:—జీవనాథుని గుండు దెబ్బచే బరిమార్చిన వారెవ్వరు?

మధు:—అది నేనెరుంగను. నాడు జగత్సింహుడు మాత్ర

మింటనేయున్నాను. కొంతరాత్రియగుసరికిమొహిదీనుదెలిచి, ముసలి పక్షికథ జెప్పకుండగనే యంతమొందినదని మాత్రముజెప్పెను. అందుచే నాపనియొనర్చిన వాడాతడేయని నాసందేహము.

శర:— బాగుగనేయున్నది, ఆమొహిదీన్ మఱల నెప్పుడిటకు వచ్చును?

మధు:— రేపు రాత్రి యేఱు గంటల ప్రాంతమున.

శర:—ఏల? మఱల నేదైనను విశేషమున్నదా?

మధు:—ఇప్పటి కిన్నియు బూర్తియైనవి. ఇంక మిగిలిన దొక్కటే. అది మీరు ప్రవాసినట్లుగనే నన్ను గోత్రద్రోయుట.

అనుచు నాతడొక్కటి నిట్టూర్పును విడచెను.

శర:—ఏమది? పూర్తిగజెప్పుము. భయముడుగుము. కడచిన వేనో గడచిపోయినవిగాని, యింకి నాకుర్తవ్యమొక్కటి దుర్లభమైనను జేయుకై మ్మొబ్బుగలదు. విచారింపకుము.

మధు:— రేపురాత్రి నారత్నపేటికను నాకార్యసాధనమందు తమ్ముకికి విక్రయింప వాకేగదరు. అపుడింకొక సౌకర్యముగూడ వారు దలపెట్టి యున్నారు.

శర:—అదేమి, చెప్పు. చెప్పు.

మధు:— రేపు జగత్సింహుడును, మొహిదీనును, షాక్ కాశీమ్మను వారి మిత్రుడొకడును గలసి వేపాంతరమున నాతని యింగడికేగి, పేటికను విక్రయింప బేరమాడి, రొక్కమును చేజిక్కించుకొని, యావృద్ధుని సహితము తుదముట్టించి, పేటికనుగూడ చేజిక్కించుకొనిన తోడనే యీపురమును విడుతురట. ఇంకేమున్నది. ఇంత కథయును నాపేటికమూలమునసే జరిగిపోయినది. అపాడు పేటిక మూలమునసే నేడో, రేపో, వారు నాప్రాణముల సహితము బుచ్చుకొందురు. సందేహములేదు. కాలవశమున నే వీరిచేతులబడితిని. ఈ విధముగా నాజీవితములకును నాధికునుగూడ మంగళము గాగలదు నిశ్చయము. నిశ్చయము.

అనుచు నాతడబలవలె వలువల నేడువచొచ్చెను.

శర:—మధుసూదనా! అడుదానివలె నవేఱ్చుచుండిన లాభ మేమియును లేదు. ఇపుడు మించిపోయినదిగూడ యేమియును లేదు, వారి ప్రయత్నములకు మనమిపుడే మేలుకొని ప్రతిక్రియ గావింప గలము. ఇంకను బాలనవకాశమున్నది. నేనా యేర్పాటు లన్నియు గావింతును. నీవు భయపడవలదు. కాని, మీకు కాశిమ్మను నాతి కెవ్వరు? ఇంతవఱకు నానసిగూర్చి నీవేమియును దెల్పలేదు. ప్రియపు రాధములతో వానికి కార్యమేమియును లేదా.

మధు:—ఉన్నదిగాని, యీతడు స్వార్థముగ నీకార్యమును జేయడు. అపరాధుల కాతడు సహాయకారి. ఊరిలోనిపిల్లలమూలస్థితి నరసివచ్చి యీతడు వీరల కెదురుచూచుచుండెను. ఏలనోగాని యీతని డెప్పుడిటకు వచ్చినను, వేషాంతరముననే వచ్చి పోవుచుండును. ఇంత వరకాతని నిజరూప మెఱుఁగుదుమో, యీతని జాతిమేమో, కనించు నింతయు నెరుంగను. ఆతడెప్పుడు వచ్చినను నాపై నపూర్వాభిమాని యగు హితచింతకునివోలె సన్మానించుచుండును. కారణమే నెరుంగను.

శర:— సరే—వేషాంతరముల కేమి? యెన్నిటినైన దాల్చ వచ్చును. అదిలోకమును గనుమూసి బ్రివర్తించుటలోక గొప్ప సూత్రము. ఇంక నీపై ప్రేమయా? అది వట్టిబూటకము. నిన్ను బలి రును జేసి వెడలగొట్టినంతవరకును వారట్లే నటించుచుందురు. నీ ధనముపై ప్రేమకాని, నీపై నెన్నడును గాదు.

మధు:—నేను నట్లే దలపోసియుంటిని. తండ్రీ! నేటికిదైవమే నన్ను మీపాదములకడ ప్రోసియున్నాడు. ఇంక నన్ను రక్షించు భారము మీయది.

శర:—నీవు నిరపరాధవనియే నానమ్మకము. ఎట్టయిన నీయభి యోగము ద్వారలో ముగియనున్నది. ఇంక వాని యుచ్చగ్రహములు దిదిగిపోయినవని దలంపుము. సాధ్యమగునంతవరకును నేనే వారి

వినాశమును దలపెట్టజూతును. ఆపైని దైవయత్నమెట్లున్నదో దెలియను. చాలరాత్రికావచ్చినది. ఇంకనీవుబొమ్మ్ము. ఒకవేళనాదుష్టులు మేలుకొనిసచో నీకు హాని సంభవింపగలదు. కాని, వారీదినమున మేలుకొనుట గల్ల. వారు బొట్టలు బగులునట్లుగ సుగ్రదావియున్నారు. అది యంతయు బూర్తిగ జీర్ణించినగాని వారికి మెలకువరాదు. ఇంక మనము మాట్లాడుసంగతులుగూడలేవు గా. నీవికబొమ్మ్ము.

మధు:—చిత్ర ము. నన్నురక్షించుభారము తనదేయని మరల మాటలు జెప్పనవసర ముండదని దలంచెను.

శర:—నీవంతగ జెప్పవలెనా? నిరపరాధులకు సాయపడుటయు, నపరాధులనుట్లు బెట్టటయు నాధ్యక్షధర్మము. దానికంటటి భాగ్యమున లగత్యములు గావు. పొమ్ము.

మధుసూదనుడు "చిత్ర"మనుచు, నాతనికి నెలనొంది, తన దారిబోవుచుండెను. శరశ్చంద్రుడాతని మరల మాటలు వెనుకకుబిలచి "అయ్యగ మరచినాను. కథానాయకి యెవరున్న"దని ప్రశ్నించెను.

మధు:—తమరడుగునది మాధవిగూర్చియా?

శర:—అయ్యో! వెర్రివాడా! మాధవిగూర్చికాదు. ఆమెం గనులార జూచియు నేలనట్లు ప్రశ్నింతును? ఇంతమాత్రమెరుంగవా? నేనడుగునది మాలతి గూర్చి.

మధు:—ఓహో! చెప్పమరచినాను. 'ఆమె యిదే బంధింప బడియున్నది. ఇంకొక సంగతి నీవిషయమున జెప్పవలయును. వారే లోకో నేనెన్నిసార్లు కోరినను యామెంజూడ ననుమతింపలేదు. కడకామె గుమ్మము గడకైనను నను జేరనీయలేదు.

శర:—అవును. దాననేకానర్థములు గలుగవచ్చును. అపుడు వారికొంప మునుంగకుండునా?

మధు:—నేనామెను జూచినంత మాత్రమున వారికెట్లు హాని గలుగ గలదు?

శర:—మీరు బూర్వప్రియులు. సరే. యీయోచన లిపు

డనావశ్యములు. పొమ్ము.

మధుసూదనుడు వెడలిపోయెను. ఆనాడు టబ్బే వేశించి, ద్వారవతి బాధించుదనుక శరశ్చంద్రుడందే వేచియుండి, తుదకా వినీల తమోసాగరమునందు యదుశ్రేష్ఠుడయ్యెను.

౧౧

రాత్రియెనిమిది గంటలు కావచ్చినది. బొబజారులోని గోపాల్ చందు దనయంగడియందే గూర్చుని, లెక్కసరిజూచుకొను చుండెను. ఆ భవనమందివరకే జనులరులు గాంచియున్నాను ముందరి భాగమున బెద్దహాలొకటియున్నది. అందుగొన్ని కుర్చీలును బల్లలునుమాత్రమే గలవు. అదిదాటిన విశాలమగు నొకగదికిలకు. ఇందే గోపాల్ చందు తన రత్నవ్యాపారమును, వడ్డిలెక్కలను గొనసాగించుకొనుచుండెను. ఇందురెండు పెద్దయినుపమందసములు గలవు. గోపాల్ చందాధించిన రొక్కమున గొంతవరకే. మాత్రమిందుండును. రొక్కమెక్కుడగు దోడనే నాతడద్దానిని హుండీలుగామార్చి వేయుచుండును. అందుచే నాతనికడ నెప్పుడుజూచిన నయిదారువేలకు మించిన రొక్కముండదు బేంకులో నాతని యావదాస్తియు నిలువయుండును.

ఆతడు గిన్నిదనొక మెత్తనిపాన్పుపై నాసీనుడై తన లెక్కల జూచుకొనుచుండెను. వెనుక జేరబడుటకు మృదులతరంబులగుదిండ్లు రెండుగోడలనానుకొనియుండెను. ఇదివారికులపద్ధతి. ఆతని కెదురుగ నాతనిగుమాస్తాయొకడాతనికి వలయుసంగతులెరుంగజేయుచు, కొన్ని కాగితముల దిరుగవేయుచుండెను. ఇపుడు వారిని దొందరబెట్టు బేరగాండ్రెవ్వరునులేరు, గుమాస్తా మాటిమాటికిని గడియారము వైపు జూచుచు "ఇంక నేనింటికేగెద"నని" యాతని సెలవుగోరుచుండెను. "ఒక్క నిముసమాగు"మని యాతడు సన్న జేయుచుండెను.

ఇంతలో వాయువేగమున మోటారొకటి వచ్చి వారిముమ్ము
మున కెదురుగ నాగెను. తోడనే మువ్వురు మహమ్మదీయులాశకట
వరోహణ మొనర్చి యాగృహముంబ్రవేశించి "గోపాల్ చంనుగారి
యింగడియిదేనా?"యని బ్రశ్నించిరి. హాలులో గునికిపాట్లు బడుచున్న
చంను సేవకుడు వారింగాంచి, సవినయముముగా లేచి "చిత్తము
బాబూ! ఇదే వారిదుకాణము. లోనకు దయచెయ్యండి"యనెను.

ఆనుసన్నలలో నొకడొక మాటను జేతబట్టుకొని దక్కింగల
వాగాతని తోడనే లోనబ్రవేశించిరి. అంతొకడావృద్ధసేవకునిగాంచి
"వారిపుడెక్కడనున్నారు?"యని సగర్వముగా బ్రశ్నించెను.

సేవ:—బాబుగారు లోపలనేయున్నారు. తమరు దయచేసి
నారని వాకి మనవిజేతునా? బాబూ తమ పేరేమండీ?

ఒక:—అక్కరలేదు. మేమే పోయి వారినిజూడగలము. నీవు
శ్రమపడ ననావశ్యము.

సేవ:—ఎంతమాట బాబయ్యా? ప్రభువులపని చెయ్యడం
నాకు శ్రమా? ఎంతమాట సెలవిచ్చేరు?

ఇంతలోవృద్ధగోపాల్ చందువారిసంభాషణమాలించి, తనకోర
కెవ్వరో వచ్చియున్నారని గ్రహించి, చూచుకొనుచున్న లెక్కల
నట్లే విడచి, చేతినున్న బాతుటీక కలమును జెవిసందున నిడి, వడి
నడి హాలులోనికిదెంచెను. వానింగాంచి యాగంతకులు మువ్వురును
నిలచి, యందొకడు "తమరేనా? గోపాల్ చంనుగారు" యని
యడిగెను.

గోపాల్:—చిత్తము నేనే గోపాల్ చంనును. తమ రెవ్వరు?
ఏమిపనిపై నిట్లు దయచేసి యున్నారు.

అని యాతడు గద్గదస్వరమున బ్రశ్నించెను.

ఒక:—తమతో నొక వ్యవహారవిషయమున మాట్లాడవలసి
యున్నది. లోనకు రాపచ్చునా?

గోపాల్:—దయచేయుడు. అగత్యమగు విషయమా?

రెండవ:—అవును—అత్యగత్య మే.

అనుచు నాముప్పురుగును గోపాల చంకముందు గంపితపాద యుగళితో ద్రోవసూప వెనుకనే గదిబ్రవేసించిరి. అట్లుబోవు నా ముప్పురంగాంచి సేవకుడేలనో యించుక దల పంకించి, వాటపల్కు-ల వినగోరి కాబోలు, గది ద్వారమున కించుక దూరమున నాసీను డయ్యెను.

చందు లోనకేగిన తోడనే దన గుమాస్తానుగాంచి "నీవిక బోవచ్చును. ఉదయమునసే మిగిలిన లెక్క-ల సరిచూచికొంద"మని యెను. ఆతడు బ్రతుకు జీవుడాయని, పొత్తముల నన్నిటి నావల దోసి, తనదారింబోయెను. అంత చందావచ్చిన వారితో నిట్లు బలికెను.

"అయ్యా! మమరు వచ్చినకార్యమేమో సెలవిచ్చెదరా?

ఒక:—చిత్తము.

అనుచు దనకడనున్న మూటను గైకొని పరిలసుగ దానిని చందునుంగిటబెట్టికట్టనువిప్పెను. అందొక సుందరతరమగు పేటిక యుండెను. దానిని జూచుటతోడనే చందుగుండియ లేలనో "దడదడ" గొట్టుకొనజొచ్చెను. ఆతని చూపులతి భయంకరములుగ నుండెను. పులిగన్న మేకబోలె నాతడువడికిపోవుచుండెను. అందొకడాపేటికం జూపుచు "అయ్యా! ఇదియొక రత్నపేటిక. ఇందమూల్యములగు రత్నములనేకములున్నవి. ఇది మాపితార్జితము. వారుగూడ రత్న వ్యాపారులగుటంజేసి, యీయమూల్యమణుల మావశముగానించి వారిలోకమును విడచిపోయిరి. చెప్పకొనుటకు సిగ్గగుచున్నది. మే మాప్రపంచకులమగుటచే నావృత్తిని గొనసాగించుకొన నేరమైతిమి అయ్యా! ఏమని చెప్పను, మాకర్మమునేటికి మమ్మాగతికీడ్చినది."

అనుడు నాతడు జేలాంచలమున ముఖము గప్పుకొని యేడువ సాగెను. పరులేరైన నాతని స్థితిగాంచిన నెంత రాతిగుండె యైనను నీరుగాక తప్పదు. కాని చందేలనో జలింపక నాతనినల్లే జూచుచు

"చెప్పు-బాబా! చెప్పు— కాలగతి నెవ్వరప్పుకొనగలరు? నీయుద్దేశ్య మేమో దెలియజేయుము"యని బలికెను. కాని, యా మొదటివాడే మియు బకులాడక నధోముఖుడై యాపేటికంజూచుచుండెను. అంత రెండవవాడు" బాబూ! చెప్పుటకేమున్నది. మాసంసారము నిస్సారమై పోయినది. ఇంక మాయాస్థికంతకును మిగిలినదీయొక్క పేటిక మాత్రమే, మేము ముప్పురమిపుడు దీనిని బుచికొని జీవింపవలసి యున్నది. గాన, దీనిని దగువారలకు గ్రీయమొసర్పదలచి, తమ్ముం గూర్చి యీవగకే వినియుండుటచే నిటువచ్చినా"మని బలెక్కను.

ఇంతలో హాలులోని సేవకుడు లోనికరుదెంచి. యామువ్వుర ముఖముల కొకపరి గాంచుచు, నింకొకపరి నాపేటిక నందిలకిపుచు "పాపము! ఎంతటి వారికైనను గష్టములు దప్పవు. బాబా! మీరింత వరకెంత గూఢముగ జీవించియుంటికో యిపుడింతబంగులువడ వలసి వచ్చినది. కిర్మగతి" యని సవిచారముగ నిష్టమునుస్మరించుకొనుచు బలెక్కను. ఆపలుకులాలించి, తోలుతనేప్పుచున్నా యాతడుముఖమెత్తి యాసేవకునిగాంచి, మఱల ముఖముద్రిప్పికొనియెను.

రెండవ:—బాబూ! దయచేసి రత్నముల బరీక్షింతురా?

గోపాల్:—సరే, గాని, మీరాముప్పు రేమగుదురు?

మొద:—ఏమో యైన మాకీపంపకముల బాధలేల బాబూ! మేమున్నదమ్ములము. అందుచే నీక్రీయ ధనము మాకు సమాన భాగములు.

గోపాల్:—మంచిది. ఇపుడు రాత్రి జాలాయైనదే. ఇది రత్న పరీక్షకు వేళగాదు. ఏమందురు?

రెండవ:—అయ్యో! తమరట్లు శలవిచ్చుట న్యాయముగాదు. మాకు వీలైనచో రేపే రాకుందుమా? ఇపుడింత యగత్యమేమి వచ్చినది?

గోపాల్:—చీకటికితోడు వృద్ధుడనగుట నాకుదృష్టియానదు బాబూ! అందులకే యింతసంకోచము.

మొద:—ఎట్లో మముగూర్చి తమకు శ్రీమనోదవలయును. కష్టసుఖము లెరిగిన పెద్దలే జాలవహింపకున్న నింక మాగతియేమి?

గోపాల్:—సరే, మీరుకూడ నీవ్యాపార మొనరింపకపోయినను, కులవిద్యయగుట గొంతవరకీ రత్నపరీక్ష నెరింగియేయుందుము. ఇపుడీమణులన్నియు నెంతటి విలువగలవని మీరాయూహా.

మొద:—ఇందు రత్నములనేకములున్నవి. మరికొన్ని ములసఖ్య గూడ నెక్కువగనే యున్నది. మొత్తముపైని నాల్గులక్షలకు దక్కువ యుండదని నాయూహా. అయినను మీరు బరీక్షించిన గాని గతియు వినిపింపబడదులకు.

గోపాల్:—అబ్బో! అ దెమూల్యమే? అయినచో? మీరు చేయగలవరకును పెద్దయు నిరుగాని యిక్కడనుండి కదలరేమి? ఇపుడు నాకడ నంత ద్రవ్యము నిలువయుండదు.

రాజు:—ఏనో పదిమువ్వల పరియంతలు ప్రగనవచ్చును లెండు. తొలుత మణులు బరీక్షించి మీరాక్షేపణలేనా పిదో చూడుడు.

గోపాల్:—అదియు నిష్టమే సరే, ఏ? పెట్టెయందున్నవి మాత్రము.

మొదటిదాన పెట్టెను దెరచెను. అందు నవరత్నములను ధగద్ధగాయమానముగ ప్రకాశించి పోవుచుండెను. కొంతవరకును నారెల్లరును వానిందూడబాటుకిపోయిరి. అత్యధికమును వెలుగొను వాని నికులు మీటుమిట్లుగొల్పనాదెను. పిదప నొక్కొక్క రత్నమునే దీసి గోపాల్ చందు దీపమునకడ బరీక్షింపసాగెను. ఒక్కొక్కదానినే యుంచిదిప్పి మరల పెట్టెను బడవైచెను. పరీక్షపూర్తియైనది గాని, నిజముగ నాతడు బరీక్షించినదేమో తెలియదు. "అయిన నెంతటికైన నిచ్చివేయ మీకు దలంపుగలదు. ఇందన్ని జాతులును జేరియున్నవి. అమూల్యమణులింకు గొన్ననూతోమేయున్నవి. వానినైన నివ్వగ్గోగాని పూర్తిగసానబట్టి యుండలేదు. కోతలో మరల జూలై గమనింపుడు. మీరుద్దేశ్యమేమి? యని యాతడు బలికెను.

మొదటి:—ఇంక మాయుద్దేశ్య మేమున్నది? తమతో చెప్పనలయును.

గోపాల:—అవును! ఆ భారము నాపైనే బడ్డదెచిత్రా? మీరు దంతర్ముఖులు బాగుగ దెలియును. ప్రైవమాయాసక్తివాసనే గొల్లని నలయునని యీయాహా? హ్వా—హ్వా—హ్వా.

రెండవ:—ఈయుగ్ర లన్నియు మీబోంట్లపట్ల నేర్చినవే. అసాధారణ్యానులు మీవే గాని మా.

గోపాల:—ఇక మురలకొకపరి గత్తములనిట్లు దిరుగవేసెరు. తుదచూపాను "ఓహో—నీవిక్కిరిను జూలనియున్నది. బిలక్షణమిన్నిట్లుండును నని నాయభిప్రాయము. తెలుపుమాత పిలాయిస్తాను." చుమరు చెదరి పిరచెను—

ఆముప్పిరిగొన్న నొకనిముఖ మొకరు గొంతసేపు చూచికొనిరి. ఎవడైన వాడేమో మొనగివాడనిసన్నగొనడ్డెను. ఇంకెవరకు దేవియు బుకులాడక, గిడిసలుమూలల దిలకించుచున్న పిలాపరచాడాతని పిపున్నగొకను. అంతమొదటివాడు "చాలు స్వకార్యాసమున్నది. కాని. ఏమిచేయుమను? ఇపుడే గొక్క-మిచ్చినచో నాకటిన్నరలక్షలౌను పిమునగలను. ఏమందు"నని బలెక్క-ను.

గోపాల:—అబ్బో! చాలనష్టము. అంతమాల్యమునుడిగి— అయిను గొక్క-ముదిక్షణమే యొసగజాలను. ఉదియకాసుకూడ దీసి యగుగలను.

మొదట:— అట్లగాము — మాకిపుడు గొక్క-యత్యవశ్యము. తమరు గడక్షింపకతీరదు.

గోపాల:—బహుశ నదిసాధ్యముగాదు. అయిన నిపుడింట నెంతకొక్క-మున్నదో గనుగొనివచ్చెను—తెమరిదేయుండుడు. మురచి తిని-తమ నామము లేమి?

మొదటి:—మీరు దొలుత నాసంగతిజూచికొనిరండు. మా పేరుల పిదప దెలిసికొనవచ్చును. ఇపుడే గ్రహింపమేల?

గోపాల్:—క్షమింపుము. మామూలుఆచారమున కడిగితిని గానివేఱుకాదు. చెప్పుటకు బ్రతిబంధకమున్నచో నగత్యము లేదు.

రౌడ:—పేరు జెప్పుటకాటంకము లేనిచో? మీపనికాలస్యమగు ననియు, రొక్కమున్నదను వార్తవిన గుతూహలము జేత నిప్పుడు జెప్పలేదు పోయిరండు. మాకింకను బనులున్నవి.

గోపాల్ చండు "చిత్త"మని పోవుచు సేవకునిబిలచి, వాని చెవిలో నేమో జెప్పి వెడలిపోయెను. సేవకుడా ద్వారముకిడనేగిలచి, తలుపొకచేతపట్టి "బాబూ! తమదీయూరేనా?"యని యడిగెను.

రౌడవ:—నీకెందుకాగొడవ? నిపని నీవు జూచికో.

సేవ:—చిత్తము. బాబయ్యా! ఏదోపర్భువులొచ్చారు గదా! ఇనాం దియచేస్తారని.

మొదటి:—ఇనామా? ఎందులకు? మీయంగడికి వచ్చి పోవు బేరగాండ్రు నీకినాములూడ నిచ్చెదరా? ఏమి విడ్డూరము?

సేవ:—అలాగుకాదు బాబయ్యా! తమరాగ్రహాన్ని చెప్పలేను. ఏదో ప్రభువులొచ్చారు. బేరం పెద్దదని.

అనుచు నాతడు బదిలముగ దలుపును జేరవైచుచుండెను. కాని, యీముప్పురిలో నెవ్వరు నాసంగతి గమనించియుండలేదు. అందొక డందున్న యినుపమందసముదగ్గిజేరి, దానిని బరీక్షింపుచుండెను. తక్కిన యిద్దురు నేమో గుసగుసలాడుచుండిరి. సేవకుడు దలుపును క్రమక్రమంబుగ జేరవైచుచునేయుండెను. అతడు బాబూ! పెళ్ళిచూస్తున్నారు. తమరటువంటిది కొంటారండి? యీ యనూళ్ళో మంచివే దొరుకుతాయండి" యనెను.

పెళ్ళినుజూచుచున్న వాడు గోపమతో "నీకెందులకా వెధవ గోల? పెళ్ళికొంటానో పేడకొంటానో నీకెందుకు? అనవసర ప్రసంగము. నోరుమూసికొని యావలకు బో"మ్మని గద్దించెను.

సేవ :— చిత్తం బాబయ్యా! పోరపాటు. పోరపాటు. పోతున్నాను.

అనుచు గనుమూసి దెరచునంతలో నాతఁడొక్క యుటుటున నాకవాటమును బద్ధించివైచి, పైనగొళ్ళిమిడియిను. తోడనే గూఢ డొక్క యీలవైవ బరుగురయ్యెఁ పాగాలవారాహాలు నిండిపోయిరి. గదిలోనివారి భ్రమాదముగాంచి, "ఎవ్వరాద్వారము బద్ధించినది? పెక్కునరుష్యుల నింటనిడి, యిట్లొనర్చుటకే బుద్ధిహీనుఁడు సాహసించుచున్నాఁడు? ఓరీ! ఎవరక్కడ? తలుపు దీసెదవా? లేకున్నఁ జూడు నా మహిమను" యనుచు బిగ్గరగదఱచిపుచు, దలుపుస దమమూవశ్చక్తిని వినియోగించి గుద్దుచుండిరి. బోనులోని సింగములవలె వారు గోఁకొనుచుండిరి. కాని: మాటిని లక్ష్యించువారెవ్వరు?

తొలుపున బద్ధించి సేవకుఁడు "అమ్మా! తెలుగు మహాను భావులు. పెనుమరుష్యులన్న సంగతి నే నెఱుంగుదును. తమ మూల మునఁనే నాకీ సేవకాన్వయమ్మే కూడ లభించినది. తమ మార్చి చాల దినములనుండియు దిరుగరాని దేశముల దిరిగితిని, చదువరాని వేద ములు వేయుచు, పఠియానిపాట్లు బడుచునాఁడను. నాఁడ్డములు నేఁటితో గిట్టక్కరనే. వృద్ధిగా బ్రిటిషుసపడి గొంతుక లులగొల్పి కొనకుము అది నిరర్థమైయెనుము. నోరుమూసికొను"డని బలెక్కను. వాని కాపలు కులాలింప నాశ్చర్యముదల మునుకలైనవిన్న పింతకాదు.



౧౨

అసమానప్రతిభాశాలి. అఖండప్రజ్ఞానిధి. అపేధ్యధైర్యమేరువు అనుపమాన బుద్ధికుశలుండు, నగు నపరాధపరిశోధకాగ్రగణ్యుఁడు, రామాలాల్ శరశ్చంద్రుఁడు తాసీకితి గోపాల్ చందునకు సేనకుఁడై, తన నటనాకౌశలమును బ్రదర్శించెనన బొరికులకక్కజమొంద కుండె దరుగాక. నిన్నటిదాఁకయి నాతఁడు మధుసూదనుని మూలమున హంత

కుల దురంతములెల్ల దెలిసికొని, నేడీరీతిబ్రతికియగావించియున్నాడు ఇప్పటికిపరాధులెల్లరును జేజిక్కినట్లే. రాణీగల్లీలో డెబ్బదియైదవ నెంబరు గృహమున నింక మాధవియొక్కతె యున్నది. ఈవార్త నగరమున నల్లుకొనక పూర్వమే మూరాక్షిసినిగూడి బట్టి తీరవలయునని సంకల్పించి, శరశ్చంద్రుడిందు సాయుధులగు రక్షకభటుల గాపునిచి, మఱికొందరిగూడి తానువాయు గమనమునరాణ్గల్లీ పోవుచు, నొకభటునంపి మదనశిఁగుగారి కే సంగతులెల్లను దక్షణ మే దెలియజెప్పి, యాతనిదోడ్కొని తన్నాగృహంబున గలియవలసినదని యాజ్ఞాపించెను,

శరశ్చంద్రుడాగృహమునుజేరెను. మదనశిఁగుగారి కొఱకని పిన భటుడుపడిగిచ్చి, శిఁగుగారింటలేరియను, యెండేగిరో దనకెవ్వరు నెరిగింపజాలకపోయిరనియు, జెప్పెను. భటులెల్లరును ఖడ్గాద్యాయుధములబూనివొడ్డి త్రోవనుగుమ్మముంజేరిరి. ఆద్వారమెప్పటియట్ల బంధింపబడియుటచే వారద్దానిపై నుట్టివి నరిఁ గ్రగ్గుచుండిరి. అంతటలోననుండి "వచ్చుచున్నాను. అబ్బా! అంతతొందరెందులకు? కొంచెమైనను యోచనవలదా? మఱులుబూర్తిగ బోయినట్లున్న" వనుచునొక స్త్రీమూర్తివచ్చి, భటులకెట్టి శ్రీమనీయకియే ద్వారమునుదెరచెను. కాని, ఏమనిజెప్పను? కృష్ణవసనాచ్ఛాదితులు—ఖడ్గాద్యాయుధపాణులు—దశ్యదళకుటిలిత మార్గలిచ్ఛేదకులు—తస్కరమానస ప్రకంపమాన భయదశృంఖలపాణులునగు యెట్టితలగుడ్డల పిండుగాంచి యానరరూపదానవి—యాగోముఖవ్యాఘ్రము—యాలగుపరతాటకి— యామాయావిని—యాహంతకియట్లే నిలువగాగొరడు వాఁడిపోయినదననక్కజమా?

పాపము! జగత్సంహారులు గార్యఫల్యమొనరించుకొని, యానందాతిరేకమునమై మరచి యట్లుదలుపు నెయ్యులుగొట్టచుంటిరని, యెదురేగి యామె ద్వారము దెరచినదిగాని, తనమెడకుగాలపాశము దగిల్చి యీడ్చికొనిపోవ యమభటులేవచ్చియున్నారని యామె

ఎరుంగకుండదా? అమె మాధవియని వేఱె చెప్పవలయునా?

రక్షకభటాళిలోనం బ్రవేశించి యామె జుట్టినది. కాని, యామెయించుకంతయు జలింపలేదు. "ఎవరుమీరు? ఇందేల నీరాత్రిమున బ్రవేశించుచున్నారు?" యని మాత్రమామెగద్దింపుచు బ్రశ్నింపగలిగెను. ఎంతధైర్యవతియైననునబల మంగుననుహంతకి.ఎటుబ్రత్యక్షమైనవారు హంతకాంతకులు. వారేదొంగలైనను, యామె యంతగ లక్ష్యింపకుండెడిదేమో? గాని, రక్షకభటులుసకలమట్లు దనయెదుటసాక్షాత్కరించుతోడనే, యామె గతజీవితచారిత్ర్యమంతయు నొక్కపెట్టి కాలమామెకనులయెదుట మెరపువోలెమెరసిపట్టయ్యెను. ఆపదలు తన్నావరించుకొనుచున్నవని తోడనే యామె గ్రహించుకొనియెను. ఈవిషదంబుధిలోబడి తనజీవనౌకమునుంగూటి కి కొంతయోనాల్యస్యము లేదని యామె భావించుకొనియెను. అమె నోటనిష్ఠూరపోయెను. కనులు జీకట్లగ్రమ్మగాగను. శరీరమాపాద మస్తకమును వడంకిపోవుచుండెను. వారి యెదుట నిలచుటయే యామెకు గష్టతరమని తోచెను. కాని. విధిలేదు. తుదకెట్లో ధైర్యమూని యేమైనంగాని మ్మని యామె నాతియయ్యును బౌరుషము వహించెను.

శరశ్చంద్రుడామె యెదుట బ్రత్యక్షమాయెను. ఇతర భటనికాయమువలె గాక నాతని వేసము మాఱుగనుండెను. ఇంతకు మున్నాతడు దాల్చిన సేవకపాత్రనందే విడచివచ్చెను. ఇపుడీత డపరాధపరిశోధకాదికారి. ఆతడు మాధవింగాంచి యిట్లుబలెక్కను. తల్లీ నీదర్శనమున నేడు గృతార్థుడనైతిని. నీపున్నెమున నేడు మాసుఖమయదినసములు బ్రారంభించినవి. దయయుంచి ఇంక నీవు మాతో దయసేయవలయును. ఈచాతుర్గ్రహకూట మీయవని యెన్నిదినముల నుండియో బట్టిపీడించుచున్నది. నేడిగ్రహములొక్కసారిగ దిరిగిపోవుచున్నవి. ఇంక దయసేతువా?"

మాధవికాగ్రహము మిన్నుమిట్టెను. దండతాడితభుజంగివోలె నామె బుసగొట్టుచు "మీరెవ్వరు? ఈయర్ధరాత్రమున నాతో

మీకేమిపని? వెంటనే యీస్థలమును విడిచెదరా? లేదా?" యనుచు నామె దక్షిణహస్తముజూచి, తర్జన్యాగ్రమున వారికి దారిజూపు చుండెను.

పాపమామెను లక్ష్యపెట్టి వారెవ్వరు? ఇపుడామె యాజ్ఞల బాలించు వారెవ్వరు?

శరశ్చంద్రుడామె ఏచోగాంభీర్యమున కక్కజ మందుచు "అమ్మా! తాటకీ! పర్ణశయకాల కాలానలజ్వాలా కరాళదంష్ట్రామహా కాళికామూర్తీ! తల్లీ నీమహత్త్వమెంతని బొగడగలము? మేమన్యులము. చేతులజోడించి నీకొక్కొక్కమొక్కుటలు నీకు నిచేతుల నర్పింప మాలిగాము. ఇంక నైనను మమ్మాజ్ఞాపించి యాజ్ఞాపకు లాదరించి దయ చేయుము" అనుచు భక్తులైగాంచి "మీరందరు నిలువుపుబొయి లోన మహనూదనుడిను వాడొకడుండును. అతని గనుగొని, యతనిని సహాయమున మాలతీ యెడల బద్ధవిబద్ధయగుడు. సరసి, యీమెను విమర్దించాలింగానించి, యీయిరువురు నామూర్తిగా నిట దోడితెండు"నని బయలు వారల్ పోయిరి.

అంగనామణిగాంచి "సహకారమును బోవలదు. లోన నడుగునెట్లు సాహసింతుగాని జూడుము నామహిమ" యనుచు, మాధవి వారి ననుకరింప బోయెనుగాని, యీమెను గదలనిచ్చు వారెవ్వరు?

శరశ్చంద్రుడామె కన్నులనిలచి "పోవలదు. ఒక్కయడుగైన గదల సాహసింతువేని, తొలుత నీపసిజూచుకొనుము. ఇదిగో దోడనే నీతల నెగురవైచుటకీగుండు సంసిద్ధముగానున్నది. నీమహిమమేమో నాకడ జూపు"మనుచు నాతడు దన దివ్యాస్త్రమును దీసి, యామె యక్ష మున కెదురుగ నిలిపెను. మాధవి గంపించిపోయెను. అట్లయిననన్ను బంధించితిరా?"యను పలుకులు హీనస్వరంబున నామె నోట వెలువడెను.

శర:—అవును. హత్యలుమున్నగు ననేకాపరాధముల క్రింద నిన్నిపుడు బంధించినారము.

మాధవి:—న్యాయముగాను. మీరు న్యాయమూ న్యాయములు విమర్శించక నొక యబల ననమానబుచుచున్నారు. జాగ్రత్త.

శర:—నిశ్చయమే. పాపమెంత బేలవు? నీవప్రదేశికొంపలింత పరకును బుసకుట్టరింపబలేదు. అయిన నీవన్నదేల గాదనవలయును. నీపు న్యాయస్థానమున నిను విచారించుట కొకరు గలరు. నీవమాయికనియు, నిరపరాధినియు, సహేతుకముగ వారిని నీమోపింప నిచ్చునో, నా రే సమయమిచ్చిన నీగ్రహాలపయిన, నిన్ను విముక్తుల గావింపగలను. అంతవరకును నీవు మాబాదీనై యుండవలయును.

మాధవి:—ఏల వృథాహాస్యములు? నన్ను న్యాయస్థానము నకు గొనిపోవుటకు సిద్ధపడుచున్నారు. నేను నిరపరాధినని యిదే చెప్పుచున్నాను. నన్ను విడువుము.

శర:—ఇదే నీవపరాధినని చెప్పుటకు సిద్ధపడుచున్నాను. ఇంతవఱకును నీవు కృత్రిమమ్మే మేముచే బెదరుచుండ నటులభూదినము మాలతీయనిన్నడే చాలును.

మాధవి:—ఏమనుచో? వారిని నీవు నాకరించుకొనుటనా? ఇంకను నిక్కువమైన వా స్తవమును జెప్పగలను—వినుచోలువాని విచారణకిన్ని యైనచో నీకన్యాయమునుఱగుటవలసివచ్చే- మానవతులమానములు మంటగలియవలసినదే—చాలు—చాలు—నీవిన్నట్లు.

శర:—నిన్నమూర్ఖురాలవు. నీవింతవఱకును మనుష్యుచేతనై నను జూచుటకు వీలులేకుండ బంధించిన మాలతిని నేనెట్లుజూడగలుగుదును? నీమధుసూదనుడెట్టివాడో యెన్నరెఱుంగుదురు?

మాధవి:—చూడగా నీకేమతిపోవుచున్నట్లున్నది. మాలతి యెవ్వరో నేనెన్నడెఱుంగను—అట్టిపేరే నేనువినియుండలేదు. అటుల స్త్రీ యీగృహమున నెవ్వరును లేరు—కాని, మనుజుల బంధింపమా కిత్యమేమి? అట్టి యకార్యములు మీకుదగుగాని మాబోంట్లకుగా దనియెఱుంగుము. ఇది సంసారుల గృహమని తెలియదా?

శర:—తెలియకేమి? అందుచేతనే వీధిద్వారములు బంధించు

కొని దొంగతోవల మెలగుటలు—అంచునను దివాంధములవలె నిశాచరత్వము. ఇవి సంసారుల లక్షణములుగావా?

మాధవి:—నీవసత్యములాడుచున్నావు. సారాయి మైకముచే నెవ్వరిగృహమోయని కొని యిందు ప్రవేశించితివేమో?

శర:—కాదా, మిత్రి—నిన్ను సాయంతనమేగద కూజాసుసారాయము దెచ్చియిచ్చితిని-అది యిప్పుడేబూర్తయెనదే-కడుక్కనుండినచ్చినది? ఇంకను నాముస్తు నీకపేక్షనుకొందును.

మాధవి—అన్నిటిసంగతులేల? పోనిమ్ము, నీవెవ్వరియింటికిపుడువచ్చితీవి? నీవెవ్వరిని బంధువలయుదు?

శర:—నువెవ్వరివి? నిన్నే.

మాధవి:—నేనెవ్వరినో యెరుగుదువా?

శర:—అపూర్వముగా యెరుగుదును.

మాధవి:—ఎవ్వరివెట్లు?

శర:—చెప్పెదము—మరచిపోకుము—నాకు మాలతిమాత కుమారుడవు—మాలతిమాత్రి— బాల్యమునాడే నన్నుబాసిపోయిన నాథుని మారణాంతరమున శ్రీయుగు శ్రీసుజ్ఞానిని మానుషాకృతియని బాలికమాత, శ్రీసుతి మాధవీదేవిగారు— అంతర్ముఖము— బహిర్ముఖములుగు వాగమ్యాగోచరులచే గారణాంతరమున బ్రియతనయ మాకకురాలై. కల్లబొల్లియేడ్పుల జగమునువంచించిన మాధవీదేవిగారని నేనెరుంగుదును.

మాధవి యింక మాఱుబలుకజాలకపోయెను. ఆమె యొక్క లెల్లను జెమ్మటబ్రద్దెమ్మెరు. మోమునగ్గాపిహీనమైనె, మస్తిష్కపాత్రము నిస్పృహనువ్వలావారెను వెనుకినొక కాంతయధోవదనమై నమువజాలకనడచి పచ్చుచుండెను, ఆమె శైల్యావశిష్టమై చూచువారలకు తొలబడేమల తొక్కువలెగానవచ్చుచుండెను. ఇంతవఱకును మాధవిచే బంధింపబడిన మాలతియే యామె. అట్లనిదోచెను—మాలతి యపరరూపధరణీదేవి ఈమెకళాకాంతులులేనిగాజుబొమ్మ—ఆమె నవయౌవన లావణ్యరాశి ఈమె శుష్కభూత సర్వాంగియగునట్లు—అయిన నీమె యెవ్వరు?

శరభశ్రేష్ఠుడు మధుసూదనుని జేరబిలచి "సీవు నాతోరావలయును. విచారింపపూరి గ్రామ, మాంతకులు శిక్షింపబడు వరకును, సీవు నాయధీనమునసే యుండవలయును. అప్పుని నిన్ను బంధించుచుంటినని గాను. విచారణసమయమున వాజ్మూలనిచ్చినపిదప సీవుపోవచ్చును. యనుచు, భటులబిలచి "మాధవిని బంధించి కారాగారమునకు గొని రండు, ఈకాంతను, మధుసూదనుని బడిలముగా మాగృహమునకు గొనిపో"మని ప్రకటించెను.

తోడనే యిద్దఱు భటులు శృంఖలాబంధ మాధవి కరయుగళంబును బంధించిరి. ఆమె ధైర్యమున వారల నాజ్ఞలకుం బ్రోసనైచి "శరభేశ్వరా! నిష్ప్రయత్నముల్ప్రయత్నము చేసివరకే వినుచుండిని నేము గనుకొంగ నిన్ను గాంచియుంటిని. నిరంజనస్వామి పాదముల సేవనకే బంధించియుంచునని నానమ్మకము. మీరు స్వీయ యధర్మాతిమున నిప్పు నన్ను బంధించసాహసించుట గాదు, లోకమా ప్రభుత్వమిం తిశ్శ్రీతిముగ నిచ్చివెట్టుబడినదో యత్యాశ్చర్యముగానున్నది. అయినదేదో యైపోయినది, కడచినదానికై విచారించినఫలితము లేదు. ఇంతతో మానాటకము ముగిసినది. ఇంతవరకును పాలాట్టిన్నకైనను. వెరుపునక స్వచ్ఛందజీవన మొనర్పజాలిన నేను, విధవశమున నేమునీచే బడితిని. ఈమాసితికి మాలో నెవ్వరో విద్రోహులున్నారనుటకు సందియ మిసుమంతయు లేదు. ఆలోచింపగ నొక్క యీమధుసూదనుడు దక్క మాలో నితరులెవ్వరును నాకెదురాడి యెరుంగరు. ఈతనినను, మాలతి విషయమునను, రత్నవేటికినుగూర్చియు మాతో వాదమాడియున్నాడు. ఇపుడీసాహసమునకాతడే యొడిగట్టియున్నాడని నానమ్మకము. మొన్న నీవే సాహాయముచెచ్చిన వాడవైన నానాడే మాయింటమేము మైకమునబడియున్నతరి మధుసూదనుని సీవశమొనర్చుకొని, మాగుట్టుదెలిసికొని యుందువని నానమ్మకము. అంతకుమున్ను బోతుటీగవైనను మాగృహము జొచ్చియుండలేదు. ఎట్లయిన నేమి? కాలచక్రము దిరిగిపోయినది. మాగృహములుగూడ

దిరిగిపోయినవి. ఇంకనీవు నన్ను జీవములతో నొక్కయుష్ణ నను గదల్పజాలవు. కాని, నీవు నీహృత్తాపమునుజూపి, నీయసమానమేధా శక్తిని ప్రబదర్శించి, నీ పౌరుషమును నీవు నిల్పుకొనియు కార్యమును సాధించియుండలేదు. తుచ్ఛుడను, ప్రగతిభ్రష్టుడునగు నొక్క- యధమాధముని సహాయమువడసి "తగునునమ్మా"యని పర్యవజూపవచ్చి తివి. శెరచ్చాదా? ఇదినీకింటికి హేయముగ గానవచ్చులేదా? నీనుదమునకు నీవి భాగ్యమని నోచుటలేదా? నీహృత్తాపమున కొక కళంకమని నీవు గుర్తించుటలేదా? చిత్తుర్వ్యథోపాయములలో నీవీధన మొక తృణమును సాటు చెప్పినవచ్చునుగాని, యంద నీహృన్మాత్రా నర్హోటుగలనిసవరింప భేషిపుము. ఛీ! ఛీ! ఎటాయనదీని? పూర్వ నిమ్మాలను విమానోన్నతించితిని. నీవసాధించుకొంటివి. నిక్కో కాంత ముఖమ్మున కెట్లో మొగముపెట్టి కొంటివి. చాలును. నీబన్మకిదియే బది వేలు.

ఇదిగో! వఱుగుదునా? నాకిటనాడు [illegible] మినుము. నీవు మానవులన సుఖ చిత్తుడో, దుఃఖచిత్తుడో నీవు జప్పనక్కరలేదు. అది నీమనమే యెఱుంగును. కాని, నీవునూత్రము చేయరానిపనిని జేసితివి. తినరాని గడ్డితింటివి. బకవేళ నీవు నూకతముస బలుకష్టము లకు లోనైతివనుకొనుము. ధనసమ్మతమొందితివరుకొనుము నీకన్నధ మాధమురాలను నీప్రియకాంతను, బొందజాలకిబోతివని భావింపుము అయిన నిన్ను మిత్రద్రోహమొనరింప సాహసింతువా? ఇట్టినిశ్చితివచ్చునని దొలుత నెఱిగించి యీపనిని ప్రబోధపజాలకబోతివా? "తప్పే! గర్హింపుము. నీకన్నను ననురక్షించువారెవ్వరును లే"రనుచు నాపాద పులపైబడిన నీస్థితినించుక దలంచుకొంటివా? ఏలదలంతువు? నీబుద్ధి యిప్పుడు గడ్డిదినినది. మమ్మోహ్మిన సాధించి కాంతాకనకముల నీవు దిక్కించుకొనదలంచితివి. ఇపుడు సన్మార్గుడవైతివి, నూకీగతి గల్పించితివి. అయ్యయ్యో! ఇంకను ప్రాణములతో నాకంట నెట్లు బడుచుంటివో? ఛీ! సిన్ననబనియేమి? దైవగతి యెట్లన్నదో అట్లే జరిగిపోయి

నది. ఇంక నీపగ దీరినది.

శరశ్చంద్రా! ఇదిగో. ఇదియేమో జూచితివా? ఇదియొక విషఘటిక. నిమిసమాత్రములో నాప్రాణములహరింపగలదు. దయయుం"చు మనుచు నామె కంచుకాంతరమునుండి యొకపొట్లమునుదీసి, మాట్లా చునే గనుమూసి దొరచునంతలో నోటనిడికొనియెను.

శరశ్చంద్రుడుత్తరక్షణమునసే యామె కరయుగ్మమును బట్టి కొనియెను. కాని, ప్రయోజనమేమి? ఆదారుణవిషమంతకుబూర్వమే యామె నాభిప్రదేశమాక్రమించు కొనియెను. అందేమి మహాత్మ్యమున్నదో గాని, యామె మరుక్షణమునసే వెర్రిదానివలె నొక్కకేక వైచి "ఆ"యని నాలుకంజాపుచు, నేలబడిపోయెను. ప్రతిమలంబోలి భటనర్తకులంతయు నావిచిత్రదృశ్యముంగాంచుచుండిరి. ఏలొకో? మధుసూదనుని కనులు గిరుక్కున దిరుగ "ఘ"యను యాతొకొక్క వేసినట్లాయెను బుచ్చెను.

మరుక్షణమునసే మాధవి ప్రాణవాయువులు యనతవాయు సంశ్లేషమున లీనములై పోయెను.

మాలతీమధుసూదన సహితుడై, శరశ్చంద్రుడా శవముకడ గొందరి భటుల గాపునిచ్చి, విచారపూరితహృదయముతో నాప్రదేశమును వీడిపోయెను.

౧౩

శరశ్చంద్రుడు మాలతీమధుసూదనుల దనయింటికిగొనిపొమ్మని భటులకాననిడి, తాను గోపాల్‌చందు గృహమునకేగెను. అచట రక్షకభటులు జాగరూకులై పహారా నొసంగుచుండిరి. గోపాల్‌చందును, నారాయణచందును నావిచిత్రనాటకప్రదర్శనముగాంచుచు

భయాశ్చర్య చకితులై యొకచో నిలచియుండిరి. ప్రథమ నారాయణ చండానాటికిఁకను సంపూర్ణారోగ్యమునుబొందియుండలేదు. మాలతీ హంతకులును, తన్నానాడు వంచించిన మాయదారులును నేడు బట్టు వడి తిరిగదాయని యాతఁడానందింప చుండెనేగాని, మాలతిప్రత్యాంత మాతని కావంతయు దెలియకుం. శరశ్చంద్రుఁడుగూడ నద్దానికెదిరింపలేదు. ఈసంగతి యప్పటికిపుడే బోబజారంతనుగ్రమ్ముకొనిపోయెను హంతకి ముఖానలోకన కుతూహలంబున లెక్కకుమీరిన పేక్షకులు చండజోరి, యొకరినొకరు ద్రోసికొనుచు, హాలుఁజొచ్చుచుండిరిగాని, భటులెల్లరో వారికి నాటంకపరిచుచుండిరి. శరశ్చంద్రుఁడిరాకఁగాంచి నారెల్లరొకపర్యాయంబొడిసి యాతనికిమార్గమొసంగిరి. ఆసమ్రద్రోహుల బంధించిన గదిద్వారముఁజేరి, "ఇపుడేద్వారముఁదెరచి, హంతకుల శృంఖలాబద్ధులఁగావింపనలయును. మీరునాయుధులపైజూపుకులపై యుండుఁడు. రివాల్వరున గుండ్లనింపి సిద్ధముగా నుండుఁడు. ఒకవేళ నాదోర్హులు మిమ్మెదిర్చి పారఁజూచినచో తోఁచినే రీనాటంకముగ వారింగాల్చివేయుఁడు. జాగర్త. తేజోమయములగు నుదిరెండు దీపికలంగొని తెండు. మీలో ముఖ్యులు నలకెలదాల్చి వారిని బంధింప సిద్ధముగానుండుఁడు. వారికి సహాయముగా నార్వురు సాయుధులై నలుపక్కల గాచియుండుఁడు. ఇంక ద్వారముందెరచుచున్నాను"

అనుచు నాతడాభటవర్గమును హెచ్చరించి వలయు సన్నాహము లొనర్చెను. హాలులో నితరులెవ్వరు నుండకుండ బంపివైచి దాని తలుపుల దిట్టముగ బంధించివైచిరి. గోపాళ్ చందు నారాయణ చందుల సహితము వెలికంపిరి అచట నిపుడు రక్షకభటపరివేష్టితుఁడగు శరశ్చంద్రుడు దక్క నితరులెవ్వరునులేరు. హాలంతయు నఖండ ప్రభాభాసమానజ్యోతిర్మయంబై, క్రిందబడిన నల్లపూసయైనను గనుగొన జాలునంతటి కళావంతమైయుండెను. భటులప్రమత్తులై గది ద్వారముకడనే గాచికొని యుండిరి.

అంత శరశ్చంద్రుఁడు ముందునకేగి గది ద్వారమును దెరచి

వైచెను. లోన ముప్పురు బేరగాండ్రును, గాసు, హంతకులును కొయ్యవారి నిలచియుండిరి. ఈసరికే వారి ప్రాణవాయులెగిసిపోయి నవో యన వారు బొమ్మలపోల్కి గానవచ్చుచుండిరి. తలుపుదెరచు సవ్వడి వారి చెవులబడినతోడనే వారి యాపాదమస్తకమును గంపించిపోసాగెను. ఏమిచేయుటకును వారికి దోచుటలేదు. భటులు వారి పక్షముల కెక్కురుగ దివాల్వారుల గుదివెట్టి నిలచియుండిరి. సం కెలలతో ముప్పురుభటులు వారిదరిజేరిరి. ఆహంతకులలో నొకడు "మీరిట్లు న్యవహరించుట న్యాయవిరుద్ధముగా నున్నది. మే మెట్టి ద్రోహమును నొనరించియుండలేదు. పొరపాటున మీరు మము బట్టు కొనుచుండిరేమో గుర్తింపుడు. నిష్కారణముగా మమ్ము బాధింప జూతురేని మే మెదిరింపవలసివచ్చును. మా ప్రాణములు పోయినను సరియే మమ్ము మీరు స్పృశింపగూడదు. విడువుడు. మేము కేరస్థుల ముగా"నని, భయద గర్జితరవంబున గర్జించిరి. కాని, మేరు ధీరుం డగు శేరక్సెన్సుడా, పల్కుల లెక్కించివాడు. ఆతడమ్ముబల్కిన మాటిడాయంజని, తన దివాల్వరు నాతని పక్షమున కొక్కయంగుళ మెడముగ నిలిపి, "ఇదిగో! నీవించుకైనను మమ్మెదిరింప సాహసింతు వేని, యొక్కయడుగైన గదల్చి బ్రియత్నింతువేని, నీనింక బ్రదుక దలచుకొనవేని, తోడనే యీ యాయగ్ని గోళము నీవక్షవిదారము గావిం చు ననుట నిక్కువము. నాపలుకులాలించి మీరు మాకిపుడలొంగి తీరవలయును. ఒకవేళ న్యాయస్థానమున సహేతుకముగ మీరలు నిర్దోషులని నిర్ణయింప బడినచో, తక్షణమే మీరు విముక్తులొంద గలరు. సదేహము లేదు. ప్రస్తుతము మీరు బందీలైయుండవలెను.

అని భటులవంకదిరిగి "చూచెదరేల. సంకెలల దగుల్పుడు" యని గంభీరముగ బలెక్కను.

ప్రాణములపై నెవరికి దీపియుండదు? పిపీలికాదిబ్రహ్మపర్యం తమును స్వప్రాణరక్షణార్థమై పాటుపడని జీవరాశి యీలోకమున గలదా? బ్రదికి యుండిన బలుసాకు దినవచ్చును, మేనజీవములున్న

నిపుణుఁగాకున్న నింకొకతరినైనను సౌఖ్యమందవచ్చును. కష్టములు గాపురములు సేయవు. కాన, ప్రాణ రక్షణదోర్యోగమే యుత్త మోత్తమము.

ఇపుడాముప్పువారి యవస్థయు నట్లేవచ్చినది. దలవంతులు, సాయుధులునగు నందరి నెదిరించి వారేమిసేయగలరు? ఒక వేళ నెట్లో వారి కన్నుఁగ్రొమ్మి కాలికిబుద్ధిజెప్పుదమన్న నాగదికది యొక్క టియే మార్గము. ఆమార్గమిపుడుశత్రుసైన్యముచేనరికట్టబడియున్నది. వారింక దప్పించుకొనుటెట్లు? విధిలేక వారు శత్రుహస్తగతము గావలసివచ్చినది. వారి యుచ్ఛ్రగహములిపుడు నిస్తేజములైనవి. వంకర దిమ్ములు సంప్రాప్తించినవి. వేటితో వారి యొకచ్ఛత్రాధిపత్యము నట్టేటగలసినది. వారి నిరంకుశ ప్రభుత్వము నిర్జీవమైనది. కాలచక్రము వారికభిముఖముగా దిరిగిపోయినది. దాని నాటక పరచుటెట్లు? అది యెవ్వరికి సాధ్యమగును? వారేమిసేయగలరు? వారి తలవ్రాత యట్లున్నది.

భటులమందానందమున నాపీరాధి పీరుల కరయుగళంబుల కాయసకంకణధారణంబుగావించి, వారి నుచితరీతి సన్మానించిరి. "హా"యను వేడినిట్టూర్పుల డవిచుచు, గనుకొలకుల భాష్పాంబువులు జాలువార వారలట్లే శిరముల వ్రేలవైచిరి.

స్వానుభవమైనగాని తత్వము బోధపడనేరదు. లావణ్యరాశి యబలామణి—అమాయిక-లతాతన్వి—కుసుమకోమలి యగు నొకా నొక రమణీమణి యుత్తమాంగమును, నిర్దాక్షిణ్య చిత్తముస— సిపాహ్యరణవైరమూని, కరకుదురకత్తె, కరమున గలవాలమూని కరు కుక్కున గత్తిరించినవేళ నిట్లొక్కయక్షరకణమైన నేలరాల్చియుండిరా? జాలిగొలుపు నొక్క పలుకైన నోటబలికిరా? పాపమయ్యో యని యొక్క వేడినిట్టూర్పునైనవిడచియుండిరా? ఎంతపని గావించితిమని యించుకైన బశ్చాత్తాపదావానల దగ్ధమానసులైరా? మన్నుమిన్ను గానక, యీవనమదంబున గన్నులుమూసికొని పోవ, నొనరించిన

దుష్కార్యముల నొకపరిసైనను దలంచుకొని, దలల వంచుకొని, జీతించిరా? "ఈయాత్మ నిత్యమే శాశ్వతము. ఈకపోష్ణరక్తధారలెప్పు డిట్లే మాశరీరముల ప్రవహించుచుండును. ఈమానిరాకుశాధికారము నెదురించి జీవింపగల మానవుడింతవరకు నీలోకమునబుట్టియుండలేదు ఇంక ముందుసైతము బుట్టబోడు. మాయాటలెన్నటికి నిట్లేసాగును. బ్రహ్మ మన్మీకు స్వేచ్ఛతరముగ జీవింపమని మానొసళ్ళ వ్రాసి యున్నా"డనుచు, దలపోసి, విప్రవీగిన దివసము లిపుడొందేగినవో గద. తమకిట్టి దుస్థితి కలిగినగాని తమకండ్లదడి గలుగుటలేదు. నేడిట్టి సంకటము ప్రాప్తించినగానితమకిట్టిహృదయవిదారముగా లేదు. ఎన్నొకప్రక్కనే బ్రాడుకొనరు. వెన్నెల లెలప్పుడును గాయువు. ఆ జన్మాంతమును మానవుడు సౌఖ్యములనే యనుభవింపడు. శుక్లకృష్ణ ములవలెనే కిష్టసుఖములు సమముగ మాగుచునే యుండును. అది యీశ్వరేచ్ఛ. పరమేశ్వరాజ్ఞలకింక బ్రతికియులు లేవు.

శరశ్చంద్రుని కష్టములు గట్టెక్కినవి. ఆతపత్రిమ ఫలించినది. ఇంక నాతని యశశ్చంద్రికలు బూర్వముకన్న వేయిరెట్టధికముగ దివ్యతేజోమయములై లోకమున బ్రాకిపోనున్నవి. హంతకులిపుడాత నిచే శృంఖలాబద్ధులైయున్నారు. అయిన వారెవ్వరో కన్నుల కరవు దీగ నొకపరిజూడవలదా? చూచి యానందింపవలదా?

ఇంతలోహాలుతలుపులుదెరువ నారాయణచంద్రుని, గోపాల్ చందును, హంతకుల జూచువేడ్కనందు ప్రవేశించిరి. భటుడొకము దీపికజేతబూని యాదోహుల ముఖములు జూపింప, శరశ్చంద్రుడు వారి యాకారముల బరీక్షింపుచుండెను.

వారు కృష్ణవసనధారులు. అందొకడు మూరెడుగడ్డము వాడు తక్కిన యిద్దరునుగూడ నంతపొడవుపాటివిగాకున్నను, సాధారణ ములగు పీచుగడ్డములుకారలు. వారి యాగడ్డములజూచినంతనే యవి కృత్రిమములని శరశ్చంద్రుడుగనిపెట్టెను. అందొకనిగడ్డముబట్టి యాత డటునిటు యూపిజూచెను. తోడనే యాతడు దలంచినట్లనియూడి

వచ్చెను. ఇపుడాతని ముఖమతని నిజస్థితిని దెలియజేయుచుండెను. ఆపడెవ్వడు? అది జెప్పవలయునా? శ్యామలహంతకుడు. బాదిపోటు. మాధవి ముద్దుపట్టియగు జగత్సింహా మహాశయుడు.

పాపమాతడు సిగ్గుచే దలవంచుకొనియెను. శరశ్చంద్రుడాతని మోమొకచేతనెత్తి "ఓహో! జగత్సింహామహాశయులా?"యని వికటముగ బలుకరించెను. ఆపలుకొకటి చాలదా? ఆతని నక్షమును దూసికొనిపోవుటకు.

రెండవవాని గడ్డముగూడ నూడదీసిది భటులుతీసికొనివచ్చిరి. వానిని మోముకడ బెట్టెను. తోడనే నారాయణచంద్రు "రామశింగు రామశింగు—బొరా! పాపీ!" యని కెవ్వున గేకవైచెను. హంతకుడొకపరి నారాయణచంద్రును. గ్రేగరిబూచి, తలవాల్చికొనియెను. శరశ్చంద్రుడు చంద్రుగాంచి "ఓహో! ఈనుహాను భాన్యతేనా? తమకును మూలకీకిని సంస్థానకర్తరిలు. యోగ్యులు. ఇంతకు నిట్టి పుణ్యపురుషుల స్నేహమున దమ జన్మ తరించినది. నేడు నేనెంతపుణ్యాత్ముడను. ఆ మహాత్ములెవ్వరో దర్శింపనిండు. అంతతో నీ శ్రీమూర్తుల దర్శనభాగ్యమున మనజననములు సాఫల్యములగు" ననెను.

నారాయణ చంద్రాతనిదరిజేరి "శరశ్చంద్రబాబూ! మాతండ్రిగారున్నారు. నమస్కారము. అసంగతినిపుడు దేవల" దని మెల్లగ నెరింగించెను—వృద్ధగోపాళ్ చంద్రేమి యోచింపుచుండెనోగాని శరశ్చంద్రుని పలుకుబూర్తిగ వినినట్లుగలేదు. లేకున్న నెట్లుండెడిదో?

శరశ్చంద్రుడంత "నేడు నాకీగడ్డములపనిపూర్తిగ దగిలిన" దనుచు నామూడవవాని గడ్డమునుగూడ నూడబెరికెను. పాపమాత ని యాపాదమస్తకమును ఝుఝూమారుతమున దూలులతకూనవ లెగంపించిపోవుచుండెను. ఆతడు దనరెండుచేతుల ముఖమునుగప్పి కొనియెను. ఎంతసిగ్గు? ఆతడెవ్వడు? శరశ్చంద్రుడాతని కరయుగంబు నుబట్టి ముందునకీడ్చెను. ప్రేక్షకులెల్లనాతనిముఖమునుగాంచి"అబ్బో ఇదియేమి?" యనియరచిరి— రక్షకభటవర్గమంతయు "ఎవ్వడు?"

అనుచుసాశ్చర్యముఁ జెందెను. శరశ్చంద్రుఁడు భయాశ్చర్యములుట్టిపడ "నీ—వా? యనుచు, బట్టిన కరయుగమట్లేవిడచి రెండడుగులు వెనుక వెనుకకుబోయెను.

తొలియిద్దరికన్న నీమూడవవ్యక్తిఁగాంచి యాశ్చర్యాంబుధి మునుఁగని వారంబులేరు. వారెల్లదామొగలగనుచుంటిమేమో యని భ్రమసి—కాబోలు నొకపరిగనులదుడిచికొని మఱలమఱల నాతని ముఖము జూచి యచ్చెరువొందుచుండిరి?

అంతన నాతఁడెవ్వఁడు?

౧౮

కొంతకాలమునకు బూర్వమున గాఢాంధకారమున జరిగినవిచిత్ర హత్యాపరాధమున హంతకులెల్లరును బట్టువడిరనియు. నేఁడు వారిని న్యాయస్థానమున విచారింతురనియు, నూరెల్ల బ్రొద్దికిపోవ్రుటచే, జనులు తండోపతండములుగవచ్చి న్యాయస్థానమును జుట్టుముట్టిరి. పట్టణమె ల్లనొక్కచో జేరినదాయనునట్లున్న యీ జనసంఘమెంత యల్లకల్లోలముగనుండునో వేఱుగవర్ణింప ననావశ్యము.

సరిగ బదునొకండుగంటలకు హంతకుల మువ్వురను న్యాయాధిపతి కెదురుగనిలువఁబెట్టిరి. శరశ్చంద్ర మధుసూదనాదులుగూడ న్యాయస్థానము నలంకరించియుండిరని వేఱుగఁజెప్పనక్కరలేదు. నారాయణచందునకింకను శరీరమున స్వస్థత లేకుంటచే నాతఁడు మాత్రి ముఱాజాలకపోయెను. శరశ్చంద్రుఁడాతని వాజ్మూలమును వాఁత పూర్వకముగగొనివచ్చి న్యాయాధిపతికర్పించెను.

విచారణీయాంశములన్నిటినివర్ణించి జాగొనరించుటనుచితము. మామూలుగ నిట్టిసందర్భముల నపరాధులెట్లు విచారింపబడుదురో

యక్లు జరిగిపోయెను. ఆసమయమున వాఁ చ్చిన వాఁ ఖ్మాలముల మాత్రము వ్రాయకడప్పదు.

మొదటియపరాధి జగత్సింహుడు. ఆతడు దనచరిత్రము నిట్లుచెప్పదొడఁగెను.

"నాతలిదండ్రులు నేను బసుసేనుదినముల బాలుఁడైనయున్న తరినే బగంగోకమునకేగిరి. అంతనాదుర్దశంగాంచి, పుత్రిసంతానవి హీనయగు నాపినతల్లి నన్ను బెంచి పెద్దవానిఁజేసినది. నా పుఁడ్రోన సంవత్సరమువరకును నేను ఫేరాపురమునఁ బెరిగితిని—అపుడు నా పేరు షరీఫ్‌ఖాను. అంత నాపినతల్లి కారణాంతరములచే నాయూరువిడచి, భార్యయు, బంచవర్షప్రాయయగు మిహిరియు, నేనును వెంటరా, లోకగూత్రకైవెడలి, యొకనాఁడు రంగమున మాధవియను నామెయింట బసగావించితిమి. మేము యాననులమగుటఁజేసి, యప్పటికి యాననుత స్వీకారమొనర్చిన మాధవి మాకుస పూర్ణానురాగమున స్వాగతమొసంగెను. మఱునాడు నాచెలియలు మిహిరను, నన్నునింట మాధవి కడవిడచి, మాజనీజనకులు సముద్రస్నానమునకేగి, విధివశమున నేటివఱకును గానరారైరి. పిమ్మట మాధవియే మాకిఱువురకును పాలకమాతయై, యత్యాదరాను రాగములమము బెంచి, పెద్దవారిఁజేసినది. ఆమెయే నాకు జగత్సింహుడను నామ ముంచినది. నేను విద్యావిహీనుఁడను. రంగమున ప్రవేశించిన దాది తుంట దసహవాసమున ప్రొద్దుపుచ్చుచుండెవాఁడను. ఎట్టిసాహస కార్యమునకైనను వెనుదీయువాఁడగాను. ఇట్లుండ గొంతకాలమునకు మిహిర జవ్వనినియైనతోడనే, మాధవి సహాయమున నాయూరరత్న వర్తకుఁడగు రఘునాథపండితునితో నామెకు స్నేహమలవడినది. అట్లు కొంతకాలముగడచినపిదప రఘునాథుఁడు మృత్యువాతంబడి యెను. ఆతనియేకపుత్రుఁడే యీమథుసూదనుఁడు. ఈతనికివివాహము లేదు. తండ్రియోలెనీతఁడుగూడ బరస్త్రీవాంఛచే వేశ్యాలంపటుఁడై మాలతి చెలిమిగావించెను. దినదినమునకు వారిప్రణయమగాధమై

పోయినదట. ఆరఘునాథుని యంత్యకాలమున జేసినేనంతవరకాతని ధనము జిక్కబట్టుకొను నుద్దేశ్యమున, నేనును, మాచెలియలును, మాధవియు, నాతని గృహమునకేయుంటిమి. అంత మాప్రవర్తనల యాదనుమానించి యీమధుసూదనుడొక యమూల్య రత్నపేటిక నారాత్రియే గొనిపోయి, మాలతిజనకునకొసంగి, దానినిధదర్శిగ గాపాడుమనికోరెను. కాని ధనము పాపాల వాలము.....”

శర:—అబ్బా! ఎంత వేదాంతిని?

జగత్సింహుడాపలుకుల జెవినిబెట్టక, క్రీగంటనాతని నొక్కడరి జూచి, పురిల నిట్టని చెప్పనొడంగెను.

“జీవనాథుడాపేటికంగాంచి, దానినెటయిన నపహరింపనెంచి, యీనుగుసటి దినమే రంగమునువిడచి, యీయూరు జేరుకొనియెను. పినప నాతని పలాయనమును మధుసూదనుడెరింగి, కొంప పోయిన దని గుండెబాదికొనుచు, నెట్లైన రక్షింపుడని మమువేడికొనియెను. అంగులకు మేము సమ్మతించి, మాఆవేసమున నానందయోగియను నామముందాల్చి, యీమొహిదీకి సహాయమున నీనాటకమంతయు నాడించి, తుదకీరీతిని మంగళము పాడుచుంటిమి.”

న్యాయా:—సరే—మాలతిని వధించినట్లు పరిచురించుటలో మీయుద్దేశ్యమేమి?

జగ:—మధుసూదనుడు, మాలతి తనకెట్టిమోసమొనర్చినను యది జీవనాథుని వేర్పాటణమునదక్క— నిరతమునగాదనియు, నామె స్వాభావికముగ సాధుశీలయనియు, గాన, నెట్లైన నామె యనురాగమునే దిరిగి సంపాదింప వలయుననియు, గోరుటచే, శ్యామలను వధించి మాలతి స్థానమునందించి, లోకమునకట్లు దెలియజేయ గలిగితిమి.

న్యాయా:—దానికంత గూఢమేల? మధుసూదనుడే స్వయముగ బోయి యడిగినచో నామె యిష్టపడకుండునా?

జగ:—అమె యిష్టపడనచ్చును, గాని, జీవనాథుని కడనుండి

రత్నపేటిక తనకు రానేరదు. ఒక్కదెబ్బకు రెండుపిట్టలు బడవలయును గదా?

న్యాయా:—శభాష్. మంచిపని జేసితివి. ఇంక నీవేమియు జెప్పనక్కరలేదు.

రెండవ నేరస్థుడు మొహిదీన్ ఆతఁడిట్లు చెప్పెను.

"నాపేరు మొహిదీన్. నాది యొక గ్రామమని చెప్పుకొనుటకు వీలులేదు. ఎచ్చటను నాకిల్లుగాని, యెవ్విధమగు నాస్థిగాని లేదు. నాజీవితమున చాలభాగము రంగమున గడిపితిని. అందుండు దినములలో నీమాధవిభర్తయు, నేను నొకే యంతాల్యమున బనిచేయుచుండెడివారము. దానచే నాతనియింటికిదరుచుగబోవుచు మాధవితో బరిచయమొనర్చుకొంటిని. అప్పటికామె హిందూనవిత. నేను ముహమ్మదీయుడను. హితునిబోలె నామె భర్త నన్నాదరించుచున్నను, దిన్నయింటికి జేటుగోరు నాస్వభావమాతని భార్యంగని మోహింపజేసినది. ఒకనాడు నాకోరిక నామెకెరుకబరచితిని. కాని, యామె యందుల కియ్యకొనక హితవాక్యముల నాబుద్ధి మరల్చివైచినది. నాకోరిక యప్పటికుపశమించినదేగాని, దినములు గడచుకొలదిని మరల నది చిగుర్పసాగెను. పిదప నొకనాడామెకడకేగి, యెట్లయిన ననొగ్గునజేర్పవలయునని బలుగతులఁ బ్రార్థించితిని. అంతకు నామె సరకుగొనలేదు. ఇంకనామె ముఖముజూడనొల్లక నెవ్వరి కొరకో ధనార్జనమని దలపోసి, యారాత్రియే రంగమును విడచి యీపట్టణము జేరికొంటిని. నాటిమొదలు నేనిందే జీవించుచుంటిని. కాని, నాయునికి మాత్రము మాధవికి దెలియజేసి యామె మోహాదంతరుంగు దలంపున నామె భర్త వేరజాబులవాయుచుంటిని. ఇట్లుండగొంతకాలమునకీ జగత్ప్రసిద్ధ మధుసూదనులీపురమున ననుగలసి, మాధవి యొసంగిన యొకజాబుమూలమున నాకు బరిచితులైరి. నాటినుండి వారికేను సహకారినై వారికార్యములకెల్ల దోడ్పడుచుంటిని. అహోరాత్రములు మారువేసమున నీశ్వరశ్చంద్రుని దాచికొని దిరు

గుచు నాతని ప్రయత్నము లెప్పటికిపుడు మాధవి కెరిగించుటయే నాపని—?

న్యాయూ:—శ్యామలను మీలో నెవ్వరు తుదముట్టించిరి?

మొహి:—నేను సహాయకుడగా జగత్సింహుడే యీపనిని బూర్తిగావించెను.

న్యాయూ:—నీవు రామశింగను నామాంతరమేల దాల్చితివి.

మొహి:—రంగమున యంత్రాలయమున బనిచేయునపుడు నేను గొన్ని నేరములు గావించియుంటిని. అదిగాక నేను వెడలివచ్చు సప్పుడేరికిని దెలియనీయక యంత్రాలయమునుండి కొన్ని సామగ్రిల గొనివచ్చి నాయిచ్చనచ్చిన వారికి బంచిపెట్టితిని. యంత్రాలయాధికారులు నన్ను నమ్మి కొంత లొక్కముగూడ నాజీతముక్రింద ముందే యిచ్చుచుండిరి. ఆనేరములకై నన్నుబట్టుకొన భటులు బ్రయత్నింతురని యెంచి నానానువేషముల మార్చికొంటిని. మఱియు నేను రంగమున నున్నప్పుడే యీజీవనాథుని మాలతీనిగూడ నెరుగుదును. వారి నీయూరగాంచి యాశ్చర్యమునుండి వారిలరంగమును విడచివచ్చిలో పోయి ప్రశ్నించితిని. దానికి జీవనాథుడేమో నాకులజెప్పెను. కాని వారు నాకుబూర్వపరిచితులగుటచే నను బూర్వనామమునసే బిలతు గేమో యను భయంబున రామశింగని బిలువ వారిని బ్రోద్రింప వ గులకియ్యకొనరి. ఆనామమునసే నేను నారాయణచందుతో బ రుము గావించుకొని యాతనికిని మాలతికిని సంధానకర్తనై, ద నాతనికడ ధనసంగ్రహణము గావించుకొనుచు, నుదరపోషణ మె చుండెడి వాడను.

న్యాయూ:—సరే, నారాయణచందును మోసగించి, వేటి కను పంచిన వారెవ్వరు?

మొహి:—జగత్సింహుడు నాడు జీవనాథుని రత్నవేటిక విషయమై నాయొనకొంచి యందేగుసరికి లోన జీవనాథుడీచందనకు దనయావదా స్తి యప్పగించుచుండెను. ఆడబోయినతీర్థమెదురైనదని

యాతడు సంతసించి, పరుగునవచ్చి నాకా యుదంత మెఱిగింప, నేనందులకు బ్రతిక్రియగావింపనెంచి, శరశ్చంద్రుని మోటారు దొరగారి యింట నున్నదనుసంగతి నెరింగినవాడనౌట, శరశ్చంద్రుని స్త్రీవరు వేషమున దొరగారికడనుండి కారును హరించి, యందేనారాయణచందును గూర్చొనబెట్టుకొని గంగాతీరమునకు బోయి, పేటికను కరగతముగావించుకొంటిమి. ఆతని హింసించుమూహ మాకెన్నటికిని లేదు. కాని పేటికకై తగవులాడునపుడు కారొకతూమునుడికొనుటచే నది గంగయొడ్డున దిరుగబడెను. దాన మాకెల్లరకును గాయములు దగిలినవి.

న్యాయా:—పాపము! ధర్మరాజులు. ఇంకొకసంగతి జీవనాథుని జంపిన చెప్పరు.

మొహి:—నారాయణచందునకు గాయములు దగిలిన పిదప నటి యుదయమున నేను గంగాతీరమునకేగి, యొడలెరుంగక యందు బడియున్న యాతని బిలముగ వైద్యాలయమునకు జేర్చితిని. అప్పుడతడు శరశ్చంద్రుని బీలువగోరెను. ఆతడు తన చరిత్రనంతను శరశ్చంద్రున కెరింగించుననియు, దాన నాపేటిక నిగూఢచారిత్రము బయలువడు ననియు, శరశ్చంద్రుడంత నాపేటిక యధికారి నామమును జీవనాథుని వలన జెలిసికొనునేగుననియు, దలచి మధ్యాహ్నము నేను బోవుచుంటిని. నేదలంచినట్లయినది. ఈమూడవయపరా ద్రునితో గలసి జీవనాథుని యింటికేగుచుండెను. నేను చాటునుగూర్చి సానుకంపవచనముల శరశ్చంద్రునితో బ ని. ఆకడేమని దలంచెనో నేనెరుంగను గాని, యీతడు దీగు చున్నది నాకు సన్నయొనర్చెను. అదినేగ్రహించి వారిని ంచి వారు లోనజొచ్చినతరి, రివాల్వరుతో సిద్ధముగ బయ కిటికీకడ వేచియుండి సమయమున కాజీవనాథుని గాల్చివేసితిని. నా మా నామము బైటబడక బోయెనుగాని, పాపము పండిన నది దాగునా? తుదకీకీర్తి యైనది.

న్యాయా:—మంచిదని చేసితివి. చాతుర్వ్యాహకూటము. ఇంక లోపమేమి?

అప్పటికే కాలాతీతమగుట దక్కిన సంగతుల మఱునాడు విచారింతుమనుచు న్యాయాధిపతి యాస్థానమును విడచెను.

౧౫

మరునాడెప్పటియట్ల ప్రేక్షకులచే న్యాయస్థానము నిండిపోయెను. మూడవ యపరాధ న్యాయాధికారి యూజ్ఞ నిట్లు చెప్పసాగెను—?

"నేను రంగమున బాలకాలమునుండిని. అచ్చటనుండుకిరు గృహమునిలను. కాని, తదితరాస్తి యేమియును లేదు. నాపేరు షర్కాసిమ్. మాధవి నివసించు యింటిపక్కనే మాయిల్లు. నాకు దలిదండ్రులు గాని, యితరబంధువులుగాని, యెవ్వరును లేరు. జూదగుల జేర్చియు, దాగుబోతుల సహవాసముజేసియు, నాపితార్జిత ధనమంతయు వెచ్చించితిని. సాధారణముగా దినమంతయును జూదమునందే గడపుచుండెడివాడను. కాని, నాతలిదండ్రులు జీవించిన కాలమున నన్ను దగుమాత్రము విద్యావంతునిగ జేసియుండిరి. దాన నా యాస్తియంతయు జెల్లిపోయినను, యెందేనియుద్యోగమొనరించుకొని నాయుదరపోషణ మొనరించుకొనజాలక బోనునా యని దలంచెడివాడను. కాని యాస్తి పూర్తిగ జెల్లువరకును నెట్టి యుద్యోగము లభించినను లక్ష్యపఱలేదు.

ఈమాధవి భర్త నామిత్రకోటిలోనొకడు. నాప్రక్కయింటి కాపురస్థుడు. ఈమాధవి కాపురమున కిరుదెంచిన నాలనుండియు నామెయన్న నాప్రాణముగ నుండెడిది. కాని, యీనాపాపపుటాలో

చనతో నామె మనస్సెన్నడును బొందించియెరుంగను. ఆమె హిందూ వనితయు నేను. మహమ్మదీయుడ నగుటయే యిందులకు గల కారణము.

ఇట్లుండగొంతకాలమునకామె భర్త దురదృష్టవశంబున యంత్ర మధ్యమున బడి మరణించెను. దాన నామె దిక్కుమాలిన పక్కయై పోయెను. అంత నదేసమయముగ నేనామెను జేరదీసి, నాకొక్క నెచంగించితిని. విధిలేకనో, లేక మోహవశంబుననోగాని, యామె యద్దాని కనుమతించినది. అట్లు మాజీవితములాపేమ సాగరంబున బడి, పదినన్నెరములపాటు ప్రేమమయసౌధాంతరిమంల పిచ్చలవిడిగా విహరించినవి.

కాని, యప్పటికేనేను బూర్తిగనిగ్గినుడనైతిని. ఇంకనామెను గూడ బోషించుట బహుళతరకష్టమని దలంచితిని. అట్లని యామెగతి నామె కెరిగించిన యామె దుఃఖించుటదక్క జేయునదేమియును లేదు. తుదకెట్లో ధైర్యమూని, కఠినతనవహించి, నైనమే యామెను రక్షింప గలడనియెంచి, యామెనొంటిగవిడచి యొకయర్ధరాత్రమున నీయూరు జేరుకొంటిని. కాని, యామెకు నాయీగడ దెలియకుండుటకై నేనిందు నానామమునుమార్చి సంచరింపసాగితిని. దృఢకాయుడనగుటచేతను, గొంతవరకు విద్యావంతుడనగుటచేతను, నేనీశాఖ్చాదుస్నాశ్రయించి కొంతకాలమునకీ పోలీసు యుద్యోగమున ప్రవేశించితిని. అధికారుల దయవలన క్రమముగ నీయున్నత పదవికిగూడ రాగలిగితిని.

ఇట్లుండ గొంతకాలమునకీమాధవి యొకనాటిదేయినను మా యింటికడ నేగలిసికొని, కొంతవరకునుదుఃఖించి, తానీయూరు వచ్చినకార్యమును, నను గనుంగొనిన తెరంగునుజెప్పి, యీయూ పత్యాలమున దన్ను రక్షింపవలయునని వేడుకొనుచుండెను. పూర్వ మోహమున నేనామెమాటను ద్రోసివేయజాలక, నాయుద్యోగము నకు భంగము గలుగకుండ వారికేహానియురాకుండ రక్షింతునని వాగ్దానమొనర్చితిని. నాటినుండియు నేదినమున కాదినమే మారు

వేసమున నామెను జూచుచు, పోలీసువారి ప్రయత్నముల వారికెరిగింపుచు, దానికి ప్రతిక్రియల జేయించుచుంటిని. కాని, వారొనర్చు యీకార్యమునన్నైనను నేను బాల్యానక మైనుండియే కథ నడిపించుచు నచ్చితిని. అంచుచేతనే శరశ్చంద్రుని యాపీధివంకసహితము గన్నెత్తి జూడకుండ జేయుగల్గితిని. తరువాతి మాచరిత్రనంతను నీమొహిదీక్ చెప్పి జూయున్నాడు. మోహాకూపమునబడి యిట్టి క్రౌర్యమునకు గడంగిన నన్నేవిధి శిక్షించినను సమ్మతమే. కాని, యొక్కమనవి. ఈసిపాయంచున్న నెల్లిమానవుజైనను సాధారణము నీతోవనే వోకును, పిదప శాపమని విచారించిన లాభమేమి? ఎట్లయినను నేను మాతల్లిము గృతఘ్నుడనయి, స్వామిద్రోహినయి నీసభ యెదుట సిగ్గులముగా నొప్పుకొనుచున్నాడను విధివశమున కేమి చేయగలను? ఇంక నే జెప్పవలసిన దేమియును లేదు!

అనుచు నాతడు రెండుచేతుల ముఖమును గప్పికొని కొంత వడి వగచెను.

శరశ్చంద్రుడాతని నొకపరిగాంచి, తలవాల్చికొని యొక్కవేడినిట్టూర్పును మాత్రము విడచెను.

న్యాయాధిపతి యాతని నింకేమియు బ్రశ్నింపలేదు.

పిదప శరశ్చంద్రు ననుమతిని మధుసూదనుడును, తఱుహాత మాలతియు క్రమముగా వారి చరిత్రలన్నిటిని సంపూర్ణముగా జెప్పి నైచిరి, అందీవరకు మనమెఱింగిన విషయములుదక్క విశేషాంశము లెవ్వియును లేవు.

కడపటిన్యాయాధిపతి యనుజ్ఞగొనియొక స్త్రీమూర్తి యాతని కట్టెదుటనిలచి యిట్లని చెప్పదొడంగెను. ఆమెకాషాయాంబరధారిణి పరిపూర్ణయౌవన ప్రాదుర్భావమందున్నను యామె యంగములించుక వసివాడి విచారమనోభారములను సూచింపుచున్నవి. ఎట్టిన నామె సుకుమారియని చెప్పక దప్పదు.

ఆమె యిట్లని చెప్పెను.

న్యాయాధిపా! ఎంతటి దుర్మార్గుడైనను. ఎంతటి కూ్రరకర్ముడైనను, ఎంతటి బుద్ధిహీనుడైనను, యీమీ యెమటనున్న యపరాధి యీజగత్సింహుని నాసోదరుడని చెప్పకొనక దప్పదు. ఈతడు నాకనిష్టమాతపుత్రుడు. మాజనని జనకులెట్లుబోయిరో, మాధవి మమ్మేరీతిని బెంచెనో, యీమె యేర్పాటుల కతమున రఘునాథ పండితుని స్నేహభాగ్యమెట్లు గావించితినో, మున్నగు విషయములెల్ల నీతడీవరకే యెరిగించియున్నాడు. నేటివరకును, మిగిలిన కథాభాగ మంతయు నీయపరాధుల మూలమున మీయెదుట దినసత్యస్వరూపమును బ్రకటించియే యున్నది. కాని యీసమయమునే చెప్పనవలెనని చిత్రికథ తమ రాలింపవలయును. ఇంతవరకును నేను మృత్తికొండి నన్నగనే లోకమెరుంగును. అట్టి మాధవికూడ బ్రకటించినది. కాని, దైవోపహతినగు నాకంతటి యదృష్టము లేకపోయినది.

ఇంతవరకును శృంఖలాబద్ధుడై యిస్మత్పురమెల్ల జూచుచున్న జగత్సింహుడు "మిహిర. అరిగో. మిహిరా! బ్రతికియేయింటివా?" యనుచు బిగ్గరగ గేకలిడసాగెను. కాని శరశ్చంద్రోదాతని నేమియు బలుకవలదని వారించెను. ఆమె యిట్లు చెప్పసాగెను

రఘునాథుడు గతించునాడు శోకమున నేనును ధనాశచే మాయమ్మకాను, మాధవియు నాతనియింట జేరుకొంటిమి. కాని, విధివశమున నాడామెకొక్కలీడేరలేదు. తరువాత నాదానవి యెల్లి నను మధుసూదనుని తుదముట్టింపవలయుననియు, దాన నామాస్తి యంతయు నాకే జెందగలదనియు, నామూలమున దానేకచ్ఛత్రాధిపత్యమున మెలంగవచ్చుననియు దలంచి నన్నందుల కొసంబడుమని కలుగతుల నిర్బంధించినది కాని,-నేను నాజీవితమధ్యమున నట్టిపని కీయకొననియు, వలయునేని నాకుగల ధనమునంతయు ధారవోసి విరాగినై యెందేని బోయెదననియు జెప్పితిని. తుద కయ్యాదియే ఫలించినది.

ఒకనాటిరేయి నామె నన్నల్గారుముద్దుగ జేరదీసి, తొలుతనను

తుదముట్టించిగాని యీమె కార్యసాఫల్యముగాదని యొంచి కాబోలు, నాకు విషమిళిత క్షీరములొసంగినది. నేనంతసిశ్చలమతినై, యెరుంగ జాలక మాతృప్రేమామృతముఁబోలె నాక్షీరపానమొనర్చి వైచితిని. ఇయ్యది రాత్రి రెండుగంటల సమయమున జరగినకథ. ఇంకనొకగంటకాలమునకేనుయ్యెనో నాకించుకంతయు జ్ఞప్తి యందులేదు. పిదప నొకదినము గడిచెగాబోలు, మరుసటినాటి నడిరేయిని నాకించుక మెలకువరాగానుల విచ్చిజూడ నాప్రక్కసిరువురు పూరుషులు గూర్చుని నాకు సపర్యలొనరింపుచుండిరి. కొంతవడికి నాకు సంపూర్ణముగా మైలిపిచ్చినది. కాని, నడుమనసించుకయుశక్తి చాలదయ్యె. అంత నాయిరుపురును నన్ను భుజములపైచుకొని యెచో నేగిరి.

పిదప సూర్యోదయమగుసరికి నాకక్కసమున కించుక బలము గూడ గలిగెను. అంతలోలి రేయి పూరుషులిరువురును మరల నాకడ కరుదెంచి నాచరిత్రనంతను గుర్చి గ్రుచ్చి యడుగసాగిరి. నేనెట్లో వారికి నాకథనంతినుమార్చి చెప్పి, యీనాటిమధ్యాహ్నము వారింట లేని సమయమున నాయిలు దాటి యీవలబడి, యీయోగిని వేస మును ధరించితిని. ఆపూరుషులుగూడ నాతో నంతగ సంబంధము లేకుంటచే గాబోలు నాకొరకై వెదకినట్లు గనబడకుండిరి.

పిదప నేనీవేసమునసేమాయింటికరిగి విచారింపనచటి మావా రెల్లరును గలకత్తాకేగిరని యొక్కరి మూలమును దెలియవచ్చినది. నేనించుకయు గారణమూహింపజాలక పోతిని.

మాయమ్మ మధుసూదననునిగూర్చి యోచించిన పద్ధతిని ముందుగ నాతనికెరిగించు దలంపున నాతనిపైకి పోవ నాతడొందును గానరాడయ్యె. మాలతి యింటికిడగూడ బరికించి యేరిజాడను బరికింప జాలకపోతిని. ఒకవేళ మాధవి తన కార్యక్రమమిందు సాగించిన ననుమానాస్పదయగుననియెంచి, మధుసూదననిదనలపైచుకొని, ప్రియవచనముల నాతనిగూడ గలకత్తాదీసికొనిపోయియుండుననిదలంచితిని అట్లే యైనది.

అంతనేనుగూడ సీయూరుజేరికొని వారిక్రైవిచారింపగడంగితిని కొంతవరకును ప్రయోజన మేమియును లేకపోయినది.

పిదప నొకనాడక్లీ యూరద్రిమ్మరుచుండ నీజగత్సింహుడు మాఱువేసమున నాకంటబడియెను. ఆతడు నన్ను గుర్తించినట్లుగ దోచదుగాని, నేనాతని నానవాలిడి యతనివెనుకనేజని వాని గృహమరసితిని. అయినను లోనికేగి నిజానిజముల గనుగొనుటెట్లు?

నేనున్నాపయత్నమును పీడక నక్లే వేచియుండ లోన నెవ్వరు ద్వారమును బంధింపకుండుటగాంచి యేమైనంగానిమ్మని లోనజొచ్చితిని. ఇంట నాకెవ్వరును గానవచ్చుటలేదు. వైయాత్యమునకేగి చూడ నందొకగదిలో జగత్సింహుడును, మాధవియు దీనముగ మధుసూదనుని విషయమై చర్చించుకొనుట నాకుపినవచ్చెను. కాని, యంతలోనే జగత్సింహుడనుమాటించి. తాలుపు చెరచిసను నెవ్వడింపనుటచే నోరికొంగానరాక వణినడి నాయిలుపీడి నచ్చిపోసు.

మాలతిని నేసీవరకే రంగమున నెరంగియుంటిని. నేనిక్కడకిరు దెంచు సరికే యీమెహత్య పలుగతుల నగరమంతటను వ్యాపించెను నేనపుడే యీపని మావాడివలననే దీరియుండునని తలంచితిని కాని, యీహత్యాభియోగమున బనిచేయుచున్నసీశరశ్చంద్రునకద్దానినిసివేడింప దగిన నిదర్శనములు నాకు లభింపకుంటచే నంగీకర్పలేదు. తుదకు వారి యీగడ దెలియగనే పరుగున శరశ్చంద్రునిజేరి, తెక్కిన నాటకమీ విధముగా ముగింపజేసితిని.

నేనెరింగినంతవరకీ మధుసూదనుడు, హంతకులు మాయమాగురిలో జిక్కుటంజేసి కాని, లేకున్న నమాయకుడని ధారాళముగా జెప్పగలను. తక్కిన సంగతులన్నియు న్యాయాధిపు లెరింగియేయుంటచే నింక జెప్పవలసిన దేమియును లేదు.

అనుచునామె వెనుక కరుగుచుండ "అయ్యయో! వృద్ధుడను, బాబూ! రక్షింపుము—రక్షింపుము. ప్రభువులు నాపై జాలివహించి యొక్కపరి నాతనయను జూడనిండు. ఈప్రజాసమూహమును దాటి

లోనికి రాజాలకున్నాను. ఈద్వారపాలకులు నను లోనికి విడువకున్నారు. రక్షింపు" మనుచు నొక పెద్ద యెలుగు సభ నంతయు నాకర్షించెను.

అతనిగాంచి కొందరున్మత్తుడని కసరి పొమ్మనుచుండిరి. కొందరు వెరుకకు దోసివైచుచుండిరి. ఆతడు దన యావచ్ఛక్తిని విని, యోగించి మునుపటికు రాబ్రయత్నింపుచుండెను.

ఇంతలో శరశ్చంద్రునాజ్ఞ నాబక్కమాపసి నియుక్తు రక్షక భటులు జనసంఘమునుండి తప్పించి భవనాంతరమున బ్రవేశపెట్టిరి.

వెలు నే నిషదవస్థా గ్లానమును, ముడుతలుబడ్డ దేహమును నగిన నడుమును జరాభారమును వెలుపుచుండ, పదములు తొట్రుపడ నాపృచ్ఛము "అమ్మా! రా—రా—నాతల్లీ! యిహారా! అమ్మా! రా" యనుచు, గరయుగ్మమునుజూచికొని, కనుల నశ్రుపూరాలు రాల నెట్టినలె నాయోగిని చెప బరుపులిపటజూచి జనులెల్లరును "ఈతడు వెఱ్ఱివాడు. నిత్యమును వీధుల బ్రిమ్మరుచు పడిపిడ్డలు నీతిడెత్తి కొని పోవుచుండును. ఈతని నిందేల రానిచ్చిరి. కొట్టుడు—నెడలగొట్టు" మనుచు గోలసేయ మొదలిడ్డిరి.

మిహిర భూపిభ్రాంతుని గాంచి భయభ్రాంతయై, నిశ్చేష్టయై నిలచిపోయెను. శరశ్చంద్రుడాతని కెకుసేగి యొకచేత నాతనిబట్టికొని "నిలువుము. ఓయీ! నీవెవ్వరు? నీకేమెతో నేమిపని?" యని యడిగెను.

దాని కాతడు "అయ్యో! ఈతనితో నాకేమిపనియా? ఈమె నాప్రియప్రియపుత్రిక మిహిర. ఏమి? చిట్టీ! మాట్లాడవేమి? నన్ను భయపడుచుంటివా? నీవునాతనయవుకావా? రా—తల్లీ! యిటు—రా" యనుచు నామెదెస కేగుచుండెను.

మిహిర యించుక ధైర్యమూని "అమ్మా! నాతలి దండ్రులు గతించిరి. నీవెవ్వరో నేనెరుగజాలకున్నాను" యని బలికెను.

వృద్ధుడు:— లేదు తల్లీ. లేదు. నీజనని గతించినమాట వాస్తవమే. కాని, కఠినుడగు యీనీజనకుడు మాత్రమింకను బ్రాణముల

విడువజాలకపోయెను. నీవు నన్ను సంపూర్ణముగా మరచినట్లున్నది, నేను ప్రేతమునుగాను. నాచరిత్రను జెప్పనుందువా? చెప్పిన నీవు నను గుర్తింపగలవు. ఆ! నిశ్చయముగా గుర్తింపగలవు. వినుము-

శరశ్చంద్రుడు మిహిరంగాంచి "అమ్మా! నీవీతని నెరుంగుదువా" యని యడిగెను.

మిహి::—ఏమో? చెప్పజాలను. ఆతనికథయో మోమోవిసనిండు.

వృద్ధుడు:— మంచిది. రంగపురమున మాధవియను నామె యింట నిన్నును, మణిప్రను విడచి, నీజనకుయు నేనును సమ్మోదిస్తాన మున కేగుట నీకు జ్ఞాపకయందున్నదా?

మిహిర:— అన్నను నాటినుండియు వారు గానవచ్చుట లేదు వారు మరణించిరని తలంచుచున్నాము.

వృద్ధుడు:— చెప్పుచున్నానుగదా. ఈపాపిష్ఠి మటుమునకు మృత్యువెట్లనచ్చును తల్లీ! మేమిరువురమును సముద్రముపై గొంత దూరమేగగనెంచి యొకనావ నద్దెకుగొని చాలదూరకేగితిమి. అంత విధి వశమున నాయోడ మునుగజొచ్చెను. నిజమని యొక ప్రక్క-మునింగిపోయెను. పూర్వపుణ్య వశంచే నేనీదికొనుచు యీమెకై వెనుకజొచ్చితిని. ఎంతవెదికినను ప్రయోజనమేమియు లేకపోయినది.

అంత నొంతసేపటికి నేనసమర్థుడనైపోతిని. మేన చైతన్యముదప్పి పోయెను. మరల నాకు దెలివివచ్చి చూచునప్పటికొక యోడలో నొకయపరిచితుడు నాకుపచార మొనరింపుచుండెను. అతని నాభార్య విషయమై యడుగ దనకాసంగతి దెలియదనియు, నీటిపై దేలుచు నున్నచునున్న నన్నాతడు దీసి యీయోడ యందిడెననియు, యీ యోడ యపుడు గలకత్తాకేగుచున్నదనియు నెరిగించెను. ఆమెకై నేను బలుగతుల నేడ్చి చేయునది లేక నీయీరు జేరితిని. ఏమిచేయను? నేను నిర్ధనుడను. రంగమైనను జేరి మీజాడగనుగొందమ్మని ప్రతి దినమును దేవుకడజేరి యచటి పర్యవేక్షకుల నన్నురంగముజేర్చుడని వారికి నాపై దయగలుగుగతి నాదీనచారిత్రమును జెలుపుచు

పలువిధములబ్రతిమాలజొచ్చితిని. కొంతకాలము వరకును ననొక్కనిగ భావించి నాపలుకులాలించువారే లేకపోయిరి.

ఒకనాడొక వర్తకుడు నామొరలకు జాలిగదుర దనవెంట వచ్చినచో రంగమును జేర్తునని నమ్మించి నాకావ్యమంతయుదానే భరించి, నను మోసగించి తుదకుబర్మాతేయాకుతోటలలో కూలీగా గొనిపోయెను. దైవగతికి జంతింపుచు జేయునది లేక నేనందు పదివత్సరములు బసచేసితిని. కాని నాతలపులెల్ల నాలుబ్బిల్లలైనుంటచే నప్పటికినేను సంపూర్ణోన్మాదుడనైపోతిని. ఇంక నేనంత సేవల కనుపయోగ్యుడనసయించి యచటి యధికారి ననొక్కనిసంఘముతో సికల కష్టాజేర్చుచెను. నేనుకూడ బిచ్చినై యిరుపురసీధుల ద్రిమ్మరుచుంటను. పసిబిడ్డలగాంచిన నామిహిరయనియే వారి నన్నుకొనుచుంటిని. దానచే యీజనులిట్లాడుచున్నారు. నేనందు సీధుపానమును గాంచిన తోడనే నవే నాతనియనని యూహించి, నీకిధనంతను విసి యానంద మున లోనికిరానిట్లి యవస్థనొందితిని. తల్లీ! వీరిపికిదా నాచరిత్ర చెప్పే నీజనకుడను. ఇంకనైన ననున్ను విశ్వసించి గుర్తించితివా? రమ్మి తల్లీ! ననొక్కపరి నాలింగనమొనర్పుము.

అనుచు బాష్పాకుల లోచనుడై యాతడామె జెప కరిగెను. యోగిని—కాదు, మిహిరయు ననుజలముల నాతని పదప్రక్షాళన మొనర్చుచు, రుద్ధకంఠమున "తండ్రి"యని యాతని పాదయుగళిని వ్రాలెను.

సంకెలలనున్నజగత్సింహుడుగూడ దుఃఖోద్రేకమున "బాబా! నాదెసకొకపరిజూడుము. నీతనయుడను, కుమారాత్ముడను, షరీఫ్ నిందేయున్నా"డనని యరచెను.

వృద్ధుడు వెనుదిరిగిచూచెను. తోడనే యాతడు పరుగున నాతనికడకేగి "అయ్యో! నీవెవ్వరో జగత్సింహుడవని దలచితిని. బాబా! నీకే యిట్టి గతిపట్టెనా?" యని నాతని నాలింగనమొనర్చు కొని శోకింప నారంభించెను.

సభవారెల్ల రత్నాశ్చర్య మగ్నమానసులై యీ విచిత్ర ప్రదర్శనమును గాంచుచుండిరి.

విచారణయంతయు బరిపూర్తియయ్యెను. శరశ్చంద్రుని హత్య దలచే జగత్సింహా మొహిదీనులకు మరణదండన దప్పి "చావుదప్పి కన్ను లొట్టపోయె"నన్నట్లు యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్ష విధింప బడెను—


మదన్‌కింగు ద్వీపాంతరుడగు మొక్కాశిమేసకు దగురీతిగా కారాగారవాసము ప్రాప్తించెను.

శరశ్చంద్రుండొసంగిన రత్నపేటికను న్యాయాధిపతి మధు సూదనుని కైవసమొనరించి యీతడు విడిచిపెట్టెను. ఎట్లనిన సంత సమున సభజాలించి చనిరి.

చతుర్థపరిచ్ఛేదము.

సంపూర్ణము.

ఉపసంహారము.



నారాయణచంద్రు మేడపై నొకకుర్చీలో గూర్చుని దుర్గతో సవ్యాజాను రాగమున ప్రసంగించుచుండెను. ఇంతలో శరశ్చంద్ర ముఖుసూదనులును, వీటిపురు స్త్రీలును వారియెదుట సాష్టాంగపడిరి. చంద్రునికి సహోదరసమానముగా స్వాగతసత్కార్యములు గావించెను. హరిరాజు గాంచి దుర్గ యన్నపాలి గదిలోనికేగెను. శరశ్చంద్రుడాతని గాంచి "నీవిక నెచ్చటకుపోవుదువా?" యని ప్రశ్నించెను.

నారాయణచంద్రు వారి ముఖములు బట్టికి దృష్టించిచూచుచు నవ్వుచున్నట్లు దానెరుంగనని చెప్పెను.

శరశ్చంద్రుడాశ్చర్యముగా జూచుచు "ఎచ్చటనా? బళ్ళారిపైన నెరుంగవా? నివసత్యమాడుచున్నావు" అని బలికెను.

నారా:—ఎరుగను. నే నెన్నడు నెరుంగని తావుకిట సత్యమేల నాడవలయును?

శర:—సరియే—మాలతీ హత్యాభియోగము నిన్నటితో ముగిసినది. చంద్రు సంభ్రమాబుధ "ఏమీ? అభియోగము ముగిసినదా? హంతకులెవ్వరు?" అని యడిగెను.

శర:—మాలతీ హంతకులెవ్వరో లోకమున లేరు.

నారా:—ఏమీ? వారుకూడా మరణించిరా?

శర:—పిచ్చివాడ! నాయభిప్రాయమదికాదు, మాలతిని జంపిన వారెవ్వరును లేరు. ఆమె సజీవినియే యైనచో.....

నారా:—ఏమీ? మీరిట్లవ్యత్యాసముగా బల్కుచుంటిరేల? చచ్చిన మాలతి—నాకనుల యెదుటనే మరణించిన మాలతి, సజీవిని యెట్లుకాగలదు? మీరీకల్పితగాథ నేల వచింపబూనుకొంటిరి?

ఎగ్గు నాతనిపలుకులాలించి నవ్వుకొనుచుండిరి.

శేఖర:—అట్లు కాదు. ఆమె జీవించియే యున్నదో మరల దమ రనుగ్రహింతురా?

నారాయణచంద్ర పలుగతుల నాలోచింపదొడగెను. అతడు జాగ్రదావస్థనందుచుండెను. మాలతి ప్రేతరూపమాతని యెదుట నిలచి నగుమొగంబున దన్ను బ్రణయభిక్ష నర్థింపునున్నది. ఆతడు దన భార్యనంక దీనముగా జూచుచున్నాడు. ఆమెయు "మీ కోసము యెంతటి వంచినను నాకు సమ్మతమే" యనుభీతి సకరుణముగా దిసనంక జూచుచున్నది. అతడు మరల నాప్రేతమూర్తిని దిలకించెను. ఆమె తన పాదములు నేలపైని బట్టి, తన శిరోపరిభాగంబున బ్రోక్కొని పాణిపదమా! నన్ను మన్నించి యనుగ్రహింపరా?" యని దీనాలాప ములాడుచున్నది. ఎట్లో యీపలుకులధ్వని యాతని చెవినుల జేరినది. అంత నాతనికి మరల జాగ్రదావస్థప్రాప్తించినది. పిశ్చయముగ నేతన పాదయుగళమొక సుందర శిరోపరిభాగంబుననున్నది. ఆశ్చర్యభయ, సంభ్రమంబులొక్కమ్మడి ప్రమ్మకొన "ఎవరు? ఎవరు? ఆ! విడు విము-విడువు"మనుచు నాతడు దన యాసనమునుండి లేవబోయెను. శేఖర్పుడాతని బట్టుకొని "చందుగారూ! భయపడకుము. ఈమె ప్రేతముగాదు. పిశాచముగాదు. ఈమె మీప్రేమమయి—మాలతి-మాలతి మరణింపలేదు."యనుచు నాతడాతని స్వస్థచిత్తునిగావించి సవిస్తరముగా నెల్లకథ నెరిగించెను. అంత నాతడు మిహిరా మధు సూదనుల బరిచయముగూడ నాతనికి గలిగించెను.

చందుమేల్కొనెను. తన గత చారిత్రమంతయు నాతనికనుల యెదుట నొక్కతృటికాలము మెరసిపోయెను. భావాతీతమగు సుఖ మయసాగరంబున బడి యాతడు గొట్టుకొనుచుండెను.

ఛింతతో మధుసూదనుడాతని కరమును దన కరమున గీలించి "మిత్రమా! నీపరిచయమున నేగృతార్థుడనైతిని. ఈమాలతి నిర్మల ప్రేమ వల్లిక నీయవలంబనమును గోరుచున్నది. ఇది లోకసమ్మతము ఈకుసుమము దేవతాపూజ్యము. ఈతేజోమయ వినిర్మల మణిని

నిశ్చలహృదయముతో ద్రికరణశుద్ధిగ నీకేసర్పించుచున్నాను. సదయహృదయుడవై యీమె సంరక్షణాధికారమును గ్రహించి మమ్మెల్లరగృతార్థులజేయు"మని సవినయముగా బల్కెను.

శరశ్చంద్రాదులెల్లరును హర్షించిరి. నారాయణచంద్రుడు గూడ పరమితానందమున దనప్రేమాస్పదహృదయంబున మాలతికి వినిర్మలమగు తావు నొసంగెను.

మధుసూదనుడు ముదమున "చంద్ర! నీయర్ధాంగస్వభావము సురసన్నుతమన్న నసత్యముగాదిరము. నీసుగుణంబులు త్రిలోకప్రపూజ్యములు. ఈయనుపూల్యమున శీలయగు మాలతితోగూడ నీసుతుడైనయట్టి నరుగృతార్థుడనిపించుమని వస్త్రాభ్యంతరమునుండి నవరత్నమాలికను దీసి యాతని చేతనిడి "ఇంకి నేదగుచితీసి. నాకు సెలవొసగుము. నేబోయి స్వజాతీయకన్యకనొక్కనుద్వాహమొనరించుకొని, పూజ్యులగు నాజనకులం గోర్కె దనియింపగలను. సెలవి"మ్మనియెను.

శరశ్చంద్రాదులాతని ప్రవర్తనకెంతయు ముదితహృదయులైనారి సభినందించి వెడలిపోయిరి. మాలతి వయసగ శరచ్చంద్రి మనుజాదన మిహారలకు వందనములాచరించి తిరోధానమొనరించుగ చందకవి నిలచిపోయెను.

"అహా! చెలియలా! ఎన్నడినములకు మాగృహ పావన మొనర్చితివి. నేటినీయియాగమసకారణంబున నేనెంతగనానందించుచుంటినో యాదేవునకే యెరుక. ఇప్పటికి నాసనోవాంఛితములెల్లను సంపూర్ణముగా ఫలించినవి. ఆధినమునకి నాపై నిండు ప్రేమకలను. మానునిత్యమును మీయిసువ్వరి సేవలొసర్చుచు నేనింకి సుఖమయజీవన మొనర్పగలను. ఏవిచారాంచోళములచే నీయుదారపూరుషుడు తుదకు నోగ్రస్తుడుగూడనయ్యెనో యీకొన్నాళ్ళున్నయు సంపూర్ణముగ నేజీ దీరినవని చెప్పగలను. సోదరీ! నాయిదానందివార్తకి మేన లేకున్నది. రమ్మొక్కపరి నిన్నాలింగనమొనర్చుకొన"మ్మనుచు

దుర్గ పరుగుపరుగునవచ్చి మాలతిని దన బాహుమధ్యమున బంధించి వైచెను. ఆవిమలవర్తిని, యాయుదార సుగుణాలవాల, యాదుర్గ చేష్టలగాంచుచు, నారాయణచందధికాశ్చర్యమున మునింగిపోయెనన మన కబ్బురము గాసేరకు.

భన్నృసుఖైక యాత్రిజీవినులగు పతివ్రతాశిరోమణుల కీత కన్నను బరమావధియేముండును.

సుగ్గామాలతీసహచరుడై నారాయణచంద్రు సిరశ్చాన్ద వాద్రిస్థలమామచు, సర్వంగరిష్టుండని వేగుగాంచెను.

అనురాగోత్సాహములు నిండిన మొగంబుతో "నాథా! నేను బ్రోతమునుగానుసుమి" యను మాలతీపలుకులు కర్ణసాయములుగా దుగ్గానారాయణచంద్రుల హృదయధ్వనితో గూడమనకునినచ్చుచుండును

ఇక నొలదికాలమునకే పాపము! వృద్ధుడగు సోమాల్ చంద్రు పరమపదించెను.

అనన్తరమే సర్వస్వామునుగు సిరశ్చన్ద్రుడు లలితాననకుమారులకు సైభవోపేతముగా శీర్షంత్రము కల్యాణ మొనరించెను. పితృశ్రాద్ధముహూర్తమునకు నారాయణచంద్రు మాలతీదేవీతీయుడైజని మధుసూదనదత్తమగు నయ్యమూల్య రత్నపేటికను వధూవరులకు సమర్పించి విఖ్యాతిగాంచెను.

నిహీర వృద్ధజనకునితోగూడ, మధుసూదనుడెంత బ్రతిమాలించినను విసక యోగినీపూపమునసే తీర్థయాత్రల సేవించుకొనుచు, లోక సంచారమున్నపై వెడలిపోయెను.

త్వరలోనే శరస్చంద్రుడుద్యోగమును జాలించుకొని లలితా ప్రియతనూజుండగు విజయకుమారునితో వాటలాడుకొనుచు నిజ భవనమునసే సంతసంబున దినముల వెచ్చింపుచుండెను.

రత్నపేటిక, సమాప్తము.